SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీపాద, 1866-1960

ఆంధ్రభైషజ్య రత్నావలి

బెజవాడ, 1930

Record no. 23

Kṛṣṇamūrtiśāstri, Śrīpāda, 1866-1960

Āṃdhrabhaiṣajya ratnāvali

Bejavāḍa, 1930

Record no. 23

Bibliographic Record Target

కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీపాద, 1866-1960.
ఆంధ్రభైషజ్య రత్నావలి / గ్రంథకర్త శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి. - 2. ముద్రణము.
- బెజవాడ : వాణీముద్రాక్షరశాల, 1930.

163, 4, (1) p. :port. ;20 cm.
Record no. 23

Kṛṣṇamūrtiśāstri, Śrīpāda, 1866-1960.
Āṃdhrabhaiṣajya ratnāvali / granthakarta Śrīpāda
Kṛṣṇamūrtiśāstri. - 2. mudraṇamu. - Bejavāḍa : Vāṇīmudrākṣaraśāla,
1930.

163, 4, (1) p. :port. ;20 cm.
Record no. 23

ఓమ్

శ్రీరస్తు

ఆరోగ్యమస్తు

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావలి

గ్రంథకర్త:

"ఆయుర్వేదభూషణ" "భిషగ్వర"

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, ఏ. ఎమ్. ఏ. సి.

ఆయుర్వేదౌషధరత్నాకరప్రణేత

భస్మప్రకాశికప్రణేత

చరకచికిత్సాస్థానానువాదకుడు

"కృష్ణాఫార్మసీ" వ్యవస్థాపకుడు.

ద్వితీయముద్రణము 1000 ప్రతులు.

బెజవాడ

వాణీముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1930

వెల రు 2—0—0

విజ్ఞప్తి. (ప్రథమముద్రణము.)

శ్రీమద్ధన్వంతరికటాక్షమున ఆయుర్వేదౌషధశాస్త్రకరమును విడువ [illegible] ప్రకాశితము [illegible] ఈ ఆంధ్రభైషజ్యరత్నావళిని రచియించి పాఠకులకొసఁగుచున్న [illegible] రోగములను ఆంధ్రవైద్యసోదరులకు అందింపఁజేయఁగల భాగ్యము నాకు లభించినందుకు నా భగవంతునకు ననేక వందనములు నర్పించుచున్నాను. ...... యోగ[illegible]ములైన పుష్పములన్నిటిని చేర్చి మాలను రచియించినరీతి శ్రేష్ఠములైన యోగములన్నిటిని చేర్చి రచియింపఁబడినదగుటచేతనే ఈ ప్రకరణములకు 'మాల' అనెడి నామ మొసఁగఁబడెను. ప్రతి ప్రకరణముయొక్క ఆదియందు అనుభవవిషయములు వ్రాయఁబడినవి. ప్రత్యేకముగ అవసరముగల రోగములకు ఆయా రోగముల కుపయోగించు ఆయా విషయములు వ్రాయఁబడినవి. అనుభవపూర్వకముగ వ్రాయుటకు నింకను నేకవిషయములుకలవు. కాని విమర్శించి వ్రాసినయెడల [illegible] అధికము చేసి [illegible] మాంద్యము ముద్రణమునందు అనుభవపూర్వకముగ నింక ననేకవిషయములను ...... వ్రాయఁదలఁచితిని. [illegible] ప్రస్తుతము పాఠకులకొసఁగుచున్న [illegible] పరిమాణములను [illegible] ప్రకారము గ్రంథాదియందు వ్రాయఁబడినవి. [illegible] గ్రహింపవలెను. ... [illegible] ప్రసిద్ధములగు [illegible] ఔషధయోగములన్నిటిని స్వయముగ తయారుచేసికొని [illegible] జ్ఞానమును సంపాదించి [illegible] ప్రజల [illegible] ఆయుర్వేదాభివృద్ధిని కలుగఁజేయఁగలరని ఆంధ్రవైద్యసోదరుల [illegible] ప్రార్థించుచున్నాను.

విజ్ఞప్తి. (ద్వితీయముద్రణము.)

[illegible] ఆంధ్రభైషజ్యరత్నావళియొక్క ద్వితీయముద్రణము [illegible] వైద్యసోదరులు [illegible] ఆనేక వందనము లర్పించుచున్నాను. ప్రథమముద్రణమునందే రోగములన్నిటిని విమర్శనతో వ్రాసి అనేకములగు అనుభవ విషయములను వ్రాసియుంటిని. ఈ ద్వితీయముద్రణమునందు అనుభవవిషయములను [illegible] రోగములకు [illegible] చేర్చితిని. [illegible] పదములు [illegible] మార్చి [illegible] వ్రాసితిని. [illegible] శుద్ధములగుటకును [illegible] ప్రయత్నము చేసితిని. ఆంధ్రదేశమందు పాఠకులకొసఁగుచున్న [illegible] ఇందు చేర్చితిని [illegible] ఆనేక రోగములయందు అనేకభేదములున్నవి ముఖ్యమైనవి [illegible] యుందు వ్రాసితిని. చాల విషయములు గ్రంథమునందును గ్రంథాంతరములనందును ఇతర గ్రంథములయందును విమర్శించి వ్రాసియుంటిని. గ్రంథవిషయములనుగూర్చి ఈ విజ్ఞప్తియందు ఇంతకంటె వేరుగ వ్రాయఁజేయను. ఈ ద్వితీయముద్రణము [illegible] అనేక విధములుగ శ్రీ [illegible] సహాయమును చేసిన [illegible] సోదరుడను శ్రీ శ్రీ శ్రీ [illegible] శాస్త్రికి ఆధికముగు కృతజ్ఞతను తెలుపుచు [illegible] ఈ విజ్ఞప్తిని సమాప్తి నొందింపఁగాను. ఇట్లు,

[illegible]. సకలసజ్జనవిధేయుఁడు, గ్రంథకర్త

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.



ఆయుర్వేదభూషణ భిషగ్వర

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, ఎ. యమ్. ఎ. సి.

ఓమ్.

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావళి

మంగళాచరణము

శ్లో॥ యోగేన చిత్తస్య పదేన వాచాం మలం శరీరస్యచ వైద్యకేన।
యోఽపాకరోత్తం ప్రవరం మునీనాం పతఞ్జలిం ప్రాఞ్జలిరానతోఽస్మి॥1॥

తా॥ యోగశాస్త్రముచే మనస్సుయొక్కయు, వ్యాకరణశాస్త్రముచే వాక్యములయొక్కయు, వైద్యశాస్త్రముచే శరీరముయొక్కయు మాలిన్యమును పోగొట్టినట్టియు మునిశ్రేష్ఠుడైనట్టియు పతంజలిని దోసిలొగ్గి నమస్కరించుచున్నాడను.

శ్లో॥ నమామి ధన్వన్తరిమాదిదేవం సురాసురైర్వన్దితపాదపద్మమ్। లోకే జరారుగ్భయమృత్యునాశం దాతారమీశం వివిధౌషధీనామ్॥1॥

తా॥ ఆదిదేవుడైనట్టియు, దేవతలచేతను రాక్షసులచేతను నమస్కరింపబడిన పాదపద్మములు కలిగినట్టియు, లోకమునందు ముసలితనముయొక్కయు వ్యాధులయొక్కయు భయమును మృత్యువును నశింపజేసినట్టియు, సమస్తమైన ఓషధులయొక్క జ్ఞానమునిచ్చినట్టియు, ప్రభువైనట్టియు ధన్వంతరిని నమస్కరించుచున్నాడను.

శ్లో॥ భిషగ్వరః కృష్ణశాస్త్రీ। శ్రీపాదేత్యుపనామకః। తన్త్రాణి చ సమస్తాని పర్యాలోచ్య సమంతతః॥ 1॥ రత్నావళిం నిబధ్నామి ఆన్ధ్రభైషజ్యపూర్వికామ్। ఆన్ధ్రతాత్పర్యసహితమాన్ధ్రసజ్జనరఞ్జకమ్॥ 2॥

తా॥ శ్రీపాద అనెడి ఇంటిపేరు కలిగిన కృష్ణమూర్తిశాస్త్రి అనెడి నేను సమస్తగ్రంథములను సమగ్రముగ పరిశీలించి ఆంధ్రభైషజ్యరత్నావళిని ఆంధ్రతాత్పర్యసహితముగ ఆంధ్రజనమునురంజింపచేయునట్లును రచించుచున్నాడను.

శ్లో॥ ప్రసిద్ధాశ్చ తథా యోగ్యాశ్చానుభూతా మయా తథా।
అరిష్టప్రముఖా యోగా బధ్యన్తేఽస్మిన్నిబన్ధనే॥ 1॥

తా॥ ప్రసిద్ధములైనట్టియు, యోగ్యములైనట్టియు, నాచే అనుభూతములైనట్టియు అరిష్టములు మొదలగుయోగములు ఈగ్రంథమునందు కూర్చ(చెప్ప)బడుచున్నవి.

గ్రంథప్రారంభము

— అరిష్టమాల —

అభయారిష్టము.

శ్లో॥ అభయాయాస్తులామేకాం మృద్వీకార్ధతులాం తథా। విడఙ్గస్య దశపలం మధూకకుసుమస్య చ॥ 1॥ చతుర్ద్రోణే జలే పక్త్వా ద్రోణమేవావశేషయేత్। శీతీభూతే రసే తస్మిన్పూతే గుడతులాం క్షిపేత్॥ 2॥ శ్వదంష్ట్రాం త్రివృతాం ధాన్యం ధాతకీమిన్ద్రవారుణీమ్। చవ్యం మధురికాం శుణ్ఠీం దన్తీం మోచరసం తథా॥ 3॥ పలయుగ్మమితం సర్వం పాత్రే మహతి మృణ్మయే। క్షిప్త్వా సంరుధ్య తత్పాత్రం మాసమాత్రం నిధాపయేత్॥ 4॥ తతో జాతరసం జ్ఞాత్వా పరిస్రావ్య రసం నయేత్। బలం కోష్ఠం చ వహ్నిం చ వీక్ష్య మాత్రాం ప్రయోజయేత్॥ 5॥ అర్శాంసి నాశయేచ్ఛీఘ్రం తథాష్టావుదరాణి చ। వర్చోమూత్రవిబన్ధఘ్నో వహ్నిం సందీపయేత్పరమ్॥ 6॥

ఆ॥ కరక్కాయలను నూరుపలములుగను, ద్రాక్షపండ్లను ఏబదిపలములుగను, వాయువిడంగములను ఇప్పపువ్వును పదేసిపలములుగను గ్రహించి నాలుగుద్రోణముల నీటియందు వేసి ఒకద్రోణము మిగులునట్లు కాచవలయును. చల్లారిన పిమ్మట వడబోసి యాకషాయమునందు బెల్లమును నూరుపలములుగను, పల్లేరు తెగడ ధనియాలు ఆరెపువ్వు చేదుపుచ్చ చవ్యము సదాప శుంఠి నేపాళములు బూరుగబంక వీనిని రెండేసి పలములుగను వేసి దానిని పెద్దదియగు మట్టికుండయందుంచి సంధిబంధనము చేసి యొకమాసముంచవలయును. తయారైన పిదప వడపోసి ద్రావకమును గ్రహింపవలయును. బలమును, కోష్టమును, జాఠరాగ్నిని అనుసరించి మోతాదు నీయవలయును. మూలవ్యాధిని, ఎనిమిదివిధములగు ఉదరవ్యాధులను, మలబంధమును, మూత్రబంధమును శీఘ్రముగా నశింపజేయును. జాఠరాగ్నిని ప్రజ్వలింపజేయును.

అమృతారిష్టము

శ్లో॥ అమృతాయాః పలశతం దశమూలీశతం తథా। చతుర్ద్రోణే జలే పక్త్వా కుర్యాత్పాదావశేషితమ్॥ 1॥ శీతే తస్మిన్రసే పూతే గుడస్య త్రితులాః క్షిపేత్। అజాజ్యాష్షోడశపలం పర్పటస్య పలద్వయమ్॥ 2॥ సప్తపర్ణం త్రికటుకం ముస్తకం నాగకేసరమ్। కటుకాతివిషే చేన్ద్ర

యవం చ పలసమ్మితమ్॥ 3॥ ఏకీకృత్య। క్షిపేద్భాణ్డే నిదధ్యాన్మాసమాత్రకమ్। అమృతారిష్ట ఇత్యేష సర్వజ్వరకులాన్తకృత్॥ 4॥

ఆ॥ నూరుపలముల తిప్పతీగను, నూరుపలముల దశమూలములను నాలుగుద్రోణముల నీటియందు వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి చల్లారిన పిమ్మట వడపోసి యాకషాయమునందు బెల్లమును మూడువందలపలములుగను, జీలకఱ్ఱను పదునాఱుపలములుగను, పర్పాటకమును రెండుపలములుగను, ఏడాకులయరటి త్రికటుకములు తుంగగడ్డలు నాగకేసరములు కటుకరోహిణి అతివస కొడిశపాలవిత్తులు వీనిని ఒక్కొక్కపలముగను కలిపి కుండయందుంచి యొకమాసముంచవలయును. ఈ అమృతారిష్టము సమస్తజ్వరములను నశింపజేయును.

అశోకారిష్టము

శ్లో॥ అశోకస్య తులామేకాం చతుర్ద్రోణే జలే పచేత్। పాదశేషే రసే పూతే శీతే పలశతద్వయమ్॥ 1॥ దద్యాద్గుడస్య ధాతక్యాః పలషోడశకం మతమ్। అజాజీం ముస్తకం శుణ్ఠీం దార్వ్యుత్పలఫలత్రికమ్॥ 2॥ ఆమ్రాస్థి జీరకం వాసాం చన్దనం చ వినిక్షిపేత్। చూర్ణయిత్వా పలాంశేన తతో భాణ్డే నిధాపయేత్॥ 3॥ మాసాదూర్ధ్వం చ పీత్వైనమసృగ్దరరుజాం జయేత్। జ్వరం చ రక్తపిత్తార్శో మన్దాగ్నిత్వమరోచకమ్। మేహశోథారుచిహర స్త్వశోకారిష్టసంజ్ఞితః॥ 4॥

ఆ॥ నూరుపలముల అశోకపట్టను నాలుగు ద్రోణములనీటియందు నాల్గవవంతు మిగులునట్లుకాచి వడపోసి చల్లారినపిదప ఆకషాయమునందు బెల్లమును రెండువందలపలములుగను, ఆరెపువ్వును పదునాఱుపలములుగను, నల్లజీలకఱ్ఱ తుంగగడ్డలు శుంఠి మ్రానుపసుపు నల్లకలువదుంప త్రిఫలములు మామిడిపప్పు జీలకఱ్ఱ అడ్డసరము మంచిగంధము వీనిచూర్ణములను ప్రత్యేకముగా ఒక్కొక్కపలముగను వేసి కుండయందుపోసి సంధిబంధనముచేసి యొకమాసముంచవలయును. ఈఅశోకారిష్టమును పానము చేసినచో రక్తప్రదరము, జ్వరము, రక్తపిత్తము, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, అరోచకము, మేహము, వంజు, అరుచి వీనిని నశింపజేయును.

శ్వేతప్రదరము, ఋతుశూల, ఋతుబంధము మొదలగువ్యాధులనుగూడ పోగొట్టును.

అశ్వగంధారిష్టము.

శ్లో॥ తులార్ధం చాశ్వగన్ధాయా ముసల్యాః పలవింశతిః। మఞ్జిష్ఠాయా హరీతక్యా రజన్యోర్మధుకస్య చ॥ 1॥ రాస్నావిదారీపార్థానాం ముస్తకత్రివృతోరపి। భాగాన్దశపలాన్దద్యాదనన్తాశ్యామయోస్తథా॥ 2॥ చన్దనద్వితయస్యాపి వచాయాశ్చిత్రకస్య చ। భాగానష్టపలాన్ క్షుణ్ణా

నష్టద్రోణేఽమ్భసః పచేత్॥ 3॥ ద్రోణశేషే కషాయేఽస్మిన్పూతే శీతే ప్రదాపయేత్ । ధాతక్యాష్షోడశపలం మాక్షికస్య తులాద్వయమ్॥ 4॥ వ్యోషస్య ద్విపలం చాపి త్రిజాతకచతుఃపలమ్ । చతుఃపలం ప్రియఙ్గోశ్చ ద్విపలం నాగకేసరమ్॥ 5॥ మాసాదూర్ధ్వం పిబేదేనం పలార్ధపరిమాణతః । మూర్ఛాముపస్మృతిం శోషమున్మాదమపి దారుణమ్॥ 6॥ కార్శ్యమర్శాంసి మన్దత్వమగ్నేర్వాతభవాన్గదాన్ । అశ్వగన్ధాద్యరిష్టోఽయం పీతో హన్యాదసంశయమ్॥ 7॥

ఆ॥ పెన్నేరును ఏబదిపలములుగను, నేలతాడిని ఇరువదిపలములుగను, మంజిష్టి కరక్కాయలు పసుపు మ్రానుపసుపు యష్టిమధుకము సన్నరాష్ట్రము నేలగుమ్మడు మద్దిచెక్క తుంగగడ్డలు తెగడ వీనిని ప్రత్యేకముగా పదేసిపలములుగను, పాలసుగంధి నల్లతెగడ తెల్లచందనము ఎఱ్ఱచందనము వస చిత్రమూలము వీనిని ప్రత్యేకముగ ఎనిమిదేసిపలములుగను గ్రహించి నలియగొట్టి ఎనిమిదిద్రోణముల నీటియందు వేసి ఒక ద్రోణము మిగులునట్లు కాచి వడపోసి చల్లారిన పిదప ఆకషాయమునందు పదునాఱు పలముల ఆరెపువ్వును, రెండువందలపలముల తేనెను, రెండుపలముల త్రికటుకములను, నాలుగుపలముల త్రిజాతకములను, నాలుగుపలముల ప్రేంఖణమును, రెండుపలముల నాగకేసరములను వేసి యొకమాసముంచి పిదప ఈ అశ్వగంధాద్యరిష్టమును అర్ధపలప్రమాణముగ సేవించినచో మూర్ఛ, అపస్మారము, శోష, దారుణమైన ఉన్మాదము, కృశించుట, మూలవ్యాధి, అగ్నిమాంద్యము, వాతవ్యాధులు వీనిని నిశ్చయముగా నశింపజేయును.

ఇచ్చట చెప్పబడకపోయినను అన్నిటిని కుండయందువేసి సంధిబంధనము చేయవలయును. మఱియు పంచదారనుగాని బెల్లమునుగాని వేయుట ఉత్తమము.

ఏలాద్యరిష్టము.

శ్లో॥ పఞ్చాశత్పలమేలాయా వాసాయాః పలవింశతిమ్। మఞ్జిష్ఠాం కుటజం దన్తీం గుడూచీం రజనీద్వయమ్॥ 1॥ రాస్నాముశీరం మధుకం శిరీషం ఖదిరార్జునౌ।భూనిమ్బనిమ్బవహ్నీంశ్చ కుష్ఠం మధురికాం తథా॥2॥ గృహీత్వా దికపలోన్మితాన్యా జలద్రోణాష్టకే పచేత్ । ద్రోణశేషే కషాయే చ పూతే శీతే వినిక్షిపేత్॥ 3 ॥ ధాతక్యాష్షోడశపలం మాక్షికస్య తులాత్రయమ్ । చాతుర్జాతం త్రికటుకం చన్దనం రక్తచన్దనమ్॥ 4॥ మాంసీం మురాం ముస్తకం చ శైలేయం సారిబాద్వయమ్। పలప్రమాణతశ్చాత్ర క్షిప్త్వా మాసం నిధాపయేత్॥ 5॥ ఏలాద్యరిష్టో హన్త్యేష విసర్పాంశ్చ మసూరికామ్ । రోమాన్తికాం శీతపిత్తం విస్ఫోటం విషమజ్వరమ్॥ 6॥

ఆ॥ ఏలకులను ఏబదిపలములుగను, అడ్డసరమును ఇరువదిపలములుగను, మంజిష్టి కొడిశపాల నేపాళములు తిప్పతీగ పసుపు మ్రానుపసుపు సన్నరాష్ట్రము వట్టివేళ్ళు యష్టిమధుకము దిరిసెనచెక్క చంద్ర మద్దిచెక్క నేలవేము వేపచెక్క చిత్రమూలము చెంగల్వకోష్టు సదాప వీనిని ప్రత్యేకముగా ఎనిమిదేసిపలములుగను గ్రహించి ఎనిమిది ద్రోణములనీటియందు వేసి యొక ద్రోణముమిగులునట్లు కాచి వడపోసి చల్లారినపిదప ఆకషాయమునందు ఆరెపువ్వును పదునాఱుపలములుగను, తేనెను మూడువందలపలములుగను, చాతుర్జాతకములు త్రికటుకములు మంచిగంధము ఎఱ్ఱచందనము జటామాంసి మురనుగంధిద్రవ్యవిశేషము) తుంగగడ్డలు రాతిపువ్వు నల్లసుగంధిపాల తెల్లసుగంధిపాల వీనిని ప్రత్యేకముగా ఒక్కొక్కపలముగను వేసి యొకమాసముంచవలయును. ఈఏలాద్యరిష్టము విసర్పములను, మసూరికను, రోమాంతికమును, శీతపిత్తమును, స్ఫోటకమును, విషమజ్వరమును నశింపజేయును.

కుటజారిష్టము.

శ్లో॥ తులాం కుటజమూలస్య మృద్వీకార్ధతులాం తథా । మధూకపుష్పకాశ్మర్యోర్భాగాన్దశపలోన్మితాన్॥1॥ చతుర్ద్రోణేఽమ్భసః పక్త్వా ద్రోణమేవావశేషితమ్ । ధాతక్యా వింశతిపలం గుడస్య చ తులాం క్షిపేత్॥ 2॥ మాసమాత్రం స్థితో భాణ్డే కుటజారిష్టసంజ్ఞితః । జ్వరాన్ప్రశమయేత్సర్వాన్కుర్యాత్తీక్ష్ణం ధనంజయమ్। దుర్వారాం గ్రహణీం హన్తి రక్తాతీసారముల్బణమ్॥ 3॥

ఆ॥ కొడశపాలవేరును నూరుపలములుగను, ద్రాక్షపండ్లను ఏబదిపలములుగను, ఇప్పపువ్వును పెద్దగుమ్మడును పదేసిపలములుగను గ్రహించి నాలుగుద్రోణములనీటియందు వేసి ఒకద్రోణముమిగులునట్లు కాచి యందు ఇరువదిపలముల ఆరెపువ్వును, నూరుపలముల బెల్లమును వేసి కుండయందొకమాసముంచవలయును. ఈకుటజారిష్టము సమస్తజ్వరములను, అసాధ్యమైనగ్రహణిని, ఉద్ధృతమైనరక్తాతిసారమును శమింపజేయును. జాఠరాగ్నిని వృద్ధిపఱచును.

ఖదిరారిష్టము

శ్లో॥ ఖదిరస్య తులార్ధం తు దేవదారు చ తత్సమమ్ । వాకుచీ ద్వాదశపలా దార్వీ స్యాత్పలవింశతిః ॥ 1 ॥ త్రిఫలా వింశతిపలా చాష్టద్రోణేఽమ్భసః పచేత్।కషాయే ద్రోణశేషే చ పూతే శీతే వినిక్షిపేత్॥ 2॥ తులాద్వయం మాక్షికస్య తులైకా శర్కరా మతా । ధాతక్యా వింశతిపలం కక్కోలం నాగకేసరమ్ ॥ 3 ॥ జాతీఫలం లవఙ్గైలాత్వక్పత్రాణి పృథక్పృథక్।పలోన్మితాని కృష్ణాయా। దద్యాత్పలచతుష్టయమ్॥4 ॥ఘృతభాణ్డే వినిక్షిప్య మాసాదూర్ధ్వం పిబేత్తతః। మహాకుష్ఠాని హృద్రోగం

పాణ్డురోగార్బుదం తథా ॥5॥ గుల్మం గ్రన్థిన్కృమీన్కాసం తథా ప్లీహోదరం జయేత్ । ఏష వై ఖదిరారిష్టస్సర్వకుష్ఠనివారకః ॥ 6 ॥

అ॥ ఏబదిపలముల చంద్రను, ఏబదిపలముల దేవదారును, పండ్రెండుపలముల బావంచాలను, ఇరువదిపలముల మానుపసుపును, ఇరువదిపలముల త్రిఫలములను ఎనిమిది ద్రోణములనీటియందు వేసి యొకద్రోణముమిగులునట్లు కాచి వడపోసి చల్లారినపిదప ఆకషాయమునందు తేనెను, రెండువందలపలములుగను, చక్కెరను నూరుపలములుగను, ఆరెపువ్వును ఇరువదిపలములుగను, తక్కోలములు నాగకేసరములు జాజికాయలు లవంగములు ఏలకులు దాసెనచెక్క ఆకుపత్రి వీనిని ప్రత్యేకముగాఒక్కొక్క పలముగను, పిప్పళ్ళను నాలుగుపలములుగను వేసి నేతికుండయందుంచి మాసమైనపిదప ఈఖదిరారిష్టమును సేవించినచో మహాకుష్ఠములు, హృద్రోగము, పాండురోగము, అర్బుదము, గుల్మము, గ్రంథులు, కృములు, దగ్గు, ప్లీహోదరము, సమస్తకుష్ఠములు వీనిని నశింపజేయును.

జీరకాద్యరిష్టము.

శ్లో॥ జీరకస్య తులాద్వన్ద్వం చతుర్ద్రోణే జలే పచేత్ । ద్రోణశేషే క్షిపేత్తత్ర తులాత్రయమితం గుడమ్॥ 1॥ ధాతకీం షోడశపలాం శుణ్ఠీం చ ద్విపలోన్మితామ్ । జాతీఫలం ముస్తకం చ చాతుర్జాతం యమానికామ్॥ 2॥ కక్కోలం దేవపుష్పం చ పలమానేన నిక్షిపేత్। మాసం సంస్థాపయేద్భాణ్డే మృత్తికాపరినిర్మితే॥ 3॥ తతః కల్కాన్వినిస్స్రాృత్య పాయయేత్కర్షమాత్రయా । అరిష్టో జీరకాద్యోఽయం నిహన్యాత్సూతికామయాన్ । గ్రహణీమతిసారం చ తథా వహ్నేశ్చ వైకృతిమ్॥4॥

అ॥ నాలుగుద్రోణముల నీటియందు రెండువందలపలముల జీలకఱ్ఱను వేసి యొకద్రోణము మిగులునట్లు కాచి అందు బెల్లమును మూడువందలపలములుగను, ఆరెపువ్వును పదునారుపలములుగను, శుంఠిని రెండుపలములుగను, జాజికాయలు తుంగగడ్డలు చాతుర్జాతకములు కురాసాని వాము కంకోలములు లవంగములు వీనిని ప్రత్యేకముగా ఒక్కొక్కపలముగను వేసి మట్టికుండయందు పోసి యొకమాసముంచి పిదప కల్కములను తీసివేసి కర్షప్రమాణముగ సేవించినచో ఈ జీరకాద్యరిష్టము సూతికావ్యాధులను, గ్రహణిని, అతిసారమును, జాఠరాగ్నివికృతిని నశింపజేయును.

సూతికాస్త్రీకివ్యాధులయందు యుక్తినిబట్టి ఈయవలయును. పైత్యవ్యాధు లనుకూడ నశింపజేయును.

దశమూలారిష్టము

శ్లో॥ దశమూలాని కుర్వీత భాగైః పఞ్చపలైః పృథక్। పఞ్చవింశత్పలం కుర్యాచ్చిత్రకం పౌష్కరం తథా ॥1॥ కుర్యాద్వింశత్పలం లోధ్రం గుడూచీ తత్సమా భవేత్। పలైష్షోడశభిర్ధాత్రీ రవిసంఖ్యైర్దురాలభా॥ 2 ॥

ఖదిరో బీజసారశ్చ పథ్యా చేతి పృథక్పలైః। అష్టాభిర్గణితైః కుష్ఠం మఞ్జిష్ఠా దేవదారు చ॥ 3 ॥ విడఙ్గం మధుకం భార్గీ కపిత్థోఽక్షః పునర్నవా। చవ్యం మాంసీ ప్రియఙ్గుశ్చ శారిబా కృష్ణజీరకమ్॥ 4 ॥ త్రివృతా రేణుకం రాస్నా పిప్పలీ క్రముకశ్శటీ। హారిద్రా శతపుష్పా చ పద్మకం నాగకేసరమ్ ॥5॥ ముస్తమిన్ద్రయవశ్శృఙ్గీ జీవకర్షభకౌ తథా। మేదా చాన్యా మహామేదా కాకోల్యౌ ఋద్ధివృద్ధికే ॥6 ॥ కుర్యాత్పృథగ్ద్విపలికాన్పచేదష్టగుణే జలే। చతుర్థాంశశ్శృతం నీత్వా మృద్భాణ్డే సంనిధాపయేత్॥ తతష్షష్టిపలాం ద్రాక్షాం పచేన్నీరే చతుర్గుణే। త్రిపాదశేషం శీతం చ పూర్వక్వాథే శృతం క్షిపేత్॥8 ॥ ద్వాత్రింశత్పలికం క్షౌద్రం దద్యాద్గుడచతుశ్శతమ్।త్రింశత్పలాని ధాతక్యాః కక్కోలం జలచన్దనమ్ ॥9॥ జాతీఫలం లవఙ్గం చ త్వగేలాపత్రకేసరమ్।పిప్పలీ చేతి సంచూర్ణ్య భాగైర్ద్విపలికైః పృథక్ ॥10॥శాణమాత్రం చ కస్తూరీం సర్వమేకత్ర నిక్షిపేత్। భూమౌ నిఖనయేద్భాణ్డం తతో జాతరసం పిబేత్ ॥11॥ కతకస్య ఫలం క్షిప్త్వా రసం నిర్మలతాం నయేత్ । గ్రహణీమరుచిం శూలం శ్వాసకాసభగన్దరాన్॥ 12॥ వాతవ్యాధిం క్షయం ఛర్దిం పాణ్డురోగం చ కామలామ్ । కుష్ఠాన్యర్శాంసి మేహాంశ్చ మన్దాగ్నిముదరాణి చ ॥13॥ శర్కరామశ్మరీం మూత్రకృచ్ఛ్రం ధాతుక్షయం జయేత్। కృశానాం పుష్టిజననో వన్ధ్యానాం పుత్రదః పరమ్ ॥14॥ అరిష్టో దశమూలాఖ్యస్తేజశ్శుక్రబలప్రదః । పర్ణ్యౌ బృహత్యౌ గోకణ్టో బిల్వోఽగ్నిమథనోఽరలుః । పాటలా కాశ్మరీ చేతి దశమూలమిహోచ్యతే ॥15॥

అ॥ దశమూలములను ప్రత్యేకముగనైదేసిపలములుగను, చిత్రమూలము మెట్టతామర వీనిని ఇరువదియైదేసిఫలములుగను, లొద్దుగ తిప్పతీగ వీనిని ఇరువదేసిపలములుగను, ఉసిరికకాయలను పదునారుపలములుగను, దూలగొండిని పన్నెండు పలములుగను, చంద్ర బీజసారము కరక్కాయలు వీనిని ఎనిమిదేసి పలములుగను, చెంగల్వకోష్టు మంజిష్టి దేవదారు వాయువిడంగములు అతిమధురము గంటుభారంగి వెలగతానికాయలు గలిజేరు చవ్యము జటామాంసి ప్రేంఖణము సుగంధిపాల నల్లజీలకర తెగడ రేణుకలు సన్నరాస్నము పిప్పళ్ళు పోకపండ్లు కచ్చూరాలు పసుపు సదాప పద్మకము నాగకేసరములు తుంగగడ్డలు కొడిశపాలవిత్తులు కర్కాటకశృంగి జీవకము ఋషభికము మేద మహామేద కాకోలి క్షీరకాకోలి ఋద్ధి వృద్ధి వీనిని రెండేసిపలములుగను గ్రహించి ఎనిమిదిరెట్లనీటియందు వేసి నాల్గవవంతు మిగులునట్లుకాచి మట్టిపాత్రయందు పోయవలయును. అరువదిఫలములద్రాక్షపండ్లను నాలుగురెట్లనీటియందు

మూడవవంతుమిగులునట్లు కాచి యాకషాయమును పూర్వపుకషాయమందు కలపియందు తేనెను ముప్పదిరెండు పలములుగను, బెల్లమును నాలుగువందలపలములుగను, ఆరె పువ్వును ముప్పది పలములుగను, తక్కోలములు వట్టివేరు చందనము జాజికాయలు లవంగాలు దాసెనచెక్క ఏలకాయలు ఆకుపత్రి నాగకేసరములు పిప్పళ్లు వీనియొక్క చూర్ణములను ప్రత్యేకముగ రెండేసిపలములుగను, కస్తూరిని శాణప్రమాణముగను కలపి అవండను భూమియందు పాతిపెట్టి తయారైనపిదప తీసి ఇండుపకాయ (చిల్లగింజ)ను కలిపి స్వచ్ఛముగనుండునట్లుచేయవలయును. గ్రహణి, అరుచి, శూల, ఆయాసము, దగ్గు, భగందరము, వాతవ్యాధి, క్షయ, వాంతి, పాండురోగము, కామిర్లు, కుష్ఠము, అర్శస్సు, మేహవ్యాధులు, అగ్నిమాంద్యము, ఉదరవ్యాధి, శర్కర,అశ్మరి,మూత్రకృచ్ఛ్రము, ధాతుక్షయ వీని నీదశమూలారిష్టము నశింపచేయును. కృశించినవారలకు పుష్టిని, సంతానములేనివారికి సంతానమును, తేజస్సును, శుక్రమును, బలమును కలిగించును. శాలిపర్ణి పృశ్నిపర్ణి చినవాకుడు పెదవాకుడు పల్లేరు మారేడు నెల్లి పెద్దమ్రానును కలిగొట్టు పెగ్గుమ్మడు ఇవి ఇచ్చట దశమూలములుగ చెప్పబడును.

దేవదార్వరిష్టము.

శ్లో॥ తులార్ధం దేవదారు స్యాద్వాసాయాః పలవింశతిః। మఞ్జిష్ఠేన్ద్రయవా దన్తీ తగరం రజనీద్వయమ్॥ 1॥ రాస్నా కృమిఘ్నం ముస్తం చ శిరీషం ఖదిరార్జునౌ। భాగాన్దశపలాన్దద్యాద్యవాన్యా వత్సకస్య చ॥2॥ చన్దనస్య గుడూచ్యాశ్చ రోహిణ్యాశ్చిత్రకస్య చ। భాగానష్టపలానేతానష్టద్రోణేఽమ్భసః పచేత్॥ 3॥ ద్రోణశేషే కషాయే చ పూతే శీతే ప్రదాపయేత్। ధాతక్యాః షోడశపలం మాక్షికస్య తులాత్రయమ్॥ 4॥ వ్యోషస్య ద్విపలం దద్యాత్త్రిజాతకచతుఃపలమ్। చతుఃపలం ప్రియఙ్గోశ్చ ద్విపలం నాగకేసరమ్॥ 5॥ సర్వాణ్యేతాని సంచూర్ణ్య ఘృతభాణ్డే నిధాపయేత్।మాసాదూర్ధ్వం పిబేదేనం ప్రమేహం హన్తి దుస్తరమ్॥6॥ వాతరోగగ్రహణ్యర్శో మూత్రకృచ్ఛ్రాణి నాశయేత్। దేవదార్వాదికోఽరిష్టో దద్రుకుష్ఠవినాశకః॥7॥

అ॥ దేవదారును ఏబదిపలములుగను, అడ్డసరమును ఇరువదిపలములుగను, మంజిష్ఠి కొడిశపాలవిత్తులు నేపాళములు గ్రంధికగరము పసుపు మ్రానుపసుపు సన్నరాష్ట్రము వాయువిడంగములు తుంగగడ్డలు దిరిసెనచెక్క చంద్ర మద్దిచెక్క వీనిని ప్రత్యేకముగా పదేసిపలములుగను, పరాసానివాము కొడిశపాల మంచిగంధము తిప్పతీగ కటుకరోహిణి చిత్రమూలము వీనిని ప్రత్యేకముగా ఎనిమిదేసిపలములుగను గ్రహించి ఎనిమిదిద్రోణములనీటియందు వేసి యొకద్రోణముమిగులునట్లు కాచి వడపోసి చల్లారినపిదప ఆకషాయమునందు పదునాఱుపలముల ఆరెపువ్వు, మూడువందలపలముల తేనె, రెండుపలముల త్రికటుకములు, నాలుగుపలముల త్రిజాతకములు,

నాలుగుపలముల ప్రేంఖణము, రెండుపలముల నాగకేసరములు వీనిని (చూర్ణించి) వేసి నేతితోమాగినకుండయందుంచి మాసమైనపిదప ఈదేవదార్వరిష్టమును సేవించినచో కఠినమైనప్రమేహము, వాతవ్యాధులు, గ్రహణి, మూలవ్యాధి, మూత్రకృచ్ఛ్రము, దద్రువు, కుష్ఠము వీనిని నశింపజేయును.

ద్రాక్షారిష్టము.

శ్లో॥ ద్రాక్షాతులార్ధం ద్విద్రోణే జలస్య విపచేత్సుధీః। పాదశేషే కషాయే చ పూతే శీతే వినిక్షిపేత్ ॥ 1 ॥ గుడస్య ద్వితులాం తత్ర త్వగేలాపత్రకేసరమ్। ప్రియఙ్గు మరిచం కృష్ణా విడఙ్గం చేతి చూర్ణయేత్ ॥2॥ పృథక్పలోన్మితై ర్భాగై ర్ఘృతభాణ్డే నిధాపయేత్। సమన్తతో ఘట్టయిత్వా పిబేజ్జాతరసం తతః ॥ 3॥ ఉరఃక్షతం క్షయం హన్తి కాసశ్వాసగలామయాన్। ద్రాక్షారిష్టాహ్వయః ప్రోక్తో బలకృన్మలశోధకః॥4॥

అ॥ రెండుద్రోణములనీటియందు ఏబదిపలముల ద్రాక్షపండ్లను వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి వడపోసి చల్లారినపిదప ఆకషాయమునందు బెల్లమును రెండువందలపలములుగను, దాసెనచెక్క ఏలకులు లవంగపత్రి నాగకేసరములు ప్రేంఖణము మిరియాలు పిప్పళ్ళు వాయువిడంగములు వీని చూర్ణములను ప్రత్యేకముగా ఒక్కొక్క పలముగను వేసి నేతికుండయందు పోసి అన్నిటిని కలిపి తయారైన పిదప సేవించినచో ఉరఃక్షతము, క్షయ, దగ్గు, ఆయాసము, కంఠవ్యాధులు వీనిని నశింపజేయును. ఈద్రాక్షారిష్టము బలమును కలిగించును. మలమును శోధించును.

ఇందు ఆరెపువ్వు కలియకపోవుటచే కొద్దిగ చిక్కగనుండును.

పార్థాద్యరిష్టము (అర్జునారిష్టము)

శ్లో॥ పార్థత్వచస్తులామేకాం మృద్వీకార్ధతులాం తథా। భాగం మధూకపుష్పస్య పలవింశతిసమ్మితమ్ ॥ 1 ॥ చతుర్ద్రోణేఽమ్భసః పక్త్వా ద్రోణమేవావశేషయేత్। ధాతక్యా వింశతిపలం గుడస్య చ తులాం క్షిపేత్ ॥ 2 ॥ మాసమాత్రం స్థితో భాణ్డే భవేత్పార్థాద్యరిష్టకః। హృత్ఫుప్ఫుసగదాన్సర్వాన్హన్త్యయం బలవీర్యకృత్ ॥ 3 ॥

అ॥ నూరుపలముల మద్దిచెక్కను, ఏబదిపలముల ద్రాక్షపండ్లను, ఇరువదిపలముల ఇప్పపువ్వును నాలుగుద్రోణములనీటియందు వేసి ఒకద్రోణముమిగులునట్లు కాచి యందు ఇరువదిపలముల ఆరెపువ్వును, నూరుపలముల బెల్లమును వేసి యొక మాసము కుండయందుంచవలయును. ఈపార్థాద్యరిష్టము సమస్తమైన హృద్రోగములను, ఊపిరితిత్తులవ్యాధులను నశింపజేయును. బలమును, వీర్యమును కలుగజేయును.

బలారిష్టము.

శ్లో॥ బలాశ్వగన్ధయోర్గ్రాహ్యం పృథక్పలశతం శుభమ్। చతుర్ద్రోణే జలే పక్త్వా ద్రోణమేవావశేషయేత్॥ 1 ॥ శీతే తస్మిన్రసే పూతే

క్షిపేద్గుడతులాత్రయమ్ । ధాతకీం షోడశపలాం పయస్యాం ద్విపలాంశికామ్ ॥ 2 ॥ పఞ్చాఙ్గులం పలద్వన్ద్వం రాస్నామేలాం ప్రసారిణీమ్ । దేవపుష్పముశీరం చ శ్వదంష్ట్రాం చ పలాంశికామ్ ॥ 3 ॥ మాసం భాణ్డే స్థితస్త్వేష బలారిష్టో మహాఫలః। హన్త్యుగ్రాన్వాతజాన్రోగాన్బలపుష్ట్యగ్నివర్ధకః॥ 4॥

అ॥ నాలుగుద్రోణములనీటియందు యోగ్యమైన నూరుపలములముత్తవపులగమును, నూరుపలములపెన్నేరును వేసి యొకద్రోణముమిగులునట్లు కాచి చల్లారినపిదప వడబోసి ఆకషాయమునందు బెల్లమును మూడువందలపలములుగను, ఆరెపువ్వును పదునాఱుపలములుగను, క్షీరకాకోళి అముదపువేరు వీనిని రెండేసిపలములుగను, సన్నరాష్ట్రము ఏలకులు గొంతెమగోరు లవంగములు వట్టివేరు పల్లేరు వీనినిఒక్కొక్కపలముగను వేసి కుండయందొకమాసముంచవలయును. ఈబలారిష్టము గొప్పగుణములుకలది. కఠినమైనవాతవ్యాధులను నశింపజేయును. బలమును, పుష్టిని, జాఠరాగ్నిని వృద్ధినొందించును.

బబ్బూలారిష్టము.

శ్లో॥ తులాద్వయం తు బబ్బూల్యాశ్చతుర్ద్రోణే జలే పచేత్ । ద్రోణశేషే రసే శీతే గుడస్య త్రితులాః క్షిపేత్ ॥ 1 ॥ ధాతకీం షోడశపలాం కృష్ణాం చ ద్విపలాంశికామ్ । జాతీఫలాని కక్కోలం త్వగేలాపత్రకేసరమ్ ॥ 2 ॥ లవంగం మరిచం చైవ పలికాన్యుపకల్పయేత్ । మాసం భాండే స్థితస్త్వేష బబ్బూలారిష్టకో జయేత్ । క్షయం కుష్ఠమతిసారం ప్రమేహాశ్వాసకాసకాన్ ॥ 3 ॥

అ॥ నాలుగుద్రోణముల నీటియందు రెండువందలపలముల తుమ్మచెక్కను వేసి యొకద్రోణముమిగులునట్లు కాచి చల్లారిన పిదప ఆకషాయమునందు బెల్లమును మూడువందలపలములుగను, ఆరెపువ్వును పదునారు పలములుగను, పిప్పళ్ళను రెండుపలములుగను, జాజికాయలు తక్కోలములు దాసెనచెక్క ఏలక్కాయలు ఆకుపత్రినాగకేసరములు లవంగములు మిరియాలు వీనిని ఒక్కొక్కపలముగను వేసి కుండయందొకమాసముంచవలయును. ఈ బబ్బూలారిష్టము క్షయను, కుష్టమును, అతిసారమును, ప్రమేహమును, ఆయాసమును, దగ్గును జయించును.

ముస్తకారిష్టము.

శ్లో॥ ముస్తకస్య తులాద్వన్ద్వం చతుర్ద్రోణేఽమ్భసః పచేత్ । పాదశేషే రసే తస్మిన్ క్షిపేద్గుడతులాత్రియమ్॥ 1॥ ధాతకీం షోడశపలాం యవానీం విశ్వభేషజమ్ । మరిచం దేవపుష్పం చ మేథీం వహ్నిం చ జీరకమ్ ॥2॥ పలయుగ్మమితం క్షిప్త్వా రుద్ధభాణ్డే నిధాపయేత్ । సంస్థాప్య

మాసమాత్రం తు తతస్సంస్రావయేద్భిషక్ ॥3॥ అజీర్ణమగ్నిమాన్ద్యం చ విషూచీమపి దారుణామ్ । గ్రహణీం వివిధాం హన్తి నాత్ర కార్యా విచారణా॥4॥

అ॥ నాలుగుద్రోణముల నీటియందు రెండువందలపలముల తుంగగడ్డలను వేసి యొకద్రోణముమిగులునట్లు కాచి పిదప ఆకషాయమునందు బెల్లమును మూడువందలపలములుగను, ఆరెపువ్వును పదునారుపలములుగను, కురాసానివాము శుంఠి మిరియాలు లవంగములు మెంతులు చిత్రమూలము జీలకఱ్ఱ వీనిని రెండేసిపలములుగను వేసి కుండయందుంచి సంధిబంధనముచేసి యొకమాసముంచి పిదప వడకట్టవలయును. ఇది అజీర్ణమును, అగ్నిమాంద్యమును, కఠినమైన విషూచిని (కలరాను) అనేకవిధములైన గ్రహణిని నిశ్చయముగా నశింపజేయును.

జిగటవిరేచనములను, నీళ్ళవిరేచనములనుగూడ పోగొట్టును.

రోహితకారిష్టము.

శ్లో॥ రోహీతకతులామేకాం చతుర్ద్రోణే జలే పచేత్ । పాదశేషే రసే పూతే శీతే పలశతద్వయమ్॥ 1॥ దద్యాద్గుడస్య ధాతక్యాః పలషోడశికా మతా । పఞ్చకోలం త్రిజాతం చ త్రిఫలాం చ వినిక్షిపేత్॥2॥ చూర్ణయిత్వా పలాంశేన తతో భాణ్డే నిధాపయేత్ । మాసాదూర్ధ్వం పిబేచ్చైవ సర్వోదరరుజాం జయేత్॥ 3॥ ప్లీహగుల్మోదరాష్ఠీలాగ్రహణ్యర్శాంసి కామలామ్ । కుష్ఠశోఫారుచిహరో రోహీతారిష్టసంజ్ఞితః॥ 4॥

అ॥ నాలుగుద్రోణములనీటియందు నూరుపలములమోదుగను వేసి యొకద్రోణము మిగులునట్లు కాచి వడపోసి చల్లారిన పిదప ఆకషాయమునందు బెల్లమును రెండువందలపలములుగను, ఆరెపువ్వును పదునారుపలములుగను, పంచకోలములు త్రిజాతకములు త్రిఫలములు వీనిచూర్ణములను ఒక్కొక్కపలముగను వేసికుండయం దొకమాసముంచి పిదప సేవించినచో ఈ రోహితకారిష్టము సమస్తమైన ఉదరవ్యాధులను, ప్లీహవ్యాధులను, గుల్మమును, ఉదరమునందలి అష్ఠీలను, గ్రహణిని, అర్శస్సును, కామిర్లను, కుష్ఠమును, నంజును, అరుచిని జయించును.

శిరీషారిష్టము.

శ్లో॥ పచేత్తులార్ధం ద్విద్రోణే శిరీషస్య జలే సుధీః। పాదశేషే కషాయేఽస్మిన్ క్షిపేద్గుడతులాద్వయమ్॥ 1॥ కృష్ణా ప్రియఙ్గు కుష్ఠైలా నీలినీ నాగకేసరమ్ । రజన్యా పలమానేన దద్యాదత్ర చ నాగరమ్॥2॥ మాసాదూర్ధ్వం జాతరసం యథామాత్రం ప్రయోజయేత్ ।శిరీషారిష్ట ఇత్యేష విషవ్యాపద్వినాశకః॥ 3॥

ఆ॥ రెండుద్రోణములనీటియందు ఏబదిపలములదిరిసెనచెక్కను వేసి నాల్గవ వంతుమిగులునట్లు కాచి యాకషాయమునందు బెల్లమును రెండువందలపలములుగను, పిప్పళ్లు ప్రేంఖణము చెంగల్వకోష్టు ఏలకులు నీలియాకు నాగకేసరములు పసుపు మ్రానుపసుపు శుంఠి వీనిని ఒక్కొక్కపలముగను వేసి యొకమాసముంచి పిదప తయారైన ఈ శిరీషారిష్టమును తగినప్రమాణముగ సేవించినచో విషబాధ (విషవ్యాధులు) నశించును.

సారస్వతారిష్టము.

శ్లో॥ సమూలపత్రశాఖాయా బ్రాహ్మ్యాః బ్రాహ్మముహూర్తకే। గృహీత్వా వింశతిపలం పుష్యయోగే శతావరీ॥ 1॥ విదారికాభయో శీరాణ్యార్ద్రకం చ తథా మిశిః । పఞ్చ పఞ్చ పలాన్యేషాం జలద్రోణే పచేద్భిషక్॥ 2॥ పాదావశేషే విస్రావ్య రసం వస్త్రేణ గాలయేత్। మాక్షికస్య దశపలం సితాయాః పఞ్చవింశతిః॥3॥ధాతకీ పఞ్చపలికా రేణుకా త్రివృతా కణా । దేవపుష్పం వచా కుష్ఠం వాజిగన్ధా విభీతకీ॥ 4॥ అమృతైలా విడఙ్గం చ ప్రత్యేకం కర్షసమ్మితమ్। క్వాథే తస్మిన్ సమస్తాని సమాక్షిప్య ప్రయత్నతః॥ 5॥ స్వర్ణకుమ్భే నిదధ్యాద్వా నవే మృద్భాజనేఽపి వా । స్వర్ణప్రతనుపత్రం చ క్షిప్త్వాస్మిన్కర్షసమ్మితమ్॥ 6॥ మాసాజ్జాత రసం దృష్ట్వా హేమపత్రే క్షయం గతే । వాససా చ పరిస్రావ్య స్థాపయేద్ఘృతభాజనే॥ 7॥ సారస్వతాభిధోఽరిష్ట ఏషోఽమృతసమః పురా । శిష్యాణాముపకారార్థం ధన్వన్తరివినిర్మితః॥ 8॥ ఆయుర్వీర్యం ధృతిం మేధాం బలం కాన్తిం వివర్ధయేత్ । వాగ్విశుద్ధికరో హృద్యో రసాయనవరస్స్మృతః॥ 9॥ బాలకానాం చ యూనాం చ వృద్ధానాం చ హితస్సదా । నరనారీహితో నిత్యం పరమోజస్కరో మతః॥ 10॥వారయేత్స్వరకార్కశ్యం తథా చాస్పష్టభాషణమ్। స్వరం పరభృతస్యేవ జనయేత్సేవనాత్సదా॥11॥ రజోదోషేణ దుష్టానాం యోషితాం శుక్రదోషిణామ్। పుంసాం చాపి శుభకరస్సర్వదోషహరో మతః॥12॥ అత్యధ్యయనగీతాది క్షీణస్మృతిబలా నరాః । లభన్తే చిత్తసంతోషం స్మృతిం చాస్య నిషేవణాత్॥13॥ వయసా సహ పాతవ్యోఽరిష్టోఽయం శాణమానతః। మాసాభ్యాం రోగహృచ్చాయం శారదా సర్వసిద్ధిదా॥ 14॥ శ్లో॥ అకాలమృత్యోర్హరణే యదీచ్ఛా నారీప్రియత్వం యది వాఞ్ఛితం స్యాత్ । వాక్శుద్ధిధైర్యస్మృతిలబ్ధిరిష్టా నిషేవ్యతాం తర్హ్యమృతం భవద్భిః॥15॥

ఆ॥ వేళ్లు, ఆకులు, కాడలు వీనితోకూడిన సరస్వతీయాకును పుష్యనక్షత్రముతోకూడిన బ్రాహ్మముహూర్తము (తెల్లవారజాము) నందు గ్రహించి దానిని ఇరువదిపలములుగను, పిల్లిపీచర నేలగుమ్మిడి కరక్కాయ వట్టివేళ్ళు అల్లము సదాప వీనిని అయిదేసిపలములుగను ఒకద్రోణముజలమునందు వేసి నాల్గవవంతుమిగులునట్లు కాచి వస్త్రముతో వడబోసి ఆకషాయమునందు తేనెను పదిపలములుగను, పంచదారను ఇరువదియైదుపలములుగను, ఆరెపువ్వును అయిదుపలములుగను, రేణుకలు తెగడ పిప్పళ్ళు లవంగములు వస చెంగల్వకోష్టు పెన్నేరు తానికాయ తిప్పతీగ ఏలకులు వాయువిడంగములు దాసెనచెక్క వీనిని ప్రత్యేకముగ కర్షప్రమాణముగను వేసి బంగారుపాత్రయందుగాని క్రొత్తదియగు మట్టిపాత్రయందుగాని జాగ్రతగ పోసి కర్షప్రమాణముగల పలుచని బంగారపురేకులను వేసి మాసమైనపిదప తయారైనట్లు తెలిసికొని బంగారపురేకులు లీనమైన (కలిసిన) తోడనే వస్త్రముతో వడపోసి నేతితో మాగిన కుండయందుంచవలయును. ఈసారస్వతారిష్టము అమృతములో సమానమైనది. శిష్యులమేలుకొరకు పూర్వమునందు ధన్వంతరిచే నిర్మించ(చెప్ప)బడినది. ఆయువు, వీర్యము, ధైర్యము, బుద్ధికుశలత, బలము, కాంతి వీనిని వృద్ధినొందించును. వాక్కునకు శుద్ధిని, హృదయమునకు మేలును చేయును. రసాయనములలోకెల్ల శ్రేష్ఠమైనది. బాలురకును, యౌవనవంతులకును, వృద్ధులకును, పురుషులకును, స్త్రీలకునుఎల్లప్పుడు హితకరమైనది. ఓజస్సునుకలుగజేయును. స్వరము సరిగ రాకుండుటను, సరిగమాటలాడలేకుండుటను నివారించును. ఎల్లప్పుడును సేవించుచుండినచో కోకిలయొక్క స్వరమువంటి స్వరమును కలిగించును. రజోదోషముకల స్త్రీలకును, శుక్రదోషముకల పురుషులకును మేలు గలిగించును. సమస్తదోషములను పోగొట్టును. మిక్కిలిచదువుట, సంగీతముపాడుట మొదలగు వానివలనక్షీణించిన జ్ఞాపకశక్తికలవారు దీనిని సేవించినయెడల మనస్సంతోషమును, జ్ఞాపకశక్తిని పొందగలరు. దీనిని పాలతో శాణప్రమాణముగ సేవించవలయును. రెండుమాసములుసేవించినచో రోగములు నశించును. సరస్వతీయాకు సమస్తము నిచ్చును. అకాలమృత్యువును, స్త్రీలకిష్టుడగుటను, వాక్శుద్ధిని, ధైర్యమును, జ్ఞాపకశక్తిని కోరినచో అమృతస్వరూపంబగు దీనిని సేవింపుడు.

సంధిబంధనము చేయవలయును. మొదటస్వచ్ఛముగనుండి ఉపయోగించునపుడు గాలితగిలినకొలదియు క్రమముగా నల్లగను, కొద్దిగచిక్కగను నగును. మొదట బంగారపురేకులువేయుటకంటె తీసినపిదప బంగారపుభస్మ కలుపుట ఉత్తమము.

—— * అనుబంధములు. * ——

తక్రారిష్టము

శ్లో॥ హాపుషా సుషవీ ధాన్యమజాజీ కారవీ శటీ । పిప్పలీ పిప్పలీమూలం చిత్రకో గజపిప్పలీ॥ 1॥ యవానీ చాజమోదా చ తచ్చూర్ణం తక్రసంయుతమ్ । మన్దామ్లకటుకం విద్వాన్ స్థాపయేద్ఘృతభాజనే॥ 2॥ వ్యక్తామ్లకటుకం జాతం తక్రారిష్టం సుఖప్రియమ్। పాయయేన్మాత్రయా

కాలేష్వన్నస్య తృషితం త్రిషు॥3॥ దీపనో రోచనో బల్యః కఫవాతానులోమకః । గుదశ్వయథుకణ్డూర్తినాశనో బలవర్ధకః॥ 4॥

అ॥ ప్రబ్బ పెద్దజీలకఱ్ఱ ధనియాలు జీలకఱ్ఱ సదాప కచ్చూరాలు పిప్పళ్ళు వాడి చిత్రమూలము గజపిప్పళ్ళు కురాసానివాము వాము వీనిచూర్ణమును కొద్దిపుల్లగానుండు మజ్జిగయందు కలిపి నేతితోమాగినకుండయందు పోసి బాగుగ పులియువఱకు ఉంచవలయును. ఇది నోటికి హితముగానుండును. భోజనసమయమున దప్పిక కలిగినప్పుడు దీనిని తగుపరిమితిగ త్రాగినయెడల అగ్నిదీప్తిని, రుచిని, బలమును, కఫవాతములకానులోమ్యమును కలిగించును. గుదప్రదేశమునందలి వాపును, కంఠవ్యాధులను నశింపజేయును.

ఈవిధముగా తయారుచేయబడినది చాలరోజులు నిలవయుండదు. కొద్దిరోజుల వఱకుమాత్రమే ఉపయోగించును.

మజ్జిగను కాచి యందు యీవస్తువులను వేసిఉంచినచో నిలవయుండునని కొందఱు చెప్పుదురు.

పరిశుద్ధమగుపెరుగును నీళ్ళుపోయుచు కవ్వముతో బాగుగచిలుకుచు పలచగ నుండునట్లుచేసి వెన్నను తీసివేసి పొయ్యిమీదనుంచి వకటిరెండుపొంగులు వచ్చువరకు కాచగా లోపలనుండుచిక్కని పదార్థమంతయు పైకి చిక్కనిపొంగుగ వచ్చినది. దానిని తీసివేయగా మిగిలినమజ్జిగ పలచగ నీరువలెనున్నది. చల్లారినపిదప దీనిని వకకుండలో సగముభాగమునకుపైగా వచ్చువరకు అనగా 7-8 శేర్లుపోసి సుమారు రెండువీశల బెల్లమును, 10-15 తులములఆరెపువ్వును, యోగమందుచెప్పబడిన ద్రవ్యములను 20-25 తులములకల్కముగను చేర్చి సంధిబంధనముచేసి ఇరువదిరోజులుంచి తీయగా మిక్కిలి పుల్లగా చాలాబాగుగనున్నది. కాని ఇట్లుచేయుట శాస్త్రసమ్మతమగునా కాదాయని సందేహముగనున్నది.

ద్రాక్షారిష్టము.

శ్లో॥ ద్రాక్షాపలశతం దత్వా చతుర్ద్రోణేఽమ్భసః పచేత్। ద్రోణశేషే రసే తస్మిన్పూతే శీతే ప్రదాపయేత్॥ 1॥ శర్కరాయాస్తులాం దత్వా తత్తుల్యం మధున స్తథా। పలాని సప్త ధాతక్యాస్స్థాపయేదాజ్యభాజనే॥ 2॥ జాతీలవఙ్గతక్కోలలవలీఫలచన్దనైః। కృష్ణాత్రిగన్ధసంయుక్తైర్భాగైరర్ధపలాంశకైః॥3॥ త్రిసప్తాహాద్భవేత్పేయా తస్య మాత్రా యథాబలమ్। నామ్నా ద్రాక్షాసవో హ్యేష నాశయేద్గుదకీలకాన్॥4॥ శోథారోచకహృత్పాణ్డురక్తపిత్తభగన్దరాన్। గుల్మోదరకృమిగ్రన్థిక్షతశోషజ్వరాన్తకృత్। వాతపిత్తప్రశమకశ్శస్తశ్చ బలవర్ణకృత్॥ 5॥

అ॥ నాలుగుద్రోణముల నీటియందు నూరుపలముల ద్రాక్షపండ్లను వేసి యొకద్రోణము మిగులునట్లు కాచి వడపోసి చల్లారిన పిదప ఆకషాయమునందు చక్కెరను నూరుపలములుగను, తేనెను నూరుపలములుగను, ఆరెపువ్వును పదిపలములుగను, జాజి

కాయలు లవంగములు తక్కోలములు ఏలకులు మంచిగంధము పిప్పళ్ళు త్రిసుగంధములు వీనిని ప్రత్యేకముగా అర్ధపలముచొప్పునను వేసి నేతికుండయందుంచవలయును. ఇరువదియొకరోజులుగతించినపిదప సేవింపతగినదియగును. బలానుసారముగ మోతాదును సేవింపవలయును. మూలవ్యాధి, సంజు, అరోచకము, హృద్రోగము, పాండువు, రక్తపిత్తము, భగందరము, గుల్మము, ఉదరము, కృములు, గ్రంథులు, ఉరఃక్షతము, క్షయ, జ్వరము వీనిని ఈద్రాక్షాసవము నశింపజేయును. వాతమును, పిత్తమును శాంతినొందించును. బలమును, వర్ణమును కలుగజేయును.

ఆరెపువ్వు కలియుటవలన ఈద్రాక్షారిష్టము స్వచ్ఛముగను (తేటగను) ఘాటుగను, తీవ్ర(చురుకు)గుణముకలదిగను నుండును.

పునర్నవారిష్టము.

శ్లో॥ పునర్నవే ద్వే చ తులే సపాఠా దన్తీ గుడూచీ సహ చిత్రకేణ। సిద్ధగికా చ త్రిఫలం చ పక్త్వా ద్రోణావశేషే సలిలే తత స్తమ్॥ 1॥ పూత్వా రసం ద్వే చ తులే పురాణాద్గుడాన్మధుప్రస్థయుతం సుశీతమ్। మాసం నిదధ్యాద్ఘృతభాజనస్థం పలే యవానాం పరతశ్చమాసాత్॥ 2॥ చూర్ణీకృతైరర్ధపలాంశకైస్తం హేమత్వగేలామరిచామ్బుపత్త్రైః। గన్ధాన్వితం క్షౌద్రఘృతప్రదిగ్ధం జీర్ణే పిబేద్వ్యాధిబలం సమీక్ష్య॥ 3॥ హృత్పాణ్డురోగం శ్వయథుం ప్రవృద్ధం ప్లీహభ్రమారోచకమేహగుల్మాన్। భగన్దరాశోఽజఠరాణి కాసశ్వాసగ్రహణ్యామయకుష్ఠకణ్డూః॥ 4॥ శాఖానిలం బద్ధపురీషతాం చ హిక్కాం కిలాసం చ హలీమకం చ। క్షిప్రం జయేద్వర్ణబలాయురోజస్తేజోఽన్వితో మాంసరసాన్నభోజీ॥ 5॥

అ॥ నల్లగలిజేరును నూరుపలములుగను, తెల్లగలిజేరును నూరుపలములుగను, చిరుబొద్ది నేపాళములు తిప్పతీగ చిత్రమూలము నేలములగ త్రిఫలములు వీనిని ఒక్కొక్కపలముగను గ్రహించి (నాలుగుద్రోణములనీటియందువేసి) యొకద్రోణముమిగులునట్లు కాచి చల్లారినపిదప వడపోసి యందు రెండువందలపలములపాతబెల్లమును, ఒక ప్రస్థముతేనెను వేసి నేతికుండయందు పోసి ఆకుండను ధాన్యపురాశియందొకమాసముంచి పిదప నాగకేసరములు దాసెనచక్క ఏలకులు మిరియాలు కురువేరు ఆకుపత్రి వీనిచూర్ణములనుఒక్కొక్కఅర్ధపలముచొప్పునగ్రహించితేనె, నెయ్యివీనితో అందుకలిపి పరిమళయుక్తముగాచేసి మాగినపిదప దానిని వ్యాధియొక్క బలమునకనుసరించి సేవింపవలయును. హృద్రోగము, పాండురోగము, ప్రవృద్ధమైనసంజు, ప్లీహవ్యాధి, భ్రమ, అరోచకము, మేహము, గుల్మము, భగందరము, అర్శస్సు, ఉదరవ్యాధి, దగ్గు, ఆయాసము, గ్రహణీరోగము, కుష్ఠము, దురద, శాఖావాతము, మలబంధము, ఎక్కిళ్లు, బొల్లి, హలీమకము వీనిని వెంటనే నశింపజేయును. దీనిని సేవించుచు మాంసరసముతో కూడిన అన్నమును భుజించినచో వర్ణము, బలము, ఆయువు, ఓజస్సు కలవాడగును.

మండూరారిష్టము.

శ్లో॥ మణ్డూరస్య తు శుద్ధస్య తులార్ధం పరికల్పయేత్ । తద్వల్లోహస్య పత్రాణి తిలోత్సేధప్రమాణతః ॥ 1॥ గుడాజ్జీర్ణాత్తు పఞ్చాశత్కోలప్రస్థత్రయం తథా । నికుమ్భచిత్రకాభ్యాం చ పలే ద్వే ద్వే సుచూర్ణితే ॥ 2 ॥ పిప్పలీనాం విడఙ్గానాం కుడవం కుడవం పృథక్ । త్రీంశ్చాపి త్రిఫలాప్రస్థాన్ జలద్రోణే విపాచయేత్ ॥ 3 ॥ అర్ధమాసస్థితో ధాన్యే పేయోఽరిష్టః ప్రమాణతః। దోషానుభయతః స్రావ్య పాణ్డురోగం నియచ్ఛతి ॥4 ॥ కృమీనర్శాంసి కుష్ఠం చ కాసశ్వాసకఫామయాన్।ఏషోఽరిష్టస్తు మాణ్డూరశ్శ్లేష్మపాణ్డ్వామయాపహః ॥ 5 ॥

అ॥ శు॥ మాండూరము శుద్ధిచేయబడి నువ్వుగింజలంతచేయబడిన లోహపు రేకులు ప్రాతబెల్లము వీనిని ఏబదేసిపలములుగను, రేగుకాయలను మూడుప్రస్థములుగను నేపాళవిత్తులు చిత్రమూలము వీనిని రెండేసిపలములుగను, పిప్పళ్ళు వాయువిడంగములు వీనిని నాలుగేసిపలములుగను, త్రిఫలములను మూడుప్రస్థములుగను గ్రహించి ఒకద్రోణముజలమునందు కాచి ధాన్యమునందు పదునైదురోజులుంచవలయును. దీనిని తగుమోతాదుగ సేవించినయెడల దోషములను ఊర్ధ్వాధోమార్గములనుండి వెడలించి పాండురోగము, కృములు, అర్శస్సు, కుష్ఠము, దగ్గు, ఆయాసము, కఫవ్యాధులు, వంజా వీనిని నశింపజేయును.

బెల్లమును, కషాయము కాచినపిదప వేయుట సాంప్రదాయము. లేక "విపాచయేత్" కాచి అనుదాని స్థానమున "వినిక్షిపేత్" ఉంచి అనిసవరించుకొని అసవసంధానముగాచేయుట ఉత్తమమైనపద్ధతిగా కన్పట్టుచున్నది.

రోహీతకారిష్టము.

శ్లో॥ తులాద్వయం రోహితమూలకానాం ద్విద్రోణమాత్రేణ జలేన పక్త్వా । క్షేప్యం గుడస్య దిశతం పలానామష్టాదశ స్యుస్త్రిఫలాపలాని॥ 1॥ లవఙ్గజాతీఫలధాతకీనాం పలాని లోహస్య షడేవ దద్యాత్। దేయం చతుర్జాతకపఞ్చకోలం పృథక్పృథక్పఞ్చపలం తథైవ॥2॥ గుల్మజ్వరారోచకహృద్వికారభగన్దరప్లీహనిపీడితానామ్ । రక్తామయశ్వాసనిపీడితానాం సదాసవోఽయం విధినా ప్రయోజ్యః॥ 3॥

అ॥ రెండువందలపలముల మోదుగవేళ్ళపట్టను రెండుద్రోణముల నీటియందు కాచి యందు బెల్లమును రెండువందలపలములుగను, త్రిఫలములను పదునెనిమిదిపలములుగను, లవంగములు జాజికాయలు అరెపువ్వు వీనిని ఒక్కొక్క పలముగను, లోహమును ఆఱుపలములుగను, చాతుర్జాతకములు పంచకోలములు వీనిని ప్రత్యేకముగ అయిదేసిపలములుగను వేసి ఉంచవలయును. గుల్మము, జ్వరము, అరోచకము,

గుండెవ్యాధులు, భగందరము, ప్లీహవ్యాధులు, రక్తవ్యాధులు, శ్వాస వీనియందు దీనిని ఇయ్యవలయును.

వాసారిష్టము.

శ్లో॥ వాసకస్య తులే ద్వే తు ద్విద్రోణేఽపాం విపాచయేత్। ద్రోణార్ధశేషం తం జ్ఞాత్వా పూతే శీతే ప్రదాపయేత్॥ 1॥ గుడస్యైకాం తులాం తత్ర ధాతక్యాస్తు పలాష్టకమ్। త్రిపేమ్యాచ్చూర్ణీకృతం తస్మిన్ త్వగేలాపత్రకేసరమ్ ॥2॥కజ్కోలవ్యోషతోయాని పాలికాన్యుపకల్పయేత్। నిదధ్యాద్ఘృతభాణ్డే తు పక్షాదూర్ధ్వం తతః పిబేత్। వాసకాసవ ఇత్యేష సర్వశ్వాయథుగాశకః॥ 3॥

అ॥ రెండువందలపలముల అడ్డసరమును రెండుద్రోణముల నీటియందు వేసి అర్ధద్రోణము మిగులునట్లు కాచి వడపోసి చల్లారిన పిదప ఆకషాయమునందు బెల్లమును నూరుపలములుగను, అరెపువ్వును ఎనిమిదిపలములుగను, దాసెనచెక్క ఏలకులు ఆకుపత్రి నాగకేసరములు తక్కోలములు త్రికటుకములు కురువేరు వీని చూర్ణములను ఒక్కొక్క పలముగను వేసి నేతికుండయందుంచి పదునైదురోజులైన పిదప సేవింపవలయును. ఈ వాసారిష్టము సపుస్తనంజులను నశింపజేయును.

దగ్గు, ఆయాసము, క్షయ, రక్తపిత్తము, శ్లేష్మప్రకోపము మొదలగు వానిని గూడ నశింపజేయును.

అరిష్టసంధానాదివిషయములు

అరిష్టమునకు చెప్పబడిన కషాయద్రవ్యములను ఆయాభాగముల ప్రకారము తూచి వేఱువేఱుగనె బాగుగనలియకొట్టి గట్టిగానుండుమట్టికుండయందుగాని కళాయిగల (తగరముపూసిన) ఆయాపాత్రలయందుగాని వేయవలయును. ఆయాయోగములలో చెప్పబడినప్రకారముగగాని పరిభాషాప్రకారముగగాని సామాన్యముగ నాలుగురెట్లు గాని నీళ్లుపోసి ఆనీటియందు ఆవస్తువులను బాగుగ కలపవలయును. బాగుగనలియ గొట్టి నీటియందు బాగుగకలిపినచో కొంతవఱకు కాచినదానివలె తయారగును. కావున ఇట్లుచేయుట మంచిది. ఆవస్తువులను నీటియందు కలిపి యొకరోజునాన(ఊర) బెట్టి మఱునాడు సామాన్యపుమంటతో 1-2 ఝాములుకాచి యామఱునాడు పొంగులువచ్చులాగున 1-2 ఝాములు తీవ్రమైనమంట వేయవలయును. పిదప ఆయాయోగములయందు చెప్పబడిన ప్రకారముగగాని పరిభాషాప్రకారముగగాని నాల్గవవంతుగగాని కషాయము మిగులునట్లు సామాన్యపుమంటతో కాచవలయును. మొదట, కషాయముకాచదగినపాత్రకు పైనగాని లోపలగాని ప్రస్థాదిపరిమాణములను తెలియజేయు గుర్తులువేసి యా యా కషాయవస్తువులను వేసి పిదప మిగలవలసిన కషాయముయొక్క పరిమితిగల నీటిని పోసి పాత్రయందలి యే గుర్తువఱకు వచ్చినదియు జ్ఞాపకముంచుకొని పోయవలసిన మిగతా నీటినికూడ పోసి మొదట జ్ఞాపకముంచుకొనిన గుర్తు దగ్గఱకు వచ్చువరకు కాచవలయును,

లేక కషాయవస్తువులను వేసి పిదప మిగలవలసిన కషాయముతో సమానముగు నీటిని పోసి అందు కర్ర మొదలగువానిని ముంచి తీసి అక్కడ ఎంతవఱకు తడిసినదియు గుర్తుపెట్టి పోయవలసిన మిగతా నీటినికూడ పోసి ఆకర్రను ముంచి చూచుచు మొదట పెట్టిన గుర్తుదగ్గఱకు వచ్చువఱకు కాచవలయును. కొన్ని కషాయద్రవ్యములు ఉడికినపిదప పెద్దవై మొదట స్థలములో కొంత స్థలము నాక్రమించునవగుటచేతను, కషాయము చల్లారినకొలదియు కొంతతగ్గునట్టి స్వభావము కలదగుటచేతను పైన చెప్పిన రెండువిధములగు గుర్తులకును కొంతవఱకు పైభాగమున (హెచ్చుగ)నుండగనే కాచుట మాని నిప్పును చల్లార్చవలయును. మఱునాడు, చల్లారిన ఆకషాయమును బట్టతో వడగట్టి కుండయందుపోసి అందు బెల్లము, ఆరెపువ్వు, కల్కద్రవ్యములు మొదలగువానిని వేసి సంధిబంధనముచేసి ఆయాస్థలములయందుంచి వానివానికి చెప్పబడిన పరిమితకాలమైనపిదప తీయవలయును. దేశభేదముచేతను, మట్టిభేదముచేతను కుండలు దృఢత(గట్టితనము) యందు అనేకవిధములుగనుండును. కొన్ని కుండలు క్రొత్తవియైనను చమర్చును కొన్ని చమర్చును కొన్ని స్రవించును కొన్ని బొట్లుబొట్లుగా కాఱును. కొన్ని ధారలుగనే కాఱును. కావున మొదట, కుండను నీళ్లతో నానబెట్టుట గాని నీళ్లను లేక ఆయా కషాయములను కాచుట గాని వెలిగారమును నీటితో నూరి కుండకు లోపలను వెలుపలను పలచగపూసి సన్నపుమంటయందు కొద్దిగ వెచ్చచేయుటగాని మెత్తని సున్నమును బెల్లమును నూరి కుండ పైభాగమునకు పలచగపూసి ఆరినపిదప కొద్దిగ నీళ్లుపోసి పొగతోకూడిన కొద్దినిప్పులమీద కొద్దిగ వెచ్చచేయుట గాని సీమసున్నము (మెత్తని సిమ్మెంట్)ను బెల్లమును నీటితో పలచగ కలిపి కుండ పైభాగమునకు పలచగపూసి ఒకపూట ఎండయందెండించి కొద్దిగ నీళ్లుపోసి కొద్దిమంటయందు వెచ్చచేయుటగాని చేయవలయును. పిమ్మట అందలి తడి బాగుగ ఆరునట్లు ఎండయందెండింపవలయును. కుండయొక్క గట్టితనమును బట్టియు అవసరమును బట్టియు ఈవిధానములలో కొన్నిటిని గాని అ[illegible]ని చేయవలయును. నేతితో మాగినకుండలు శ్రేష్ఠమైనవి. కాని పెద్దవిదొ[illegible] దుర్లభము. పెద్దకుండకు నేతిని బాగుగపూసి మాగినపిదప దానినుపయోగింపవచ్చును. ఇదివఱలో అరిష్టసంధానములు చేసిన కుండలు చాల శ్రేష్ఠములుగ నుండును. అరిష్టసంధానములైన కొలదియు కుండలు గట్టిపడి మిక్కిలి శ్రేష్ఠములుగ నుండును. కావున పూర్వము సంధానము చేసిన కుండలను జాగ్రతచేయుచు వానియందే సంధానము చేయుచుండుట మిక్కిలి ప్రయోజనకారిగానుండును. సుమారు ఇరువదిశేర్ల (80 తులములు=1 శేరు) నీళ్లు పట్టుకుండను గట్టిగానుండు ఒకచుట్టకుదురునందు సమానముగనుంచి వడబోసిన కషాయము ఆకుండకు సగమువఱకు అనగా సుమారు పదిశేర్లుపోసి యందు నలియగొట్టిన బెల్లమునుగాని పంచదారనుగాని 3-4 వీశెలువేసి బాగుగకలిపి సామాన్యముగ (మెరుముగ) చూర్ణముచేయబడిన కల్కద్రవ్యములను వేసి కలపవలయును. ఈ కల్కద్రవ్యముల మొత్తము 20-25 తులములుండవలయును. పిదప సామాన్యముగ చూర్ణముచేయబడిన 20 తులముల ఆరెపువ్వును కలపవలయును. బాగుగ కలిపినను ఆరెపువ్వు పైకి తేలియుండును. ఆయాయోగములయందు, చెప్పబడియున్నయెడల తేనె ద్రాక్ష

పండ్లు మొదలగువానిని కూడ కలపవలయును. పిదప కుండమీద, దానిమూతితో సమానమగు మూకుడును బోర్లింపవలయును. మొదట, కుండను గరుకుగనున్న యొక రాతిమీద బోర్లించి మూతిదగ్గఱ రెండుచేతులతో పట్టుకొని ఆరాతిమీద కొద్దిగ నీళ్లుపోసిగాని పొడిగగాని నొక్కి రాచుచు మూతియందలి హెచ్చుతగ్గులు సమానమగువఱకు అరగతీయవలయును. పైనబోర్లించు మూకుడును కూడ ఈవిధముగనే అరగతీయవలయును. పిదప పుట్టమట్టినిగాని జిగురుకల ఎఱ్ఱమట్టినిగాని ముద్దగకలిపి కుండయు మూకుడును కలిసినచోట చుట్టను పైభాగము నందు కొంచెము దళసరిగ మిట్టపల్లములులేకుండ పూయవలయును. దానిమీద అంతను కప్పునట్లు చుట్టను, కొద్దిగ పలచగ చేయబడిన అమట్టిని ఒకటి రెండంగుళముల వెడల్పుగల గుడ్డకు పలుచగపూసి ఆగుడ్డను చుట్టవలయును. గుడ్డను ఏకముగగాని ముక్కలుగగాని 3-4 చుట్లు (పొరలు)వచ్చునట్లు చుట్టవలయును. గుడ్డను పీట మొదలగువానిమీద పఱచి మన్నుపూసిగాని పలచని మట్టియందుముంచి బాగుగకలిపిగాని చుట్టవలయును. చుట్టునప్పుడు గుడ్డ మడతలు పడకుండ సరిచేయుచుండవలయును. గుడ్డలయొక్క అంచులు కూడ దిగబడునట్లు చుట్టను నొక్కి రాయవలయును. పిదప పలుచని మట్టిని పైనపూసి సమానముగనుండునట్లు సరిచేయవలయును. ఈసంధానమును గాలివీచనట్టియు చెమ్మ(తడి)లేనట్టియు ఒకగదియందు చేసి ఉంచవలయును. లేక ధాన్యపురాశియందు అనగా ధాన్యముతో నిండినగదియందుగాని ధాన్యపుపురియందుగాని ధాన్యముయొక్క మధ్యయందుంచవలయును. లేక భూమియందుంచవలయును. అది ఎట్లనగా తడిలేనట్టియు, న[illegible] మొదలగువానికి సంబంధములేనట్టియు ప్రదేశమునందు గజము వెడల్పుగను, గజములోతుగను ఒకగోతినిత్రవ్వి [illegible]జాలు ఆరనిచ్చి పిదప ఆ గోతియందు సుమారు [illegible]గుఎత్తున [illegible]వేసి దానిమీద ఈస[illegible] సంపుటము చుట్టును [illegible] గోమయ్యనిండునవఱకు మ[illegible] వరిగడ్డి[illegible] 5-6 అంగుళముల ఎత్తున పొడిమట్టిని [illegible]వలయును. ఆప్రదేశము మీ[illegible]వర్షము [illegible] తగిన ఆవరణ ([illegible])ను ఏర్పాటు చేయవలయును. [illegible] యందుంచుటయే [illegible] సామాన్యమైయున్న[illegible] సంధా[illegible] కుండమీదబడినకషాయము మన్ను మొదలగువానిని [illegible] తుడువవలయును. కాగితపుముక్కమీద ఆ అరిష్టము పేరును [illegible] తేదీనికూడ వేసి ఆకుండకు [illegible]వలయును. [illegible] బయటికి స్రవించుచున్నను క్రమముగ నడియేతగ్గును. అట్లు తగ్గక[illegible] విశేషముగా స్రవించుచున్నను కుండను, సున్నమును బెల్లమును కలిపి నూరి పూయుటనుగాని పొడిసున్నము చల్లుటనుగాని తేనెమైనము అయాభాగములయందు అతికించుటనుగాని లేక యేయితరోపాయములనుగాని చేయవలయును. ఆయాయోగములయందు చెప్పబడిన ప్రకారముగగాని సుమారొక మాసమైనపిదపగాని సంధిబంధనమును జాగ్రతగవిప్పి ద్రావకముయొక్క పైభాగమునందు తెట్టుగాని బూజుగాని యున్నచో తీసివేసి అడుగుననున్న పదార్థము ద్రావకముతో కలియకుండ స్వచ్ఛమగు ద్రావకమునే యొక చిన్నపాత్రతో తీయుచు మఱియొకపాత్రలోనికి వడగట్టవలయును. అడుగున

నున్న మడ్డి ద్రావకములో కలియుటను ప్రారంభింపగనే ద్రావకమును తీయుట మాన వలయును. అస్వచ్ఛమగు ద్రావకమును (అరిష్టమును) జాడీయందుగాని పెద్దసీసాల యందుగాని పోసి మూతలుపెట్టి గాలితగులకుండ జాగ్రతచేయవలయును. వాడు నప్పుడు చిన్నసీసాలయందు పోసి ఉపయోగింపవలయును.

మోతాదు—½ తులము మొదలు 1 తులమువరకు మోతాదుచొప్పున రోజు కు 3 లేక 4 సార్లు సమానముగుగాని రెట్టింపగుగాని నీటియందుకలిపి సేవింపవలయును.

కుండ, కషాయము, బెల్లము, పంచదార, కల్కద్రవ్యములు, ఆరెపువ్వు, సంధి బంధనము, కాలము, మోతాదు మొదలగునవి పైనచెప్పిన ప్రకారముకంటె కొంచెము హెచ్చుఅయినను, కొంచెము తక్కువైనను నష్టము కలుగదు.

గద్య. ఇట్లు శ్రీ గోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తిమోడే
కుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీ పాదోపనామకుం
డును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుండును, సోమ
యాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తిముక్తాయమానుం
డును, సద్గురుసేవాసమాసాదితసాహితీశబ్దశాస్త్రాయుర్వేదా
దివిద్యానిధానుండును, భిషగ్వరాయుర్వేదభూషణాది
బిరుదావళీవిరాజమానుండును, విద్వత్ప్రభుసభాస్థా
నసన్మానసంభావితమానుండును, సకలసజ్జనవిధే
యుండును నగు కృష్ణమూర్తిశాస్త్రిచే
ప్రణీతంబైన ఆంధ్రభైషజ్యరత్నా
వళియందు అరిష్టమాల
సమాప్తము.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావళి

—* ఆసవమాల *—

అరవిందాసవము

శ్లో॥ అరవిన్దముశీరం చ కాశ్మరీం నీలముత్పలమ్ । మఞ్జిష్ఠైలాబలా మాంసీరమ్బుదం శారివాం శివామ్॥ 1॥ విభీతకీవచాధాత్రీశ్యఠీం శ్యామాం సునీలికామ్ । పటోలం పర్పటం పార్థం మధూకం మధుకం ముగామ్॥ 2॥ పలమానేన సంగృహ్య ద్రాక్షాయాః పలవింశతిమ్ । ధాతకీం షోడశపలాం జలద్రోణద్వయే క్షిపేత్ ॥ 3॥ శర్కరాయాస్తులాం తత్ర తులార్ధం మాక్షికస్య చ । మాసం సంస్థాపయేద్భాణ్డే మృత్తికావరినిర్మితే॥ 4॥ బాలానాం సర్వరోగఘ్నో బలపుష్ట్యగ్నివర్ధకః । అరవిన్దాసవః ప్రోక్త ఆయుష్యో గ్రహదోషహృత్॥ 5॥

అ॥ పద్మము వట్టివేళ్ళు పెగ్గుమ్మడు నల్లకలువ మంజిష్టి ఏలకులు ముత్తవపుల గము జటామాంసి తుంగగడ్డలు పాలసుగంధి కరక్కాయ తానికాయ వస సిరిక పప్పు కచ్చూరాలు నల్లతెగడ నీలియాకు చేదుపొట్ల పర్పాటకము మద్దిచెక్క యష్టి మధుకము ఇప్పపువ్వు మురయనెడిగంధద్రవ్యము వీనిని ఒక్కొక్కపలముగను, ద్రాక్షపండ్లను ఇరువదిపలములుగను, ఆరెపువ్వును పదునాఱుపలములుగను గ్రహించి రెండుద్రోణముల నీటియందు వేసి యందు నూఱుపలముల పంచదారను, ఏబదిపలముల తేనెను వేసి ఒకమట్టికుండయందుపోసి సంధిబంధనముచేసి యొకమాసముంచవలయును. ఈ అరవిందాసవము బాలురయొక్క సమస్తవ్యాధులను నశింపజేయును. బలమును, పుష్టిని, జఠరాగ్నిని, ఆయువును వృద్ధినొందించును. గ్రహదోషములను నశింపజేయును.

అహిఫేనాసవము.

శ్లో॥ తులాం మధూకమద్యస్య శుభే భాణ్డే పరిక్షిపేత్। వహ్నిఫేనస్య కుడవం ముస్తకం పలసమ్మితమ్॥ 1॥ జాతీఫలం చేన్ద్రయవం తథైలాం

తత్ర దాపయేత్ । రుద్ధ్వా భాణ్డం మాసమాత్రం యత్నతః పరిరక్షయేత్।
హన్త్యతీసారమత్యుగ్రం విషూచీమపి దారుణామ్॥ 2॥

అ॥ నూరుపలముల ఇప్పకల్లును (సారాయిని) మంచికుండయందు పోసి అందు నల్లమందును కుడవప్రమాణముగను, తుంగగడ్డలు జాజికాయలు కొడిశపాలవిత్తులు ఏలకులు వీనిని ఒక్కొక్క పలముగను వేసి సంధిబంధనముచేసి యొకమాసము జాగ్రతగ నుంచవలయును. ఇది మిక్కిలి కఠినమైన అతిసారమును, దారుణమైన విషూచిని (కలరాను) నశింపజేయును.

గ్రహణి, జిగటవిరేచనములు, పొడిదగ్గు, పొడిఆయాసము, శుక్రనష్టము మొదలగువానిని కూడ నశింపజేయును.

మోతాదు- 5 మొదలు 15 చుక్కలవఱకు 1-2 తులముల నీటిలో కలిపి సేవింపవలయును.

ఉశీరాసవము

శ్లో॥ ఉశీరం వాలకం పద్మం కాశ్మరీం నీలముత్పలమ్। ప్రియఙ్గుం పద్మకం లోధ్రం మఞ్జిష్ఠాం ధన్వయాసకమ్॥ 1॥ పాఠాం కిరాతతిక్తం చ న్యగ్రోధోదుమ్బరే శఠీమ్। పర్పటం పుణ్డరీకం చ పటోలం కాఞ్చనారకమ్॥ 2॥ జమ్బ్వాశాల్మలినిర్యాసం ప్రత్యేకం పలసంమితమ్। సర్వం సంచూర్ణితం కృత్వా ద్రాక్షాయాః పలవింశతిమ్॥ 3॥ ధాతకీం షోడశపలాం జలద్రోణద్వయే క్షిపేత్। శర్కరాయాస్తులాం దత్త్వా క్షౌద్రస్యార్ధతులాం తథా॥ 4॥ మాసం సంస్థాపయేద్భాణ్డే మాంసీమరిచధూపితే। ఉశీరాసవ ఇత్యేష రక్తపిత్తవినాశకః। పాణ్డుకుష్ఠప్రమేహార్శః కృమిశోథహరస్తథా॥ 5॥

అ॥ వట్టివేళ్ళు కురువేరు పద్మము పెగ్గుమ్మడు నల్లకలువ ప్రేంఖణము పద్మకాష్ఠము లొద్దుగ మంజిష్ఠి దురదగొండి చిరుబొద్ది నేలవేము మఱ్ఱిచెక్క మేడిచెక్క కచ్చూరాలు పర్పాటకము తెల్లతామర చేదుపొట్ల దేవకాంచనము నేరేడుచెక్క బూరుగబంక వీనిచూర్ణములను ఒక్కొక్క పలముగను, ద్రాక్షపండ్లను ఇరువదిపలములుగను, ఆరెపువ్వును పదునాఱుపలములుగను గ్రహించి రెండుద్రోణముల నీటియందు వేసి అందు నూరుపలముల పంచదారను, ఏబదిపలముల తేనెను వేయవలయును, దానిని జటామాంసి మిరియాలు వీనిచూర్ణములచే ధూపము వేయబడిన కుండయందొక మాసముంచవలయును. రక్తపిత్తము, పాండువు, కుష్ఠము, ప్రమేహము, మూలవ్యాధి, క్రిములు, నంజు వీనిని ఈఉశీరాసవము నశింపజేయును.

కనకాసవము.

శ్లో॥ సంక్షుద్య కనకం శాఖామూలపత్రఫలైస్సహ। తతశ్చతుః పలం గ్రాహ్యం వృషమూలత్వచస్తథా॥ 1॥ మధుకం మాగధీ వ్యాఘ్రీ

కేసరం విశ్వభేషజమ్। భార్గీ తాలీసపత్రం చ చూర్ణమేషాం పలద్వయమ్॥ 2॥ సంగృహ్య ధాతకీప్రస్థం ద్రాక్షాయాః పలవింశతిమ్। జలద్రోణద్వయం దత్త్వా శర్కరాయాస్తులాం తథా॥ 3॥ క్షౌద్రస్యార్ధతులాం చాపి సర్వం సమ్మిశ్ర్య యత్నతః। భాణ్డే నిక్షిప్య చావృత్య నిదధ్యాన్మాసమాత్రకమ్॥ 4॥ నిహన్తి నిఖిలాన్ శ్వాసాన్కాసం యక్ష్మాణమేవ చ। క్షతక్షీణం జ్వరం జీర్ణం రక్తపిత్తమురఃక్షతమ్॥ 5॥

అ॥ కొమ్మలు, వేళ్లు, ఆకులు, కాయలు వీనితోకూడిన ఉమ్మెత్తను దంచి దానిని నాలుగుపలములుగను, అడ్డసరపువేళ్ళపైబెరడును నాలుగుపలములుగను, యష్టిమధుకము పిప్పళ్ళు నేలమునగ నాగకేసరములు శొంఠి గంటుభారంగి తాలీసపత్రి వీనిచూర్ణములను రెండేసిపలములుగను, ఆరెపువ్వును ప్రస్థముగను, ద్రాక్షపండ్లను ఇరువదిపలములుగను, జలమును రెండుద్రోణములుగను, పంచదారను నూరుపలములుగను, తేనెను ఏబదిపలములుగను గ్రహించి కలిపి కుండయందుంచి సంధిబంధనముచేసి మాసముంచవలయును. ఇది సమస్తశ్వాసలను, దగ్గును, రాజయక్ష్మను, క్షతక్షీణమును, జీర్ణజ్వరమును, రక్తపిత్తమును, ఉరఃక్షతమును హరింపజేయును.

కర్పూరాసవము.

శ్లో॥ తులాం ప్రసన్నాం సంగృహ్య శుద్ధాం పలాష్టకం చోడుపతేః క్షిపేచ్చ। ఏలా చ ముస్తా ఘనశృఙ్గవేరే యవానికా వేల్లజమత్ర సర్వమ్॥ 1॥ పలప్రమాణం పిహితే చ భాణ్డే మాసం నిదధ్యాద్భిషగత్ర యత్నాత్। విషూచికాయాః పరమౌషధం తన్నిహన్తి చాన్యాన్వివిధాన్వికారాన్॥ 2॥

అ॥స్వచ్ఛమైన నూరుపలముల మద్యము (సారాయి)గ్రహించి యందు పచ్చకర్పూరమును ఎనిమిదిపలములుగను, సన్నయాలకులు తుంగగడ్డలు శొంఠి కరాసాని వాము వాయువిడంగములు వీనిని ఒక్కొక్కపలముగను వేసి కుండయందుంచి సంధిబంధనము చేసి యొకమాసము జాగ్రతగ నుంచవలయును. ఇది విషూచిక (కలరాకు) పరమౌషధము. అనేకవిధములగు ఇతరవ్యాధులనుకూడ నశింపజేయును.

జిగటవిరేచనములు, అజీర్ణవిరేచనములు, గ్రహణి, నీళ్ళవిరేచనములు, దగ్గు మొదలగు వ్యాధులనుగూడ నశింపజేయును.

మోతాదు ½ తు॥ మొదలు 1 తు॥ వఱకు 2-3 తులముల నీటిలో కలిపి సేవింపవలయును.

చందనాసవము

శ్లో॥ చన్దనం వాలకం ముస్తం గమ్భారీం నీలముత్పలమ్। ప్రియఙ్గుం పద్మకం లోధ్రం మఞ్జిష్ఠాం రక్తచన్దనమ్॥ 1॥ పాఠాం కిరాతతిక్తం

చ న్యగ్రోధం పిప్పలం శటీమ్ । పర్పటం మధుకం రాస్నాం పటోలం కాఞ్చనారకమ్॥ 2॥ ఆమ్రత్వచం మోచరసం ప్రత్యేకం పలమాత్రకమ్ । ధాతక్యాః షోడశపలాం ద్రాక్షాయాః పలవింశతిమ్॥ 3॥ జలద్రోణద్వయే క్షిప్త్వా శర్కరాయాస్తులాం తథా । గుడస్యార్ధతులాం చాపి మాసం భాణ్డే నిధాపయేత్॥ 4॥ చన్దనాసవ ఇత్యేష శుక్రమేహవినాశకః। బలపుష్టికరో హృద్యో వహ్నిసందీపకః పరః ॥5॥ అభిష్యన్ద్యతితీక్ష్ణం చ పానాన్నం వహ్నిసూర్యయోః।సంతాపం స్త్రీప్రసక్తిం చ వేగరోధం ప్రజాగరమ్ ॥6॥ క్రోధం శోకం దివానిద్రాం లఙ్ఘనం చాతిచిన్తనమ్। అత్యాలస్యమసత్సఙ్గం శుక్రమేహీ వివర్జయేత్ ॥7॥ సుపాచ్యం శుక్రకృచ్చాన్నం సత్సంసక్తిశ్చ సత్కథా। శాన్తిగ్రన్థస్యాధ్యయనం హితాన్యత్రేశచిన్తనమ్॥ 8॥

అ॥ మంచిగంధము వట్టివేరు తుంగగడ్డలు పెగ్గుమ్ముడు నల్లకలువ ప్రేంఖణము పద్మకాష్టము లొద్దుగ మంజిష్టి ఎఱ్ఱచందనము చిరుబొద్ది నేలవేము మఱ్ఱిపట్ట రావిపట్ట కచ్చూరాలు పర్పాటకము యష్టిమధుకము సన్నరాష్ట్రము చేదుపొట్ల దేవకాంచనము మామిడిపట్ట బూరుగబంక వీనిని ఒక్కొక్క పలముగను, ఆరెపువ్వును పదునారుపలములుగను, ద్రాక్షపండ్లను ఇరువదిపలములుగను పంచదారను నూరుపలములుగను, బెల్లమును ఏబదిపలములుగను గ్రహించి రెండుద్రోణముల నీటియందు వేసి కుండయందు పోసి యొకమాసముంచవలయును. ఈ చందనాసవము శుక్రమేహమును నశింపజేయును. బలమును, పుష్టిని, హృదయమునకు హితమును, అగ్నిదీప్తిని కలుగజేయును. శుక్రమేహముకలవాడు శ్లేష్మవర్ధకములైనట్టియు మిక్కిలి తీక్ష్ణగుణము కలిగినట్టియు అన్నపానములను, అగ్నియొక్కయు సూర్యునియొక్కయు తాపమును (వేడిమిని), స్త్రీప్రసంగమును, వేగరోధమును, జాగరణమును, కోపమును, దుఃఖమును, పగటినిద్రను, లంఘనమును, మిక్కిలి ఆలోచనను, మాంద్యమును, దుష్టసహవాసమును విడిచిపెట్టవలయును. చక్కగ పచింపచేయబడినట్టియు శుక్రమును వృద్ధిచేయునట్టియు ఆహారమును, సజ్జనసహవాసమును, మంచి కథలును, శాంతిప్రధానములగు గ్రంథములయొక్క అధ్యయనమును, ఈశ్వరధ్యానమును హితకరములుగానుండును.

సెగ, రక్తప్రదరము, శ్వేతప్రదరము, రక్తపిత్తము, హృద్రోగము మొదలగు ఉష్ణప్రధాన వ్యాధుల నన్నిటినికూడ నశింపజేయును.

పత్రాంగాసవము.

శ్లో॥ పత్రాఙ్గం ఖదిరం వాసాం శాల్మలీకుసుమం బలామ్। భల్లాతకం సారిబే ద్వే జపాకుసుమమస్ఫుటమ్ ॥1॥ ఆమ్రాస్థి దార్వీం భూనిమ్బము ఫేనఫంజీరకమ్ । లోహం రసాఞ్జనం బిల్వం కేశరాజం త్వచం తథా ॥2॥

కుఙ్కుమం దేవకుసుమం ప్రత్యేకం పలసమ్మితమ్। సర్వం సుచూర్ణితం కృత్వా ద్రాక్షాయాః పలవింశతిమ్ ॥ 3॥ ధాతకీం షోడశపలాం జలద్రోణద్వయే క్షిపేత్ । శర్కరాయాస్తులాం దత్వా క్షౌద్రస్యార్ధతులాం తథా॥ 4 ॥ ఏకీకృత్య క్షిపేద్భాణ్డే సదధ్యాన్మాసమాత్రకమ్ । హన్త్యుగ్రం ప్రదరం శ్వేతమరుణం చ సవేదనమ్ । జ్వరం పాణ్డుం తథా శోఫం మన్దాగ్నిత్వమరోచకమ్॥5॥

అ॥ ఎఱ్ఱచందనము చంద్ర అడ్డసరము బూరుగపుష్పములు ముత్తవపులగము జీడిగింజలు నల్లసుగంధిపాల తెల్లసుగంధిపాల బాగుగవికసింపని జపా (మందార) పుష్పము మామిడిపప్పు మ్రానుపసుపు నేలవేము పొన్నుకాయ(నల్లమందుచెట్టుకాయ) జీలకఱ్ఱ లోహము రసాంజనము మారేడు గుంటగలగర దాసెనచెక్క కుంకుమపువ్వు లవంగములు వీనిచూర్ణములను ఒక్కొక్కపలముగను, ద్రాక్షపండ్లను ఇరువదిపలములుగను, ఆరెపువ్వును పదునారుపలములుగను గ్రహించి రెండుద్రోణములనీటియందుకలిపియందు పంచదారను నూరుపలములుగను, తేనెను ఏబదిపలములుగను వేసి ఏకముగా కలిపి కుండయందు పోసి యొకమాసముంచవలయును. తీవ్రమైనట్టియు బాధతోకూడినట్టియు శ్వేతప్రదరమును, అట్టిరక్తప్రదరమును, జ్వరమును, పాండువును, నంజును, అగ్నిమాంద్యమును, అరుచిని హరింపజేయును.

మృగమదాసవము

శ్లో॥ మృతసంజీవనీ గ్రాహ్యా పఞ్చాశత్పలసంమితా । తదర్ధం మధు సంగ్రాహ్యం తోయం మధుసమం తథా॥1 ॥ కస్తూరీకుడవం తత్ర మరిచం దేవపుష్పకమ్। జాతీఫలం పిప్పలీ త్వగ్భాగాన్ద్విపలికాన్ క్షిపేత్॥ 2 ॥ భాణ్డే సంస్థాప్య రుద్ధ్వా చ నిదధ్యాన్మాసమాత్రకమ్। విషూచికాయాం హిక్కాయాం త్రిదోషప్రభవే జ్వరే । వీక్ష్య కోష్ఠం బలం చైవ భిషఙ్మాత్రాం ప్రయోజయేత్॥ 3 ॥

అ॥ మద్యమును (సారాయిని) ఏబదిపలములుగను, తేనెను ఇరువదియైదుపలములుగను, జలమును ఇరువదియైదు పలములుగను గ్రహించి ఏకముగా కలిపి యందు కస్తూరిని నాలుగుపలములుగను, మిరియాలు లవంగములు జాజికాయలు పిప్పళ్ళు దాసెనచెక్క వీనిని రెండేసిపలములుగను వేసి కుండయందుపోసి సంధిబంధనము చేసి యొకమాసముంచవలయును. విషూచి(కలరా), ఎక్కిళ్ళు, త్రిదోషములవలనపుట్టు జ్వరము వీనియందు కోష్టమును బలమును అనుసరించి దీనిని తగుమోతాదుగ సేవింపవలయును.

లోహాసవము.

శ్లో॥ లోహచూర్ణం త్రికటుకం త్రిఫలా చ యవానికా। విడఙ్గం

ముస్తకం। చిత్రం చతుస్సంఖ్యాపలం క్షిపేత్ ॥ 1 ॥ చూర్ణీకృత్య తతః క్షౌద్రం చతుష్షష్టిపలం పృథక్। దద్యాద్గుడతులాం తత్ర జలద్రోణద్వయం తథా ॥ 2 ॥ ఘృతభాండే వినిక్షిప్య నిదధ్యాన్మాసమాత్రకమ్। లోహాసవమముం మర్త్యః పిబేద్వహ్నికరం పరమ్ ॥ 3 ॥ పాణ్డుశ్వయథుగుల్మాని జఠరాణ్యర్శసాం రుజమ్। ప్లీహామయం జ్వరం జీర్ణం కాసం శ్వాసం భగన్దరమ్। అరోచకం చ గ్రహణీం హృద్రోగం చ వినాశయేత్ ॥4॥

ఆ॥ లోహరజను త్రికటుకములు త్రిఫలములు వరాసానివాము వాయువిడంగములు తుంగగడ్డలు చిత్రమూలము వీని చూర్ణములను నాలుగేసిపలములుగను, తేనెను అరువదినాలుగుపలములుగను, బెల్లమును నూరుపలములుగను, నీటిని రెండుద్రోణములుగను గ్రహించి నేతితో మాగిన కుండయందు పోసి యొకమాసముంచవలయును. ఈ లోహాసవము అగ్నిదీప్తిని కలిగించును. పాండువు, నంజు, గుల్మము, ఉదరవ్యాధులు, మూలవ్యాధి, ప్లీహవ్యాధి, జీర్ణజ్వరము, దగ్గు, ఆయాసము, భగందరము, అరోచకము, గ్రహణి, హృద్రోగము వీనిని నశింపజేయును.

దీనియందు ఆరెవుప్పుకూడ వేయవలయును. లోహరజనును, ఇందుచెప్పబడిన ప్రమాణముకంటె నాలుగురెట్లు వేసినచో బాగుగ పనిచేయును లోహరజను ఆసవములో కఱగి పోవును. ఇది వేడిచేయకుండ పైనచెప్పబడిన వ్యాధులయందు చక్కగ పనిచేయును. రక్తమును వృద్ధినొందించును.

శారిబాద్యాసవము

శ్లో॥ శారివాం ముస్తకం లోధ్రం న్యగ్రోధం పిప్పలం శటీమ్। అనన్తాం పద్మకం వాలం పాఠాం ధాత్రీం గుడూచికామ్॥ 1॥ ఉశీరం చన్దనద్వన్ద్వం యవాసీం కటురోహిణీమ్। పత్రమేలాద్వయం కుష్ఠం స్వర్ణపత్రీం హారీతకీమ్ ॥2॥ ఏషాం చతుఃపలాన్భాగాన్ సూక్ష్మచూర్ణీకృతాన్ శుభాన్। జలద్రోణద్వయే క్షిప్త్వా దద్యాద్గుడతులాత్రయమ్॥3॥ పలాని దశ ధాతక్యా ద్రాక్షాం షష్టిపలాం తథా। మాసం సంస్థాపయేద్భాణ్డే సంవృతే మృణ్మయే శుభే ॥ 4 ॥ శారిబాద్యాసవస్యాస్య పానాన్మేహాశ్చ వింశతిః ।శరావికాదయస్సర్వాః పిడకాస్తత్కృతాశ్చ యాః॥ 5 ॥ ఉపదంశికరోగాశ్చ వాతరక్తం భగందరమ్।సర్వ ఏతే శమం యాన్తి వ్యాధయో నాత్ర సంశయః॥ 6 ॥ పానమన్నమభిష్యన్ది రూక్షం తీక్ష్ణం చ దుర్జయమ్। వేగరోధం వ్యవాయం చ వ్యాయామం నిశి జాగరమ్॥7॥సురాం సుతీక్ష్ణాం మత్స్యాంశ్చ పలాణ్డుం చ రసోనకమ్। త్యజేత్సూర్యాగ్నిసంతాపం ప్రమేహపిడకాతురః॥ 8 ॥

ఆ॥ నల్లసుగంధిపాల తుంగగడ్డలు లొద్దుగ మఱ్ఱిపట్ట రావిపట్ట కచ్చూరాలు తెల్లసుగంధిపాల పద్మకాష్ఠము కురువేరు చిరుబొద్ది ఉసిరికపప్పు తిప్పతీగ వట్టివేళ్లు తెల్లచందనము ఎఱ్ఱచందనము వరాసానివాము కటుకరోహిణి లవంగపత్రి చిన్నఏలకులు పెద్దఏలకులు చెంగల్వకోష్టు సునాముఖి కరక్కాయ స్వచ్ఛమైన వీనిని నాలుగేసి పలములుగ గ్రహించి మెత్తగ చూర్ణముచేసి ఆ చూర్ణములను రెండు ద్రోణముల నీటియందు వేసి యందు మూడువందలపలముల బెల్లమును, పదిపలముల ఆరెపువ్వును, అరువదిపలముల ద్రాక్షపండ్లను కలిపి మంచి మట్టికుండయందు పోసి సంధిబంధనముచేసి యొక మాసముంచవలయును. ఈ శారిబాద్యాసవమును సేవించినచో ఇరువది మేహములు, శరావిక మొదలగు మేహపిడకలు, ఉపదంశ(కొఱుకు)సంబంధమగు వ్యాధులు, వాతరక్తము, భగందరము వీనిని నిశ్చయముగా శాంతినొందించును. శ్లేష్మవర్ధకమైనట్టియు రూక్షగుణమును తీక్ష్ణగుణమును కలిగినట్టియు త్వరగా జీర్ణముకానట్టియు అన్నపానములను, వేగరోధమును, మైథునమును, వ్యాయామమును, రాత్రిజాగరణమును, తీక్ష్ణమగు మద్యమును, మత్స్యములను, నీరుల్లిని, వెల్లుల్లిని, సూర్యునియొక్కయు అగ్నియొక్కయు వేడిమిని ప్రమేహ పిడకవ్యాధికలవాడు విడిచిపెట్టవలయును.

రక్తసంబంధమైనట్టియు చర్మసంబంధమైనట్టియు సమస్తవ్యాధులనుకూడ నశింపజేయును.

—* అనుబంధములు *—

కుమార్యాసవము (రెండవది)

శ్లో॥ రసస్తులార్ధం కౌమారస్తదర్ధగుడమిశ్రితః। చాతుర్జాతలవఙ్గానాం సైన్ధవస్య నిశాద్వయోః ॥1॥ కుబేరకృష్ణామరిచధాతకీనాం పలం పలమ్। పథ్యాచూర్ణం పలయుగం పలం చాక్లకస్య తు ॥2॥ ఉగ్రగన్ధాజాతిపత్రీవిడఙ్గానాం పలం పలమ్। ఏకీకృత్య శుచౌ భాణ్డే పక్షమేకం నిధాపయేత్॥ 3॥ పలార్ధం భక్షయేన్నిత్యం గుల్మోదావర్తనాశకః। ఆధ్మానం పార్శ్వశూలం చ జఠరార్తిం కఫం హరేత్ ॥4॥ మన్దాగ్నిం శమయేచ్ఛ్వాసం కాసం హిక్కాం క్షయం తథా। యకృత్ప్లీహం తథా శోఫం నాశయత్యేవ సేవితః॥ 5 ॥

ఆ॥ ఏబదిపలముల కలుబందరసమునందు, బెల్లమును ఇరువదియైదు పలములుగను, చాతుర్జాతములు లవంగములు సైంధవలవణము పసుపు మ్రానుపసుపు చెంగల్వకోష్టు పిప్పళ్ళు మిరియాలు ఆరెపువ్వు వీనిని ఒక్కొక్కపలముగను, కరక్కాయచూర్ణమును రెండుపలములుగను, అక్కలకఱ్ఱ వస జాపత్రి వాయువిడంగములు వీనిని ఒక్కొక్కపలముగను వేసి ఏకముగకలిపి శుభ్రమైనకుండయందు పోసి పదునైదురోజులుంచవలయును. దీనిని అర్ధపలపరిమితిగ సేవించినయెడల గుల్మము, ఉదావర్తము,

కడుపుబ్బరము, పార్శ్వశూల, ఉదరవ్యాధి, కఫవ్యాధులు, అగ్నిమాంద్యము, అయాసము, దగ్గు, ఎక్కిళ్లు, క్షయ, యకృద్వ్యాధులు, ప్లీహవ్యాధులు, నంజు వీనిని నశింపజేయును.

శ్వేతప్రదరము, రక్తప్రదరము, ప్రమేహములు, సెగ మొదలగు వ్యాధులనుగూడ నశింపజేయును.

నాలికేరాసవము

శ్లో॥ నాలికేరోదకం చైవ ద్రోణమాత్రం ప్రదాపయేత్। ఇక్షోరసస్య ద్రోణార్ధం శాల్మలీరసప్రస్థకమ్॥ 1 ॥ దశమూలరసస్యాపి ప్రస్థమాత్రం తథైవ చ। ఘృతభాణ్డే వినిక్షిప్య మధ్యే చూర్ణం నివేశయేత్॥ 2 ॥ చాతుర్జాతకధాతక్యోః పలాన్ షోడశసంఖ్యయా। శాణమాత్రా తు కస్తూరీ కేసరం నాగరం తథా॥ 3 ॥ చన్దనం దేవపుష్పం చ పలమాత్రం పృథక్పృథక్ । మాసాదూర్ధ్వం పిబేచ్చాయం రూపే కామసమో భవేత్॥ 4 ॥ వృద్ధోఽపి తరుణీం గచ్ఛేత్ షణ్డోఽపి పురుషాయతే। వలీపలితసన్త్యక్తశ్శతాయుశ్చ భవేన్నరః। నాలికేరాసవః ప్రోక్తశ్శమ్భునా పరమేష్ఠినా॥ 5 ॥

అ॥ ఒకద్రోణము కొబ్బరికాయనీళ్లు, అర్ధద్రోణము చెఱుకురసము, ఒకప్రస్థము బూరుగరసము, ఒకప్రస్థము దశమూలరసము వీనిని నేతితోమాగినపాత్రయందు పోసియందు చాతుర్జాతకచూర్ణమును ఆరెపువ్వుచూర్ణమును ప్రత్యేకముగా పదునాఱుపలములుగను, కస్తూరిని శాణప్రమాణముగను, నాగకేసరములు గ్రంధితగరము మంచిగంధము లవంగములు వీనిని ఒక్కొక్కపలముగను వేసి యొకమాసముంచవలయును. పిదప దీనిని సేవించినచో మన్మథునితోసమానమైన సౌందర్యముకలవాడగును. ముసలివాడు కూడ స్త్రీలోరమింపగల శక్తికలవాడగును. నపుంసకుడు పుంస్త్వమునొందును. ఇది శరీరము ముడతలుపడుటను, వెంట్రుకలు నెరయుటను పోగొట్టును. నూరుసంవత్సరములు జీవించునట్లు చేయును. ఈనాలికేరాసవము ఈశ్వరునిచే చెప్పబడినది.

పిప్పల్యాసవము.

శ్లో॥ పిప్పలీలోధ్రమరిచపాఠాధాత్ర్యేలవాలుకమ్ । చవ్యచిత్రకజన్తుఘ్నక్రముకోశీరచన్దనమ్॥ 1॥ముస్తాప్రియఙ్గులవలీహరిద్రామిసిపేలవమ్। పత్రత్వక్కుష్ఠతగరం నాగకేసరసంయుతమ్॥ 2 ॥ ఏషామర్ధపలాన్భాగాన్ద్రాక్షాం షష్టిపలాం క్షిపేత్।పలాని దశ ధాతక్యా గుడస్య చ శతత్రయమ్।చతోయద్రోణద్వయే సిద్ధో భవత్యేవమ్సుఖావహః। గ్రహణీపాణ్డురోగార్శః కాసగుల్మోదరాపహః। పిప్పల్యాదిరరిష్టోఽయం క్షయక్షయకరః పరమ్॥4॥

అ॥ పిప్పళ్లు లొద్దుగచెక్క మిరియాలు చిరుబొద్ది ఉసిరిక కూతురుబుడమ చవ్యము చిత్రమూలము వాయువిడంగములు పోకపండ్లు వట్టివేరు చందనపుపొట్టు తుంగగడ్డలు ప్రేంఖణము ఏలకాయలు పసుపు అడవిసదాప నాగరముస్తలు అపపత్రి దాసెనచెక్క చెంగల్వకోష్టు నాగకేసరములు వీనిని ఒక్కొక్క అర్ధపలము గను, ద్రాక్షపండ్లను అఱువదిపలములుగను, ఆరెపువ్వును పదిపలములగను, బెల్లమును మూడువందలపలములుగను గ్రహించి రెండుద్రోణముల నీటియందు వేయవలయును. తయారైన ఇది సుఖమును కలిగించును. గ్రహణి, పాండురోగము, అర్శస్సు, దగ్గు, గుల్మము, ఉదరవ్యాధి, క్షయ వీనిని ఈ పిప్పల్యరిష్టము నశింపజేయును.

భృంగరాజాసవము.

శ్లో॥ భృఙ్గరాజరసద్రోణం గుడస్య ద్వితులాం తథా । హరీతకీనాం ప్రస్థార్ధం స్నిగ్ధే భాణ్డే నివేశయేత్ । జాతే హ్యాస్మిన్పునర్దత్వా పిప్పల్యాశ్చ పలద్వయమ్ । జాతీఫలం లవఙ్గాని త్వగేలాపత్రకేసరమ్ ॥2॥ పక్షాదూర్ధ్వం పిబేదేనం మాత్రయా చ యథాబలమ్ । ధాతుక్షయం జయేత్ప్రీతః కాసం పఞ్చవిధం తథా॥ 3 ॥ కృశానాం చ మహాపుష్టిం కురుతే చ మహాబలమ్ । కామవృద్ధిం కరోత్యేవ వన్ధ్యానాం పుత్రదో భవేత్॥ 4 ॥

అ॥ ఒకద్రోణము గుంటగలగరసము, రెండువందలపలములబెల్లము, అర్ధప్రస్థము కరక్కాయచూర్ణము వీనిని చమురుకుండయందు వేయవలయును. తయారైనపిదప దీనియందు పిప్పళ్లు జాజికాయలు లవంగములు దాసెనచెక్క ఏలకులు లవంగపత్రి నాగకేసరములు వీనిని రెండేసిపలములచొప్పున వేసి పదునైదురోజులుంచవలయును. బలమునకుసరించి దీనిని తగు మోతాదుతో సేవించినచో ధాతుక్షయను, అయిదువిధములగు దగ్గును జయించును. కృశించినవారలకు పుష్టిని బలమును అధికముగా కలుగజేయును.సంభోగేచ్ఛను వృద్ధినొందించును.సంతానములేనివారలకు సంతానమునిచ్చును.

ఇందు ఆరెపువ్వునుకూడ కలుపుట శ్రేష్ఠము.

నంజు, పాండువు, జీర్ణజ్వరము మొదలగువానిని గూడ నశింపజేయును.

ఆసవసంధానాదివిషయములు.

ఆసవమునకు కషాయమక్కఱలేదు. అయారసములయందుగాని జలమునందుగాని కల్కద్రవ్యములు మొదలగువానిని వేసి సంధిబంధనము మొదలగువానిని చేయవలయును. కుండ, కుండస్రవింపకుండ చేయవలసిన విధానములు, ద్రవము, బెల్లము, కల్కము, ఆరెపువ్వు, సంధిబంధనము, కాలము, తీయుట, మోతాదు మొదలగునవన్నియు అరిష్టమునకువలెనే యని గ్రహింపవలయును. అయారసములయందుగాక కేవలజలమునందే కల్కద్రవ్యములను వేయునెడల అరిష్టమునందుకంటె హెచ్చుగ (30-40 తులములవఱకు) కల్కద్రవ్యముల మొత్తమును వేయవలయును.

గద్య. ఇట్లు శ్రీగోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తి
మోడేకుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీపాదోప
నామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుం
డును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తి
ముక్తాయమానుండును, సద్గురుసేవాసమాసాదితసాహితీ
శబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానుండును, భిషగ్వ
రాయుర్వేదభూషణాదిబిరుదావళీవిరాజమానుం
డును, విద్వత్ప్రభుసభాస్థానసన్మానసంభాజనుం
డును, సకలసజ్జనవిధేయుండును నగు
కృష్ణమూర్తిశాస్త్రిచే ప్రణీతంబైన
ఆంధ్రభైషజ్యరత్నావళియందు
ఆసవమూల
సమాప్తము.

ఓమ్

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్ర భైషజ్యరత్నావళి.

—* కషాయమాల *—

ఆమ్రాదికషాయము.

శ్లో॥ ఆమ్రజమ్బ్వాత్వచః క్వాథం లేహయేల్లాజసక్తుభిః । అనేన లీఢమాత్రేణ గర్భిణీగ్రహణీం జయేత్ ॥ 1 ॥

ఆ॥ మామిడిపట్ట నేరేడుపట్ట వీనికషాయమునందు పేలపుపిండిని చిక్కగకలిపి సేవించినచో గర్భిణీస్త్రీయొక్క గ్రహణిని వెంటనే నశింపజేయును.

కుటజాదికషాయము.

శ్లో॥ కుటజం దాడిమం ముస్తం ధాతకీబిల్వవాలకమ్। లోధ్రచన్దనపాఠాశ్చ కషాయం మధునా పిబేత్ ॥1॥ సామే శూలే చ రక్తే చ పిచ్ఛాస్రావే చ శస్యతే। కుటజాదిరితి ఖ్యాతస్సర్వాతీసారనాశకః ॥2॥

ఆ॥ కొడిశపాల దానిమ్మబెరడు తుంగగడ్డలు ఆరెపువ్వు మారేడు మరువేరు లొద్దుగ మంచిగంధము చిరుబొద్ది వీనికషాయమునందు తేనెవేసి సేవించినయెడల ఆమము శూల రక్తము జిగురు వీనితోకూడిన విరేచనములను, సమస్తాతీసారములను ఈ కుటజాదికషాయము నశింపజేయును.

గుడూచ్యాదికషాయము.

శ్లో॥ గుడూచీ నిమ్బధన్యాకం పద్మకం రక్తచన్దనమ్। ఏష సర్వాన్ జ్వరాన్హన్తి గుడూచ్యాదిస్తు దీపకః । హృల్లాసారోచకచ్ఛర్దిపిపాసాదాహనాశకః ॥1॥

ఆ॥ తిప్పతీగ వేపచెక్క ధనియాలు పద్మకాష్ఠము ఎఱ్ఱచందనము వీనికషాయము సమస్తజ్వరములను పోగొట్టును. ఈ గుడూచ్యాదికషాయము అగ్నిదీప్తిని చేయును. హృల్లాసము, అరోచకము, వాంతి, దప్పిక, తాపము వీనిని పోగొట్టును.

ఛిన్నోద్భవాదికషాయము.

శ్లో॥ ఛిన్నోద్భవా నిమ్బపటోలపత్రం ఫలత్రికం సుక్వథితం సుశీ

తమ్। తృష్ణాదాన్వితం పీతమనేకరూపం సుదారుణం హన్తి తదమ్లపిత్తమ్॥1

ఆ॥ తిప్పతీగ వేపచెక్క చేదుపొట్ల త్రిఫలములు వీనిని బాగుగ కాచి చల్లారినపిదప ఆకషాయమునందు తేనెను వేసి సేవించినయెడల సమస్తవిధములైనట్టియు, కఠినమైనట్టియు అమ్లపిత్తమును పోగొట్టును.

దశమూల్యాదికషాయము.

శ్లో॥ దశమూల్యమృతైరణ్డరాస్నానాగరదారుభిః। క్వాథో రుబుకతైలేన సామం హన్త్యనిలం గురుమ్॥ 1 ॥

ఆ॥ దశమూలములు తిప్పతీగ ఆముదపువేళ్ళు సన్నరాష్ట్రము శుంఠి దేవదారు వీని కషాయమునందు ఆముదమును వేసి సేవించినయెడల కఠినమైన ఆమవాతమును పోగొట్టును.

ధాత్ర్యాదికషాయము.

శ్లో॥ ధాత్రీ ద్రాక్షా విదారీ చ యష్ట్యాహ్వా గోక్షురం తథా॥1॥ ఏభిః కషాయం విపచేత్పిబేచ్ఛీతం సశర్కరమ్। అపి యోగశతాసాధ్యం మూత్రకృచ్ఛ్రం జయేల్లఘు॥1॥

ఆ॥ ఉసిరికపప్పు ద్రాక్షపండ్లు నేలగుమ్మడి అతిమధురము పల్లేరు వీనికషాయమునందు చల్లారినపిదప పంచదారనువేసి సేవించినయెడల అనేకయోగములచేనైనను తగ్గని మూత్రకృచ్ఛ్రము వెంటనే నశించును.

పటోలాదికషాయము.

శ్లో॥ పటోలకటుకాభీరుత్రిఫలామృతసాధితమ్। క్వాథం పీత్వా జయేజ్జన్తుస్సదాహం వాతశోణితమ్॥ 1 ॥

ఆ॥ చేదుపొట్ల కటుకరోహిణి పిల్లిపీచర త్రిఫలములు తిప్పతీగ వీనికషాయమును సేవించినచో తాపముతోకూడిన వాతరక్తము నశించును.

పునర్నవాష్టకషాయము.

శ్లో॥ పునర్నవానిమ్బపటోలశుణ్ఠీతిక్తామృతాదార్వ్యభయాకషాయః। సర్వాఙ్గశోథోదరపార్శ్వశూలశ్వాసాన్వితం పాణ్డుగదం నిహన్తి॥1॥

ఆ॥ గలిజేరు వేపచెక్క చేదుపొట్ల శుంఠి కటుకరోహిణి తిప్పతీగ మ్రానుపసుపు కరక్కాయ వీనికషాయము సర్వాంగశోథ(సర్వశరీరమును వ్యాపించినవాపు)ను, ఉదరవ్యాధిని, పార్శ్వశూలను, శ్వాసను, పాండురోగమును నశింపజేయును.

మధుకాదికషాయము.

శ్లో॥ మధుకం చన్దనం ముస్తం ధాత్రీ ధాన్యమశీరకమ్। ఛిన్నోద్భవా పటోలం చ క్వాథస్సమధుశర్కరః॥ 1 ॥ జ్వరమష్టవిధం హన్తి

సంతాపాద్యం సుదారుణమ్। వాతికం పైత్తికం చైవ శ్లైష్మికం సాన్నిపాతికమ్॥ 2 ॥

ఆ॥ అతిమధురము మంచిగంధము తుంగగడ్డలు ఉసిరికపప్పు ధనియాలు వట్టివేళ్లు తిప్పతీగ చేదుపొట్ల వీనికషాయమునందు తేనెను పంచదారను కలిపి సేవించినచో ఎనిమిదివిధములైన జ్వరమును, తాపముతోకూడిదారుణమైన జ్వరమును వాతిక పైత్తిక శ్లైష్మిక సాన్నిపాతిక జ్వరములును నశించును.

ముద్గాదికషాయము.

శ్లో॥ కషాయో భృష్టముద్గస్య సలాజమధుశర్కరః। ఛర్ద్యతీసారతృడ్దాహజ్వరఘ్నస్సంప్రకాశితః॥1॥

ఆ॥ వేయించినపెసలయొక్క కషాయమునందు వరిపేలాలను, తేనెను, పంచదారను కలిపి సేవించినచో వాంతి, అతిసారము, దప్పిక, తాపము, జ్వరము వీనిని నశింపజేయును.

రాస్నాదికషాయము.

శ్లో॥ రాస్నాయష్ట్యమృతైరణ్డబలాగోక్షురసాధితః। క్వాథోఽన్త్రవృద్ధిం హన్త్యాశు రుబుతైలేన మిశ్రితః॥1॥

ఆ॥ సన్నరాష్ట్రము అతిమధురము తిప్పతీగ ఆముదపువేళ్లు ముత్తవపులగము పల్లేరు వీనికషాయమునందు ఆముదమును వేసి సేవించినయెడల అంత్రవృద్ధిని వెంటనే నశింపజేయును.

బృహద్వరుణాదికషాయము.

శ్లో॥ వారుణం వల్కలం శుణ్ఠీం బీజం గోక్షురసంభవమ్। తాలమూలీం కులుత్థం చ కుశాదిపఞ్చమూలకమ్ ॥ 1 ॥ శర్కరాక్షారసంయుక్తం క్వాథయిత్వా జలం పిబేత్। అశ్మరీమూత్రకృచ్ఛ్రఘ్నం వస్తిమేహనశూలనుత్ ॥ 2 ॥

ఆ॥ ఉప్పిచెక్క శుంఠి పల్లేరువిత్తులు నేలతాడి ఉలవలు కుశాదితృణపంచమూలము వీనికషాయమునందు పంచదారను యవక్షారమును వేసి సేవించినచో అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, వస్తిశూల, మేఢ్రశూల వీనిని నశింపజేయును.

హరీతక్యాదికషాయము.

శ్లో॥ హరీతకీగోక్షురరాజవృక్షపాషాణభిద్ధన్వయవాసకానామ్। క్వాథం పిబేన్మాక్షికసంప్రయుక్తం కృచ్ఛ్రే సదాహే సరుజే విబన్ధే॥ 1॥

ఆ॥ కరక్కాయ పల్లేరు రేల పిండిగొండ దూలగొండి వీని కషాయమునందు తేనెనువేసి సేవించినయెడల మంటతోకూడిన మూత్రకృచ్ఛ్రమును, బాధతోకూడిన మూత్రబంధమును నశించును.

—* అనుబంధములు *—

అశ్వత్థాది (పంచవల్కల) కషాయము.

శ్లో॥ అశ్వత్థోదుమ్బరప్లక్షవటవేతసజల్కృతః। వ్రణశోథాపహం

శానాం నాశకః శూలనాత్స్మృతః ॥1॥

అ॥ రావి మేడి జువ్వి మఱ్ఱి ప్రబ్బలి వీనిపట్టలయొక్క కషాయముతో కడిగిన యెడల వ్రణములును, వ్రణశోథయు, కౌలుపవాతవ్యాధియు నశించును.

త్రిఫలాదికషాయము.

శ్లో॥ త్రిఫలారగ్వధక్వాథశ్శర్కరాక్షౌద్రసంయుతః । రక్తపిత్తహరో దాహాపిత్తశూలనివారకః ॥1॥

అ॥ త్రిఫలములు రేలగుజ్జు వీనికషాయమునందు పంచదారను తేనెను కలిపి సేవించినచో రక్తపిత్తము, తాపము, పిత్తప్రకోపము, శూల వీనిని నశింపజేయును. మలబంధమును పోగొట్టి సుఖవిరేచనమును చేయుచుండును.

లఘుమంజిష్ఠాదికషాయము.

శ్లో॥ మఞ్జిష్ఠా త్రిఫలా తిక్తా వచా దారునిశామృతా । నిమ్బశ్చైషాం కృతః క్వాథో వాతరక్తవినాశకః । పామాకపాలికాకుష్ఠరక్తమణ్డలజిన్మతః ॥1॥

అ॥ మంజిష్ఠ త్రిఫలములు కటుకరోహిణి వస మ్రానుపసుపు తిప్పతీగ వేపచెక్క వీనికషాయము వాతరక్తమును, గజ్జిని, కపాలకుష్ఠమును, కుష్ఠమును, రక్తమండలమును జయించును.

బృహన్మంజిష్ఠాదికషాయము.

శ్లో॥ మఞ్జిష్ఠాముస్తకుటజగుడూచీకుష్ఠనాగరైః । భార్గీక్షుద్రావచానిమ్బనిశాద్వయఫలత్రికైః ॥ 1 ॥ పటోలకటుకామూర్వావిడఙ్గాసనచిత్రకైః । శతావరీత్రాయమాణాకృష్ణేన్ద్రయవవాసకైః ॥ 2 ॥ భృఙ్గరాజమహాదారుపాఠాఖదిరచన్దనైః । త్రివృద్వరుణకైరాతవాకుచీకృతమాలకైః ॥ 3 ॥ శాఖోటకమహానిమ్బకరఞ్జాతివిషాజలైః । ఇన్ద్రవారుణికానన్తాసారివాపర్పటైస్సమైః ॥4 ॥ ఏభిః కృతం పిబేత్క్వాథం కణాగుగ్గులుసంయుతమ్ । అష్టాదశసు కుష్ఠేషు వాతరక్తార్దితే తథా॥ 5॥ ఉపదంశే శ్లీపదే చ ప్రసుప్తౌ పక్షఘాతకే । మేదోదోషే నేత్రరోగే మఞ్జిష్ఠాదిః ప్రశస్యతే॥ 6॥

అ॥ మంజిష్ఠ తుంగగడ్డలు కొడిశపాలచెక్క తిప్పతీగ చెంగల్వకోష్టు శుంఠి గంటుభారంగి నేలములగ వస వేపచెక్క పసుపు మ్రానుపసుపు త్రిఫలములు చేదుపొట్ల కటుకరోహిణి ఛాగ వాయువిడంగములు వేగిసచెక్క చిత్రమూలము పిల్లిపీచర కలుక్రానుగచెక్క పిప్పళ్ళు కొడిశపాలవిత్తులు అడ్డసరము గుంటగలగర దేవదారు విషబొద్ది చంద్ర మంచిగంధము తెగడ ఉలిమిడిపట్ట నేలవేము బావంచివిత్తులు రేలగుజ్జు పెద్దఓసపట్ట పెద్దవేము క్రానుగచెక్క అతివస కురువేరు చేదుపుచ్చ మాలగొండివేళ్ళు సుగంధిపాల పర్పాటకము వీనిని సమభాగములుగ గ్రహించి కషాయము

కాచి ఆకషాయమునందు పిప్పళ్ళచూర్ణమును మహిసాక్షిగుగ్గులును కలిపి సేవింపవలయును. పదునెనిమిదికుష్ఠములు, వాతరక్తము, కౌలుపవ్యాధి, బోదకాలు, స్పర్శజ్ఞానములేకపోవుట, పక్షవాతము, మేదోరోగము, నేత్రరోగములు వీనియందు ఈమంజిష్ఠాదికషాయము ప్రశస్తమైనది.

ఈమంజిష్ఠాదికషాయములు రెండును రక్తశుద్ధినికూడ చేయును.

కషాయవిధానాదివిషయములు.

కషాయమునకుపయోగించెడి ద్రవ్యములను వేఱువేఱుగా సామాన్యముగ నలియగొట్టి పిదప కలపవలయును. సన్నరాష్ట్రము మొదలగు కఠినద్రవ్యములైనయెడల ద్రవ్యసముదాయమునకు పదునాఱురెట్లుగను, అతిమధురము మొదలగు సామాన్యకఠినద్రవ్యములైనయెడల ఎనిమిదిరెట్లుగను, తిప్పతీగ చేదుపొట్ల మొదలగు మృదుద్రవ్యములైన యెడల నాలుగురెట్లుగను, కొన్నికఠినద్రవ్యములును కొన్ని మృదుద్రవ్యములును అయిన యెడల సందర్భానుసారముగను నీళ్ళను పోసి ఎన్నిరెట్లునీళ్ళుపోయబడినవో అన్నవవంతు మిగులునట్లు కాచవలయును. ఉదాహరణ - పదునాఱురెట్లుపోసినయెడల పదునాఱవవంతు మిగులునట్లు- కషాయద్రవ్యములను నీటియందొకరాత్రి నానవిచ్చి మఱునాడు కుండ మొదలగు పాత్రలయందు కాచవలయును. కాచునప్పుడు పాత్రమీద మూతపెట్టకూడదు. ఉదయమునకాచినకషాయమును సాయంకాలమునకుకూడ నుపయోగింపవచ్చును. ప్రతిదినమునుదయమున బాగుగ వెచ్చపెట్టుచు మూడురోజులవఱకు కూడ నాకషాయమును కొందఱుపయోగించెదరు. తేనె పంచదార మొదలగునవి చెప్పబడినచో కాచి వడిబోసి చల్లారినపిదప యుక్తినిబట్టి కలపవలయును.

మోతాదు—1 తు॥ మొదలు 4 తులములవఱకు సేవింపవలయును.

గద్య. ఇట్లు శ్రీ గోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తిమోడేకుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీ పాదోపనామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుండును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తిముక్తాయమానుండును, సద్గురుసేవాసమాసాదితసాహిత్యశబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానుండును, భిషగ్వరాయుర్వేదభూషణాదిబిరుదావళీవిరాజమానుండును, విద్వత్ప్రభుసభాస్థానసన్మానవిభ్రాజమానుండును, సకలసజ్జనవిధేయుండును నగు కృష్ణమూర్తిశాస్త్రిచే ప్రణీతంబైన ఆంధ్రభైషజ్యరత్నావళియందు కషాయమాల సమాప్తము.

ఓమ్

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావళి

—✱ గుగ్గులుమాల ✱—

అమృతాగుగ్గులు.

శ్లో॥ అమృతాయాః పలశతం దశమూల్యాస్తథాశతమ్ । పాఠామూర్వాబలాతిక్తాదార్వీగంధర్వహస్తకాః ॥1॥ ఏషాం దశపలాన్భాగాన్విభీతక్యాశ్శతం హరేత్ । ద్వే శతే చ హారీతక్యా ఆమలక్యాస్తథా శతమ్ ॥2॥ జలద్రోణత్రయే పక్త్వా చాష్టభాగావశేషితమ్ । ప్రస్థం గుగ్గులుమాహృత్య ప్రస్థార్ధం చ ఘృతం పచేత్ ॥3॥ పాకసిద్ధా ప్రదాతవ్యం గుడూచ్యాస్సత్వమేవ చ । పలద్వయం తథా శుణ్ఠ్యాః పిప్పల్యాశ్చ పలద్వయమ్ ॥4॥ తతో మాత్రాం ప్రయుఞ్జీత జ్ఞాత్వా దోషబలాబలమ్। అష్టాదశసు కుష్ఠేషు వాతరక్తగదేషు చ ॥ 5 ॥ కామలామామవాతం చ వహ్నిమాన్ద్యం భగన్దరమ్ । పీనసం చ ప్రతిశ్యాయం ప్లీహానముదరం తథా । ఏతాన్రోగాన్నిహన్త్యాశు భాస్కరస్తిమిరం యథా॥ 6॥

అ॥ తిప్పతీగను నూరుపలములుగను, దశమూలములను నూరుపలములుగను, చిరుబొద్ది ఛాగ బల కటుకరోహిణి మ్రానుపసుపు ఆముదపువేళ్లు వీనిని ప్రత్యేకముగా పదేసిపలములుగను, తానికాయలను నూరుపలములుగను, కరక్కాయలను రెండు వందలపలములుగను, ఉసిరికపప్పును నూరుపలములుగను గ్రహించి మూడు ద్రోణముల నీటియందువేసి ఎనిమిదవవంతు మిగులునట్లు కాచి అందు ఒకప్రస్థము గుగ్గులును, అర్ధప్రస్థము నేతిని వేసి కాచవలయును. పాకసమయమునందు తిప్పసత్తు శుంఠి పిప్పళ్ళు వీనిని రెండేసిపలములచొప్పున వేయవలయును. పిదప దోషములయొక్క బలాబలములను అనుసరించి తగినమోతాదుగ పదునెనిమిది కుష్ఠములయందును, వాతరక్తమునందును సేవింపవలయును. సూర్యుడు చీకటినివలె ఇది కామిర్లను, ఆమవాతమును, అగ్నిమాంద్యమును, భగందరమును, పీనసమును, జలుబును, ప్లీహమును, ఉదరవ్యాధిని పోగొట్టును.

కైశోరగుగ్గులు.

శ్లో॥ వరమహిషలోచనోదరసన్నిభవర్ణస్య గుగ్గులోః ప్రస్థమ్ । ప్రక్షిప్య తోయరాశౌ త్రిఫలాం చ యథోక్తపరిమాణామ్॥1॥ ద్వాత్రింశచ్ఛిన్నరుహాపలాని దేయాని యత్నేన । విపచేదప్రమత్తో దర్వ్యా సంఘట్టయన్ముహుర్యావత్ ॥2॥ అర్ధక్షయితం తోయం జాతం జ్వలనస్య సంపర్కాత్ । అవతార్య వస్త్రపూతం పునరపి సంసాధయేదయఃపాత్రే॥ 3 ॥ సాన్ద్రీభూతే తస్మిన్నవతార్య హిమోపలప్రఖ్యే । త్రిఫలాచూర్ణార్ధపలం త్రికటోశ్చూర్ణం షడక్షపరిమాణమ్॥ 4 ॥ క్రిమిరిపుచూర్ణార్ధపలం కర్షం కర్షం త్రివృద్దన్త్యోః । అమృతాయాః పలమేకం సర్పిషశ్చ పలాష్టకం క్షిపేదమలమ్॥ 5॥ ఉపయుజ్య చానుపానం యూషం క్షీరం సుగన్ధిసలిలం చ । ఇచ్ఛాహారవిహారో భేషజముపయుజ్య సర్వకాలమిదమ్॥ 6॥ తనురోధి వాతశోణితమేకజమథ ద్వన్ద్వజం చిరోత్థం చ । జయతి స్రుతపరిశుష్కం స్ఫుటితం చాజానుజం చాపి ॥ 7॥ వ్రణకాసకుష్ఠగుల్మశ్వయథూదరపాణ్డుమేహాంశ్చ । మన్దాగ్నిం చ విబన్ధం ప్రమేహపిడకాం చ నాశయత్యాశు ॥ 8॥ సతతం సిషేవ్యమాణః కాలవశాద్ధన్తి సర్వగదాన్ । అభిభూయ జరాదోషం కరోతి కైశోరకం రూపమ్ ॥9॥

శ్లో॥ ప్రత్యేకం త్రిఫలాప్రస్థో జలమత్ర షడాఢకమ్ । పాకాయత్తం ఫలం పాకే క్వాథే పాకప్రధానతా। తస్మాత్పాకవిధౌ నిత్యం యతితవ్యం చికిత్సకైః॥ 10॥

అ॥ శ్రేష్ఠమైనదున్నపోతుయొక్క నల్లగుడ్డుతో సమానముగుకాంతిగల ఒకప్రస్థము మహిషాక్షిగుగ్గులును, త్రిఫలములను, ముప్పదిరెండుపలములతిప్పతీగను నీటియందు వేసి గరిటెతో తరుచత్రిప్పుచు సగమునీరుఇగురువరకు జాగ్రత్తగ వండి దింపి వడబోసి ఇనుపపాత్రయందుపోసి మఱలవండి చిక్కబడినతరువాత దింపి అందు అర్ధపలము త్రిఫలాచూర్ణమును, ఆరుకర్షముల త్రికటుచూర్ణమును, అర్ధపలము వాయువిడంగములచూర్ణమును, ఒక్కకర్షము తెగడను, ఒక కర్షము నేపాళములను, ఒక పలముతిప్పతీగను, స్వచ్ఛమైన ఎనిమిదిపలములనేతిని వేయవలయును. కట్టు (పెసరకట్టు మొదలైనవి), పాలు, సుగంధద్రవ్యములచే పరిమళింపచేయబడిన జలము వీని అనుపానముతో సర్వకాలములయందును దీనిని స్వేచ్ఛాహారవిహారములు కలవాడై సేవింపవలయును. చర్మగతమైనట్టిగాని ఒకదోషమువలన పుట్టినట్టిగాని రెండుదోషముల వలనపుట్టినట్టిగాని చిరకాలమై జనించినట్టిగాని స్రవించుచున్నట్టిగాని ఎండినట్టిగాని పగిలినట్టిగాని మోకాళ్ళవఱకు వ్యాపించినట్టిగాని వాతరక్తమును, వ్రణమును, దగ్గును, కుష్ఠమును, గుల్మమును, నంజును, ఉదరవ్యాధిని, పాండువును, మేహమును, అగ్నిమాం

ద్యమును, మలబంధమును, ప్రమేహపిడకలను వెంటనే నశింపజేయును. ఎల్లప్పుడును సేవించుచుండినచో కాలక్రమమున సమస్తవ్యాధులను పోగొట్టును. ముసలితనమును పోగొట్టి బాలునిరూపమును కలుగజేయును. ఈయోగమునందు త్రిఫలములను ప్రత్యేకముగ ఒక్కొక్క ప్రస్థముగను, జలమును ఆఱుఆఢకములుగను వేయవలయును. ఫలము పాకాధీనమైనది. పాకకషాయమునందు పాకము ప్రధానమైనది. కావున వైద్యులు ఎల్లప్పుడును సరియైనపాకమునిమిత్తము ప్రయత్నము చేయవలయును.

యోగరాజగుగ్గులు.

శ్లో॥ చిత్రకం పిప్పలీమూలం యవానీ కారవీ తథా । విడఙ్గం చాజమోదాం చ జీరకం సురదారు చ ॥ 1॥ చవ్యైలా సైన్ధవం కుష్ఠం రాస్నా గోక్షురధాన్యకమ్ । త్రిఫలా ముస్తకం వ్యోషం త్వగుశీరం యవాగ్రజమ్ ॥ 2॥ తాలీసపత్రం పత్రం చ శ్లక్ష్ణచూర్ణాని కారయేత్। యావన్త్యేతాని చూర్ణాని తావన్మాత్రస్తు గుగ్గులుః ॥ 3 ॥ సంమర్ద్య సర్పిషా గాఢం స్నిగ్ధే భాణ్డే నిధాపయేత్। అతో మాత్రాం ప్రయుఞ్జీత యథేష్టాహారవానపి ॥ 4॥ యోగరాజ ఇతి ఖ్యాతో యోగోఽయమమృతోపమః । ఆమవాతాఢ్యవాతాదీన్క్రిమిదుష్టవ్రణాని చ ॥ 5 ॥ ప్లీహగుల్మోదరానాహదుర్నామాని వినాశయేత్ । అగ్నిం చ కురుతే దీప్తం తేజోవృద్ధిం బలం తథా । వాతరోగాన్ జయత్యేష సన్ధిమజ్జగతానపి॥ 6॥

అ॥ చిత్రమూలము మోడి ఖురాసానివాము నల్లజీలకఱ్ఱ వాయువిడంగములు వాము జీలకఱ్ఱ దేవదారు చవ్యము ఏలకులు సైంధవలవణము చెంగల్వకోష్టు సన్నరాష్ట్రము పల్లేరు ధనియాలు త్రిఫలములు తుంగముస్తలు త్రికటుకములు దాసెనచెక్క వట్టివేళ్ళు యవక్షారము తాలీసపత్రి ఆకుపత్రి వీనిని మెత్తగచూర్ణముచేసి ఈచూర్ణముతో సమానముగు మహిసాక్షిగుగ్గులును కలిపి నేతితో దృఢముగ మర్దించి చమురుకుండయందుంచవలయును. దీనిని స్వేచ్ఛాహారముకలవాడైకూడ సేవింపవచ్చును. ఇది యోగరాజము అని ప్రసిద్ధికెక్కినది. ఈయోగము అమృతముతో తుల్యమైనది. ఆమవాతము ఊరుస్తంభము మొదలగు వాతవ్యాధులు, క్రిములు, దుష్టవ్రణములు, ప్లీహవ్యాధులు, గుల్మము, ఉదరవ్యాధి, ఆనాహము, మూలవ్యాధి వీనిని నశింపజేయును. అగ్నిదీప్తిని, తేజోవృద్ధిని, బలమును కలుగజేయును. సంధులను మజ్జను పొందిన వాతవ్యాధులను గూడ జయించును.

రసాభ్రగుగ్గులు.

శ్లో॥ కర్షద్వయం పారదస్య లోహం గన్ధం చ తత్సమమ్। లోహగన్ధసమం చాభ్రం గుగ్గులుం కుడవద్వయమ్॥ 1॥ అమృతాయా రసప్రస్థే రసప్రస్థే ఫలత్రికే । సాన్ద్రీభూతే రసే తస్మిన్గర్భం దత్వా విచక్షణః॥ 2॥

త్రికటుత్రిఫలా దన్తీ గుడూచీ చేన్ద్రవారుణీ । విడఙ్గం నాగపుష్పం చ త్రివృతా చ సుచూర్ణితమ్॥ 3॥ ప్రత్యేకం కర్షమాదాయ సర్వమేకత్ర కారయేత్ । భక్షయేత్కోలమాత్రం తు ఛిన్నాక్వాథానుపానతః॥ 4॥ వాతరక్తం మహాఘోరం స్ఫుటితం గలితం జయేత్। అష్టాదశవిధం కుష్ఠం క్రిమిరోగాశ్మరీం తథా॥ 5॥ భగన్దరం గుదభ్రంశం శ్వేతకుష్ఠం సకామలమ్ । అపచీం గణ్డమాలాం చ పామాకణ్డూవిచర్చికాః॥ 6॥ చర్మకీలం మహాదద్రుం నాశయేన్నాత్ర సంశయః । వాతరక్తవినాశాయ ధన్వన్తరికృతః పురా । రసాభ్రగుగ్గులుః ఖ్యాతో వాతరక్తేఽమృతోపమః॥ 7॥

అ॥ పాదరసము లోహభస్మ గంధకము వీనిని రెండేసికర్షములుగను, అభ్రకభస్మను నాలుగు కర్షములుగను, గుగ్గులును ఎనిమిది పలములుగను, తిప్పతీగరసము త్రిఫలాకషాయము వీనిని ఒక్కొక్కప్రస్థముగను గ్రహించి కాచి చిక్కబడగనే అందు త్రికటుకములు త్రిఫలములు నేపాళములు తిప్పతీగ చేదుపుచ్చ వాయువిడంగములు లవంగములు తెగడ వీని చూర్ణములను ఒక్కొక్కకర్షముచొప్పునవేసి కలపవలయును. దీనిని తిప్పతీగ కషాయముయొక్క అనుపానముతో కోలపరిమితిగ సేవింపవలయును. ఘోరమైన వాతరక్తము పగిలి జాఱుచున్న అష్టాదశకుష్ఠములు, క్రిమిరోగములు, అశ్మరి, భగందరము, గుదభ్రంశము, శ్వేతకుష్ఠము, కామిర్లు, అపచి, గండమాల, పామ, దురద, విచర్చిక, చర్మకీలము, దద్రువు వీనిని నిశ్చయముగా నశింపజేయును. వాతరక్తమును నశింపజేయుటకు పూర్వము ధన్వంతరిచే చెప్పబడిన ఈరసాభ్రగుగ్గులు వాతరక్తమునందు అమృతముతో సమానమైనది.

—* అనుబంధములు *—

కాంచనారగుగ్గులు.

శ్లో॥ కాఞ్చనారత్వచో గ్రాహ్యం పలానాం దశకం బుధైః । షట్పలా త్రిఫలా గ్రాహ్యా త్రికటు స్యాత్పలత్రయమ్ ॥1॥ పలైకం వరుణం కుర్యాదేలా త్వక్పత్రకం తథా । ఏకైకం కర్షమాత్రం స్యాత్సర్వాణ్యేకత్ర చూర్ణయేత్॥ 2 ॥ యావచ్చూర్ణమిదం సర్వం తావన్మాత్రస్తు గుగ్గులుః। సంకుట్య సర్వమేకత్ర పిణ్డం కృత్వా తు ధారయేత్ ॥3॥ గుటికాః శాణికాః కార్యాః ప్రాతర్గ్రాహ్యా యథోచితాః। గణ్డమాలాం జయత్యుగ్రామపచీమర్బుదాని చ॥ 4॥ గ్రన్థీన్వ్రణాంశ్చ గుల్మాంశ్చ కుష్ఠాని చ భగన్దరమ్ । ప్రదేయశ్చానుపానార్థం క్వాథో ముణ్డీసముద్భవః। క్వాథః ఖదిరసారస్య పథ్యాక్వాథోష్ణకం జలమ్॥ 5॥

అ॥ దేవకాంచనపుపట్టను పదిపలములుగను, త్రిఫలములను ఆఱుపలములుగను,

త్రికటుకములను మూడుపలములుగను, ఉలిమిడిపట్టను ఒకపలముగను, ఏలకులు దాల్చిన చెక్క ఆకుపత్రి వీనిని ఒక్కొక్క కర్షముగను గ్రహించి చూర్ణముచేసి ఈచూర్ణముతో సమానమగు గుగ్గులును కలిపి ముద్దగచేసి మర్దించి శాణపరిమితిగల మాత్రలను చేసి బోడతరపుకషాయముతోగాని చండ్రకషాయముతోగాని కరక్కాయకషాయముతోగాని వేడినీటితోగాని ప్రాతఃకాలమునందు సేవించినతో కఠినమైనగండమాల, అపచి, అర్బుదము, గ్రంథులు, వ్రణములు, గుల్మములు, కుష్ఠములు, భగంధరము వీనిని నశింపజేయును.

గోక్షురాదిగుగ్గులు.

శ్లో॥ త్రికటుత్రిఫలే తుల్యే గుగ్గులుం చ సమాంశికమ్। గోక్షురక్వాథసంయుక్తం గుటికాం కారయేద్బుధః॥ 1 ॥ దేశకాలబలాపేక్షీ భక్షయేచ్చానులోమనీమ్। న చాత్ర పరిహారోఽస్తి కర్మ కుర్యాద్యథేప్సితమ్॥ 2॥ ప్రమేహాన్వాతరోగాంశ్చ వాతశోణితమేవ చ। మూత్రాఘాతం మూత్రదోషం ప్రదరం చాపి నాశయేత్॥ 3॥

అ॥ త్రికటుకములు త్రిఫలములు గుగ్గులు వీనిని సమభాగములుగ గ్రహించి పల్లేరుకషాయముతో నూరి మాత్రలుచేయవలయును. దేశము, కాలము, బలము వీనిని గుర్తెఱిగి అనులోమనమగు దీనిని సేవింపవలయును. పథ్యము లేదు. ఇష్టానుసారముగా పనిని చేయుచుండవచ్చును. ప్రమేహములు, వాతవ్యాధులు, వాతరక్తము, మూత్రాఘాతము, మూత్రదోషము, ప్రదరము వీనిని నశింపజేయును.

గోక్షురాదిగుగ్గులు.

శ్లో॥ అష్టావింశతిసంఖ్యాని పలాన్యానీయ గోక్షురాత్। విపచేత్ షడ్గుణే నీరే క్వాథో గ్రాహ్యోఽర్ధశేషితః॥ 1॥ తతః పునః పచేత్తత్ర పురం సప్తపలం క్షిపేత్। గుడపాకసమాకారంజ్ఞాత్వాతత్ర వినిక్షిపేత్॥2॥ త్రికటు త్రిఫలా ముస్తం చూర్ణితం పలసప్తకమ్। తతః పిండీకృతస్యాస్య గుటికాముపయోజయేత్॥ 3॥ హన్యాత్ప్రమేహం కృచ్ఛ్రం చ ప్రదరం మూత్రఘాతకమ్। వాతాస్రం వాతరోగాంశ్చ శుక్రదోషం తథాశ్మరీమ్॥

అ॥ ఇరువదిఎనిమిదిపలములపల్లేరును ఆఱురెట్లనీటియందువేసి సగముమిగులునట్లు కాచి యాకషాయమునందు ఏడుపలముల గుగ్గులును వేసి గుడపాకమువచ్చునట్లు కాచి యందు శుంఠి పిప్పళ్ళు మిరియాలు కరక్కాయలు తాడికాయలు ఉసిరికపప్పు తుంగగడ్డలు వీనిచూర్ణములను ఒక్కొక్కపలముచొప్పున వేసి ముద్దచేసి మాత్రలు చేయవలయును. ఈమాత్రలను సేవించినచో ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము, ప్రదరము, మూత్రాఘాతము, వాతరక్తము, వాతవ్యాధులు, శుక్రదోషము, అశ్మరి వీనిని నశింపజేయును.

త్రిఫలాదిగుగ్గులు.

శ్లో॥ పలాని క్వాథయేత్ షష్టిం త్రిఫలాయాస్తు గుగ్గులోః। పలైష్షోడశభిస్సార్థమపాం ద్రోణద్వయేన తు॥1॥ చతుర్భాగావశేషం తు కృత్వా భూయోఽప్యధిశ్రయేత్। ఘనీభూతం కషాయం తు జ్ఞాత్వా చోద్ధృత్య నిక్షిపేత్॥2॥ భిన్నావిడఙ్గవ్యోషాణాం చూర్ణాని పలికాని చ। తతో మాత్రాం బలాపేక్షీ భక్షయేద్వాతరక్తినమ్॥3॥కుష్ఠినం శ్విత్రిణం చైవ గుల్మినం మేహినం తథా। బలం మేధాం స్మృతిం జ్ఞానం తేజ ఆయుర్వివర్ధయేత్॥4॥

అ॥ అఱువదిపలముల త్రిఫలములను, పదునారుపలములగుగ్గులును రెండుద్రోణముల నీటియందు వేసి నాల్గవవంతుమిగులునట్లు కాచి వడబోసి మఱలకాచి గట్టిపడినపిదప దింపి తిప్పతీగ వాయువిడంగములు త్రికటుకములు వీనిచూర్ణములను ఒక్కొక్కపలము చొప్పున కలపవలయును. పిదప మాత్రను బలానుసారముగ సేవించినచో వాతరక్తము, కుష్ఠము, బొల్లి, గుల్మము, మేహము వీనిని నశింపజేయును.బలము, బుద్ధికుశలత,జ్ఞాపకశక్తి, జ్ఞానము, తేజస్సు, ఆయువు వీనిని వృద్ధినొందించును.

మహాయోగరాజగుగ్గులు.

శ్లో॥ నాగరం పిప్పలీ చవ్యపిప్పలీమూలచిత్రకైః।భృష్టం హిఙ్గ్వజమోదా చ సర్షపం జీరకద్వయమ్॥1॥ రేణుకేన్ద్రయవాః పాఠా విడఙ్గం గజపిప్పలీ। కటుకాతివిషా భార్గీ వచా మూర్వేతి భాగతః॥2॥ ప్రత్యేకం శాణికాని స్యుర్ద్రవ్యాణీమాని వింశతిః। ద్రవ్యేభ్యస్సకలేభ్యశ్చ త్రిఫలా ద్విగుణా భవేత్॥3॥ ఏభిశ్చూర్ణీకృతైస్సర్వైస్సమో దేయస్తుగుగ్గులుః। వఙ్గం రౌప్యం చ నాగం చ లోహసారం తథాభ్రకమ్॥4॥ మణ్డూరం రససిన్దూరం ప్రత్యేకం పలసమ్మితమ్। గుడపాకసమం కృత్వా ధారయేద్ఘృతభాజనే॥ 6॥ గుటికాశ్శాణమాత్రాస్తు కృత్వా గ్రాహ్యా యథోచితాః। గుగ్గులుర్యోగరాజోఽయం త్రిదోషఘ్నో రసాయనః ॥ 6 ॥ మైథునాహారపానానాం త్యాగో నైవాత్ర విద్యతే। సర్వాన్వాతామయాన్కుష్ఠానర్శాంసి గ్రహణీగదమ్॥ 7॥ ప్రమేహం వాతరక్తం చ నాభిశూలం భగన్దరమ్। ఉదావర్తం క్షయం గుల్మమపస్మారమురోగ్రహమ్॥ 8॥ మన్దాగ్నిశ్వాసకాసాంశ్చ నాశయేదరుచిం తథా। రేతోదోషహరః పుంసాం రజోదోషహరస్స్త్రియామ్ ॥ 9 ॥ పుంసామపత్యజననో వన్ధ్యానాం గర్భదస్తథా। రాస్నాదిక్వాథసంయుక్తో వివిధం హన్తి

మారుతమ్॥ 10॥ కాకోల్యాదిశ్శృతాత్పిత్తం కఫమారగ్వధాదినా।దార్వీశృతేన మేహాంశ్చ గోమూత్రేణైవ పాణ్డుతామ్ ॥ 11॥ మేదోవృద్ధిం చ మధునా కుష్ఠం నిమ్బశృతేన చ । ఛిన్నాక్వాథేన వాతాస్రం శోఫం శూలం కణాశృతాత్॥ 12॥ పాటలాక్వాథసహితో విషం మూషకజం జయేత్ । త్రిఫలాక్వాథసహితో నేత్రార్తిం హన్తి దారుణామ్। పునర్నవాదిక్వాథేన హన్యాత్సర్వోదరాణ్యపి॥ 13॥

అ॥ శుంఠి పిప్పళ్ళు చవ్యము మోడి చిత్రమూలము వేయించినఇంగువ వాము ఆవాలు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ రేణుకలు కొడిశపాలవిత్తులు చిరుబొద్ది వాయువిడంగములు గజపిప్పళ్ళు కటుకరోహిణి అతివస గంటుభారంగి వస ఛాగ ఈ ఇరువదింటియొక్క చూర్ణములను ఒక్కొక్కకాణముగను, త్రిఫలాచూర్ణమును నలుబదికాణములుగను, గుగ్గులును అరువదికాణములుగను, వంగభస్మ రజతభస్మ సీసభస్మ లోహభస్మ అభ్రకభస్మ మండూరభస్మ రససిందూరము వీనిని ఒక్కొక్కపలముగను గ్రహించి గుడపాకముతో సమానముగచేసి ముద్దచేసి నేతితోమాగిన కుండయందుంచవలయును. కాణప్రమాణముగ మాత్రలు చేసి సేవింపవలయును. రసాయనమగు ఈయోగరాజగుగ్గులు త్రిదోషములను పోగొట్టును. దీనిని సేవించునప్పుడు మైథునమును, ఆహారమును, పానములను విడిచిపెట్టనక్కఱలేదు. సమస్తమైన వాతవ్యాధులు, కుష్ఠములు, మూలవ్యాధులు, గ్రహణీరోగము, ప్రమేహము, వాతరక్తము, నాభిశూల, భగందరము, ఉదావర్తము, క్షయ, గుల్మము, అపస్మారము, ఉరోగ్రహము, అగ్నిమాంద్యము, అయాసము, దగ్గు, అరుచి, పురుషులయొక్క శుక్రదోషము, స్త్రీలయొక్క ఆర్తవదోషము వీనిని నశింపజేయును. సంతానములేని పురుషులకు సంతానమును, వంధ్యాస్త్రీలకు గర్భమును ఇచ్చును. రాస్నాదికషాయముతో సేవించినయెడల సమస్తవాతములను, కాకోల్యాదికషాయముతో పైత్యవ్యాధులను, అరగ్వధాదికషాయముతో కఫములను, మ్రానుపసుపుకషాయముతో మేహములను, గోమూత్రముతో పాండువును, తేనెతో మేదోవృద్ధిని, వేపకషాయముతో కుష్ఠమును, తిప్పతీగకషాయముతో వాతరక్తమును, పిప్పళ్ళకషాయముతో నంజును, శూలను, పాదిరివేళ్ళకషాయముతో ఎలుకవిషమును, త్రిఫలాకషాయముతో దారుణమైన నేత్రవ్యాధులను, పునర్నవాదికషాయముతో సమస్తోదరములను పోగొట్టును.

గుగ్గులును నాలుగురెట్లు పరిమితికల ఏదియోయొక కషాయముతో, కషాయము లోసగము ఇగురువఱకు కాచి వడబోసి చిక్కపడువఱకు మఱలకాచి యందు, పైన చెప్పబడిన చూర్ణములను భస్మలను కలిపి ముద్దగచేసి జాగ్రతచేయవలయును.

యోగరాజగుగ్గులు.

శ్లో॥ పిప్పలీపిప్పలీమూలచవ్యచిత్రకనాగరైః । పాఠావిడఙ్గేన్ద్రయవహిఙ్గుభార్గీవచాన్వితైః॥ 1॥సర్షపాతివిషాజాజీజీరకైరేణుకాయుతైః। గజకృష్ణాజమోదాభ్యాం కటుమూర్వాసమన్వితైః॥2॥సమభాగాన్వితైరేతైః

త్రిఫలా ద్విగుణా భవేత్। త్రిఫలాసహితైరేతైస్సమభాగస్తు గుగ్గులుః॥ 3॥ ఏతచ్చూర్ణీకృతం సర్వం మధునా చ పరిప్లుతమ్ । యోగరాజమిమం విద్వాన్ భక్షయేత్ప్రాతరుత్థితః॥ 4॥ అర్శాంసి వాతగుల్మం చ పాణ్డురోగమరోచకమ్ । నాభిశూలముదావర్తం ప్రమేహాన్వాతశోణితమ్ ॥5॥ కుష్ఠం క్షయమపస్మారం హృద్రోగం గ్రహణీగదమ్ । మహాన్తమగ్నిసాదం చ శ్వాసకాసభగందరాన్॥ 6 ॥ రేతోదోషాశ్చ యే పుంసాం యోనిదోషాశ్చ యోషితామ్। నిహన్యాచ్చాశు తాన్ సర్వాన్ దుర్వారానప్యసంశయమ్॥ 7॥ ఏష నిష్పరిహారస్తు పానభోజనమైథునే । సతతాభ్యాసయోగేన వలీపలితనాశకః॥ 8॥

అ॥ పిప్పళ్ళు మోడి చవ్యము చిత్రమూలము శుంఠి చిరుబొద్ది వాయువిడంగములు కొడిశపాలవిత్తులు ఇంగువ గంటుభారంగి వస ఆవాలు అతివస నల్లజీలకఱ్ఱ జీలకఱ్ఱ రేణుకలు గజపిప్పళ్ళు వాము కటుకరోహిణి ఛాగ వీనిచూర్ణములను సమభాగములుగను, త్రిఫలాచూర్ణమును వీనిమొత్తమునకు రెట్టింపుగను, గుగ్గులును వీనిఅన్నిటికి సమానముగను గ్రహించి తేనెతో కలపవలయును. ఈయోగరాజగుగ్గులును ఉదయమున లేచి సేవింపవలయును. మూలవ్యాధులు, వాతగుల్మము, పాండురోగము, అరుచి, నాభిశూల, ఉదావర్తము, ప్రమేహము, వాతరక్తము, కుష్ఠము, క్షయ, అపస్మారము, హృద్రోగము, గ్రహణీరోగము, అధికముగనున్న అగ్నిమాంద్యము, అయాసము, దగ్గు, భగందరము, పురుషులయొక్క శుక్లదోషము, స్త్రీలయొక్క యోనిదోషము వీనిని నశింపజేయును. పానభోజనమైథునములయందు పథ్యములేదు. ఎల్లప్పుడు సేవించుచుండినచో శరీరము ముడతలుపడుటయు వెంట్రుకలు నెరయుటయు నశించును.

రాస్నాదిగుగ్గులు.

శ్లో॥ రాస్నామృతైరణ్డసురాహ్వావిశ్వం తుల్యం పురేణాథవిమర్ద్య ఖాదేత్। వాతామయీ కర్ణశిరోగదీచ నాడీయుతశ్చైవభగందరీ చ॥1॥

అ॥ సన్నరాష్ట్రము తిప్పతీగ ఆముదపువేళ్ళు దేవదారు శుంఠి వీనిని సమభాగములుగను, గుగ్గులును వీనిమొత్తముతో సమానముగను గ్రహించి కలిపి నూరవలయును. వాతవ్యాధులు, కర్ణవ్యాధులు, శిరోవ్యాధులు, నాడీవ్రణము, భగందరము ఈవ్యాధులు కలవారు దీనిని సేవింపవలయును.

గుగ్గులువిధానాదివిషయములు.

మహిషాక్షిగుగ్గులును అవసరమైనంతగ్రహించి త్రిఫలాకషాయము మొదలగువానియందు వేసి ఉడికించి శుద్ధిచేసి వెంటనే ఖల్వమందువేసి అందు ఆయాచూర్ణములను కలపవలయును. ఇదివరలోనే శుద్ధిచేయబడి గట్టిగనున్నయెడల ఆయాకషాయములయందుగాని వేడినీటియందుగాని ఉడకబెట్టి బాగుగాకలియగనే ఖల్వమునందువేసి ఆయాచూర్ణములను కలపవలయును. పిదప ఆయాకషాయముతోగాని తేనెతోగాని నేతితో

గాని మర్దించి మట్టిపాత్రయందుగాని యోగ్యమైన ఇతరపాత్రలయందుగాని ఉంచవలయును. లేక మాత్రలుచేసి సీసాలయందుంచవలయును.

మోతాదు — సంపదుగింజకంటెకొద్దిగ తక్కువ మాత్రచొప్పున రోజునకు 3-4 సార్లు అయా అనుపానములతో సేవించవలయును.

గద్య. ఇట్లు శ్రీగోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తిమోడేకుర్రుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీపాదోపనామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుండును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తిముక్తాయమానుండును, సద్గురుసేవాసమాసాదితసాహితీశబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానుండును, భిషగ్వరాయుర్వేదభూషణాదిబిరుదావళీవిరాజమానుండును, విద్వత్ప్రభుసభాస్థానసన్మానభ్రాజమానుండును, సకలసజ్జనవిధేయుండును నగు కృష్ణమూర్తి శాస్త్రిచే ప్రణీతంబైన ఆంధ్రభైషజ్యరత్నావళియందు గుగ్గులుమాల సమాప్తము.



ఓమ్.

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావళి

— ఘృతమాల —

అమృతప్రాశఘృతము.

శ్లో॥ ఛాగమాంసతులాం చైవ వాజిగన్ధాం తథైవ చ। జలద్రోణే విపక్తవ్యం కుర్యాత్పాదావశేషితమ్॥ 1॥ ఘృతప్రస్థం పచేత్తేన ఛాగీక్షీరం చతుర్గుణమ్। మూర్ఛనార్థే ప్రదాతవ్యం కుఙ్కుమం చ ద్వికార్షికమ్ ॥ 2 ॥ బలామూలం చ గోధూమం చాశ్వగన్ధా తథామృతా। గోక్షురం చ త్రికటుకం కశేరుం చ సధాన్యకమ్॥ 3॥ తాలాఙ్కురం త్రైఫలం చ కస్తూరీ బీజవానరీ। మేదే ద్వే చ తథా కుష్ఠం జీవకర్షభకౌ శటీ॥ 4॥ దార్వీ ప్రియఙ్గు మఞ్జిష్ఠా నతం తాలీసపత్రకమ్ । ఏలాపత్రం త్వచం నాగం జాతీకుసుమరేణుకే॥ 5॥ సరలం జాతికోశం చ సూక్ష్మైలోత్పలసారిబాః । మూలం బిమ్బస్య జీవన్తీ ఋద్ధివృద్ధీ ఉదుమ్బరమ్॥ 6॥ ప్రత్యేకం కర్షమాత్రాణి పేషయిత్వా వినిక్షిపేత్। వస్త్రపూతే సుశీతే చ సితాం దద్యాచ్ఛరావకామ్॥ 7॥ కర్షమాత్రం తతః ఖాదేదుష్ణదుగ్ధానుపానతః। బృంహణీయం విశేషేణ బలపుష్టికరం సదా॥ 8॥ ప్రమేహాన్ ధ్వజభఙ్గాంశ్చ నాశయేదవికల్పతః । ఏతద్వృష్యకరం సర్పిః కాశీరాజేన నిర్మితమ్॥ 9॥ దృష్టం సిద్ధఫలం హ్యేతద్వాజీకరణముత్తమమ్। అమృతప్రాశనామేదం సర్వామయనిషూదనమ్॥ 10॥ శిరోరోగే నష్టశుక్రే స్త్రీషు నష్టార్తవాసు చ। న చ శుక్రం క్షయం యాతి బలం హ్రాసం న చ వ్రజేత్ ॥11॥ కాసాశ్వాసామశూలఘ్నం కోష్ఠబద్ధహరం పరమ్। సిద్ధఘృతప్రయోగేణ స్థిరం భవతి యౌవనమ్॥ 12॥

ఆ॥ నూరుపలముల మేకమాంసమును, నూరుపలముల పెన్నేరును ఒకద్రోణము నీటియందు వేసి నాల్గవవంతుమిగులునట్లు కాచి యందు ఘృతమును ఒకప్రస్థముగను, మేకపాలను నాలుగుప్రస్థములుగను పోసి మూర్ఛననిమిత్తము దంపమువ్వును రెండు కర్షములుగకలిపి యందు ముత్తవపులగపువేళ్ళు గోధుమలు పెన్నేరు తిప్పతీగ పల్లేరు త్రికటుకములు తుంగగడ్డలు ధనియాలు తాటిమొలకలు త్రిఫలములు కస్తూరి దూలగోవిల మేద మహామేద చెంగల్వకోష్టు జీవకము ఋషభకము కచ్చూరాలు మానుపసుపు శ్రేంఖణము మంజిష్ఠి గ్రంథితగరము తాలీసపత్రి ఏలకులు ఆకుపత్రి దాసెనచెక్క నాగకేసరములు జాజిపువ్వు రేణుకలు సర్జవృక్షము జాపత్రి సన్నఏలకులు నల్లకలువ పాలనుగంధి కాకిదొండవేళ్ళు పాలకూర బుద్ధి వృద్ధి మేడి మెత్తగనూరిన వీనిచూర్ణములను ఒక్కొక్కకర్షముచొప్పున కలిపి కాచి వడగట్టి చల్లారినపిదప ఎనిమిదిపలముల పంచదారను కలపవలయును. దీనిని వేడిపాల అనుపానముతో కర్షప్రమాణముగ సేవించినయెడల విశేషముగ బృంహణమును, బలమును, పుష్టిని చేయును. ప్రమేహములను, ధ్వజభంగమును నశింపజేయును. వీర్యవృద్ధినిచేయును. ఈఘృతము కాశీరాజుచే చెప్పబడినది. సిద్ధించినట్టియు చూడబడినట్టియు గుణములు కలది. ఈఅమృతప్రాశఘృతము శ్రేష్ఠమైనవాజీకరణము. సమస్తవ్యాధులను నశింపజేయును. శిరోవ్యాధులుకలవారికిని, క్షీణించిన శుక్రముకలవారికిని, క్షీణించిన ఆర్తవముకలస్త్రీలకును శ్రేష్ఠమైనది. దీనిసేవనచే శుక్రమును, బలమును క్షీణింపవు. దగ్గు, మూలవ్యాధి, ఆమము, శూల కోష్ఠబంధము వీనిని నశింపజేయును. ఈసిద్ధఘృతము యౌవనమును స్థిరముగనుండునట్లు చేయును.

అర్జునఘృతము.

శ్లో॥ పార్థస్య కల్కస్వరసేన సిద్ధం శస్తం ఘృతం సర్వహృదామయేషు॥

ఆ॥ మద్దిచెక్కయొక్క రసము కల్కము వీనితో తయారుచేయబడిన ఘృతము సమస్తహృద్రోగములను నశింపజేయును.

అశోకఘృతము.

శ్లో॥ అశోకవల్కలప్రస్థం తోయాఢకవిపాచితమ్ । పాదస్థేన ఘృతప్రస్థం జీరకక్వాథసంయుతమ్॥ 1॥ తణ్డులామ్బు త్వజాక్షీరం ఘృతతుల్యం ప్రదాపయేత్ । తత్రైవ కేశరాజస్య ప్రస్థమేకం భిషగ్వరః॥ 2॥ జీవనీయైః ప్రియాలైస్తు పయస్యైస్సరసాఞ్జనైః । యష్ట్యాహ్వాశోకమూలే చ మృద్వీకా చ శతావరీ॥3॥ తణ్డులీయకమూలం చ కల్కైరేభిః పలార్ధకైః। శర్కరాయాః పలాన్యష్టౌ సిద్ధశీతే ప్రదాపయేత్॥ 4॥ పీతమేతద్ఘృతం హన్తి సర్వదోషసముద్భవమ్। శ్వేతం నీలం తథా కృష్ణం ప్రదరం హన్తి దుస్తరమ్॥ 5॥ కుక్షిశూలం కటీశూలం యోనిశూలం చ సర్వగమ్। మన్దాగ్నిమరుచిం పాణ్డుం కృశతాం శ్వాసకామలే॥ 6॥ ఆయుఃపుష్టి

కరం వల్యం బలవర్ణప్రసాదకమ్ । దేయమేతత్పరం సర్పిర్విష్ణునా పరికీర్తితమ్॥ 7॥

ఆ॥ ఒకప్రస్థముఅశోకపట్టను నాలుగుప్రస్థముల నీటియందు వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి ఆకషాయమునందు ఘృతము, జీలకఱ్ఱకషాయము, బియ్యపుకడుగు, మేకపాలు, గుంటగలగరరసము వీనిని ఒక్కొక్కప్రస్థముచొప్పున పోసి జీవనీయగణద్రవ్యములు మొరవి చిట్టిరసాంజనము అతిమధురము అశోకవేరు ద్రాక్షపండ్లు పిల్లిపీచర చిఱ్ఱివేళ్ళు వీనిని ప్రత్యేకముగ అర్ధపలముచొప్పున కల్కముగచేర్చి కాచి తయారైచల్లారినపిదప ఎనిమిదిపలములపంచదారను కలపవలయును. ఈ ఘృతమును సేవించినచో సమస్తదోషములచేపుట్టునట్టియు తెల్లగగాని నీలవర్ణముగగాని నల్లగగాని యున్నట్టియు కఠినమైనట్టియు ప్రదరము, ఉదరశూల, కటిశూల, యోనిశూల, అగ్నిమాంద్యము, అరుచి, పాండువు, కృశించుట, ఆయాసము, కామిల, శరీరము ముడతలుపడుట వీనిని పోగొట్టును. విష్ణువుచేచెప్పబడిన ఈఘృతము ఆయురభివృద్ధిని, పుష్టిని, బలమును, కాంతిని కలుగచేయును.

ఋతుశూలమొదలగు ఆర్తవసంబంధమైనదోషములను, గర్భాశయదోషములను గూడ పోగొట్టును.

లఘ్వశ్వగంధాఘృతము

శ్లో॥ పాదకల్కేఽశ్వగన్ధాయాః క్షీరే దశగుణే పచేత్ । ఘృతం పేయం కుమారాణాం పుష్టికృద్బలవర్ధనమ్॥ 1॥

ఆ॥ ఘృతమునకు నాల్గవవంతుపెన్నేరుకల్కమును, పదిరెట్లపాలను చేర్చి కాచి బాలురకిచ్చినచో శరీరపుష్టిని, బలమును కలిగించును.

మహాశ్వగంధాఘృతము

శ్లో॥ అశ్వగన్ధాపలశతం శుభదేశసముత్థితమ్ । పుణ్యేఽహాని సముద్ధృత్య సాధయేత్ శ్లక్ష్ణకుట్టితమ్॥ 1॥ ద్రోణేఽమ్భసి పచేత్తావద్యావత్పాదావశేషితమ్। సర్పిఃప్రస్థం పచేత్తేన గవ్యం క్షీరం చతుర్గుణమ్॥ 2॥ కషాయం ఛాగమాంసస్య దద్యాచ్ఛతద్వయస్య చ। కల్కాని శ్లక్ష్ణపిష్టాని కర్షమాత్రాణి యోజయేత్॥ 3॥ కాకోలీద్వయమృద్ధీ ద్వే మేదే ద్వే చాథ జీవకమ్ । స్వయంగుప్తామృషభకమేలాం మధుకమేవ చ ॥ 4 ॥ మృద్వీకాం ముద్గపర్ణీం చ జీవన్తీం చపలాం బలామ్ । నారాయణీం విదారీం చ దత్వా సమ్యగ్విపాచయేత్॥ 5॥ సితాచతుష్పలం శీతే క్షిపేన్మధుపలాష్టకమ్ ।లీఢ్వా కర్షం పయశ్శీతం శీతం చానుపిబేజ్జలమ్॥ 6॥ వృద్ధబాలక్షతక్షీణాః క్షీణమాంసబలేన్ద్రియాః । పుష్టితేజోబలారోగ్యం లభన్తే ప్రాశ్య మానవాః॥7॥ భవేత్స ప్రతివర్షోప యువేవ స్త్రీసహస్రగః।

వన్ధ్యాతీతవయాః స్త్రీ చ లభతే పుత్రముత్తమమ్॥ 8॥ ఏతన్నిర్మితమశ్విభ్యామశ్వగన్ధాఘృతం మహత్ । క్షీణే రేతసి కర్తవ్యా సర్వా శుక్రకరీ క్రియా॥ 9॥

అ॥ మంచిప్రదేశమునందుపుట్టిన నూరుపలముల పెన్నేరును మంచిరోజునందు గ్రహించి మెత్తగనలియగొట్టి ఒకద్రోణమునీటియందు వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి అందు ఒక ప్రస్థముఘృతమును, నాలుగుప్రస్థముల ఆవుపాలను, రెండువందల పలముల మేకమాంసముయొక్క కషాయమునుపోసి కాకోలి క్షీరకాకోలి ఋద్ధి వృద్ధి మేద మహామేద జీవకము దూలగోవిల ఋషభకము ఏలకులు యష్టిమధుకము ద్రాక్ష పండ్లు అడవిపెసర పాలకూర పిప్పళ్ళు ముత్తవపులగము పిల్లిపీచర నేలగుమ్మడి వీని చూర్ణములను ఒక్కొక్కకర్షముచొప్పున కల్కముగచేర్చి బాగుగ తయారై చల్లారిన పిదప నాలుగుపలములపంచదారను, ఎనిమిదిపలములతేనెను కలపవలయును. ఒకకర్షము చొప్పున సేవించి వెంటనే చల్లటిపాలను చల్లటినీళ్ళను త్రాగవలయును. వృద్ధులును, బాలురును, క్షతక్షీణులును, మాంసము బలము ఇంద్రియశక్తి ఇవి క్షీణించినవారును దీనిని సేవించినచో పుష్టిని, తేజస్సును, బలమును, ఆరోగ్యమును పొందుదురు. డెబ్బది సంవత్సరములుకలవాడుకూడ యౌవనవంతునివలె చాలమంది స్త్రీలతో రమించును. వంధ్యాత్వమును, అతిక్రమించినవయస్సును కల స్త్రీ ఉత్తముడైన పుత్రుని పొందగలదు. ఈమహాశ్వగంధాఘృతము అశ్వినీదేవతలచే చెప్పబడినది. క్షీణించినశుక్రము కలవానికి సమస్తవిధముల శుక్రమును వృద్ధిపఱచు క్రియలను చేయవలయును.

అష్టమంగలఘృతము.

శ్లో॥ వచా కుష్ఠం తథా బ్రాహ్మీ సిద్ధార్థకమథాపి చ। శారిబా సైన్ధవం చైవ పిప్పలీ ఘృతమష్టమమ్॥ 1॥ మేధ్యం ఘృతమిదం సిద్ధం పాతవ్యం చ దినే దినే! దృఢస్మృతిః క్షిప్రమేధాః కుమారో బుద్ధిమాన్భవేత్॥ 2॥ న పిశాచా న రక్షాంసి న భూతా న చ మాతరః। ప్రభవన్తి కుమారాణాం పిబతామష్టమఙ్గలమ్॥ 3॥

అ॥ వస చెంగల్వకోష్టు సరస్వతియాకు తెల్లావాలు పాలసుగంధి సైంధవలవణము పిప్పళ్ళు వీనితో తయారుచేయబడిన ఘృతమును ప్రతిదినమునందును బాలురకిచ్చినచో స్థిరమైనజ్ఞాపకశక్తియు, చురుకైన ఆలోచనశక్తియు, బుద్ధికుశలతయు కలవారగుదురు. ఈ అష్టమంగళఘృతమును సేవించుచుండిన బాలురను పిశాచములుగాని రాక్షసులుగాని భూతములుగాని మాతృదేవతలుగాని బాధింపజాలవు.

ఈవస్తువులయొక్క కషాయమునుగాని నీటినిగాని ఘృతమునకు నాలుగురెట్లుగ పోయవలయును. ఈవస్తువులయొక్కచూర్ణమును ఘృతమునకు నాల్గవవంతు కల్కముగ చేర్పవలయును.

కదల్యాదిఘృతము.

శ్లో॥ కదలీకన్దనిర్యాసే తత్ప్రసూనతులాం పచేత్। చతుర్భాగావశేషేఽస్మిన్ఘృతప్రస్థం విపాచయేత్॥ 1॥

చన్దనం సరలం మాంసీ కదలీమూలకం తథా। ఏలాలవఙ్గత్రిఫలాః కపిత్థఫలమేవ చ॥ 2॥ ఔదకాని చ కన్దాని న్యగ్రోధాదిగణస్తథా । కల్కేనానేన సంసిద్ధం సోమరోగనికృన్తనమ్॥ 3॥ మూత్రరోగానశేషాంశ్చ ప్రభూతాంచ్ఛుక్రపిచ్ఛిలాన్। ప్రమేహాన్వింశతిం చైవ మూత్రాఘాతాన్ త్రయోదశ॥ 4॥ బహుమూత్రం విశేషేణ మూత్రకృచ్ఛ్రం తథాశ్మరీమ్ । పీతం ఘృతం నిహన్త్యాశు విష్ణుచక్రమివాసురాన్। కదల్యాదిఘృతం నామ విష్ణునా పరికీర్తితమ్॥ 5॥

అ॥ అరటిదుంపరసమునందు నూరుపలముల అరటిపువ్వును వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి యందొకప్రస్థముఘృతమును పోసి మంచిగంధము సర్జవృక్షము జటామాంసి అరటివేళ్ళు ఏలకులు లవంగములు త్రిఫలములు వెలగకాయ ఉదకమునందుండు తామరమొదలగువానిదుంపలు న్యగ్రోధాదిగణము వీనికల్కమును చేర్చి తయారుచేయవలయును. ఈకదల్యాదిఘృతమును సేవించినచో సోమరోగము, సమస్తమూత్రరోగములు, అధికమైన శుక్రదోషములు, ఇరువదిప్రమేహములు, పదమూడు మూత్రాఘాతములు, బహుమూత్రము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి వీనిని విష్ణుచక్రము రాక్షసులనువలె నశిపజేయును. ఇది విష్ణువుచే చెప్పబడినది.

శ్లో॥ న్యగ్రోధోదుమ్బరాశ్వత్థపియాలప్లవవేతసమ్। ఆమ్రో జమ్బూద్వయం కోలం మధుకం తిన్దుకోఽర్జునః। తిసకః కటుకో నీపో గర్దభాణ్డోఽథ కింశుకః॥ 1॥

అ॥ మఱ్ఱి, మేడి, రావి, పియాలవృక్షము, జువ్వి, ప్రబ్బలి, మామిడి, నేరేడు, అడవినేరేడు, రేగు, అతిమధురము, లొద్దుగ, మద్ది, వేగిస, కటుకరోహిణి, కడిమి, దిరిసెన, మోదుగ ఇవి న్యగ్రోధాదిగణమనబడును.

కరంజాదిఘృతము.

శ్లో॥ కరఞ్జనిమ్బార్జునశాలజమ్బూవటాదిభిః కల్కకషాయసిద్ధమ్। సర్పిర్నిహన్యాదుపదంశదోషం సదాహపాకం స్రుతిరాగయుక్తమ్॥ 1॥

అ॥ కానుగ వేప మద్ది శాలవృక్షము నేరేడు మఱ్ఱి మొదలగువానియొక్క కల్కముతోడను కషాయముతోడను తయారుచేయుబడిన ఘృతము మంట, [illegible], స్రవించుట, ఎఱుపు వీనితోకూడిన ఉపదంశమును (కొరుకును) నశింపజేయును.

దీనిని లోపలకును, పైకినికూడ ఉపయోగించవచ్చును.

కూష్మాండఘృతము.

శ్లో॥ కూష్మాణ్డస్వరసే సర్పిరష్టాదశగుణే పచేత్ । యష్ట్యాహ్వకల్కం తత్పానమపస్మారవినాశకమ్॥ 1॥

అ॥ పదునెనిమిదిరెట్లు బూడిదగుమ్మడికాయరసమునందు ఘృతమును పోసి అతి

మధురమును కల్కముగచేర్చి కాచి దానిని సేవించినచో అపస్మారము నశించును.

ఛాగలాదిఘృతము.

శ్లో॥ అజం చర్మవినిర్ముక్తం త్యక్తశృఙ్గఖురాదికమ్। పఞ్చమూలీద్వయం చైవ జలద్రోణే విపాచయేత్॥ 1॥ తేన పాదావశేషేణ ఘృతప్రస్థం విపాచయేత్। జీవనీయైస్సయష్ట్యాహ్వైః క్షీరం చైవ శతావరీ॥ 2॥ ఛాగలాద్యమిదం నామ్నా సర్వవాతవికారనుత్। అర్దితే కర్ణశూలే చ బాధిర్యే మూకమిన్మినే॥ 3॥ జడగద్గదపఙ్గూనాం ఖఞ్జే గృధ్రసికుబ్జయోః। అపతానేఽపతన్త్రే చ సర్పిరేతత్ప్రశస్యతే॥ 4॥ పృథగ్ఘృతతులాం పఞ్చమూలద్వన్ద్వాజమాంసయోః। నిక్వాథ్య సలిలద్రోణే క్వాథే పాదావశేషితే॥ 5॥

అ॥ చర్మము, కొమ్ములు, డెక్కలు మొదలగువానిని తీసివేసిన మేకమాంసమును దశమూలములను ఒక ద్రోణము నీటియందు వేసి నాల్గవవంతుమిగులునట్లు కాచి అందొక ప్రస్థము ఘృతము, పాలు, పిల్లిపీచరరసము, జీవనీయగణద్రవ్యములు, అతిమధురము వీనినికలిపి కాచవలయును. సమస్తవాతవ్యాధులు, అర్దితవాతము, కర్ణశూల, చెముడు, మూగ, ముక్కుమాటలు, మొద్దుబారుట, అస్పష్టముగమాట్లాడుట, కుంటి, ఖంజవాతము, గృధ్రసీవాతము, కుబ్జవాతము, అపతానము, అపతంత్రము వీనిని ఈఛాగలాదిఘృతము నశింపజేయును. ఏబదిపలములదశమూలములను, ఏబదిపలముల మేకమాంసమును ఒకద్రోణమునీటియందు నాల్గవవంతుమిగులునట్లు కాచవలయును.

బృహచ్ఛాగలాదిఘృతము.

శ్లో॥ ఛాగమాంసతులాం దత్త్వా దశమూల్యాశ్శతం పలమ్। అశ్వగన్ధాపలశతం వాట్యాలకశతం తథా॥ 1॥ ఘృతాఢకం పచేత్తోయైశ్చతుర్భాగావశేషితైః। క్షీరం స్నేహసమం దద్యాచ్ఛతావర్యా రసం తథా॥ 2॥ తామ్రపాత్రే దృఢే చైవ శనైర్మృద్వగ్నినా పచేత్। అస్యౌషధస్య కల్కస్య ప్రత్యేకం శుక్తిసమ్మితమ్॥ 3॥ జీవన్తీ మధుకం ద్రాక్షా కాకోల్యౌ నీలముత్పలమ్॥ ముస్తం సచన్దనం రాస్నా పర్ణిన్యశ్చ యవాసికే॥ 4॥ మేదే ద్వే చ తథా కుష్ఠం జీవకర్షభకౌ శటీ॥ 5॥ దార్వీ ప్రియఙ్గు త్రిఫలా నతం తాలీసపద్మకా॥ 5॥ ఏలా పత్రం వరీ నాగం జాతీకుసుమధాన్యకే। మఞ్జిష్ఠా దాడిమం దారు రేణుకం శైలవాలుకమ్॥ 6॥ విడఙ్గం జీరకం చైవ పేషయిత్వా వినిక్షిపేత్। వస్త్రపూతే చ శీతే చ శర్కరాప్రస్థసంయుతమ్॥ 7॥ నిధాపయేత్స్నిగ్ధభాణ్డే మార్త్తే వా భాజనే శుభే। అస్యౌషధస్య సిద్ధస్య [illegible] పలమ్॥ 8॥ దేవదేవం నమస్కృత్య సం

పూజ్య గణనాయకమ్। పిబేత్పాణితలం తస్య వ్యాధిం వీక్ష్యానుపానతః॥ 9॥ సర్వవాతవికారేషు హ్యపస్మారే విశేషతః। పక్షాఘాతే తథోన్మాదే చాధ్మానే కోష్ఠనిగ్రహే॥ 10॥ కర్ణరోగే శిరోరోగే బాధిర్యే చాపతన్త్రకే। భూతోన్మాదే చ గృధ్రస్యాం చోదరే చాక్షిపాతజే॥ 11॥ పార్శ్వశూలే చ హృచ్ఛూలే బాహ్యాయామార్దితే తథా। వాతకణ్టకహృద్రోగమూత్రకృచ్ఛ్రే సపఙ్గుకే॥ 12॥ క్రోష్టుశీర్షే తథా ఖఞ్జే కుబ్జే చాధ్వని మిన్మినే। అపతానేఽన్తరాయామే రక్తపిత్తే తథోర్ధ్వగే॥ 13॥ ఆనాహేఽగ్నివికారేషు చాతుర్థకజ్వరేఽపి చ। హనుగ్రహే తథా శోషే క్షీణే చైవావబాహుకే॥ 14॥ దణ్డాపతానకే భగ్నే దాహే చాక్షేపకే తథా। జీర్ణజ్వరే విషే కుష్ఠే శేఫస్తమ్భే మదాత్యయే॥ 15॥ ఆఢ్యవాతేఽగ్నిమాన్ద్యే చ వాతరక్తగదేఽపి చ। ఏకాఙ్గరోగిణే చైవ తథా సర్వాఙ్గరోగిణే॥ 16॥ హస్తకమ్పే శిరఃకమ్పే జిహ్వాస్తమ్భే జడే భ్రమే। క్షీణేన్ద్రియే నష్టశుక్రే శుక్రనిస్సరణే తథా॥ 17॥ స్త్రీణాం వాతాస్రపాతే చ పటలే చాక్షిస్పందనే। ఏకాఙ్గస్పన్దనే చైవ సర్వాఙ్గస్పందనే తథా॥ 18॥ నగాదిపతితే వాతే స్త్రీణామప్రాప్తిహేతుకే। అభిచారికదోషే చ ధనసంతాపసంభవే॥ 19॥ యే వాతప్రభవా రోగా యే చ పిత్తసముద్భవాః। శిరోమధ్యగతా యే చ జఙ్ఘాపార్శ్వాదిసంస్థితాః॥ మాతృగ్రహాభిభూతశ్చ శిశుర్యశ్చ విశుష్యతి। ప్రక్షీణబలమాంసశ్చ నవత్మగమనక్షమః॥ 21॥ ఘృతేనానేన సిధ్యన్తి వజ్రముక్తిరివాసురాన్। నిఘ్నన్తి సకలాన్రోగాన్ఘృతం పరమదుర్లభమ్॥ 22॥ శ్లో॥ రసాయనం వహ్నిబలప్రదం చ వపుఃప్రకర్షం విదధాతి రూపమ్। దత్త్వా బలేన్ద్రిణ సమానతేజా దీర్ఘాయుషం పుత్రశతం కరోతి॥ 23॥ స్త్రీణాం శతం గచ్ఛతి చాతిరేకం న యాతి తృప్తిం సరసం సమాఙ్గః। అపుత్రిణీ పుత్రశతం కరోతి శతాయుషం కామసమం బలిష్ఠమ్॥ 24॥ మహద్ఘృతం నామ తు ఛాగలాద్యం వినిర్మితం [illegible] చ। శివం శుభం రోగభయాపహం చ చకార [illegible]

అ॥ మేకమాంసము, [illegible]మూలములు పెన్నేరు [illegible]రులగము వీనిని ప్రత్యేకముగ నూరుపలము[illegible] నాలుగురెట్ల[illegible]ందు వేసి నాల్గవవంతుమిగులునట్లు కా[illegible]ందు ఘృతము, పాలు, [illegible]చరరసము వీనిని ఒక్కొక్కఆఢకముచొ[illegible]కలిపి దృఢమైన [illegible]త్రయందు పోసి

అందు పాలకూర యష్టిమధుకము ద్రాక్షపండ్లు కాకోలి క్షీరకాకోలి నల్లకలువ తుంగగడ్డలు మంచిగంధము సన్నరాష్ట్రము కౌరుమినుము అడవిపెసర సుగంధిపాల మేద మహామేద చెంగల్వకోష్టు జీవకము ఋషభకము కచ్చూరాలు మ్రానుపసుపు ప్రేంఖణము త్రిఫలములు గ్రంధితగరము తాలీసపత్రి పద్మకాష్ఠము ఏలకులు ఆకుపత్రి పిల్లిపీచర నాగకేసరములు జాపత్రి ధనియాలు మంజిష్ఠి దానిమ్మ దేవదారు రేణుకలు నూగుపోస వాయువిడంగములు జీలకఱ్ఱ వీనిని ప్రత్యేకముగ రెండేసి కర్షముల చొప్పున గ్రహించి నూరి కల్కముగచేర్చి చిన్నమంటయందు కాచవలయును. తయారయిన పిదప వడబోసి చల్లారిన పిదప ఒకప్రస్థము పంచదారను కలిపి చమురుతో మాగినట్టియు శుభ్రమైనట్టియు మట్టిపంపయందుంచవలయును. సిద్ధమైన ఈమందు యొక్క ప్రభావమును వినుము. ఈశ్వరునికి నమస్కరించి విఘ్నేశ్వరుని పూజించి వ్యాధిని గుర్తెరిగి తగిన అనుపానముతో కర్షప్రమాణముగ సేవింపవలయును. సమస్త వాతవ్యాధులు, అపస్మారము, పక్షవాతము, ఉన్మాదము, ఆధ్మానము, కోష్టబంధము, కర్ణరోగములు, శిరోరోగములు, బాధిర్యము, అపతంత్రకము, భూతోన్మాదము, గృధ్రసి, ఉదరవ్యాధి, అక్షిపాతము, పార్శ్వశూల, హృదయశూల, బాహ్యాయామము, అర్దితము, వాతకంటకము, హృద్రోగము, మూత్రకృచ్ఛ్రము, పంగువాతము, క్రోష్టుకశీర్షము, ఖంజవాతము, కుబ్జవాతము, ముక్కుమాటలు, అపతానము, అంతరాయామము, ఊర్ధ్వగరక్తపిత్తము, ఆనాహము, మూలవ్యాధి, చాతుర్థకజ్వరము, హనుగ్రహము, శోష, క్షీణించుట, అపబాహుకము, దండాపతానకము, విరుగుట, తాపము, ఆక్షేపకవాతము, జీర్ణజ్వరము, విషము, కుష్ఠము, శిశ్నస్తంభము, మదాత్యయము, అఢ్యవాతము, అగ్నిమాంద్యము, వాతరక్తము, ఏకాంగరోగము, సర్వాంగరోగము, హస్తకంపము, శిరఃకంపము, జిహ్వాస్తంభము, మొద్దుబారుట, భ్రమ, ఇంద్రియశక్తిక్షీణించుట, శుక్రము క్షీణించుట, శుక్రము స్రవించుట, స్త్రీలయొక్క వాతవ్యాధులును రక్తస్రావమును, పటలము, అక్షిస్పందనము, ఏకాంగస్పందనము, సర్వాంగస్పందనము, పర్వతాదులనుండి పడుటవలనను స్త్రీలనుపొందకపోవుటవలనను అభిచారదోషమువలనను ధనసంతాపమువలనను కలిగిన వాతవ్యాధులు, పైత్యవ్యాధులు, శిరోమధ్యము జంఘ పార్శ్వాదులు వీనియందలి వ్యాధులు, మాతృగ్రహావేశముచే శిశువు ఎండిపోవుట, బలము మాంసము క్షీణించుట, నడవలేకపోవుట వీనిని ఈఘృతము వజ్రాయుధము రాక్షసులనువలె నశింపజేయును. సమస్తవ్యాధులను పోగొట్టును. ఇది మిక్కిలి దుర్లభమైనది. రసాయనము. జాఠరదీప్తిని, బలమును, శరీరపుష్టిని, సౌందర్యమును కలుగజేయును. దీనిని సేవించువాడు ఇంద్రునితో సమానమైన బలమును తేజస్సును కలవాడై దీర్ఘాయువుగల చాలమంది పుత్రులను పొందును. చాలమంది స్త్రీలను ఆయాసములేక ఉద్రేకముతో పొందుచు తృప్తినిపొంద నేరడు. పుత్రులులేని స్త్రీ చిరాయువులైనట్టియు, మన్మథునితో సమానులైనట్టియు, బలిష్ఠులైనట్టియు చాలమందిపుత్రులను కనును. వాతములను పోగొట్టునట్టియు, మంగళప్రదమైనట్టియు, రోగములను భయమును పోగొట్టునట్టియు ఈమహాఛాగలాదిఘృతమును హారీతముని చెప్పెను.

శ్లో॥ శృగాలబర్హిణోః పాకే పుమాంసం తత్ర దాపయేత్ । మ

యూరీ జమ్బుకీ ఛాగీ వీర్యహీనా స్వభావతః । భాషితం కాశిరాజేన ఛాగ ఏవ నపుంసకః ॥ 1 ॥

అ॥ నక్క, నెమలి వీని మాంసము మందులయందు చెప్పబడినప్పుడు పురుషజాతియొక్క మాంసమును గ్రహింపవలయును. ఆడనెమలి, ఆడనక్క, ఆడమేక వీనిమాంసము స్వభావముగ తక్కువశక్తికలదై యుండును. మేకమాంసము చెప్పబడినప్పుడు నపుంసకమేకయొక్క మాంసమును గ్రహింపవలయును. ఇట్లు కాశిరాజుచే చెప్పబడెను.

జాత్యాదిఘృతము.

శ్లో॥ జాతీనిమ్బపటోలపత్రకటుకా దార్వీనిశా శారిబా, మఞ్జిష్ఠాభయసిక్థతుత్థమధుకైర్నక్తాహ్వబీజైస్సమైః । సర్పిస్సిద్ధమనేన సూక్ష్మవదనా మర్మాశ్రితాస్స్రావిణో, గమ్భీరాస్సరుజో వ్రణాస్సగతికాశ్శుష్యన్తి రోహన్తి చ ॥1॥

అ॥ జాజికాయ వేపచెక్క చేదుపొట్లాకు కటుకరోహిణి మ్రానుపసుపు పసుపు సుగంధిపాల మంజిష్ఠి కరక్కాయ మైనము మైలతుత్థము అతిమధురము కానుగవిత్తులు వీనిని సమభాగములుగ గ్రహించి వీనిచే తయారుచేయబడిన ఘృతమువలన, సూక్ష్మరంధ్రములుకలిగినట్టియు, మర్మములనాశ్రయించినట్టియు, స్రవించుచున్నట్టియు, గంభీరములైనట్టియు, బాధతోకూడినట్టియు, వ్యాపించుచున్నట్టియు వ్రణములు ఆరిమానును.

మైనమును, మైలతుత్థమును ఘృతముతయారైనపిదప వడబోయుటకు పదినిమిషముల పూర్వమునందుగాని వడబోసినవెంటనేగాని వేయవలయును.

ఈఘృతమును లోపలకుకూడ పుచ్చుకొనవచ్చును. కాని పైపూతలకుపయోగించుటయే శ్రేష్ఠము.

జీరకఘృతము.

శ్లో॥ జీరకపక్వం పశ్చాత్ సిక్థకసర్జరసమిశ్రితం హరతి । ఘృతమభ్యఙ్గాత్పావకదగ్ధదుఃఖం క్షణార్ధేన ॥ 1 ॥

అ॥ జీలకఱ్ఱతో తయారుచేయబడి పిదప మైనమును తెల్లగుగ్గిలమును కలపబడిన ఘృతమును పూసినచో నిప్పువలనకలిగినబాధ అరక్షణములో నశించును.

త్రిఫలా ఘృతము.

శ్లో॥ త్రిఫలా తూరిగణం ద్రాక్షా మధుకం కటురోహిణీ । ప్రపౌణ్డరీకం సూక్ష్మైలా విడఙ్గం నాగకేసరమ్ ॥ 1 ॥ నీలోత్పలం శారిబే ద్వే చన్దనం రజనీద్వయమ్ । కార్షికైః పయసా తుల్యం త్రిగుణం త్రిఫలారసమ్ ॥ 2 ॥ ఘృతప్రస్థం పచేదేతత్సర్వనేత్రరుజాపహమ్ । తిమిరం దోష

మూత్రస్రావం కామలాం కాచమర్బుదమ్ ॥ 3 ॥ విసర్పం ప్రదరం కణ్డూం రక్తం శ్వయథుమేవ చ । ఖాలిత్యం పలితం చైవ కేశానాం పతనం తథా ॥ 4 ॥ విషమజ్వరమర్మాణి శుక్రం చాశు వ్యపోహతి । అన్యే చ బహవో రోగా నేత్రజా యే చ వర్త్మజాః ॥ 5 ॥ తాన్ సర్వాన్నాశయత్యాశు భాస్కరస్తిమిరం యథా । న చైతస్మాత్పరం కిఞ్చిద్దృష్టిభిః కశ్యపాదిభిః । దృష్టిప్రసాదనం దృష్టం యథా స్యాత్త్రిఫలం ఘృతమ్ ॥ 6 ॥

అ॥ త్రిఫలములు త్రికటుకములు ద్రాక్షపండ్లు అతిమధురము కటుకరోహిణి పుండరీకము గ్రంధ్యము చిన్నఏలకులు వాయువిడంగములు నాగకేసరములు నల్లకలువ తెల్లసుగంధిపాల నల్లసుగంధిపాల మంచిగంధము పసుపు మ్రానుపసుపు వీనిని ఒక్కొక్క కర్షముచొప్పున కల్కముగ చేర్చి ఒక ప్రస్థము పాలను, మూడుప్రస్థముల త్రిఫలాకషాయమును, ఒకప్రస్థముఘృతమును కలిపి కాచవలయును. ఇది సమస్త నేత్రవ్యాధులను పోగొట్టును. తిమిరము, స్రావదోషము, కామిర్లు, కాచము, అర్బుదము, విసర్పము, ప్రదరము, దురద, రక్తదోషము, నంజు, బట్టతల, వెంట్రుకలు నెరయుట, వెంట్రుకలూడుట, విషమజ్వరము, అర్మము శుక్రము అనెడి నేత్రవ్యాధులు, ఇతరమైన సమస్త నేత్రవ్యాధులు, కనురెప్పవ్యాధులు వీనిని సూర్యుడు చీకటినివలె పోగొట్టును. నేత్రరోగములను నశింపజేయుటకు ఈత్రిఫలాఘృతముకంటె శ్రేష్ఠమైన ఘృతము కశ్యపాదిఋషులచే మఱియొకటి చెప్పబడలేదు.

ధాత్రీఘృతము.

శ్లో॥ ధాత్రీఫలరసప్రస్థే విదార్యాస్స్వరసే తథా। తృణపఞ్చరసప్రస్థే ఘృతప్రస్థం విపాచయేత్ ॥ 1 ॥ క్షీరస్యాపి శతావర్యాః ప్రస్థంప్రస్థం రసస్య చ । దత్వా మృద్వగ్నినా వైద్యః పచేత్సిద్ధం విధానతః ॥ 2 ॥ సుశీతే ప్రక్షిపేచ్చూర్ణమేషాం చాపి పలంపలమ్ । మధుకం త్రివృతాం చైవ క్షీరం చ వృద్ధదారుకమ్ ॥ 3 ॥ శర్కరాయాః పలాన్యష్టౌ మధునశ్చ పలాష్టకమ్ । చూర్ణం దత్వా ప్రమథితం స్నిగ్ధే భాణ్డే నిధాపయేత్ ॥ 4 ॥ సోమరోగం నిహన్త్యాశు తృష్ణాం దాహమరోచకమ్। మూత్రకృచ్ఛ్రం చ కృచ్ఛ్రం చ బహుమూత్రం వినాశయేత్ ॥ 5 ॥ పిత్తజాన్వివిధాన్వ్యాధీన్వాతజాంశ్చ సుదుస్తరాన్ । కరోతి శుక్రోపచయం సర్పిరేతదనుత్తమమ్ ॥ 6 ॥

అ॥ ఉసిరికపండ్లరసము, నేలగుమ్మడిరసము, తృణపంచమూలరసము, ఘృతము, పాలు, పిల్లిపీచరరసము వీనిని ఒక్కొక్కప్రస్థముచొప్పున గ్రహించి చిన్నమంటయందు విధిప్రకారముగ కాచి తయారుచేసి చల్లారినపిదప అందు అతిమధురము తెగడ యవక్షారము పెద్దమ్రానుచెక్క వీనిచూర్ణములను ఒక్కొక్కపలముగను, పంచదారను

తేనెను ఎనిమిదేసిపలములుగను వేసి బాగుగకలిపి నేతితోమాగినకుండయందుంచవలయును. ఈఘృతమును సేవించినచో సోమరోగము, దప్పిక, తాపము, అరుచి, కష్టసాధ్యమైన మూత్రకృచ్ఛ్రము, అతిమూత్రము, సమస్తపైత్యవ్యాధులు, సమస్తవాతవ్యాధులు వీనిని వెంటనే నశింపజేయును. శుక్రవృద్ధిని చేయును. ఈఘృతము మిక్కిలి శ్రేష్ఠమైనది.

బృహద్ధాత్రీఘృతము.

శ్లో॥ ధాత్రీఫలస్య శాల్మల్యా బృహత్యా వాసకస్య చ । శతావర్యా విదార్యాశ్చ ప్రస్థమానేన చామ్భసా ॥ 1 ॥ కల్కైః కటకణాకృష్ణాకక్కోలకకసేరుభిః । ఖలీనీఖదిరాభ్యాం చ ఖణ్డకేన చ ఖణ్డినా ॥ 2 ॥ గదాగదాభ్యాం గన్ధేన గోస్తన్యా గోపకన్యయా । ఘనాఘనాఘనాభ్యాం చ ఘనాఘనఘనస్వనైః ॥ 3 ॥ పయస్యా చ పయస్విన్యా పక్వా ప్రస్థమితం ఘృతమ్ । ప్రయుఞ్జ్యాత్పయసోష్ణేన ప్రాతరక్షప్రమాణతః ॥ 4 ॥ మస్తిష్కజనితాన్వ్యాధీన్ స్నాయుదోషసముద్భవాన్ । రక్తపిత్తం క్షయం క్లైబ్యం కాసశ్వాసానిలామయాన్ ॥ 5 ॥ ఉన్మాదం చ భ్రమం మూర్ఛాం ధాత్రీఘృతమిదం మహత్ । సప్తాహమభ్యవహృతం నిరాకుర్యాన్న సంశయః ॥ 6 ॥

అ॥ ఉసిరికపండు బూరుగ నేలములగ అడ్డసరము పిల్లిపీచర నేలగుమ్మడి వీనియొక్క రసములను ఒక్కొక్కప్రస్థముగ గ్రహించి గజపిప్పళ్లు పిప్పళ్లు తక్కోలములు నాగరముస్తలు నేలతాడి చంద్రబత్తాణీలు అడవిపెసర చెంగల్వకోష్టు కలిగొట్టు మునగవేళ్ళు ద్రాక్షపండ్లు సుగంధిపాల కాచికూర తుంగగడ్డలు కారువినుము చిట్టికూర క్షీరకాకోలి పాలగుమ్మడి వీనిని ఒక్కొక్క కర్షముచొప్పున కల్కముగచేర్చి ఒకప్రస్థముఘృతమును తయారుచేయవలయును. ఈమహాధాత్రీఘృతమును వేడిపాలతో కర్షపరిమితగ ఏడురోజులు ఉదయమున సేవించినచో మస్తిష్క (మెదడు) సంబంధమైన సమస్తవ్యాధులు, స్నాయుదోషములవ పుట్టిన వ్యాధులు, రక్తపిత్తము, క్షయ, నపుంసకత్వము, దగ్గు, అయాసము, వాతవ్యాధులు, ఉన్మాదము, భ్రమ, మూర్ఛ వీనిని నిశ్చయముగ నశింపజేయును.

లఘుపంచగవ్యఘృతము.

శ్లో॥ గోశకృద్రసదధ్యమ్లక్షీరమూత్రైస్సమైర్ఘృతమ్ । సిద్ధం చాతుర్థకోన్మాదగ్రహాపస్మారనాశనమ్ ॥ 1 ॥

అ॥ ఆవుయొక్క పురీష (పేడ) రసము, పుల్లనిపెరుగు, పాలు, మూత్రము, ఘృతము వీనిని సమభాగములుగ గ్రహించి తయారుచేసి సేవించినచో చాతుర్థికజ్వరము, ఉన్మాదము, గ్రహములు, అపస్మారము వీనిని నశింపజేయును.

బృహత్పంచగవ్యఘృతము.

శ్లో॥ ద్వే పఞ్చమూలే త్రిఫలాం రజన్యౌ కుటజత్వచమ్ । సప్తపర్ణమపామార్గం నీలినీం కటురోహిణీమ్ ॥ 1 ॥ శమ్యాకం ఫల్గుమూలం చ పౌష్కరం సదురాలభమ్ । ద్విపలాని జలద్రోణే పక్త్వా పాదావశేషితే ॥ 2 ॥ భార్గీ పాఠా త్రికటుకం త్రివృతా నిచులాని చ । శ్రేయసీ చాఢకీ మూర్వా దన్తీ భూనిమ్బచిత్రకౌ ॥ 3 ॥ ద్వే శారిబే రోహితకం భూతీకాం మదయన్తికామ్ । క్షిపేత్పిష్ట్వాక్షమాత్రాణి తైః ప్రస్థం సర్పిషః పచేత్ ॥ 4 ॥ గోశకృద్రసదధ్యమ్లక్షీరమూత్రైశ్చ తత్సమైః । పఞ్చగవ్యమిదం ఖ్యాతం మహత్తదమృతోపమమ్ ॥ 5 ॥ అపస్మారే జ్వరే కాసే శ్వయథావుదరే తథా । గుల్మార్శఃపాణ్డురోగేషు కామలాయాం హలీమకే । అలక్ష్మీగ్రహరక్షోఘ్నం చాతుర్థకవినాశకమ్ ॥ 6 ॥

అ॥ దశమూలములు త్రిఫలములు పసుపు మ్రానుపసుపు కొడిశపాలపట్ట ఏడాకులఅరటి ఉత్తరేణు నీలి కటుకరోహిణి రేల బ్రహ్మమేడి కళ్ళు మెట్టతామర దూలగొండి వీనిని రెండేసిపలములచొప్పున గ్రహించి ఒకద్రోణము నీటియందు వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి యందు గంటుభారంగి చిరుబొద్ది త్రికటుకములు తెగడ ప్రబ్బలి గజపిప్పళ్ళు కందులు చాగ నేపాళములు నేలవేము చిత్రమూలము తెల్లనుగంధిపాల నల్లనుగంధిపాల రోహితకతృణము పరాసానివాము ఉడుముల్లి వీని చూర్ణములను ఒక్కొక్క కర్షముచొప్పున కల్కముగజేర్చి ఆవుయొక్క ఘృతము, పురీష (పేడ)రసము, పుల్లనిపెరుగు, పాలు, మూత్రము వీనిని ఒక్కొక ప్రస్థముచొప్పున కలిపి కాచవలయును. అమృతముతో సమానమైన ఈమహాపంచగవ్యఘృతమును సేవించినచో అపస్మారము, జ్వరము, దగ్గు, సంజు, ఉదరవ్యాధి, గుల్మము, మూలవ్యాధి, పార్శ్వశూల, కామిర్లు, హాలీమకము, చాతుర్థకజ్వరము, అలక్ష్మి, గ్రహములు, రాక్షసబాధ వీనిని నశింపజేయును.

పంచతిక్తగుగ్గులుఘృతము.

శ్లో॥ నిమ్బామృతావృషపటోలనిదిగ్ధికానాం భాగాన్పృథగ్దశపలాన్విపచేద్ఘటేఽపామ్ । అష్టాంశశేషితరసేన పునశ్చ తేన ప్రస్థం ఘృతస్య విపచేత్పిచుభాగకల్కైః ॥ 1 ॥ పాఠావిడఙ్గసురదారుగజోపకుల్యాద్విక్షారనాగరనిశామిషిచవ్యకుష్ఠైః । తేజోవతీమరిచవత్సకదీప్యకాగ్నిరోహిణ్యరుష్కరవచాకణమూలయుక్తైః ॥ 2 ॥ మఞ్జిష్ఠయాఽతివిషయా విషయా యవాన్యా సంశుద్ధగుగ్గులుపలైరపి పఞ్చసంఖ్యైః । తత్సేవితం ఘృతమతిప్రబలం సమీరం సన్ధ్యస్థిమజ్జగతమప్యథ కుష్ఠమీదృక్ ॥ 3 ॥ నాడీవ్రణార్బు

దభగందరగణ్డమాలా జత్రూర్ధ్వసర్వగదగుల్మగుదోత్థమేహాన్ । యక్ష్మారుచిశ్వసనపీనసకాసశోషహృత్పాణ్డురోగగలవిద్రధివాతరక్తమ్ ॥ 4 ॥

అ॥ వేపచెక్క తిప్పతీగ అడ్డసరము చేదుపొట్ల నేలములగ వీనిని పదేసిపలముల చొప్పున గ్రహించి ఒకద్రోణము నీటియందు వేసి ఎనిమిదవవంతు మిగులునట్లు కాచి యందొక ప్రస్థము ఘృతమును చేర్చి చిరుబొద్ది వాయువిడంగములు దేవదారు గజపిప్పలి సర్జక్షారము యవక్షారము శుంఠి పసుపు సదాప చవ్యము చెంగల్వకోష్టు తేజోవతి మిరియాలు కొడిశపాల జీలకఱ్ఱ చిత్రమూలము కటుకరోహిణి జీడిగింజలు వస పిప్పళ్ళమోడి మంజిష్ఠి అతివస త్రిఫలములు పరాసానివాము వీనిచూర్ణములను ఒక్కొక్క కర్షముచొప్పున కల్కముగ చేర్చి అయిదుపలములగుగ్గులును కలిపి తయారుచేయవలయును. ఈఘృతమును సేవించినచో ప్రబలమైనవాతము, సంధులను ఎముకలను మజ్జను పొందిన వాతము, అట్టి పస్థము, నాడీవ్రణము, అర్బుదము, భగందరము, గండమాల, ఊర్ధ్వజత్రుగత సమస్తవ్యాధులు, గుల్మము, మూలవ్యాధి, మేహము, రాజయక్ష్మ, అరుచి, ఆయాసము, జలుబు, దగ్గు, శోష, హృద్రోగము, పాండువు, కంఠవ్యాధులు, విద్రధి, వాతరక్తము వీనిని నశింపజేయును.

గుగ్గులును, తయారైన వడబోయుటకు పదినిమిషములు పూర్వమునందు గాని వడబోసినవెంటనే గాని వేయవలయును.

సమస్తచర్మవ్యాధులను, సవాయివ్యాధులవలన కలిగిన సమస్తవ్యాధులనుగూడ నశింపజేయును.

ఫలకల్యాణఘృతము (ఫలఘృతము)

శ్లో॥ మఞ్జిష్ఠా మధుకం కుష్ఠం త్రిఫలా శర్కరా బలా । మేదే పయస్యా కాకోలీ మూలం చైవాశ్వగన్ధజమ్ ॥ 1 ॥ అజమోదా హరిద్రే ద్వే హిఙ్గు తిక్తకరోహిణీ । ఉత్పలం కుముదం ద్రాక్షా కాకోల్యౌ చన్దనద్వయమ్ ॥ 2 ॥ ఏతేషాం కార్షికైర్భాగైర్ఘృతప్రస్థం విపాచయేత్ । శతావరీరసం క్షీరం ఘృతాద్దేయం చతుర్గుణమ్ ॥ 3 ॥ సర్పిరేతన్నరః పీత్వా నిత్యం స్త్రీషు వృషాయతే । పుత్రాన్ సంజనయేన్నారీ మేధాఢ్యాన్ప్రియదర్శనాన్ ॥ 4 ॥ యా చైవాస్థిరగర్భా స్యాద్యా చ వా జనయేన్మృతమ్ । అల్పాయుషం వా జనయేద్యా చ కన్యాం ప్రసూయతే ॥ 5 ॥ యోనిదోషే రజోదోషే పరిస్రావే చ శస్యతే । ప్రజావర్ధనమాయుష్యం సర్వగ్రహనివారకమ్ ॥ 6 ॥ నామ్నా ఫలఘృతం హ్యేతదశ్విభ్యాం పరినిర్మితమ్। అనుక్తం లక్ష్మణామూలం క్షిపన్త్యత్ర చికిత్సకాః ॥ 7 ॥

అ॥ మంజిష్ఠి అతిమధురము చెంగల్వకోష్టు త్రిఫలములు తిప్పసత్తు ముత్తవపులగము మేద మహామేద క్షీరకాకోలి కాకోలి పెన్నేరువేళ్లు వాము పసుపు మ్రాను

పసుపు ఇంగువ కటుకరోహిణి నల్లకలువ తెల్లకలువ ద్రాక్షపండ్లు కాకోలిద్వయము చందనము ఎఱ్ఱచందనము వీనిచూర్ణములను ఒక్కొక్కకర్షముచొప్పున కల్కముగ జేర్చి ఒకప్రస్థముఘృతమును, నాలుగుప్రస్థములపిల్లిపీచరరసమును, నాలుగుప్రస్థముల పాలను కలిపి కాచవలయును. ఈఘృతమును సేవించినచో ఎల్లప్పుడును స్త్రీలతో రమింపగలడు. గర్భము నిలవనట్టిగాని మృతశిశువును కనునట్టిగాని అల్పాయువుకలశిశువునుకనునట్టిగాని ఆడపిల్లలను కనునట్టిగాని స్త్రీ బుద్ధికుశలతయు యోగ్యతయు కల పుత్రులను కనును. యోనిదోషము, ఆర్తవదోషము, ప్రదరము వీనిని నశింపజేయుటకు శ్రేష్ఠమైనది. సంతానాభివృద్ధిని, ఆయురభివృద్ధిని కలుగజేయును. సమస్తగ్రహములను నివారింపజేయును. ఈఫలఘృతము అశ్వినీదేవతలచే చెప్పబడినది. ఇందు చెప్పబడకపోయినను లక్ష్మణపంజివేళ్లనుగూడ కొందఱువైద్యులు చేర్చుదురు.

బలాదిఘృతము.

శ్లో॥ ఘృతం బలానాగబలార్జునామ్బు సిద్ధం సయష్టీమధుకల్కపాదమ్ । హృద్రోగశూలక్షతరక్తపిత్తకాసానిలాసృక్ శమయత్యుదీర్ణమ్ ॥ 1 ॥

అ॥ ముత్తవపులగము నాగముత్తవపులగము మద్దిచెక్క వీనియొక్క కషాయముతోడను, ఘృతమునకు నాల్గవవంతుగ చేర్చబడిన యష్టిమధుక కల్కముతోడను తయారు చేయబడిన ఘృతమును సేవించినచో కఠినమైన హృద్రోగము, శూల,ఉరఃక్షతము, రక్తపిత్తము, దగ్గు, వాతరక్తము వీనిని నశింపజేయును.

మాలత్యాదిఘృతము.

శ్లో॥ మాలత్యా ద్రోణపుష్ప్యాశ్చ నిమ్బబబ్బూలయో స్తథా । సహాచరస్య సర్జస్య స్వరసేన పృథక్ పృథక్ ॥ 1 ॥ కల్కైర్మలయజోశీరరక్తచన్దనచమ్పకైః । అశ్వత్థవటనీలీభీ రజనీదారుసైన్ధవైః ॥ 2 ॥ దార్వీవిశ్వావ్యాఘ్రకుష్ఠాఖ్యైం కణయూ చ పచేద్ఘృతమ్ । శనైస్తామ్రమయే పాత్రే కృశివజ్గవిలేపనే ॥ 3 ॥ మాలత్యాద్యమిదం సర్పిర్గదాన్ముఖసముద్భవాన్ । నిహన్యాన్నాత్ర సందేహో భాస్కర స్తిమిరం యథా ॥ 4 ॥

అ॥ మాలతీపుష్పములు తుమ్మిపుష్పములు వేప తుమ్మ గోరింట శాలవృక్షము వీని స్వరసములతోడను, మంచిగంధము వట్టివేళ్ళు ఎఱ్ఱచందనము సంపెంగ రావి మఱ్ఱి నీలి పసుపు దేవదారు సైంధవలవణము మానుపసుపు శుంఠి చెంగల్వకోష్టు పిప్పళ్లు వీని కల్కముతోడను ఘృతమును వంగముచేపూయబడిన (కళాయిచేయబడిన) రాగిపాత్రయందు మెల్లగ కాచవలయును. సూర్యుడు చీకటినివలె ఈమాలత్యాదిఘృతము ముఖవ్యాధులను నిశ్చయముగ పోగొట్టును.

వరుణ ఘృతము.

శ్లో॥ వరుణస్య తులాం క్షుణ్ణాం జలద్రోణే విపాచయేత్ । పాదశేషే పరిస్రావ్య ఘృతప్రస్థం విపాచయేత్ ॥ 1 ॥ వరుణం కదలీ నిమ్బం తృణజం పఞ్చమూలకమ్ । అమృతా చాశ్మజం దేయం బీజం చ త్రపుసోద్భవమ్ ॥ 2 ॥ శతపర్వా తిలక్షారం పలాశక్షారమేవ చ । యూథికాయాశ్చ మూలాని కార్షికాణి సమావపేత్ ॥ 3 ॥ అస్య మాత్రాం పిబేజ్జన్తుర్దేశకాలాద్యపేక్షయా । జీర్ణే తస్మిన్పిబేత్పూర్వం గుడం జీర్ణం తు మస్తునా । అశ్మరీం శర్కరాం చైవ మూత్రకృచ్ఛ్రం వినాశయేత్ ॥ 4 ॥

అ॥ నూరుపలములఉలిమిడిపట్టను నలియగొట్టి యొకద్రోణమునీటియందు వేసి నాల్గవవంతుమిగులునట్లు కాచి వడబోసి యందొకప్రస్థముఘృతమును కలిపి తయారుచేసి యందు ఉలిమిడిపట్ట అరటిదుంప వేపచెక్క తృణపంచమూలము తిప్పతీగ శిలాజతు దోసవిత్తులు దూర్వాలు తిలక్షారము మోదుగక్షారము అడవిమల్లెవేళ్లు వీనిచూర్ణములను ఒక్కొక్క కర్షముచొప్పున కలపవలయును. దేశకాలములననుసరించి తగిన మోతాదును సేవించి అది జీర్ణమైనపిదప పాతబెల్లమును మజ్జిగమీది తేటతో సేవించినయెడల అశ్మరిని,శర్కరావ్యాధిని, మూత్రకృచ్ఛ్రమును నశింపజేయును.

సారస్వత (బ్రాహ్మీ) ఘృతము.

శ్లో॥ సమూలపత్రామాదాయ బ్రాహ్మీం ప్రక్షాల్య వారిణా । ఉదూఖలే క్షోదయిత్వా రసం వస్త్రేణ గాలయేత్ ॥ 1 ॥ రసే చతుర్గుణే తస్మిన్ఘృతప్రస్థం విపాచయేత్ । ఔషధాని తు పేష్యాణి తానీమాని ప్రదాపయేత్ ॥2 ॥ హరిద్రా మాలతీ కుష్ఠం త్రివృతా సహరీతకీ । ఏతేషాం పలికాన్భాగాన్ శేషాణి కార్షికాణి చ ॥3॥ పిప్పల్యోఽథ విడఙ్గాని సైన్ధవం శర్కరా వచా । సర్వమేతత్సమాలోడ్య శనైర్మృద్వగ్నినా పచేత్ ॥ 4 ॥ ఏతేనాశితమాత్రేణ వాగ్విశుద్ధిః ప్రజాయతే । సప్తరాత్రప్రయోగేణ కిన్నరైస్సహ గీయతే ॥ 5 ॥ అర్ధమాసప్రయోగేణ సోమరాజీవపుర్భవేత్ । మాసమాత్రప్రయోగేణ శ్రుతమాత్రం తు ధారయేత్ ॥6॥ హన్త్యష్టావశకుష్ఠాని చార్శాంసి వివిధాని చ । పఞ్చగుల్మాన్ప్రమేహాంశ్చ కాసం పఞ్చవిధం తథా ॥ 7 ॥ వన్ధ్యానామపి నారీణాం నరాణామల్పరేతసామ్ । ఘృతం సారస్వతం నామ బలవర్ణాగ్నివర్ధకమ్ ॥ 8 ॥

అ॥ వేళ్ళతోడను ఆకులతోడను కూడిన సరస్వతియాకును నీటితోకడిగి రోటియందు దంచి బట్టయందుపిండి రసమునుతీసి యారసమును నాలుగుప్రస్థములుగను,ఘృతమునొకప్రస్థముగను కలిపి యందు పసుపు మాలతీపుష్పములు చెంగల్వకోష్టు తెగడ కరక్కాయలు వీనిచూర్ణములను ఒక్కొక్కపలముచొప్పునను, పిప్పళ్లు వాయువిడంగములు సైంధవలవణము తిప్పసత్తు వస వీనిచూర్ణములను ఒక్కొక్కకర్షము చొప్పునను

కల్కముగచేర్చి చిన్నమంటయందు మెల్లగ కాచవలయును. ఈఘృతమును సేవించినం తనే వాక్శుద్ధిని, ఏడురోజులు సేవించినచో కిన్నరులతో సమానముగ గానశక్తిని, పదు నైదురోజులు సేవించినచో సోమరాజితో సమానముగ శరీరకాంతిని, ఒకమాసము సేవిం చినచో ఒకసారివినగనే ధారణశక్తిని పొందును. పదునెనిమిది కుష్ఠములు, సప్తమూల వ్యాధులు, అయిదువిధములగు గుల్మములు, ప్రమేహములు, అయిదువిధములగుదగ్గులు వీనిని నశింపజేయును. వంధ్యాస్త్రీలకును, స్వల్పముగుశుక్రముగల పురుషులకును హితక రమైనది. ఈసారస్వతఘృతము బలమును, కాంతిని, జాఠరాగ్నిని వృద్ధినొందించును.

ఘృతపాకాది వివరణము.

ఆయాఘృతయోగములయందు చెప్పబడినప్రకారముగగాని పరిభాషాప్రకారము గగాని అరిష్టమూలతుదను చెప్పబడినప్రకారముగగాని కషాయమును కాచవలయును. (కషాయమునుకాచుట మిగుల్చుట మొదలగు కషాయపువిషయములకై అరిష్టమూలతు దను అరిష్టకషాయములకు చెప్పబడిన విధులనన్నిటిని పూర్తిగగమనింపవలయును) పిదప కషాయము ఘృతము కల్కము మొదలగువానిని ఆయాఘృతయోగములయందు చెప్ప బడినప్రకారముగగాని పరిభాషాప్రకారముగగాని కలపవలయును. లేక ఘృతమునకు నాలుగురెట్లు కషాయమును, నాల్గవవంతు కల్కమొత్తమును కలపవలయును. స్వరస ములు మొదలగునవి చెప్పబడినచో తగురీతిని కలపవలయును. పరిమాణముగాని ద్రవము గాని కల్కముగాని చెప్పబడనిచో పరిభాషయందు చెప్పబడిన విధులనన్నిటిని పరి శీలించి తగువిధమున చేయవలయును. ఘృతములనిమిత్తము ఆవునేతిని గ్రహించుట శ్రేష్ఠము. లేనిచో గేదె (బఱ్ఱె) నేతిని గ్రహింపవలసియుండును. కల్కద్రవ్యము లన్నిటిని నలియగొట్టి మెత్తనిచూర్ణముగనుండునట్లు వస్త్రకాళితము చేసి ఖల్వమునందు వేసి ఆఘృతమునిమిత్తము కాచబడిన కషాయముతోగాని నీటితోగాని ఒకటిరెండు రోజులునూరి ముద్దలుగ చేసి ద్రవముతో (కషాయాదులతో)కూడిన ఘృతమునందు కలపవలయును. కల్కద్రవ్యములయందు ద్రాక్షపండ్లు మొదలగు మెత్తనివస్తువులు చెప్ప బడియున్నయెడల వానిని ఈచూర్ణముతో కలిపి నూరవలయును. కల్కమును ద్రవ ముతో నూరకయే పొడిగకలిపినచో కల్కము సరిగ ఉడకకపోవును. అందువలన పాకము సరిగ తెలియదు. కషాయము, ఘృతము, కల్కము మొదలగువానిని కలిపినపిదప రోజునకొకజాముచొప్పున మంటవేయుచు మెల్లగ తయారుచేయవలయును. పెద్దపెద్ద మంటలువేసి ఒకటిరెండురోజులకే తయారుచేసినయెడల కషాయమునందలియు, కల్క మునందలియు గుణములు ఘృతమునందు సంక్రమింపకపోవుటచే ఘృతము సరియైన ఫలము(గుణము)లను కలుగజేయజాలదు. ఘృతముతయారగుటకుపూర్వము 3-4గంటల నుండియే మంటను చాలతగ్గించి చిన్నమంటను వేయవలయును. లేనిచో కల్కము సరిగా ఉడకక మాడిపోయి అడుగంటును (పాత్రఅడుగున పట్టును). పాకముసరిగ తెలియదు. ఘృతమును కాచుచు నిప్పులమీద వేసినచో మొదట జలభాగమెక్కువగా నున్నప్పుడు బాగుగచిటచిటలాడును. అనిప్పుతగ్గి కొద్దిగపొగకూడ వచ్చును. జలభాగము తగ్గుచున్నకొలదియు చిటచిటలాడుట, నిప్పుతగ్గుట, పొగవచ్చుట తగ్గుచు క్రమముగా

మంటవచ్చుట ప్రారంభించును. తయారైనకొలదియు చిటచిటలాడుట మొదలైనవి తగ్గుటయు మంటహెచ్చుటయు కలుగును. తుదకు చిటచిట మొదలైనవి పూర్తిగతగ్గి నిప్పుమీదవేయగనే బాగుగ మంట వచ్చును. అప్పుడు ఘృతమునందలిజలభాగము పోయినట్లు తెలిసికొనవలయును. ఈస్థితి 1-2 గంటలకు పాకమువచ్చుటకుపూర్వము కలుగును. ఘృతమునందలి జలభాగము తగ్గగనే, అదివరలో విడిపోయి ఉడుకుచున్న కల్కము ఏకముగనై ముద్దయగుటయు అడుగంటుటయు ప్రారంభించును. అప్పుడు మంటను ఇంకనుతగ్గించి అడుగున పలచగను వెడల్పుగను నుండు గునపము (గడ్డ పలుగు) మొదలగువానితో పాత్రఅడుగున నొక్కిరాయుచు కల్కము అడుగంట కుండ త్రిప్పుచుండవలయును. ఘృతమునందలి జలభాగముతగ్గగనే కల్కమును నిప్పులమీద వేసి పాకము చూచుచుండవలయును. కల్కమును నిప్పులమీద వేయుట ప్రారంభించినప్పుడు, కషాయముతోకూడిన ఘృతమును నిప్పులమీద వేయుట ప్రారం భించినప్పుడువలెనే చిటచిటలాడుటయు, నిప్పుతగ్గుటయు, పొగవచ్చుటయు కలు గును. క్రమముగా ఈలక్షణములు తగ్గుటయు కల్కముమండుటయు ప్రారంభిం చును. తుదకు చిటచిట మొదలైనవి పూర్తిగతగ్గి కల్కము వెంటనేమండును. అప్పుడు కల్కమునందలి జలభాగముకూడ తగ్గినదనియు పాకముపూర్తిగ సమీపించినదనియు గ్రహింపవలయును. అప్పుడు కల్కమునుతీసి వ్రేళ్ళతో నలిపినయెడల వత్తిమాదిరిగనగు చుండును. కాని గట్టిగనొక్కి నలిపినచో విడిపోయి చేతికి కొద్దిగఅంటుకొనుచుండును. కొద్దినిమిషములకే ఈలక్షణముమారి వ్రేళ్ళతో గట్టిగనొక్కి నలిపినను విడిపోకుండు టయు, వత్తిమాదిరిగ సాగుచుండుటయు, చేతికంటుకొనకుండుటయు, గుండ్రముగా నలిపినచో చక్కనిమాత్రయగుటయు మొదలగు లక్షణములు కలుగును. అప్పుడు వెం టనే పొయ్యిమీదనుండి దింపవలయును. వెడల్పుమూతిగల ఒకపాత్రకు బట్టనుకట్టి యందు, దింపినవెంటనే (ఆలస్యమైనచో కల్కము ఘృతమునందు కలియును) వడబో యవలయును. చల్లారినపిదప జాడీలయందుగాని వెడల్పుమూతిగల సీసాలయందుగాని పోసి జాగ్రత్తచేయవలయును. ఘృతము తయారగుచున్నకొలదియు అదివఱలో వచ్చు చున్నపొంగులు (నురుగులు) తగ్గుటయు సువాసనకలుగుటయు ప్రారంభించును. కల్క ముబాగుగఉడికి పాకము సరిగవచ్చినచో కల్కము ఘృతమునందు ఎంతమాత్రము కలి యదు. అడుగుననే ఉండిపోవును. ఘృతమును వడబోసినపిదప కల్కపుముద్దనుకూడ వేడి గనుండగనే అగుడ్డయందు వేసి పిండి యందలిఘృతమును గ్రహింపవలయును. పిండిన పిదప కల్కము గట్టిగముద్దగనున్నచో పాకముసరిగ వచ్చినదనియు, పిసపిసలాడుచు చేతికంటుకొనుచు విడిపోవుచుండినచో పాకము కొద్దిగ తక్కువైనదనియు, విరవిరలా డుచు ఇసుకవలెనున్నచో పాకము కొద్దిగహెచ్చైనదనియు గ్రహింపవలయును. ఆయా ఘృతములయందు పంచదార, గుగ్గులు మొదలైనవి చెప్పబడియున్నయెడల తయారైదిం పుటకు 10-15 నిమిషములు పూర్వమందుగాని వడబోసినవెంటనేగాని కలపవలయును.

మోతాదు—$\frac{1}{2}$ తు॥ మొదలు 1 తు॥ వఱకు పాలు మొదలగు అనుపానములతో గాని కేవలముగగాని పుచ్చుకొనవలయును.

గద్య. ఇట్లు శ్రీగోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తి
మోడేకుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీపాదోప
నామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుం
డును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తి
ముక్తాయమానుండును, సద్గురుసేవాసమాసాదితసాహితీ
శబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానుండును, భిషగ్వ
రాయుర్వేదభూషణాదిబిరుదావళీవిరాజమానుం
డును, విద్వత్ప్రభుసభాస్థానసన్మాననభ్రాజమా
నుండును, సకలసజ్జనవిధేయుండును నగు
కృష్ణమూర్తిశాస్త్రిచే ప్రణీతంబైన
ఆంధ్రభైషజ్యరత్నావళియందు
ఘృతమాల
సమాప్తము.

ఓమ్

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్ర భైషజ్య రత్నావళి.

—* చూర్ణమాల. *—

అగ్నిముఖచూర్ణము.

శ్లో॥ హిఙ్గుభాగో భవేదేకో వచా చ ద్విగుణా భవేత్ । పిప్పలీ త్రిగుణా ప్రోక్తా శృఙ్గవేరం చతుర్గుణమ్ ॥ 1 ॥ యవానికా పఞ్చగుణా షడ్గుణా చ హారీతకీ। చిత్రకం సప్తగుణితం కుష్ఠమష్టగుణం భవేత్ ॥2॥ ఏతద్వాతహరం చూర్ణం పీతమాత్రం ప్రసన్నయా । పిబేద్దధ్నో మస్తునా వా సురయా కోష్ణవారిణా ॥ 3 ॥ సోదావర్తమజీర్ణం చ ప్లీహానముదరం తథా । అఙ్గాని యస్య శీర్యన్తి విషం వా యేన భక్షితమ్ ॥ 4 ॥ అర్శోహరం దీపనం చ శూలఘ్నం గుల్మనాశనమ్। చూర్ణమగ్నిముఖం నామ న క్వచిత్ప్రతిహన్యతే ॥ 5 ॥

తా॥ 1 భా॥ ఇంగువ, 2 భా॥ వస, 3 భా॥ పిప్పళ్ళు, 4 భా॥ శుంఠి, 5 భా॥ ఖురాసానివాము, 6 భా॥ కరక్కాయ, 7 భా॥ చిత్రమూలము, 8 భా॥ చెంగల్వకోష్టు వీనిని గ్రహించి చూర్ణము చేసి ఆచూర్ణమును మద్యముయొక్క తేటతో సేవించినచో వెంటనే వాతము నశించును. పెరుగుమీదితేటతోగాని మద్యముతోగాని కొంచెము వెచ్చగనుండు నీటితోగాని సేవించినచో కడుపుబ్బరము, అజీర్ణము, ప్లీహవ్యాధి, ఉదరవ్యాధి, శరీరపీడ, విషవ్యాధులు, మూలవ్యాధి, శూల, గుల్మము వీనిని నశింపజేయును. అగ్నిదీప్తిని చేయును. ఈ అగ్నిముఖచూర్ణము ఏవ్యాధియందును వ్యర్థము కానేరదు.

అజాజ్యాదిచూర్ణము.

శ్లో॥ పలద్వయమజాజ్యాస్తు పలైకం యావశూకజమ్ । అమ్ఛదద్విపలం జ్ఞేయం ఫణిఫేనపలం తథా ॥ 1 ॥ అర్కమూలభవం చూర్ణం చతుఃపలమితం స్మృతిమ్ । అజాజ్యాదికమేతద్ధి హన్త్యుగ్రం గ్రహణీగ

మ్ ॥ 2 ॥ సరక్తమథనీరక్తమతిసారం సుదారుణమ్ ॥ జ్వరాతిసారం శమయేద్విషూచీం ఘోరరూపిణీమ్ ॥ 3 ॥

అ॥ రెండుపలములజీలకఱ్ఱ ఒకపలముయవక్షారము రెండుపలములతుంగగడ్డలు ఒకపలమునల్లనుంచు నాలుగుపలములజిల్లేడువేళ్ళపట్ట వీనిని గ్రహించి చూర్ణముచేయవలయును. రక్తముతోకూడినట్టిగాని రక్తములేనట్టిగాని తీవ్రమైన గ్రహణీరోగము, దారుణమైనఅతిసారము, జ్వరాతిసారము, ఘోరమైన విషూచి (కలరా) వీనిని ఈ అజాజ్యాదిచూర్ణము నశింపజేయును.

అవిపత్తికరచూర్ణము.

శ్లో॥ త్రికటు త్రిఫలా ముస్తం బిడం చైవ విడఙ్గకమ్। ఏలా పత్రం చ చూర్ణాని సమభాగాని కారయేత్ ॥ 1 ॥ సర్వమేకీకృతం యావల్లవఙ్గం తత్సమం భవేత్ । సర్వచూర్ణాద్ద్విగుణితం త్రివృచ్చూర్ణం ప్రదాపయేత్ ॥ 2 ॥ సర్వమేకీకృతం యావత్తావచ్ఛర్కరయాన్వితమ్ । భోజనాదౌ తథా మధ్యే ఖాదేన్మాషాష్టకం శుభమ్॥ 3 ॥ అమ్లపిత్తం నిహన్త్యాశు విబన్ధం మలమూత్రయోః । అగ్నిమాన్ద్యభవాన్రోగాన్నాశయేదవికల్పతః ॥ 4 ॥ ప్రమేహాన్వింశతిం చైవ సర్వదుర్నామనాశనమ్। అవిపత్తికరం చూర్ణమగస్త్యవిహితం శుభమ్ ॥ 5 ॥

అ॥ త్రికటుకములు త్రిఫలములు తుంగగడ్డలు బిడాలలవణము వాయువిడంగములు ఏలకులు ఆకుపత్రి వీనిచూర్ణములను సమభాగములుగను, లవంగములచూర్ణమును అన్నిటితోసమానముగను, తెగడచూర్ణమును మొత్తమన్నిటికిరెట్టింపుగను, పంచదారను మొత్తమన్నిటితో సమానముగను గ్రహించి కలిపి దీనిని భోజనముయొక్క ప్రారంభమునందును మధ్యయందును ఎనిమిదిమాషములప్రమాణముగ సేవింపవలయును. అమ్లపిత్తము, మలబంధము, మూత్రబంధము, అగ్నిమాంద్యమువలనపుట్టినరోగములు, ఇరువది ప్రమేహములు, సమస్తమూలవ్యాధులు వీనిని నశింపజేయును. శ్రేష్ఠమైన ఈఅవిపత్తికరచూర్ణము అగస్త్యునిచే చెప్పబడినది.

సుఖవిరేచనమును చేయును.

ఉశీరాదిచూర్ణము.

శ్లో॥ ఉశీరం తగరం శుణ్ఠీ కక్కోలం చన్దనద్వయమ్। లవఙ్గం పిప్పలీమూలం కృష్ణేలే నాగకేసరమ్ ॥ 1 ॥ ముస్తామధుకకర్పూరే తుగాక్షీరీ చ పత్రకమ్। కృష్ణాగరు సమం చూర్ణం సితాచాష్టగుణా తథా। రక్తవాహం చ తాపం చ నాశయేన్నాత్ర సంశయః ॥ 2 ॥

అ॥ వట్టివేళ్ళు గ్రంథితగరము శుంఠి తక్కోలములు శ్వేతచందనము రక్తచందనము లవంగములు మోడి పిప్పళ్లు ఏలకులు నాగకేసరములు తుంగగడ్డలు యష్టిమధుకము

పచ్చకర్పూరము తవాక్షీరి ఆకుపత్రి కృష్ణాగరు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి ఎనిమిదిరెట్లుపంచదారను కలిపి సేవించినచో రక్తము[illegible]ను, తాపమును నిశ్చయముగా నశింపజేయును.

ఏలాదిచూర్ణము.

శ్లో॥ ఏలాలవఙ్గగజకేసరకోలమజ్జాలాజాప్రియఙ్గుఘనచన్దనపిప్పలీనామ్। చూర్ణాని మాక్షికసితాసహితాని లీఢ్వా ఛర్దిం నిహన్తి కఫమారుతపిత్తజాం చ ॥ 1 ॥

అ॥ ఏలకులు లవంగములు నాగకేసరములు రేగుపప్పు వరిపేలాలు ప్రేంఖణము తుంగగడ్డలు మంచిగంధము పిప్పళ్లు వీనిని చూర్ణముచేసి తేనె పంచదార వీనితో కలిపి సేవించినచో కఫము, వాతము, పిత్తము వీనివలనపుట్టినవాంతిని పోగొట్టును.

చందనాదిచూర్ణము.

శ్లో॥ చన్దనం నలదం లోధ్రముశీరం పద్మకేసరమ్। నాగపుష్పం చ బిల్వం చ భద్రముస్తం చ శర్కరా ॥ 1 ॥ హ్రీబేరం చైవ పాఠా చ కుటజస్య ఫలం త్వచమ్ । శృఙ్గవేరం సాతివిషా ధాతకీ చ రసాఞ్జనమ్ ॥ 2 ॥ ఆమ్రాస్థి జమ్బ్వాస్థి తథా మోచరసోద్భవః । నీలోత్పలం సమఙ్గా చ సూక్ష్మైలా దాడిమోద్భవమ్ ॥ 3 ॥ చతుర్వింశతిరేతాని సమభాగాని కారయేత్ । తణ్డులోదకసంయుక్తం మధునా సహ యోజయేత్ ॥ 4 ॥ చతుఃప్రకారం ప్రదరం రక్తాతిసారముల్బణమ్ । రక్తార్శాంసి నిహన్త్యాశు భాస్కరస్తిమిరం యథా । అశ్విభ్యాం సమతో యోగో రక్తపిత్తనిబర్హణః ॥ 5 ॥

అ॥ మంచిగంధపుపొట్టు జటామాంసి లొద్దుగ వట్టివేళ్లు పద్మకేసరములు నాగకేసరములు మారేడు తుంగగడ్డలు తిప్పసత్తు మకుకారు చిరుబొద్ది కొడిశపాలవిత్తులు కొడిశపాలచెక్క శుంఠి అతివస ఆరెపువ్వు రసాంజనము మామిడిపప్పు నేరేడిపప్పు బూరుగబంక నల్లకలువ మంజిష్ఠి చిన్నఏలకులు దానిమ్మజెరము ఈ ఇరువదినాలుగింటిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేయవలయును. దీనిని బియ్యపుకడుగులో కలిపి యందు తేనెవేసి సేవించినయెడల నాలుగువిధములైన ప్రదరము, అధికమైనరక్తాతిసారము, రక్తార్శస్సు, రక్తపిత్తము వీనిని సూర్యుడుచీకటినివలె నశింపజేయును. ఇది అశ్వినీదేవతలచే చెప్పబడినది.

గంగాధరచూర్ణము.

శ్లో॥ ముస్తసైన్ధవశుణ్ఠీభిర్ధాతకీలోధ్రవత్సకైః । బిల్వమోచరసాభ్యాం చ పాఠేన్ద్రయవవాలకైః ॥ 1 ॥ ఆమ్రబీజమతివిషా లజ్జాలుశ్చ సమన

చూర్ణితమ్। తక్రతణ్డులతోయాభ్యాం జయేత్పీత్వా ప్రవాహికామ్॥2॥ సర్వాతిసారశమనం సర్వశూలనిషూదనమ్। సంగ్రహగ్రహణీం హన్తి సూతికాతఙ్కమేవ చ। ఏతద్గఙ్గాధరం చూర్ణం సరిద్వేగావరోధకమ్ ॥ 3 ॥

అ॥ తుంగగడ్డలు సైంధవలవణము శుంఠి ఆరెవువ్వు లొద్దుగ కొడిశపాల బూరుగబంక చిరుబొద్ది కొడిశపాలవిత్తులు వరువేరు మామిడిపప్పు అతివస అత్తిపత్తియాకు వీనిని చూర్ణముచేసి దానిని తేనె కడుగు నీటితో కలిపిసేవించినచో ప్రవాహిక (జిగటవిరేచనములు), సమస్తాతిసారములు, సమస్తశూలలు, సంగ్రహగ్రహణి, సూతికావ్యాధులు వీనిని శాంతింపజేయును. ఈగంగాధరచూర్ణము నదీప్రవాహమునుకూడ అడ్డుపఱచును.

మధ్యమగంగాధరచూర్ణము.

శ్లో॥ బిల్వం శృఙ్గాటకదలం దాడిమీదలమేవ చ। సముస్తాతివిషా చైవ సర్జం శ్వేతం చ ధాతకీ॥1॥ మరిచం పిప్పలీ శుణ్ఠీ దార్వీ భూనిమ్బనిమ్బకే। జమ్బ్వా రసాఞ్జనం చైవ కుటజస్య ఫలం తథా ॥ 2 ॥ పాఠా సమఙ్గా హ్రీబేరం శాల్మలీవేష్టమేవ చ। శక్రాసనం భృఙ్గరాజచూర్ణం దేయం సమంసమమ్ ॥ 3 ॥ కుటజస్య త్వచశ్చూర్ణం సర్వచూర్ణసమం మతమ్। మధ్యగఙ్గాధరం నామ చూర్ణం లోకే మహాగుణమ్ ॥ 4 ॥ నానావర్ణమతీసారం చిరజం బహురూపిణమ్। దుర్వారాం గ్రహణీం హన్తి తృష్ణాం కాసం చ దుర్జయమ్ ॥ 5 ॥ జ్వరం చ వివిధం హన్తి శోథం చైవ సుదారుణమ్। అరుచిం పాణ్డురోగం చ హన్యాదేవ న సంశయః। ఛాగీదుగ్ధేన మణ్డేన మధునా వాథ లేహయేత్ ॥ 6 ॥

అ॥ మారేడు సింగాణీఆకు దానిమ్మచిగుళ్లు తుంగగడ్డలు అతివస సర్జరసము (తెల్లగుగ్గిలము) ఆరెవువ్వు మిరియాలు పిప్పళ్లు శుంఠి మ్రానుపసుపు నేలవేము వేపచెక్క నేరెడుపప్పు రసాంజనము కొడిశపాలవిత్తులు చిరుబొద్ది మంజిష్ఠి వరువేరు బూరుగబంక గంజాయిఆకు గుంటగలగరాకు వీనిని సమభాగములుగను, కొడిశపాలపట్టను అన్నిటికిసమానముగను గ్రహించి చూర్ణముచేయవలయును. ఈమధ్యమగంగాధరచూర్ణము గొప్పగుణములుకలది. నానావర్ణములుకలిగినట్టియు చిరకాలమైనట్టియు అనేకవిధములైనట్టియు అతిసారము, అసాధ్యమైనగ్రహణి, దప్పిక, అసాధ్యమైనదగ్గు, సమస్తవిధములైనజ్వరము, దారుణమైననంజు, అరుచి, పాండురోగము వీనిని నిశ్చయముగా శమింపజేయును. మేకపాలతోగాని మండము (మజ్జిగమొదలైనవానితేట)తోగాని తేనెతోగాని సేవింపవలయును.

వృద్ధగంగాధరచూర్ణము.

శ్లో॥ బిల్వం మోచరసం పాఠా ధాతకీ ధాన్యమేవ చ। హ్రీబేరం

నాగరం ముస్తం తథైవాతివిషా సమమ్ ॥ 1॥ అహిఫేనం లోధ్రకం చ దాడిమం కుటజం తథా। పారదం గన్ధకం చైవ సమభాగం విచూర్ణయేత్॥ 2॥ తక్రేణ ఖాదయేత్ ప్రాతశ్చూర్ణం గఙ్గాధరం బృహత్। జ్వరమష్టవిధం హన్యాదతీసారం సుదుస్తరమ్। గ్రహణీం వివిధాం చైవ కోష్ఠవ్యాధిహరం వరమ్॥ 3॥

అ॥ మారేడు బూరుగబంక విషబొద్ది ఆరెవువ్వు ధనియాలు వరువేరు శుంఠి తుంగగడ్డలు అతివస నల్లమందు లొద్దుగ దానిమ్మబెరడు కొడిశపాల శు॥ పాదరసము శు॥ గంధకము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేయవలయును. ఈ బృహద్గంగాధరచూర్ణమును మజ్జిగతో ఉదయమున సేవించినచో ఎనిమిదివిధములగు జ్వరములు, కఠినమైన అతిసారము, అనేకవిధములైన గ్రహణి, కోష్ఠవ్యాధులు వీనిని శమింపజేయును.

మొదట రసగంధకములను కజ్జలిచేసి యందు నల్లమందును, పైనచెప్పినచూర్ణములను కలిపి నూరవలయును.

జాతీఫలాదిచూర్ణము.

శ్లో॥ జాతీఫలం విడఙ్గాని చిత్రకం తగరం తథా। తాలీసం చన్దనం శుణ్ఠీ లవఙ్గం చోపకుఞ్చికా॥ 1॥ కర్పూరం చాభయా ధాత్రీ మరీచం పిప్పలీ తుగా। ఏషామక్షసమాన్భాగాంశ్చతుర్జాతకసంహితాన్॥2॥ పలాని సప్త భఙ్గస్య సితా సర్వసమా తథా। ఏతచ్చూర్ణం జయేత్కాసం క్షయం శ్వాసమరోచకమ్॥ 3॥ అతీసారం చ గ్రహణీమగ్నిమాన్ద్యం సపీనసమ్। వాతశ్లేష్మభవాన్రోగాన్ప్రతిశ్యాయాంశ్చ దుస్సహాన్॥ 4॥

అ॥ జాజికాయలు వాయువిడంగములు చిత్రమూలము గ్రంథితగరము తాలీసపత్రి మంచిగంధము శుంఠి లవంగములు నల్లజీలకఱ్ఱ పచ్చకర్పూరము కరక్కాయ ఉసిరికపప్పు మిరియాలు పిప్పళ్ళు తవాక్షీరి చాతుర్జాతకములు వీనిని ఒక్కొక్కకర్షముగను, గంజాయిఆకును ఏడుపలములుగను, పంచదారను అన్నిటితో సమానముగను గ్రహించి చూర్ణముచేయవలయును. దగ్గు, క్షయ, ఆయాసము, అరోచకము, అతిసారము, గ్రహణి, అగ్నిమాంద్యము, జలుబు, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, కఠినమైన ప్రతిశ్యాయము వీనిని ఈచూర్ణము నశింపజేయును.

జీరకాదిచూర్ణము.

శ్లో॥ జీరకం టఙ్కణం ముస్తం పాఠా బిల్వం సధాతకీకమ్। వాలకం శతపుష్పా చ దాడిమం కుటజం తథా॥1॥ సమఙ్గా ధాతకీపుష్పం వ్యోషం చైవ త్రిజాతకమ్। మోచరసః కలిఙ్గం చ వ్యోమ గన్ధక

పాతయేత్॥ 3॥ భావనస్త్వేతాని చూర్ణాని తావజ్జాతీఫలాని చ । ఏతత్ప్రాశితమాత్రేణ గ్రహణీం దుస్తరాం జయేత్॥ అతీసారం గ్రహణ్యాశు సామం నానావిధం తథా । కామలాం పాణ్డురోగం చ మన్దాగ్నిం చ విశేషతః । జీరకాద్యమిదం చూర్ణమగస్త్యేన ప్రకాశితమ్॥ 4॥

అ॥ జీలకఱ్ఱ తు॥ వెలిగారము తుంగగడ్డలు విషబొద్ది మారేడు ధనియాలు వస వేము సనాప దాసన్నబెరళ్లు కొడిశపాలచెక్క మంజిష్టి అరెపువ్వు త్రికటుకములు త్రిజాతకములు బూరుగబంక కొడిశపాలవిత్తులు అభ్రకభస్మ తు॥ గంధకము తు॥ పాదరసము వీనిని సమభాగములుగను, జాజికాయలను అన్నిటితో సమానముగను గ్రహించి చూర్ణముచేయవలయును. దీనిని సేవించినచో అసాధ్యమైన గ్రహణి, ఆమముతో కూడినట్టియు అనేకవిధములైనట్టియు అతిసారము వీనిని వెంటనే నశింపజేయును. కామెర్లు, పాండురోగము, అగ్నిమాంద్యము వీనిని ఈజీరకాదిచూర్ణము నశింపజేయును. ఇది అగస్త్యునిచే ప్రకాశింపజేయబడినది.

మొదట రసగంధకములను కజ్జలిచేసి పిదప అభ్రకభస్మను మిగిలిన చూర్ణములను కలపవలయును.

తాలీసాదిచూర్ణము.

శ్లో॥ తాలీసపత్రం మరిచం నాగరం పిప్పలీ శుభా । యథోత్తరం భాగవృద్ధ్యా త్వగేలే చార్ధభాగికే॥ 1॥ పిప్పల్యష్టగుణా చాత్ర ప్రదేయా సితశర్కరా । కాసశ్వాసారుచిహరం తచ్చూర్ణం దీపనం పరమ్॥ 2॥ హృత్పాణ్డుగ్రహణీరోగప్లీహశోథజ్వరాపహమ్। ఛర్ద్యతిసారశూలఘ్నం మూఢవాతానులోమనమ్॥ 3॥ కల్పయేద్గుటికాం చైతచ్చూర్ణం పక్త్వా సితోపలామ్। గుటికా హ్యగ్నిసంయోగాచ్చూర్ణాల్లఘుతరాః స్మృతాః ॥ 4॥ పైత్తికే గ్రాహయత్యేకే శుభయా వంశలోచనమ్। విశేషణం హి పిప్పల్యా అన్యత్ర పైత్తికాచ్ఛుభా॥ 5॥

అ॥ తాలీసపత్రి 1 భా, మిరియాలు 2 భా, శుంఠి 3 భా, పిప్పళ్లు 4 భా, వెదురుప్పు 5 భా, దాసెనచెక్క ½ భా, ఏలకులు ½ భా, పంచదార 32 భా, వీనిని గ్రహించి చూర్ణముచేసి సేవించినచో దగ్గును, ఆయాసమును, అరుచిని నశింపచేయును. అగ్నిదీప్తిని కలుగజేయును. హృద్రోగము, పాండువు, గ్రహణీరోగము, ప్లీహవ్యాధి, సంజు, జ్వరము, వాంతి, అతిసారము, శూల వీనిని నశింపజేయును. మూఢవాతమునకు అనులోమమును కలిగించును. పంచదారను పాకముపట్టి యందీచూర్ణమును వేసి మాత్రలుచేయవచ్చును. అవి అగ్నిసంయోగమువలన పక్వమగుటచే చూర్ణముకంటె లఘుగుణము కలిగియుండును. (శ్వరగా జీర్ణమగును.) కొందఱు శుభ యనగా పైత్తిక సంబంధమగు వ్యాధులయందు వెదురుప్పు అనియు, ఇతర వ్యాధులయందు శుభ యనునది పిప్పలికి విశేషణమనియు చెప్పుదురు.

ఇందు పంచదారకు మాఱుగా పటికిబెల్లము వేయుట శ్రేష్ఠము.

నారాచచూర్ణము.

శ్లో॥ ఖణ్డపలం త్రివృతా సమమపి పిప్పల్యాః కర్షచూర్ణితం శ్లక్ష్ణమ్। ప్రాగ్భోజనే చ సమధు బిడాలపదకం లిహేత్ప్రాజ్ఞః॥ 1॥ ఏతద్గాఢపురీషే పిత్తే కఫే చ వినియోజ్యమ్ । స్వాదుర్నృపయోగ్యోఽయం చూర్ణో నారాచకో నామ్నా॥ 2॥

అ॥ ఒకపలము పంచదార, ఒకపలము తెగడ, ఒకకర్షము పిప్పళ్లు వీనిని మెత్తగ చూర్ణముచేసి ఆచూర్ణమును తేనెతో కర్షపరిమితిగ భోజనమునకు పూర్వమందు సేవింపవలయును. మలము పిప్పముకట్టుట, పిత్తవ్యాధి, కఫవ్యాధి వీనిని నశింపజేయును. ఈనారాచచూర్ణము తియ్యగను రాజులు సేవించుటకు యోగ్యముగను నుండును.

బృహత్పంచనింబచూర్ణము.

శ్లో॥ పుష్పకాలే చ పుష్పాణి ఫలకాలే ఫలాని చ । సంచూర్ణ్య పిచుమన్దస్య త్వఙ్మూలాని దలాని చ॥ 1॥ ద్విరంశాని సమాహృత్య భాగికాని ప్రకల్పయేత్। త్రిఫలా త్ర్యూషణం బ్రాహ్మీ శ్వదంష్ట్రారుష్కరాగ్నికాః॥ 2॥ విడఙ్గసారవారాహీలోహచూర్ణామృతాస్సమాః । హరిద్రాద్వయవల్గుజవ్యాధిఘాతాస్సశర్కరాః ॥ 3 ॥ కుష్ఠేన్ద్రయవపాఠాశ్చ కృత్వా చూర్ణం సమాంశకమ్ । ఖదిరాశననిమ్బానాం ఘనక్వాథేన భావయేత్॥ 4॥ సప్తధా పఞ్చనిమ్బం చ మార్కవస్వరసేన చ । స్నిగ్ధశుద్ధతనుర్ధీమాన్ యోజయేచ్చ శుభే దినే॥5॥ మధునా తిక్తహవిషా ఖదిరాశనవారిణా । సేవ్యముష్ణామ్బునా వాపి కోలవృద్ధ్యా పలం పిబేత్ । జీర్ణే చ భోజనం కార్యం స్నిగ్ధం లఘు హితం చ యత్॥ 6॥ శ్లో॥ విచర్చికోదుమ్బరపుణ్డరీకకపాలదద్రుకిటిమాలసాది । శతారువిస్ఫోటవిసర్పపామాః కుష్ఠప్రకోపం వివిధం కిలాసమ్॥ 7॥ భగందరం శ్లీపదవాతరక్తం జడాన్ధ్య నాడీవ్రణశీర్షరోగాన్ । సర్వాన్ప్రమేహాన్ప్రదరాంశ్చ సర్వాన్దంష్ట్రావిషం మూలవిషం నిహన్తి॥8॥ స్థూలోదరస్సింహకృశోదరశ్చ సుశ్లిష్టసన్ధిర్మధునోపయోగాత్ । సదోపయోగాదపి యే దశన్తి సర్పాదయో యాన్తి వినాశమాశు । జీవేచ్చిరం వ్యాధిజరావిముక్తశ్శుభే రతశ్చన్ద్రసమానకాన్తిః॥9॥

అ॥ వేపచెట్టుయొక్క పుష్పకాలమునందు పువ్వులను కాయకాలమునందు కాయలను గ్రహింపవలయును. వేపచెట్టుయొక్క ఈపువ్వు, ఈకాయలు, చెక్క,

వేళ్లు, ఆకులు వీనిని రెండేసిభాగములుగను, త్రిఫలములు త్రికటుకములు సరస్వతియాకు పల్లేరు జీడిగింజలు చిత్రమూలము వాయువిడంగములు నేలతాడి లోహభస్మ తిప్పతీగ పసుపు మ్రానుపసుపు బావంచివిత్తులు రేలతిప్పసత్తు చెంగల్వకోష్టు కొడిశపాలవిత్తులు చిరుబొద్ది వీనిని ఒక్కొక్కభాగముగను గ్రహించి చూర్ణముచేయవలయును. చంద్ర వేగిస వేప వీనియొక్క చెక్కనికషాయముతోడను, గుంటగలగరరసముతోడను ఈపంచాంబచూర్ణమును ఏడుసార్లు భావనచేయవలయును. స్నేహకర్మను, శోధనకర్మను చేసికొనినవాడై తేనె, తిక్తఘృతము, చంద్రికషాయము, వేగిశకషాయము, వేడినీళ్ళు వీనిలో దేనితోనైనను మంచిరోజునందు అర్ధకర్షపరిమితిగ ప్రారంభించి హెచ్చించుచు పలపరిమితిగ సేవింపవలయును. మందుజీర్ణమయిన పిదప స్నిగ్ధగుణము లఘుగుణమును కల హితభోజనమును చేయవలయును. విచర్చిక ఉదుంబర పుండరీక కపాల దద్రు కిటిభ అలసక శతారు విస్ఫోట పామ యనెడి కుష్ఠములు, విసర్పము, సమస్తమైన శ్విత్రములు, భగందరము, శ్లీపదము, వాతరక్తము, మొద్దుబారుట, అంధత్వము, నాడీవ్రణము, శిరోరోగములు, సమస్తప్రమేహములు, సమస్తప్రదరములు, జంగమవిషము, స్థావరవిషము వీనిని నశింపజేయును. తేనెతోసేవించినరుడల స్థూలోదరుడు సింహమువలె కృశించిన ఉదరముకలవాడుగను, బాగుగ కలసికొనిన సంధులు కలవాడుగను నగును. దగ్గఱకు వచ్చునంతనే కఱచుస్వభావముగల పాములు మొదలగునవి వెంటనే నాశనమునొందును. వ్యాధులును, ముసలితనమును లేక మంచియందిష్టము కలిగి చంద్రునితో సమానమగు కాంతికలవాడై చిరకాలము జీవించును.

పుష్యానుగచూర్ణము.

శ్లో॥ పాఠా జమ్బ్వామ్రయోర్మధ్యం శిలాంభేదం రసాఞ్జనమ్ । అమ్బష్ఠకీ మోచరసస్సమఙ్గా పద్మకేసరమ్॥ 1॥ బాహ్లీకాతివిషా ముస్తం బిల్వం లోధ్రం సగైరికమ్ । కట్ఫలం మరిచం శుణ్ఠీ మృద్వీకా రక్తచన్దనమ్॥ 2॥ కట్వఙ్గవత్సకానన్తా ధాతకీ మధుకార్జునే । పుష్యేణోద్ధృత్య తుల్యాని శ్లక్ష్ణచూర్ణాని కారయేత్॥ 3॥ తాని క్షౌద్రేణ సంయోజ్య పాయయేత్తణ్డులామ్బునా । అర్శస్సు చాతిసారేషు రక్తం యచ్చోపవేశ్యతే॥ 4॥ దోషాగన్తుకృతా యే చ బాలానాం తాంశ్చ నాశయేత్। యోనిదోషం రజోదోషం శ్వేతం నీలం సపీతకమ్॥5॥ స్త్రీణాం శ్యావారుణం యచ్చ తత్ప్రసహ్య నివర్తయేత్ । చూర్ణం పుష్యానుగం నామ హితమాత్రేయపూజితమ్ । అమ్బష్ఠా దక్షిణే ఖ్యాతా గృహ్ణన్త్యన్యే తు లక్ష్మణామ్॥ 6॥

అ॥ చిరుబొద్ది నేరేడుపప్పు మామిడిపప్పు రాతిపువ్వు రసాంజనము అంబష్ఠయనెడి లత బూరుగబంక మంజిష్ఠి పద్మకేసరములు మంచుమపువ్వు అతివస తుంగగడ్డలు మారేడు లొద్దుగ గైరికము గుమ్మడికగు మిరియాలు శుంఠి ద్రాక్షపండ్లు ఎఱ్ఱ

చందనము పెద్దమ్రాను కొడిశపాల సుగంధిపాల ఆరెపువ్వు అతిమధురము మద్దివీనిని పుష్యనక్షత్రమునందు సమభాగములుగ గ్రహించి మెత్తగచూర్ణము చేయవలయును. ఈ చూర్ణమును తేనెతో కలిపి బియ్యపుకడుగుతో సేవింపవలయును. మూలవ్యాధులు, అతిసారములు, రక్తస్రావము, బాలురయొక్క దోషాగంతుకవ్యాధులు వీనిని నశింపజేయును. యోనిదోషము, రజోదోషము, తెల్లనిస్రావము, నల్లనిస్రావము, పచ్చనిస్రావము, శ్యామవర్ణస్రావము, ఎఱ్ఱస్రావము స్త్రీలయొక్క వీనిని వెంటనే నశింపజేయును. శ్రేష్ఠమైన యీపుష్యానుగచూర్ణమాత్రేయునిచే చెప్పబడినది. అంబష్ఠయనునది దక్షిణదేశమునందు ప్రసిద్ధమైనది. కొందరు లక్ష్మణపంజిని గ్రహించెదరు.

భాస్కరలవణచూర్ణము.

శ్లో॥ పిప్పలీ పిప్పలీమూలం ధాన్యకం కృష్ణజీరకమ్ । సైన్ధవం చ బిడం చైవ పత్రం తాలీసకేసరే॥ 1॥ ఏషాం ద్విపలికాన్భాగాన్పఞ్చ సౌవర్చలస్య చ। మరిచాజాజిశుణ్ఠీనామేకైకస్య పలం పలమ్॥ 2॥ త్వగేలే చార్ధభాగేన సాముద్రాత్కుడవద్వయమ్ । దాడిమాత్కుడవం చైవ ద్వే పలే చామ్లవేతసాత్॥ 3॥ ఏతచ్చూర్ణీకృతం శ్లక్ష్ణం గన్ధాఢ్యమమృతోపమమ్ । లవణం భాస్కరం నామ భాస్కరేణ వినిర్మితమ్॥ 4॥ జగతస్తు హితార్థాయ వాతశ్లేష్మామయాపహమ్ । వాతగుల్మం నిహన్త్యాశు వాతశూలాని యాని చ॥ 5॥ తక్రమస్తుసురాసీధుశుక్తకాఞ్జికయోజితమ్। జాఙ్గలానాం చ మాంసేన రసేన వివిధేన చ॥ 6॥ మన్దాగ్నేరశ్నతో నిత్యం భవేదాశ్వేవ పావకః । అర్శాంసి గ్రహణీదోషం కుష్ఠామయభగన్దరాన్॥ 7॥ హృద్రోగమామదోషం చ విబన్ధానుదరే స్థితాన్ । ప్లీహానమశ్మరీం చైవ శ్వాసకాసోదరక్రిమీన్॥ 8॥ విశేషతశ్శర్కరాదీన్రోగాన్నానావిధాంస్తథా। పాణ్డురోగాంశ్చ వివిధాన్నాశయత్యశనిర్యథా॥ 9॥

అ॥ పిప్పళ్ళు మోడి ధనియాలు నల్లజీలకఱ్ఱ సైంధవలవణము బిడాలవణము ఆకుపత్రి తాళీసపత్రి నాగకేసరములు వీనిని రెండేసిపలములుగను, సౌవర్చలవణమును అయిదుపలములుగను, మిరియాలు జీలకఱ్ఱ శుంఠి వీనిని ఒక్కొక్కపలముగను, దాల్చినచెక్క ఏలకులు వీనిని అర్ధపలముగను, సాముద్రలవణమును ఎనిమిదిపలములుగను, దానిమ్మబెళ్ళను నాలుగుపలములుగను, అమ్లవేతసమును రెండుపలములుగను గ్రహించి మెత్తగ చూర్ణముచేయవలయును. ఇది పరిమళయుక్తముగను, అమృతతుల్యముగను నుండును. ఈ భాస్కరలవణము భాస్కరునిచే జగత్తుయొక్క మేలుకొఱకు చెప్పబడినది. మజ్జిగతేట, మద్యము, సీధువనెడిమద్యము, మజ్జిగ, కలి, జాంగలమాంసరసము, ఇతరమాంసరసములు వీనిలో దేనితోనైనను దీనిని సేవించినచో వాతవ్యాధులు, శ్లేష్మవ్యా

ధులు, వాతగుల్మము, వాతశూలలు వీనిని నశింపజేయును. మందాగ్ని కలిగి ఎల్లప్పుడు భుజించువానికి వెంటనే జాఠరదీప్తిని కలిగించును. అర్శస్సు, గ్రహణీరోగము, మష్టము, భగందరము, హృద్రోగము, ఆమదోషము, ఉదరమునందలి విబంధములు, ప్లీహ, అశ్మరి, శ్వాస, కాస, ఉదరము, క్రిములు, నానావిధములైన శర్కరాది రోగములు, వివిధములైన పాండురోగములు వీనిని పిడుగువలె నశింపజేయును.

యవానీషాడవచూర్ణము.

శ్లో॥ యవానీ తిన్త్రిడీకం చ నాగరం చామ్లవేతసమ్ । దాడిమం బదరం చామ్లం కార్షికాణ్యుపకల్పయేత్ ॥ 1॥ ధాన్యసౌవర్చలాజాజీవరాఙ్గం త్వర్ధకార్షికమ్ । పిప్పలీనాం శతం చైవ ద్వే పలే మరిచస్య చ ॥ 2॥ శర్కరాయాశ్చ చత్వారి పలాన్యేకత్ర చూర్ణయేత్ । జిహ్వావిశోధనం హృద్యం తచ్చూర్ణం భక్తరోచనమ్ ॥ 3॥ హృత్పీడాపార్శ్వశూలఘ్నం విబన్ధానాహనాశనమ్ । కాసశ్వాసహరం గ్రాహి గ్రహణ్యర్శోవికారనుత్ ॥ 4॥

ఆ॥ ఖురాసానివామ చింతపండు శుంఠి పుల్లప్రబ్బలి దానిమ్మ పుల్లరేగు వీనిని ఒక్కొక్క కర్షముగను, ధనియాలు సౌవర్చలవణము జీలకర్ర దాల్చినచెక్క వీనిని ఒక్కొక్క అర్ధకర్షముగను, పిప్పళ్ళు నూరింటిగను (వందపిప్పళ్ళు), మిరియాలను రెండుపలములుగను, పంచదారను నాలుగుపలములుగను గ్రహించి చూర్ణముచేయవలయును. ఇది నాలుకను శుభ్రపరచును. హృదయమునకు హితమైనది. అన్నమునందిష్టమును కలిగించును. హృదయపీడ, పార్శ్వశూల, మలబంధము, అనాహము, దగ్గు, ఆయాసము, గ్రహణి, మూలవ్యాధి వీనిని నశింపజేయును. గ్రాహిశక్తి కలది.

సాముద్రాదిచూర్ణము.

శ్లో॥ సాముద్రం సైన్ధవం క్షారౌ రుచకం రోమకం బిడమ్ । దన్తీ లోహరజః కిట్టం త్రివృత్సూరణకం సమమ్ ॥ 1॥ దధిగోమూత్రపయసా మన్దపాకే విపాచితమ్ । తద్యథాగ్నిబలం చూర్ణం పిబేదుష్ణేన వారిణా ॥ 2॥ జీర్ణే జీర్ణే తు భుఞ్జీత మాంసాది ఘృతసాధితమ్ । నాభిశూలం ప్లీహశూలం యకృద్గుల్మకృతం చ యత్ ॥ 3॥ విద్రధ్యష్ఠీలికాం హన్తి కఫవాతోద్భవాం తథా । శూలానామపి సర్వేషామౌషధం నాస్తి తత్పరమ్ । పరిణామసముత్థం చ విశేషాన్నికృన్తతమ్ ॥ 4॥

ఆ॥ సాముద్రలవణము సైంధవలవణము యవక్షారము సద్యఃక్షారము సౌవర్చలవణము కాచలవణము బిడాలవణము నేపాళములు లోహభస్మము మండూరభస్మము తెగడ అడవికంద వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి దానిని పెరుగు, గోమూత్రము, పాలు వీనితో స్వల్పపాకముగ వండవలయును. ఈచూర్ణమును వేడినీటితో జాఠరాగ్ని ననుసరించి సేవింపవలయును. ఈమందు జీర్ణమైనపిదప గాని జీర్ణము

కాచుండగగాని నేతితో వండిన మాంసాదులను భుజింపవలయును. నాభిశూల, ప్లీహశూల, యకృచ్ఛూల, గుల్మశూల, కఫవాతములవలన పుట్టిన విద్రధి, అష్ఠీల వీనిని ఈచూర్ణము నశింపజేయును. సమస్తశూలలకు దీనికంటె శ్రేష్ఠమైన ఔషధము మరియొకటి లేదు. పరిణామశూలను విశేషించి నశింపజేయును.

పైనచెప్పిన అన్నిటియొక్క చూర్ణమును పెరుగు, గోమూత్రము, పాలు, సమభాగములగు వీనితో బాగుగ కలిపి చిన్నమంటయందు మరల చూర్ణమగువఱకును వండవలయును.

సైంధవాదిచూర్ణము.

శ్లో॥ సైన్ధవం చిత్రకం పథ్యా లవఙ్గం మరిచం కణా । టఙ్కణం నాగరం చవ్యం యవానీ మధురీ వచా ॥ 1॥ ద్రవ్యాణి ద్వాదశైతాని సమభాగాని చూర్ణయేత్ । భావయేన్నిమ్బుకద్రావైస్త్రిసప్తాహం ప్రయత్నతః ॥ 2॥ తతో మాషద్వయం చూర్ణం వారిణోష్ణేన పాయయేత్ । ససైన్ధవేన తక్రేణ మస్తునా కాఞ్జికేన వా । సైన్ధవాద్యమిదం చూర్ణం సద్యో వహ్నిం ప్రదీపయేత్ ॥ 3॥

ఆ॥ సైంధవలవణము చిత్రమూలము కరక్కాయ లవంగములు మిరియాలు పిప్పళ్లు వెలిగారము శుంఠి చవ్యము ఖురాసానివామ సదాప వస ఈపండ్రెండుద్రవ్యములను సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి నిమ్మకాయరసమునందు ఇరువదియొక రోజులు భావనచేయవలయును. రెండు మాషముల ప్రమాణముగ చూర్ణమును వేడినీటితో గాని సైంధవలవణముతో గూడిన మజ్జిగతో గాని పెరుగుమీదితేటతో గాని కలితో గాని సేవించవలయును. ఈసైంధవాదిచూర్ణము జాఠరాగ్నిని వెంటనే ప్రజ్వలింపజేయును.

హింగ్వాదిచూర్ణము.

శ్లో॥ హిఙ్గు త్రికటుకం పాఠాం హపుషామభయాం శటీమ్ । అజమోదాజగన్ధే చ తిన్త్రిడీకామ్లవేతసౌ ॥ 1॥ దాడిమం పౌష్కరం ధాన్యమజాజీం చిత్రకం వచామ్ । ద్వౌ క్షారౌ లవణే ద్వే చ చవ్యం చైకత్ర చూర్ణయేత్ ॥ 2॥ చూర్ణమేతత్ప్రయోక్తవ్యమనుపానేష్వనత్యయమ్ । ప్రాగ్భక్తమథవా పేయం మద్యేనోష్ణోదకేన వా ॥ 3॥ పార్శ్వహృద్బస్తిశూలేషు గుల్మే వాతకఫాత్మకే । ఆనాహే మూత్రకృచ్ఛ్రేషు గుదయోనిరుజాసు చ ॥ 4॥ గ్రహణ్యర్శోవికారేషు ప్లీహపాణ్డ్వామయేఽరుచౌ । ఉరోవిబన్ధే హిక్కాయాం శ్వాసే కాసే గలగ్రహే ॥ 5॥ భావితం మాతులుఙ్గస్య చూర్ణమేతద్రసేన వా । బహుశో గుటికాః కార్యాః కార్షికాస్స్యుస్తతోఽధికాః ॥ 6 ॥

అ॥ ఇంగువ త్రికటుకములు చిరుబొద్ది ప్రబ్బ కరక్కాయ కచూరాలు వాము వావింట చింతపండు పుల్లప్రబ్బలి దానిమ్మ మెట్టతామర దుంపలు జీలకఱ్ఱ చిత్రమూలము వస యవక్షారము సర్జక్షారము సైంధవలవణము సౌవర్చలవణము చవ్యము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి దానిని మద్యముతోగాని వేడినీటితోగాని భోజనమునకు పూర్వమందు లేక పరమందు సేవించినచో పార్శ్వశూల, హృదయశూల, వస్తిశూల, వాతకఫజనితగుల్మము, ఆనాహము, మూత్రకృచ్ఛ్రములు, గుదవ్యాధులు, యోనివ్యాధులు, గ్రహణీరోగము, మూలవ్యాధి, ప్లీహవ్యాధి, పాండురోగము, అరుచి, ఉరోగ్రహము, ఎక్కిళ్ళు, ఆయాసము, దగ్గు, గళగ్రహము వీనిని నశింపజేయును. ఈ చూర్ణమును మాదీఫలరసముతో భావనచేసి కర్షప్రమాణముగాగాని అంతకంటె అధికముగగాని మాత్రలు చేయవచ్చును.

హింగ్వష్టకచూర్ణము.

శ్లో॥ త్రికటుకమజమోదా సైన్ధవం జీరకే ద్వే సమధరణధృతానామష్టమో హిఙ్గుభాగః। ప్రథమకబలభుక్తం సర్పిషా చూర్ణమేతజ్జనయతి జఠరాగ్నిం వాతరోగాంశ్చ హన్తి॥ 1॥

అ॥ శుంఠి పిప్పళ్ళు మిరియాలు వాము సైంధవలవణము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ వేయించిన యింగువ వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి దానిని నేతితో మొదటికబలమునందు సేవించినచో జాఠరాగ్నిని కలిగించును. వాతవ్యాధులను నశింపజేయును.

వాతప్రధానమగు అజీర్ణము, అతిసారము, శూల మొదలగువానియందు వేడినీళ్లు తేనె మొదలగువానితో సేవించినయెడల బాగుగపనిచేయును. ఋతురక్తమును వెడలించును.

— ❁ అనుబంధములు ❁ —

అశ్వగంధాదిచూర్ణము.

శ్లో॥ అశ్వగన్ధా దశపలం తదర్ధం నాగరాన్వితమ్। తదర్ధకణయాయుక్తం మరిచం చ తదర్ధకమ్॥ 1॥ చాతుర్జాతం వరాలం చ భార్గీ తాలీసపత్రికమ్। కచోరాజాజికైడర్యమాంసీకంకోలముస్తకమ్॥ 2॥ రాస్నాకటుకరోహిణ్యౌ జీవన్తీ కుష్ఠకం తథా। పృథక్కర్షమితం చూర్ణం చూర్ణేన సమశర్కరా॥ 3॥ ప్రాతఃకాలే త్విదం చూర్ణం జలేనోష్ణేన సేవయేత్। వాతక్షయే పిత్తశోషే త్వజాగోఘృతసంయుతమ్॥ 4॥ శ్లేష్మక్షయే క్షౌద్రయుతం నవనీతేన మేహజిత్। శిరోభ్రమే చ పిత్తార్తే గోక్షీరేణ సమాయుతమ్॥ 5॥ క్షతక్షీణే చ దేహే చ విశేషబలవర్ధ

నమ్। మేదోహరం చ మన్దాగ్నికుక్షిశూలోదరాపహమ్। అనుపానవిశేషేణ సర్వరోగహరం పరమ్॥ 6॥

అ॥ పెన్నేరును పదిపలములుగను, శుంఠిని ఆయిదుపలములుగను, పిప్పళ్ళను రెండున్నరపలములుగను, మిరియాలను ఒకటిముప్పావుపలముగను, చాతుర్జాతకములు అవంగములు గంటుభారంగి తాలీసపత్రి కచూరాలు జీలకఱ్ఱ కలిగొట్టు జటామాంసి తక్కోలములు తుంగగడ్డలు సన్నరాష్ట్రము కటుకరోహిణి పాలకూర చెంగల్వకోష్టు వీనిని ఒక్కొక్కకర్షప్రమాణముగను గ్రహించి చూర్ణముచేసి దానితోసమానముగ పంచదారను కలపవలయును. ఉదయమునందీ చూర్ణమును వేడినీళ్ళతో సేవింపవలయును. వాతక్షయ పిత్తక్షయ వీనియందు మేకనేతితోగాని ఆవునేతితోగాని సేవింపవలయును. శ్లేష్మక్షయయందు తేనెతోడను; మేహవ్యాధులయందు వెన్నతోడను, శిరోభ్రమ పైత్యవాధి వీనియందు ఆవుపాలతోడను సేవింపవలయును. క్షతక్షీణులకు విశేషబలమును కలుగజేయును. మేదస్సును, అగ్నిమాంద్యమును, ఉదరశూలను, ఉదరవ్యాధిని పోగొట్టును. అనుపానవిశేషములచే సర్వవ్యాధులను నశింపజేయును.

ఏలాదిచూర్ణము.

శ్లో॥ ఏలా పత్రం నాగపుష్పం లవఙ్గం భాగస్త్వేషాం ద్వౌ చ ఖర్జూరకస్య। ద్రాక్షా యష్టీ శర్కరా పిప్పలీనాం చత్వారస్తత్ క్షౌద్రయుక్తం క్షయే స్యాత్॥ 1॥

అ॥ ఏలకులు ఆకుపత్రి నాగకేసరములు లవంగములు వీనిని ఒక్కొక్కభాగముగను ఖర్జూరపుకాయలను రెండుభాగములుగను, ద్రాక్షపండ్లు అతిమధురము పంచదార పిప్పళ్ళు వీనిని నాలుగేసిభాగములుగను గ్రహించి చూర్ణముచేసి దానిని తేనెతో క్షయయందు సేవింపవలయును.

ఇందు పిప్పళ్లకు మారుగా రెండుపలముల పచ్చకర్పూరమును కలిపినచో మేహవ్యాధులయందు ప్రత్యేకముగ వాడుటకును, అనుపానచూర్ణముగ నుపయోగించుటకును తగియుండును. బాగుగ పనిచేయును. ఖర్జూరపుకాయ బెరళ్ళను ద్రాక్షపండ్లను ఖల్వమునందు బాగుగ నూరి పిదప పచ్చకర్పూరమును వేసి నూరి పిదప, మిగిలిన చూర్ణములను పంచదారను వేసి కలియునట్లు నూరి జాగ్రతచేయవలయును.

కపిత్థాష్టకచూర్ణము.

శ్లో॥ అష్టౌ భాగాః కపిత్థస్య షడ్భాగా శర్కరా మతా। దాడిమం తిన్త్రిడీకం చ శ్రీఫలం ధాతకీ తథా॥ 1॥ అజమోదా చ పిప్పల్యః ప్రత్యేకం స్యుస్త్రిభాగికాః। మరిచం జీరకం ధాన్యం గ్రన్థికం వాలకం తథా॥ 2॥ సౌవర్చలం యవానీ చ చాతుర్జాతం సచిత్రకమ్। నాగరం చైకభాగాస్స్యుః ప్రత్యేకం సూక్ష్మచూర్ణితమ్॥3॥ కపిత్థాష్టకసంజ్ఞం స్యాచ్చూర్ణమేతద్గలామయాన్। అతిసారం క్షయం గుల్మం గ్రహణీంచవ్యపోహతి॥

అ॥ వెలగను ఎనిమిదిభాగములుగను, పంచదారను ఆరుభాగములుగను, దానిమ్మ బెరళ్లు చింతపండు మారేడుపిందెలు ఆరెపువ్వు వాము పిప్పళ్లు వీనిని మూడేసి భాగములుగను, మిరియాలు జీలకర్ర ధనియాలు గ్రంథితగరము వట్టివేరు సౌవర్చలవణము కురాసానివాము చాతుర్జాతకములు చిత్రమూలము శుంఠి వీనిని ఒక్కొక్క భాగముగను గ్రహించి మెత్తగ చూర్ణముచేయవలయును. ఈకపిత్థాష్టకచూర్ణము కంఠవ్యాధులను, అతిసారమును, క్షయను, గుల్మమును, గ్రహిణిని జయించును.

దాడిమాష్టకచూర్ణము.

శ్లో॥ దాడిమీ ద్విపలా గ్రాహ్యా ఖణ్డా చాష్టపలాపి చ । త్రిగన్ధస్య పలం చైకం త్రికటు స్యాత్పలత్రయమ్॥1॥ ఏతదేకీకృతం సర్వం చూర్ణం స్యాద్దాడిమాష్టకమ్ । రుచికృద్దీపనం కణ్ఠ్యం గ్రాహి కాసజ్వరాపహమ్॥

అ॥ రెండుపలముల దానిమ్మబెరళ్లు, ఎనిమిదిపలముల పటికిబెల్లము, ఒకపలము త్రిజాతకములు, మూడుపలముల త్రికటుకములు వీనిని చూర్ణముచేయవలయును. ఈ దాడిమాష్టకచూర్ణము రుచిని, అగ్నిదీప్తిని, కంఠమునకు మేలును కలుగజేయును. గ్రాహిశక్తికలది. దగ్గును జ్వరమును పోగొట్టును.

ఈచూర్ణమును 6 అణాల ఎత్తుగను, త్రిఫలాచూర్ణమును 2 అణాల ఎత్తుగను కలిపి 5 పొట్లములు కట్టి వానిలో మూడుపొట్లములు పేరిన నేతితోడను, రెండుపొట్లములు తేనెతోడను పుచ్చుకొనవలయును. సగ్గుబియ్యపుజావ త్రాగవలయును. ఇట్లు రెండుమూడురోజులు చేసినచో జిగట(బంక)విరేచనములు నిశ్చయముగా తగ్గును.

వృద్ధదాడిమాష్టకచూర్ణము.

శ్లో॥ దాడిమస్య పలాన్యష్టౌ శర్కరాయాః పలాష్టకమ్। పిప్పలీ పిప్పలీమూలం యవానీ మరిచం తథా॥1॥ ధాన్యకం జీరకం శుణ్ఠీ ప్రత్యేకం పలసమ్మితమ్। కర్షమాత్రా తుగాక్షీరీ త్వక్పత్త్రైలాశ్చ కేసరమ్ ॥2॥ ప్రత్యేకం కోలమాత్రాస్స్యుస్తచ్చూర్ణం దాడిమాష్టకమ్। అతిసారం క్షయం గుల్మం గ్రహణీం చ గలగ్రహమ్। మన్దాగ్నిం దీపనం కాసం చూర్ణమేతద్వ్యపోహతి॥ 3 ॥

అ॥ దానిమ్మబెరళ్లను యెనిమిదిపలములుగను, పంచదారను ఎనిమిదిపలములుగను, పిప్పళ్లు మోడి కురాసానివాము మిరియాలు ధనియాలు జీలకఱ్ఱ శుంఠి వీనిని ఒక్కొక్క పలముగను, తవాక్షీరి ఒకకర్షముగను, దాల్చినచెక్క ఆకుపత్రి ఏలకులు నాగకేసరములు వీనిని ఒక్కొక్క అర్ధకర్షముగను గ్రహించి చూర్ణముచేయవలయును. అతిసారము, క్షయ, గుల్మము, గ్రహణి, గలగ్రహము, అగ్నిమాంద్యము, దగ్గు వీనిని ఈదాడిమాష్టకచూర్ణము పోగొట్టును. అగ్నిదీప్తిని కలుగజేయును.

ద్రాక్షాదిచూర్ణము.

శ్లో॥ ద్రాక్షాలాజసితోత్పలం సమధుకం ఖర్జూరగోపీకుగా హ్రీబేరామలకాబ్దచన్దనవతం కక్కోలజాతీఫలమ్। చాతుర్జాతకణా సధాన్యక మిదం చూర్ణం సమాం శర్కరాం ప్రాతర్భక్షితమాత్మకేన విధినా పిత్తం సదాహం జయేత్॥ 1॥ మూర్ఛాం ఛర్దిమరోచకం చ శమయేత్కాయస్య కాన్తిప్రదం పాణ్డుం కామలరక్తపిత్తముదరం దాహజ్వరారోచకమ్ । యక్ష్మాణం రుధిరప్రమేహహరణం తద్యోనిదోషాపహం రక్తార్శోమద వృద్ధివిద్రధిహరం ద్రాక్షాదిచూర్ణోత్తమమ్॥ 2॥

అ॥ ద్రాక్షపండ్లు వరిపేలాలు తెల్లకలువ యష్టిమధుకము ఖర్జూరపుకాయలు సుగంధిపాల వెదురుప్పు వట్టివేరు ఉసిరికపప్పు తుంగగడ్డలు మంచిగంధము గ్రంథితగరము తక్కోలములు జాజికాయలు చాతుర్జాతకములు పిప్పళ్లు ధనియాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి దానితో సమానముగ పంచదారను కలిపి ఉదయమున విధిప్రకారముగ సేవించినచో పైత్యవ్యాధులను, తాపమును, మూర్ఛను, వాంతిని, అరుచిని నశింపజేయును. శరీరమునకు కాంతినిచ్చును. పాండువు, కామిర్లు, రక్తపిత్తము, ఉదరవ్యాధి, తాపజ్వరము,జ్వరమునందలి అరుచి, రాజయక్ష్మ, రక్తప్రమేహము,యోనిదోషములు, రక్తార్శస్సు, మదవృద్ధి, విద్రధి వీనిని ఉత్తమమైన ఈ ద్రాక్షాదిచూర్ణము పోగొట్టును.

మహాద్రాక్షాదిచూర్ణము.

శ్లో॥ ద్రాక్షాదాడిమఖర్జూరచాతుర్జాతకటుత్రయమ్ । త్వక్షీరీ నారికేలం చ చన్దనం మధుకం శివమ్॥1॥ ప్రియాలమజ్జా హ్రీబేరముశీరం జాతిపత్రికమ్ । విదారీ గోక్షురం మోచా కపికచ్ఛూభవం తథా॥ 2॥ జాతీఫలం చ తక్కోలం రుజ్యాసా స్థివంశజమ్। యవమజ్జా లోధ్రపుష్పం ముస్తా నాగబలా కణా॥3॥ ద్విజీరకే హ్యజామోదం మేథీ తలీసపత్రకమ్। సైన్ధవం ధాన్యకం భార్గీ శృంగీభృంగఘనన్నవాః॥ 4॥ అరుష్కరామ్రబీజం చ సమ్యఙ్మారితమభ్రకమ్ । ఏతత్సర్వం సమం కృత్వా ద్విగుణాం శర్కరాం క్షిపేత్॥ 5॥ అస్య చూర్ణస్య కర్షాంశం ఘృతక్షౌద్రయుతం పిబేత్ । దినపూర్వే తథా పశ్చాదృతుకాలే విశేషతః॥ 6॥ క్షయం చ రక్తపిత్తం చ పాదదాహమసృగ్దరమ్ । వినిహన్తి ప్రమేహం చ సోమరోగం చ శర్కరామ్॥ 7॥ మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం వాతకుణ్డలికాం తథా । వాన్త్యరోచనమత్యుగ్రం శ్వాసకాసజ్వరభ్రమమ్॥ 8॥

పీనసం చ ప్రతిశ్యాయం ప్లీహానం చోదరామయమ్ । అమ్లపిత్తాగ్నిదాహం చ ధాతునాశం జరామయమ్॥ 9॥ సర్వం దుర్నామరోగం చ తథా పాణ్డుకకామలే। హృద్రోగం చ శిరశ్శూలమానాహమతిదారుణమ్॥ 10॥ కణ్ఠార్తిం శీతపిత్తం చ విబన్ధాన్వివిధానపి । సంసేవ్యం భేషజం చైవ వృద్ధోఽపి జనయేత్సుతమ్॥ 11॥ పుత్రం సర్వగుణోపేతం శతాయుషమనామయమ్ । మృతగర్భా చ యా నారీ యా చ గర్భావసారిణీ ॥ 12 ॥ సాపి సూతే సుతం తద్వన్నారాయణపరాయణమ్ । వన్ధ్యాపి లభతే పుత్రం వృద్ధోఽపి తరుణాయతే ॥ 13 ॥ తురంగ ఇవ సంతృప్తో మాతఙ్గబలవిక్రమః । సదా భేషజసేవీ యో భవేన్మారుతివిక్రమః। మహాద్రాక్షాదిచూర్ణోఽయం సర్వరోగనికృన్తకః॥ 14॥

అ॥ ద్రాక్షపండ్లు దానిమ్మ ఖర్జూరపుకాయలు చాతుర్జాతకములు త్రికటుకములు తవాక్షీరి కొబ్బరి చందనము యష్టిమధుకము ఉశీరికపప్పు సారపప్పు వరువేరు వట్టివేళ్లు జాపత్రి నేలగుమ్మడి పల్లేరు అరటిగడ్డ మాలగొండివిత్తులు జాజికాయలు తక్కోలములు చెంగల్వకోష్టు మినుములు నువ్వులు వెదురుబియ్యము యవలబియ్యము లొద్దుగపువ్వు తుంగముస్తలు జిబిలిక జనపవిత్తులు జీలకర్ర నల్లజీలకర్ర అజామోదము మెంతులు తాలీసపత్రి సైంధవలవణము ధనియాలు గంటుభారంగి కర్కాటకశృంగి గుంటకలగర గలిజేరు జీడిగింజలు మామిడిపప్పు బాగుగ తయారుచేయబడిన అభ్రకభస్మ వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి రెట్టింపుపంచదారను కలపవలయును. నేతితోగాని పాలతోగాని కర్షపరిమితిగ ఉదయమునను సాయంకాలమునను సేవింపవలయును. ఋతుకాలములయందు విశేషించి సేవింపవలయును. క్షయ, రక్తపిత్తము, కాళ్ళమంటలు, అసృగ్దరము, ప్రమేహము, సోమరోగము, శర్కరావ్యాధి, మూత్రాఘాతము, వాతమండలిక, వాంతి, అరుచి, శ్వాస, జ్వరము, భ్రమ, పీనసము, పడిశము, ప్లీహవ్యాధి, ఉదరవ్యాధి, అమ్లపిత్తము, శరీరతాపము, ధాతుక్షీణము, ముసలితనము, అర్శస్సు, పాండువు, కామిర్లు, హృద్రోగము, శిరశ్శూల, కడుపుబ్బరము, దురద, శీతపిత్తము, మలమూత్రాదిబంధము వీనిని నశింపజేయును. దీనిని సేవించినచో వృద్ధుడుకూడ సమస్తగుణములు కలిగినట్టియు నూరుసంవత్సరములు జీవించునట్టియు వ్యాధులు కలగనట్టియు పుత్రుని కనును. మృతశిశువును కనునట్టియు గర్భస్రావములు కలిగినట్టియు స్త్రీ పైనచెప్పిన గుణములు కలిగినట్టియు విష్ణుభక్తుడైనట్టియు పుత్రుని కనును. వంధ్యాస్త్రీకూడ పుత్రునిపొందును. వృద్ధుడుకూడ యౌవనవంతుడై గుర్రముతో సమానమైనగర్వమును ఏనుగుతో సమానమయిన బలపరాక్రమములను కలవాడగును. ఎల్లప్పుడు సేవించినచో హనుమంతునితో సమానమైన పరాక్రమము కలవాడగును. ఈమహాద్రాక్షాదిచూర్ణము సమస్తవ్యాధులను నశింపజేయును.

రసోత్తమాదిచూర్ణము.

శ్లో॥ రసం ద్విజీరే ద్వినిశా మరీచసిన్దూరదైత్యేన్ద్రి మనశ్శిలానామ్। చూర్ణీకృతానాం ఘృతమిశ్రితానాం త్రిభిః ప్రలేపైరపయాతిపామా॥ 1॥

అ॥ పాదరసము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ పసుపు మ్రానుపసుపు మిరియాలు గంగసింధూరము గంధకము మణిశిల వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణము చేయవలయును. దానిని నేతితోకలిపి మూడుసారులు పూసినచో గజ్జి నశించును.

శుద్ధిచేయని రసగంధకములను మొదట కజ్జలిచేసి యందు వేరు ఖల్వమునందు మెత్తగనూరబడిన మణిశిలను, పై చూర్ణములను, గంగసిందూరమును కలిపి నూరవలయును. అది క్రమముగ బాగుగ నల్లగనగును. గేదెవెన్నతోగాని కొబ్బరినూనెతోగాని కలిపి పూసినచో చిడుము, పసుపులు, పుండ్లు, గజ్జి మొదలగునవి నశించును. నిమ్మకాయరసముతో కలిపి పూసినయెడల తామర వెంటనే నశించును.

బృహత్సారస్వతచూర్ణము

శ్లో॥ కుష్ఠాశ్వగన్ధే లవణాజమోదే ద్వే జీరకే త్రీణి కటూని పాఠా। మాఙ్గల్యపుష్పీ చ సమాని చూర్ణం కృత్వా తు చూర్ణేన వచోద్భవేన॥ 1॥ తుల్యేన యుక్తం బహుశో రసేన తద్భావితం బ్రహ్మవినిర్మితాయాః। సర్పిర్మధుభ్యాం చ తతోఽక్షమాత్రం లిహ్యాన్నరస్సప్తదినం హితాశీ ॥2॥ సౌస్వర్యమిచ్ఛన్మనసశ్చ ధైర్యం మేధాం తథేచ్ఛన్ద్విగుణం చ కాలమ్। పక్షేణ్ణరః శ్లోకసహస్రమహ్నాం తద్వత్ప్రయుక్తం త్రిగుణం చ। కాలమ్ ॥3॥ శ్లో॥ సారస్వతమిదం చూర్ణం బ్రహ్మణా నిర్మితం స్వయమ్। జగద్ధితార్థం లోకానాం దుర్మేధసాం విచేతసామ్ ॥4॥

అ॥ చెంగల్వకోష్టు పెన్నేరు సైంధవలవణము వాము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ త్రికటుకములు చిరుబొద్ది పాలకూర వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి ఆచూర్ణముతో సమానముగ వసచూర్ణమును కలిపి సరస్వతియాకురసముతో భావన చేయవలయును. దానిని నెయ్యి తేనె వీనితో కర్షప్రమాణముగ హితాహారముకలవాడై ఏడురోజులు సేవించినచో మంచిస్వరమును, పదునాలుగురోజులు సేవించినచో మనోధైర్యమును, బుద్ధికుశలతయును, ఇరువదియొకరోజులు సేవించినచో ఒకరోజునకు వెయ్యిశ్లోకములను కవనముచేయు శక్తియును కలవాడగును. ఈ సారస్వతచూర్ణము బుద్ధికుశలతలేనట్టియు మనోధైర్యములేనట్టియు ప్రజలయొక్క మేలుకొఱకు బ్రహ్మచే స్వయముగా చెప్పబడినది.

సితోపలాదిచూర్ణము

శ్లో॥ సితోపలా షోడశ స్యాదష్టౌ స్యాద్వంశరోచనా। పిప్పలీ స్యాచ్చతుఃకర్షా చైలా స్యాచ్చ ద్వికార్షికా॥ 1॥ ఏకకర్షస్త్వచః కార్య

చూర్ణయేత్సర్వమేకతః। సితోపలాదికం చూర్ణం మధుసర్పిర్యుతం పిబేత్ ॥2॥ కాసశ్వాసక్షయహరం హస్తపాదాఙ్గదాహజిత్। మన్దాగ్నిం సుప్తజిహ్వత్వం పార్శ్వశూలమరోచకమ్। జ్వరమూర్ధ్వగతం రక్తపిత్తమాశు వ్యపోహతి ॥3॥

అ॥ 16 కర్షముల పటికిబెల్లము, 8 కర్షముల తవాక్షీరి, 4 కర్షముల పిప్పళ్ళు, 2 కర్షముల ఏలకులు, 1 కర్షము దాలచెక్క వీనిని చూర్ణము చేయవలయును. ఈ సితోపలాదిచూర్ణమును తేనె నెయ్యి వీనితో సేవించినయెడల దగ్గు, ఆయాసము, క్షయ, చేతులు, కాళ్ళు శరీరము వీనియందలి తాపము, అగ్నిమాంద్యము, నాలుక మొద్దుగానుండుట, పార్శ్వశూల, అరుచి, జ్వరము, ఊర్ధ్వగరక్తపిత్తము వీనిని వెంటనే నశింపజేయును.

ఈసితోపలాదిచూర్ణము పటికబెల్లపుచూర్ణముయొక్క అనుపానములో శుష్కకాస (పొడిదగు) మీద బాగుగపనిచేయును.

లఘుసుదర్శనచూర్ణము

శ్లో॥ గుడూచీ పిప్పలీమూలం కణా తిక్తా హరీతకీ। నాగరం దేవకుసుమం నిమ్బత్వక్చన్దనం తథా ॥ 1 ॥ సర్వచూర్ణస్య చార్ధాంశం కైరాతం ప్రక్షిపేత్సుధీః। ఏతత్సుదర్శనం నామ్నా లఘు దోషత్రయాపహమ్। జ్వరాంశ్చ నిఖిలాన్హన్యాన్నాత్ర కార్యా విచారణా ॥ 2॥

అ॥ తిప్పతీగ మోడి పిప్పళ్ళు కటుకరోహిణి కరక్కాయ శుంఠి లవంగములు వేపచెక్క మంచిగంధము వీనిని సమభాగములుగను, నేలవేమును వీని మొత్తములో సగముగను గ్రహించి చూర్ణము చేయవలయును. ఈలఘుసుదర్శనచూర్ణము త్రిదోషములను, సమస్తజ్వరములను నిశ్చయముగ పోగొట్టును.

బృహత్సుదర్శనచూర్ణము.

శ్లో॥ తాలీసత్రిఫలే త్రుటీ త్రికటుకం త్వక్త్రాయమాణాత్రివృన్మూర్వా గ్రన్థినిశాయుగం శటిబలారుక్కణ్టకారీయుగమ్। ముస్తా పర్పటనిమ్బపుష్కరజటా భార్గీ యవానీ హిమం చవ్యం చిత్రకపుణ్డరీకతగరం సేవ్యం విడఙ్గం వచా ॥ 1॥ యష్టీ వత్సకకుణ్డలీన్ద్రియవకం దేవద్రుమం వాలకం బీజం శిగ్రుభవం పటోలకటుకే పద్మాహ్వపత్రం విషా। కాకోలీ మధు కుఙ్కుమం చ సతవక్షీరీ లవఙ్గం పృథక్పర్ణీ శైలజశాలిపర్ణీసహితం కామన్తకీపుష్పకమ్। 2 ॥ శ్లో॥ సర్వం సమం చూర్ణతదర్ధభాగం కైరాతకం శ్రేష్ఠతమం హి చూర్ణమ్। సుదర్శనం నామ మరుద్బలాసామయోద్భవాన్హన్తి పృథక్కృతాన్జ్వరాన్ ॥ 3 ॥ సంసర్గజాంశ్చ

కలజాన్విషమాన్నిహన్యాద్ధాతూద్భవాన్విషకృతానభిఘాతజాంశ్చ। సామాంత్సహూనసకృతానపి దాహయుక్తాంచ్ఛీతాం స్తృతీయకచతుర్థకవిపర్యయాంశ్చ ॥ 4 ॥ ఐకాహికాన్ద్వ్యాహికసన్నిపాతాన్నానావిధాన్పక్షికమాసజాతాన్। తృడ్దాహమోహభ్రమదైన్యతన్ద్రీశ్వాసకాసారుచిపాణ్డురోగాన్॥ 5 ॥ హలీమకం కామలపార్శ్వశూలం పృష్ఠోద్భవం జానుభవం తథైవ। త్రికగ్రహం వాతవికారజాతం వినాశయత్యేవ శిరోగ్రహం చ॥6॥ నానాప్రదేశోద్భవవారిదోషాన్మూషీవిషాదిప్రభవాన్వికారాన్। స్త్రీణాం రజోదోషసముద్భవాంశ్చ వినాశయేదుష్ణజలేన పీతమ్॥7॥ శీతామ్బునా పిత్తభవాన్వికారాన్నానామునీన్ద్రైర్గదితం జగద్ధితమ్। సుదర్శనం దానవనాశనం యథా సుదర్శనం రోగవినాశనం తథా॥ 8 ॥

అ॥ తాలీసపత్రి త్రిఫలములు చిన్నఏలకులు త్రికటుకములు దాలచెక్క త్రాసుగ తెగడ భాగ మోడి పసుపు మ్రానుపసుపు కచ్చూరాలు ముత్తవపులగము చెంగల్వకోష్టు చిన్ననేలమునగ పెద్దనేలమునగ తుంగగడ్డలు పర్పాటకము వేపచెక్క పెట్ట తామర జటామాంసి గంటుభారంగి కురాసానివాము ఎఱ్ఱచందనము చవ్యము చిత్రమూలము తెల్లతామర గ్రంధితగరము వట్టివేళ్లు వాయువిడంగములు మాలగొండి కొడిశపాలచెక్క తిప్పతీగ కొడిశపాలవిత్తులు దేవదారు కురువేరు మునగవిత్తులు చేదుపొట్ల కటుకరోహిణి పద్మపత్రము అతివస కాకోలి అతిమధురము కుంకుమపువ్వు తవాక్షీరి లవంగములు ముయ్యాకుపొన్న రాతిపువ్వు కోలపొన్న శామంతిపుష్పములు వీనిని సమభాగములుగను, నేలవేమును వీనిమొత్తములో సగమును గ్రహించి చూర్ణము చేయవలయును. ఇది సుదర్శనచూర్ణమని చెప్పబడును. దీనిని సేవించినయెడల వాతజములు శ్లేష్మజములు సంసర్గజములు త్రిదోషజములు విషమములు ధాతుజములు విషజములు అభిఘాతజములు సామములు మానసికములు తాపయుక్తములు అయిన జ్వరములను నశింపజేయును. తృతీయకములు చాతుర్థికములు చాతుర్థికవిపర్యయములు ఐకాహికములు ద్వ్యాహికములు త్రిదోషజములు నానావిధములు పక్షజములు మాసజములు అయిన శీతజ్వరములను నశింపచేయును. దప్పిక, తాపము, మోహము, భ్రమ, దైన్యము, తంద్ర, ఆయాసము, దగ్గు, అరుచి, పాండురోగము, హలీమకము, కామిర్లు, పార్శ్వశూల, పృష్ఠశూల, మోకాళ్ళశూల, వాతమువలనపుట్టిన త్రికగ్రహము, శిరోగ్రహము, నానాప్రదేశములందు కలిగిన ఉదకదోషములు, మూషీవిషము మొదలగువానివలన కలిగిన వ్యాధులు, స్త్రీలయొక్క ఆర్తవదోషమువలన పుట్టిన వ్యాధులు వీనిని నశింపజేయును. వేడినీటితో సేవింపవలయును. చన్నీటితో సేవించినయెడల పిత్తవ్యాధులను నశింపజేయును. సమస్తమునీశ్వరులచేతను జగత్తుయొక్క మేలుకొఱకు చెప్పబడినది. విష్ణువుయొక్క సుదర్శనచక్రము రాక్షసులను నశింపజేసిన రీతిని ఈసుదర్శనచూర్ణము రోగములను నశింపజేయును.

ఈసుదర్శనచూర్ణములు రెండును చర్మవ్యాధులు, రక్తవ్యాధులు వీనియందు కూడ చక్కగపనిచేయును.

చూర్ణవిధానాదివివరణము.

ఆయాచూర్ణములకు చెప్పబడిన వస్తువులను భాగములప్రకారము ప్రత్యేకముగ తూచి ఏకముగ కలిపి రోటియందు దంచి(నలియగొట్టి) వెడల్పుమూతిగల పాత్రకు వస్త్రమునుగట్టి దానిద్వారా పాత్రలోనికిపడునట్లు చూర్ణద్రవ్యములపై నాలుగువ్రేళ్ళతో సరిగనొక్కి త్రిప్పుచు వస్త్రకాళితముచేయవలయును. వస్త్రముపైనమిగిలిన పొరుమును మరలదంచి మరల ఈవిధముననే వస్త్రకాళితము చేయుచుండవలయును. వస్త్రముయొక్క ఒకకొనను కాలిబొటనవ్రేలికి కట్టుకొని రెండవకొనను చేతిలోపట్టుకొని నలియగొట్టినవస్తువులను ఆవస్త్రము మధ్యయందుపోసి క్రిందవిశాలమగు పళ్లెము మొదలగు పాత్రనుంచి యందుపడునట్లు వస్త్రకాళితముచేయవచ్చును. ఈవిధానమునందు చూర్ణమిటునటుపోవుటచేతను, స్వల్పపరిమాణముమాత్రమే చేయుటకు వీలుగానుండుటచేతను ఈవిధానమంతప్రయోజనకారి కానేరదు. చూర్ణము మెత్తగానున్నకొలదియు శ్రేష్టముగా నుండును. కావున వీలునుబట్టి దళసరిబట్టయందే వస్త్రకాళితము చేయవలయును. తెగడ పిప్పళ్లు మొదలగు కొన్నివస్తువులు పూర్తిగచూర్ణముకాక మిగులును. కావున ఆయాభాగములప్రకారము తూచి ఏకముచేసి పిమ్మట చూర్ణము చేసినచో భాగములందు భేదమువచ్చును. అందువలన వస్తువులను ప్రత్యేకముగ చూర్ణముచేసి భాగములప్రకారము తూచి పిమ్మట ఏకముగా కలపవలయునని కొందరు చెప్పుదురు. కాని యిట్లుచేసినచో ఎంతబాగుగ కలిపినను వస్తువులను ఏకముగా కలిపి పిమ్మట చూర్ణముచేయునప్పుడు కలియునట్లు సరిగకలియనేరవు. చూర్ణద్రవ్యములయందు పెద్దవిగానుండు వానిని ప్రత్యేకముగనలికి చిన్నవిగాచేయవలయును. చూర్ణద్రవ్యములన్నిటిని బాగుగ ఎండించి వెంటనే చూర్ణము చేయవలయును. విషముష్టి గింజలు, ఇంగువమొదలగు వానిని వేయించి వెంటనే (వేడిగనుండగనే) ఆయావస్తువులతో కలిపి చూర్ణముచేయవలయును వేళ్ళు, పట్టలు, తిప్పతీగ మొదలగు పచ్చిద్రవ్యములను ఎండించియే వేయవలయును. పంచదార, పటికబెల్లము మొదలగు వానిని ఏకముగా కలిపిదంచి చూర్ణము చేయవచ్చును. లవణము లధికమునుండి చూర్ణము ముద్దయై వస్త్రకాళితము కానియెడల లవణములను ప్రత్యేకముగ మెత్తగనూరి చూర్ణమునందు కలపవలయును. జాజికాయలుమొదలగునవి చమురువిడలుచు వస్త్రకాళితము కానిచో పలుచనిబట్టయందు వస్త్రకాళితము చేయవలయును. లేక ప్రత్యేకముగనూరి కలపవలయును. ద్రాక్షపండ్లు, ఎండుఖర్జూరపుకాయలు, నల్లమందు మొదలగు వానిని ప్రత్యేకముగ ఖల్వమునందు నూరి పిదప వస్త్రకాళితముచేయబడిన చూర్ణములను కలిపినూరవలయును. భస్మలు, పచ్చకర్పూరము మొదలగువానిని చేర్పవలసియున్నచో మిగతావస్తువులను వస్త్రకాళితముచేసి పిదప ఆచూర్ణములో కలపవలయును.

మోతాదు—అణాయెత్తుమొదలు పావలాయెత్తువరకు. రోజునకు 3-4సార్లుఆయా

అనుపానములతోగాని పంచదార, తేనె, వెన్న, కాచిననెయ్యి, వేడినీళ్ళు, పాలు మొదలగు వానితోగాని సేవింపవలయును.

గద్య. ఇది శ్రీ గోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తిమోడే
కుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీ పాదోపనామకుం
డును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుండును, సోమ
యాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తిముక్తాయమానుం
డును, సద్గురుసేవాసమాసాదితసాహితీశబ్దశాస్త్రాయుర్వేదా
దివిద్యానిధానుండును, భిషగ్వరాయుర్వేదభూషణాది
బిరుదావళీవిరాజమానుండును, విద్వత్ప్రభుసభాస్థా
నసన్మానవిభ్రాజమానుండును, సకలసజ్జనవిధే
యుండును నగు కృష్ణమూర్తిశాస్త్రిచే
ప్రణీతంబైన ఆంధ్రభైషజ్యరత్నా
వళియందు చూర్ణమాల
సమాప్తము.

ఓమ్

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావళి

—✱ తైలమాల ✱—

అరగ్వధాదితైలము.

శ్లో॥ ఆరగ్వధం ధవం కుష్ఠం హరితాలం మనశ్శిలా । రజనీద్వయ సంయుక్తం పచేత్తైలం విధానవిత్ । ఏతేనాభ్యఞ్జనా దేవ క్షిప్రం శ్విత్రం వినశ్యతి ॥ 1॥

ఆ॥ రేల నారింజ చెంగల్వకోష్టు పిండతాళకము మణిశిల పసుపు ప్రమాణకను వుదీనితో తైలమును విధిప్రకారముగ కాచి ఆతైలమును పూసినచో తెల్లకుష్టము(బొల్లి) వెంటనే నశించును.

కుష్ఠము, గజ్జి, పుండ్లు మొదలగునవికూడ నశించును.

పిండతాళమును మణిశిలను మెత్తగ నూరి, తైలము తయారై వడపోసినవెంటనే వేడిగనుండగనే వేసి బాగుగ కలపవలయును.

మహాకుక్కుటమాంసతైలము.

శ్లో॥ మాషస్యార్ధాఢకం దేయం దశమూల్యాస్తులాగకమ్ । బలామూలం చ తస్యార్ధం శతకీనాం తథైవ చ॥ 1॥ దక్షమాంసపలత్రింశద్భిణ్డికాపఞ్చవింశతిః । జలద్రోణద్వయే పక్త్వా పాదశేషేఽవతారితే॥2॥ తిలతైలస్య చ ప్రస్థం పయో దత్వా చతుర్గుణమ్।జీవనీయాని యాన్యష్టౌ మఞ్జిష్ఠా చవ్యకట్ఫలే॥3॥వ్యోషం రాస్నా శణామూలం మధుకం పుష్కరం తథా । మాషాత్మగుప్తే సైరణ్ఞా శతాహ్వా లవణత్రయమ్॥ 4॥ కృష్ణాశ్వగన్ధా వ్యామృతా యవానీ స్పృక్వరీ శటీ। నాగరం మాగధీ ముస్తం వర్షాభూ రజనీద్వయమ్॥ 5॥ శతావరీ బృహత్యౌ చ హ్యేతైరక్షసమన్వితైః । పక్షా

ఘాతేషు సర్వేషు చార్దితే చ హనుగ్రహే॥ 6॥ మన్దశ్రుతౌ చాశ్రవణే తిమిరే చ త్రిదోషకే। హస్తకమ్పే శిరఃకమ్పే గాత్రకమ్పే శిరోగ్రహే ॥7॥ శస్తం కలాయఖఞ్జే చ గృధ్రస్యామపబాహుకే । బాధిర్యే కర్ణనాదే చ సర్వవాతవికారనుత్ ॥ 8 ॥ దణ్డాపతానకే చైవ మన్యాస్తమ్భే విశేషతః । హనుస్తమ్భే ప్రశస్తం స్యాత్సూతికాతఙ్కనాశనమ్ ॥ 9 ॥ త్వచ్యం మాంసప్రదం చైవ శుక్రాగ్నిబలవర్ధనమ్ । అణ్డవృద్ధిమన్త్రవృద్ధిం వా వాతరక్తం చ నాశయేత్॥ 10॥

ఆ॥ అర్ధాఢకము మినుములు, ఏబదిపలముల దశమూలములు, ఇరువదియైదుపలములముత్తవపులగపువేళ్లు, ఇరువదియైదుపలముల ముంగలివేళ్ళు, ముప్పదిపలముల కోడిమాంసము, ఇరువదియైదుపలముల గోరింటవేళ్ళు వీనిని రెండుద్రోణములనీటియందు కాచి నాల్గవవంతు మిగులునట్లు కాచి యందొకప్రస్థము నువ్వులనూనెను, నాలుగుప్రస్థముల పాలను కలిపి జీవనీయము మొదలయినఎనిమిదిద్రవ్యములు మంజిష్ఠి చవ్యము పెగ్గుమ్మకు త్రికటుకములు సన్నరాష్ట్రము మోడి అతిమధురము మెట్టతామర మినుములు మాలగోవిలవిత్తులు గోరింట సదాప లవణత్రయము పిప్పళ్ళు పెన్నేరు తిప్పతీగ వరాసానివాము కొడిశసాలవిత్తులు పిల్లిపీచర కచ్చూరాలు శుంఠి సన్నఏలకులు తుంగగడ్డలు గలిజేరు పసుపు మ్రానుపసుపు పిల్లిపీచర చిన్నములకలగ పెద్దనేలములగ వీనిని ఒక్కొక్కకర్షముచొప్పున కల్కముగచేర్చి తయారుచేయవలయును. సమస్తపక్షవాతములు, అర్దితము, హనుగ్రహము, కొద్దిగవినబడుట, వినబడకపోవుట, త్రిదోషమువలన పుట్టిన తిమిరము, చేతులువణుకుట, శిరస్సువణుకుట, శరీరమువణుకుట, శిరోగ్రహము, కలయాఖంజము, గృధ్రసి, అపబాహుకము, బాధిర్యము, కర్ణనాదము, సమస్తవాతవ్యాధులు, దండాపతానకము, మన్యాస్తంభము, హనుస్తంభము, సూతికావ్యాధులు వీనియందు ఈతైలము ప్రశస్తమయినది. శరీరకాంతి, మాంసము, శుక్రము, అగ్నిబలము వీనిని వృద్ధిపొందించును. అండవృద్ధిని, అంత్రవృద్ధిని, వాతరక్తమును నశింపజేయును.

కుంకుమాదితైలము

శ్లో॥ కుఙ్కుమం చన్దనం లాక్షా మఞ్జిష్ఠా మధుయష్టికా। కాలీయకముశీరం చ పద్మకం నీలముత్పలమ్॥ 1 ॥ న్యగ్రోధపాదాః ప్లక్షస్య మూలం పద్మస్య కేసరమ్ । ద్విపఞ్చమూలసహితైః కషాయైః పలికైః పృథక్ ॥ 2 ॥ జలాఢకం విపక్తవ్యం పాదశేషమథోద్ధరేత్ । మఞ్జిష్ఠా మధుకం లాక్షా పత్త్రఙ్గమధుయష్టికే॥ 3 ॥ కర్షప్రమాణైరేతైస్తు తైలస్య కుడవం పచేత్ । అజాక్షీరం ద్విగుణితం శనైర్మృద్వగ్నినా పచేత్॥ 4 ॥ సమ్యక్పక్వం పరం హ్యేతన్ముఖవర్ణప్రసాదనమ్। నీలికాపిడకావ్యఙ్గానభ్య

ఙ్గాదేవ నాశయేత్॥ 5 ॥ సప్తరాత్రప్రయోగేణ భవేత్కాఞ్చనసన్నిభః। కుఙ్కుమాద్యమిదం తైలమశ్విభ్యాం నిర్మితం పురా॥ 6 ॥

అ॥ కుంకుమపువ్వు మంచిగంధము లక్క మంజిష్ఠ యష్టిమధుకము పీతచందనము వట్టివేళ్లు పద్మకము నల్లకలువ వటశృంగములు జువ్విచెట్లు పద్మకేసరములు దశమూలములు వీనిని ఒక్కొక్కపలముచొప్పున ఒకఆఢకము నీటియందు వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి యందు మంజిష్ఠ అతిమధురము లక్క రక్తచందనము నీటిఅతిమధురము వీనిని ఒక్కొక్కకర్షముచొప్పున కల్కముగ చేర్చి నాలుగుపలముల తైలమును, ఎనిమిదిపలముల మేకపాలను కలిపి చిన్నమంటయందు మెల్లగ కాచవలయును. బాగుగ తయారైన ఈతైలమును పూసినచో ముఖమునకు కాంతిని కలిగించును. ఒలిక, పిడక, వ్యంగము అనెడి ముఖవ్యాధులను నశింపజేయును. ఏడురోజులు ఉపయోగించినచో బంగారముతో సమానమైన కాంతిని కలుగజేయును. ఈ కుంకుమాదితైలము అశ్వినీదేవతలచే పూర్వమునందు చెప్పబడినది.

కుంకుమపువ్వు కషాయద్రవ్యములలో చెప్పబడినను తైలము తయారైన తరువాతనే కలపవలయును.

కుష్ఠకాలానలతైలము.

శ్లో॥ సూతం గన్ధం శిలాం తాలం కాఞ్జికైర్మర్దయేద్దినమ్। తల్లిప్త వస్త్రవర్తిం తాం తైలాక్తాం జ్వాలయేదధః॥ 1॥ స్థితే పాత్రే పతేత్తైలం గృహీత్వా లేపయేత్తతః। కుష్ఠనాసం విశేషేణ సర్వకుష్ఠం హరత్యలమ్। ఇదం కాలానలం తైలం వాతకుష్ఠే మహౌషధమ్॥ 2॥

అ॥ పాదరసము గంధకము మణిశిల తాళకము వీనిని కలితో ఒకరోజునూరి వస్త్రమునకు పూసి వత్తిగచుట్టి చమురులోముంచి అంటించి దాని అడుగున నొక పాత్రపెట్టవలయును. ఆపాత్రయందు పడిన తైలమును గ్రహించి కుష్ఠమున్నప్రదేశమందు విశేషముగ పూయవలయును. సమస్తకుష్ఠములను నశింపచేయును. ఈకాలానల తైలము వాతకుష్ఠమునందు మహౌషధముగ నుండును.

సమస్తచర్మవ్యాధులు, పుండ్లు మొదలగువానినికూడ నశింపజేయును.

మొదట రసగంధకములను కజ్జలిగచేసి మణిశిలను తాళకమును చేర్చి కలితో నూరి కొద్దిగ పలుచగనుండునట్లుచేసి వస్త్రమునకు పూసి వత్తిగచుట్టి ఎండించి పిదప అంటించవలయును.

గంధర్వహస్తతైలము

శ్లో॥ శతమేరణ్డమూలస్య పలం శుణ్ఠ్యా యవాఢకమ్। జలద్రోణే విపక్తవ్యం యావత్పాదావశేషితమ్॥ 1 ॥ తేన పాదావశేషేణ పయసా తత్సమేన చ। ప్రస్థమేరణ్డతైలస్య తన్మూలం చ చతుఃపలమ్॥ 2 ॥ త్రిపలం

శృఙ్గవేరం చ గర్భం దత్వా విపాచయేత్। తత్పిబేత్ప్రయతశ్శుద్ధో నరః క్షీరాన్నభుక్సదా। అన్త్రవృద్ధిం జయత్యాశు తైలం గన్ధర్వహస్తకమ్॥ 3॥

అ॥ నూరుపలముల ఆముదపువేళ్ళను, ఒకపలము శొంఠిని, ఒకఆఢకము యవలను ఒకద్రోణముజలమునందు వేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి అందు ఆకషాయముతో సమానముగ పాలను, ఒకప్రస్థము ఆముదమును కలిపి నాలుగుపలముల ఆముదపువేళ్ళను, మూడుపలముల శొంఠిని కల్కముగ చేర్చి కాచవలయును. శోధనకర్మ నాచరించి ఈగంధర్వహస్తతైలమును సేవించుచు పాలతో అన్నమును భుజించినచో అంత్రవృద్ధిని వెంటనే నశింపజేయును.

చందనాదితైలము

శ్లో॥ చన్దనాగురుతాలీసమఞ్జిష్ఠా నఖపద్మకే। ముస్తకం చ శటీ లాక్షా హారిద్రా రక్తచన్దనమ్॥ 1 ॥ ఏషాం ప్రతిపలైశ్చూర్ణైస్తైలార్ధపాత్రకం పచేత్। భార్గీ వాసా కణ్టకారీ వాట్యాలకగుడూచికాః॥ 2 ॥ ఏషాం శతపలే క్వాథే సమభాగే జలీకృతే। పక్త్వా తైలం ప్రదాతవ్యం రాజయక్ష్మవినాశనమ్॥ 3 ॥ కాసఘ్నం గరదోషఘ్నం బలవర్ణాగ్నివర్ధనమ్। పాపాలక్ష్మీప్రశమనం గ్రహదోషవినాశనమ్॥ 4 ॥ ఆదౌ కల్కం ప్రదాతవ్యం గన్ధద్రవ్యం తతః పరమ్। తైలముత్తార్య దాతవ్యం శిహ్లకం కుఙ్కుమం నఖమ్। గన్ధచన్దనకర్పూరాణ్యేలాబీజం లవఙ్గకమ్॥ 5 ॥

అ॥ మంచిగంధము అగరు తాలీసపత్రి మంజిష్ఠ నఖముచిప్పలు పద్మకాష్ఠము తుంగగడ్డలు కచ్చూరాలు లక్క పసుపు ఎఱ్ఱచందనము వీనిచూర్ణములను ఒక్కొక్కపలముచొప్పున కల్కముగచేర్చి రెండుప్రస్థముల తైలమును గంటుభారంగి అడ్డసరము నేలములగ ముత్తెపుపులగము తిప్పతీగ సమభాగములుగ గ్రహింపబడిన నూరుపలముల వీనియొక్క కషాయమునందు కాచవలయును. దానిని సేవించినచో రాజయక్ష్మను, దగ్గును, కృత్రిమవిషమును నశింపజేయును. బలమును, కాంతిని, జాఠరాగ్నిని వృద్ధి నొందించును. పాపమును, అలక్ష్మిని, గ్రహదోషములను నశింపజేయును. మొదట కల్కమునువేసి తైలము తయారైనపిదప గంధద్రవ్యములగు శిహ్లకము కుంకుమపువ్వు నఖముచిప్పలు కచ్చూరాలు మంచిగంధము పచ్చకర్పూరము ఏలకులు లవంగములు వీనిని వేయవలయును.

మెదడునకు చలువచేయును. నేత్రవ్యాధులను, శిరోవ్యాధులనుకూడ నశింపజేయును.

చందనాదితైలము.

శ్లో॥ చన్దనం మధుకం మూర్వా త్రిఫలా నీలముత్పలమ్। కాన్తా వటావరోహం చ గుడూచీ బిసమేవ చ॥ 1॥ లోహచూర్ణం తథా కేశీ

శారిబే ద్వే తథైవ చ । మార్కవస్వరసేనైవ తైలం మృద్వగ్నినా పచేత్॥ 2॥ శిరస్యుపచితాః కేశా జాయన్తే ఘనకుఞ్చితాః । స్నిగ్ధాశ్చ దృఢమూలాశ్చ తథా భ్రమరసన్నిభాః । నస్యేనాకాలపలితం నిహన్యాత్తైలముత్తమమ్॥ 3॥

అ॥ మంచిగంధము అతిమధురము ఛాగ త్రిఫలములు నల్లకలువ ప్రేంఖణము మర్రిఊడలు తిప్పతీగ తామరతూండ్లు లోహచూర్ణము భూతికేశి తెల్లసుగంధిపాల నల్లసుగంధిపాల వీనికల్కమును చేర్చి గుంటగలగరరసమునందు తైలమును చిన్నమంటతో కాచి ఉపయోగించినచో శిరస్సునందలి వెంట్రుకలు పొడుగుగను నచ్చవలెను పెరుగును. నిగనిగ మెఱయుచు మొదళ్ళయందు పటుత్వమునొంది తుమ్మెదలతో సమానమయిన కాంతి కలవగును. ఈశ్రేష్ఠమయిన తైలమును నస్యముచేసినచో అకాలమునందు వెంట్రుకలు నెరయుటను పోగొట్టును.

త్రిఫలములు లోహచూర్ణము గుంటగలగరరసము మొదలగువానితో తయారు చేయబడుటవలన ఇది వెంట్రుకలను నలుపుచేయుటయందు శ్రేష్ఠమైనదిగనుండును.

బృహజ్జాత్యాది తైలము.

శ్లో॥ జాతీనిమ్బపటోలానాం నక్తమాలస్య పల్లవాః । సిక్థకం మధుకం కుష్ఠం ద్వే నిశే కటురోహిణీ॥ 1॥ మఞ్జిష్ఠా పద్మకం లోధ్రమభయా పద్మకేసరమ్ । తుత్థకం సారిబా బీజం నక్తమాలస్య దాపయేత్ ॥ 2 ॥ ఏతాని సమభాగాని పిష్ట్వా తైలం విపాచయేత్। విషవ్రణే సముత్పన్నే స్ఫోటకే కుష్ఠరోగిషు॥ 3 ॥ దద్రువీసర్పరోగేషు కీటరోగేషు సర్వశః । సద్యఃశస్త్రప్రహారేషు దంష్ట్రావిద్ధేషు చైవ హి॥ 4॥ నఖదన్తక్షతే దేహే దుష్టమాంసాపకర్షణమ్ । మ్రక్షణార్థమిదం తైలం హితం శోధనరోపణమ్॥ 5॥

అ॥ జాజిచిగుళ్లు వేపచిగుళ్లు చేదుపొట్లచిగుళ్ళు కానుగచిగుళ్ళు మైనము అతిమధురము చెంగల్వకోష్టు పసుపు మ్రానుపసుపు కటుకరోహిణి మంజిష్టి పద్మకాష్టము లొద్దుగ కరక్కాయ పద్మకేసరములు మైలతుత్థము సుగంధిపాల కానుగవిత్తులు వీనిని సమభాగములుగ గ్రహించి నూరి కల్కముగ చేర్చి తైలము కాచి దానిని విషవ్రణము, స్ఫోటకము, కుష్ఠరోగము, దద్రువు, విసర్పము, కీటకవ్యాధులు, సద్యోవ్రణము, కత్తిపరుష, కోరలచేగాని గోళ్ళచేగాని దంతములచేగాని కలిగిన వ్రణములు వీనియందుపయోగింపవలయును. దుష్టమాంసమును శోధించును. ఈతైలమును పైనపూయవలయును. చీము మొదలగువానిని తీసివేసి వ్రణమును మాన్పును.

మైనమును, మైలతుత్థమును తైలము తయారైన పిదప కలపవలయును,

సిద్ధబృహద్దశమూలతైలము

శ్లో॥ పఞ్చ పఞ్చపలం నీత్వా పఞ్చమూలీయుగాత్పృథక్। విపాచయేజ్జలద్రోణే చాష్టభాగావశేషితమ్॥ 1 ॥ ఆర్ద్రకస్య రసప్రస్థం నిర్గుణ్డ్యాస్తత్సమం భవేత్। త్ర్యూషణం పఞ్చకోలం చ జీరకద్వయసక్షమ్॥ 2 ॥ సైన్ధవం చ యవక్షారం త్రివృతా చ నిశాద్వయమ్ । తోయం చ ద్విగుణం దత్త్వా కల్కముక్తసమం విదుః ॥3॥ సర్వైరేభిః పచేత్తైలం శిరోరోగం వ్యపోహతి। ఊర్ధ్వజత్రుజరోగఘ్నం వాతశ్లేష్మగదాపహమ్ ॥ 4 ॥ ఏకజే ద్వన్ద్వజే చైవ తథైవ సాన్నిపాతికే। అర్ధావభేదకే చైవ సూర్యావర్తే ప్రశస్యతే। పానాభ్యఞ్జననస్యానాం కర్ణరోగే చ శస్యతే॥ 5 ॥

అ॥ దశమూలములను ప్రత్యేకముగ ఐదేసిపలములచొప్పున గ్రహించి ఒక ద్రోణము జలమునందు ఎనిమిదవవంతు మిగులునట్లు కాచి యందు ఒకప్రస్థము అల్లపురసమును, ఒకప్రస్థము వావిలిరసమును కలిపి త్రికటుకములు పంచకోలములు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ ఆవాలు సైంధవలవణము యవక్షారము తెగడ పసుపు మ్రానుపసుపు వీనిని ఒక్కొక్క కర్షముచొప్పున కల్కముగచేర్చి రెండుప్రస్థముల జలమును, తైలమును (ఒకప్రస్థము) కలిపి కాచవలయును. ఈతైలమును శిరోరోగములు, ఊర్ధ్వజత్రుగత వ్యాధులు, వాతవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, ఏకజ ద్వంద్వజ సాన్నిపాతిక అర్ధావభేదము, సూర్యావర్తము, కర్ణరోగములు వీనియందు పానముగాని అభ్యంజనముగాని నస్యకర్మగాని చేయింపవలయును.

బృహద్ధాత్రీతైలము

శ్లో॥ ధాత్రీఫలరసప్రస్థం శతమూలీరసం తథా । విదారీస్వరసప్రస్థం ప్రస్థం బస్తపయః పృథక్ ॥1॥ బలాయాశ్చాశ్వగన్ధాయాః కులత్థస్య యవస్య చ। పృథక్కాథాంశ్చ మాషస్య తైలప్రస్థేన సంపచేత్ ॥ 2 ॥ జీవనీయో గణో మాంసీ మఞ్జిష్ఠా చన్ద్రివారుణీ। శారిబాద్వయశైలేయశతపుష్పాప్లుపర్ణవాః ॥3 ॥ చన్దనద్వయమేలాత్వక్కమలం కదలీఫలమ్ । వచాఽగురుర్వ్యభయా భాత్రీత్యేతాన్కల్కాన్పచేత్తథా ॥ 4 ॥ మర్దనాదస్య తైలస్య గదాః పానాత్యయాదయః। పలాయన్తే సుదూరం హి సింహత్రస్తా మృగా ఇవ ॥5॥

అ॥ ఉసిరికపండ్లరసము, పిల్లపీచరరసము, నేలగుమ్మడిరసము, మేకపాలు, ముత్తవపులగ కషాయము, పెన్నేరుకషాయము, ఉలవకషాయము, యవలకషాయము, మినుములకషాయము, తైలము వీనిని ఒక్కొక్కప్రస్థముచొప్పున కలిపి జీవనీయగణము జటామాంసి మంజిష్టి చేదుపుచ్చ నల్లసుగంధిపాల తెల్లసుగంధిపాల రాతిపువ్వు సదాప గలిజేరు చందనము రక్తచందనము ఏలకులు దాసెనచెక్క పద్మములు అరటి

వండు వస అగరు కరక్కాయ ఉసిరికపప్పు దీనిని కల్కముగజేర్చి కాచవలయును. ఈ తైలమును మర్దనచేసినచో పానాత్యయము మొదలగు వ్యాధులు సింహమువలన భయపడిన మృగములవలె దూరముగ పారిపోవును.

నారాయణతైలము.

శ్లో॥ శతావరీ చాంశుమతీ పృశ్నిపర్ణీ శటీ వచా । ఏరణ్డస్య చ మూలాని బృహత్యోః పూతికస్య చ ॥ 1 ॥ గవేధుకస్య మూలాని తథా సహచరస్య చ । ఏషాం దశపలాన్భాగాఞ్జలద్రోణే విపాచయేత్ ॥ 2 ॥ పాదావశేషే పూతే చ గర్భం చైవం నిధాపయేత్ । పునర్నవా వచా దారు శతాహ్వా చందనాగురు ॥ 3 ॥ శైలేయం తగరం కుష్ఠమేలామాంసీ స్థిరా బలా। అశ్వాహ్వా సైన్ధవం రాస్నా పలార్ధాని చ యోజయేత్ ॥4॥ గవ్యాజపయసోః ప్రస్థౌ ద్వౌ ద్వావత్ర ప్రదాపయేత్। శతావరీరసప్రస్థం తైలప్రస్థం విపాచయేత్॥ 5 ॥ అస్య తైలస్య పక్వస్య శృణు వీర్యమతః పరమ్। అశ్వానాం వాతభగ్నానాం కుఞ్జరాణాం నృణాం తథా ॥6 ॥ తైలమేతత్ప్రయోక్తవ్యం సర్వవాతనివారణమ్। ఆయుష్మాంశ్చ నరః పీత్వా నిశ్చయేన దృఢో భవేత్ ॥ 7 ॥ గర్భమశ్వతరీ విన్ద్యాత్కిం పునర్మానుషీ తథా। హృచ్ఛూలం పార్శ్వశూలం చ తథైవార్ధావభేదకమ్ ॥ 8 ॥ అపచీం గణ్డమాలాం చ వాతరక్తం హనుగ్రహమ్। కామలాం పాణ్డురోగం చ అశ్మరీం చాపి నాశయేత్ ॥ 9 ॥ తైలమేతద్భగవతా విష్ణునా పరికీర్తితమ్। నారాయణమిదం ఖ్యాతం వాతాన్తకరణం మతమ్ ॥ 10॥

అ॥ పిల్లిపీచర ముయ్యాకుపొన్న కొలపొన్న శమారాలు వస ఆముదపువేళ్లు చిన్నవాకుడువేళ్లు పెద్దవాకుడువేళ్లు కలగ్రొంగవేళ్లు జిడ్డికవేళ్లు గోరింటవేళ్లు వీనిని పదిపలములచొప్పున గ్రహించి ఒకద్రోణముజలమునందు నాల్గవవంతు మిగులునట్లు కాచి వడబోసి యందు గలిజేరు వస దేవదారు సదాప చందనము కృష్ణాగరు రాతిపువ్వు గ్రంథితగరము చెంగల్వకోష్టు ఏలకులు జటామాంసి ముయ్యాకుపొన్న ముత్తవపులగము పెన్నేరు సైంధవలవణము సన్నరాష్ట్రము వీనిని ఒక్కొక్క అర్ధపలముచొప్పున కల్కముగచేర్చి ఆవుపాలు మేకపాలు వీనిని రెండేసి ప్రస్థములచొప్పునను, పిల్లిపీచరరసము తైలము వీనిని ఒక్కొక్క ప్రస్థము చొప్పునను కలిపి పక్వముచేయవలయును. తయారైనఈతైలముయొక్క శక్తిని వినుము. గుఱ్ఱములుగాని ఏనుగులుగాని మనుష్యులుగాని వాతముచేపీడింపబడినప్పుడు దీనినుపయోగింపవలయును. సమస్తవాతములను నివారింపచేయును. దీనిని సేవించినవాడు ఆయువును దార్ఢ్యమును కలవాడగును. కంచరగాడిదకూడ గర్భమునుపొందును. మనుష్యస్త్రీ గర్భముపొందునని వేఱుగాచెప్ప

నక్కరలేదు. హృదయశూల, పార్శ్వశూల, అర్ధావభేదకము, అపచి, గండమాల, వాతరక్తము, హనుగ్రహము, కామిర్లు, పాండురోగము, అశ్మరి వీనిని నశింపచేయును. వాతములను నశింపచేయు ఈనారాయణతైలము విష్ణువుచే చెప్పబడినది.

మధ్యమనారాయణతైలము.

శ్లో॥ బిల్వాగ్నిమన్థస్యోనాకపాటలాః పారిభద్రకమ్ । ప్రసారణ్యశ్వగన్ధా చ బృహతీ కణ్టకారికా॥ 1॥ బలా చాతిబలా చైవ శ్వదంష్ట్రా సపునర్నవా । ఏషాం దశపలాన్భాగాంశ్చతుర్ద్రోణేఽమ్భసః పచేత్॥ 2॥ పాదశేషం పరిస్రావ్య తైలపాత్రం ప్రదాపయేత్ । శతపుష్పా దేవదారు మాంసీ శైలేయకం వచా ॥ 3॥ చన్దనం తగరం కుష్ఠమేలా పర్ణీచతుష్టయమ్ । రాస్నా తురగగన్ధా చ సైన్ధవం సపునర్నవమ్॥ 4॥ ఏషాం ద్విపలికాన్భాగాన్పేషయిత్వా వినిక్షిపేత్ । శతావరీరసం చైవ తైలతుల్యం ప్రదాపయేత్ ॥5 ॥ ఆజం వా యది వా గవ్యం క్షీరం దద్యాచ్చతుర్గుణమ్ । పానే వస్తౌ తథాఽభ్యఙ్గే భోజ్యే చైవ ప్రశస్యతే॥ 6॥ అశ్వో వా వాతభగ్నో వా గజో వా యది వా నరః । పఙ్గుశ్చ పీఠసర్పీ చ తైలేనానేన సిద్ధ్యతి॥ 7॥ అధోభాగే చ యే వాతాశ్శిరోమధ్యగతాశ్చ యే । మన్యాస్తమ్భే హనుస్తమ్భే దన్తరోగే గలగ్రహే॥ 8॥ యస్య శుష్యతి చైకాఙ్గం గతిర్యస్య చ విహ్వలా । క్షీణేన్ద్రియాః క్షీణశుక్రా జ్వరక్షీణాశ్చ యే నరాః॥ 9॥ బధిరా లమ్బజిహ్వాశ్చ మన్దమేధస ఏవ చ। అల్పప్రజా చ యా నారీ యా చ గర్భం న విన్దతి॥10॥ వాతార్తా వృషణౌ యేషాం చ అన్త్రవృద్ధిశ్చ దారుణా । ఏతత్తైలవరం తేషాం శస్తం నారాయణాభిధమ్॥ 11॥

అ॥ మారేడు నెల్లి పెద్దమ్రాను కలిగొట్టు వేపగొంతెమగోరు పెన్నేరు చిన్నవాకుడు పెద్దవాకుడు చిన్నముత్తవపులగము పెద్దముత్తవపులగము పల్లేరు గలిజేరు వీనిని పదేసిపలములచొప్పున నాలుగుద్రోణముల నీటియందువేసి నాల్గవవంతు మిగులునట్లు కాచి వడపోసి అందు ఒక అఢకము తైలమును కలిపి సదాప దేవదారు జటామాంసి రాతిపువ్వు వస మంచిగంధము గ్రంథితగరము చెంగల్వకోష్టు ఏలకులు పర్ణీచతుష్టయము సన్నరాష్ట్రము పెన్నేరు సైంధవలవణము గలిజేరు వీనిని రెండేసిపలములుగ గ్రహించి నూరి కల్కముగచేర్చి పిల్లిపీచరరసమును తైలముతో సమానముగను, మేకపాలనుగాని ఆవుపాలనుగాని తైలమునకు నాలుగురెట్లుగను కలిపి కాచవలయును. దీనిని పానము, వస్తికర్మ, అభ్యంగము, ఆహారము వీనియందుపయోగింపవలయును. గుఱ్ఱముగాని ఏనుగుగాని మనుష్యునుగాని వాతముచే పీడింపబడుచున్నప్పుడీ తైలము నుపయోగించినచో

స్వాస్థ్యమును పొందును. కుంటివాడును, చేతులుస్వాధీనమునందు లేనివాడును స్వాస్థ్యమును పొందును. అధోభాగమునుగాని శిరస్సునుగాని మధ్యభాగమునుగాని పొందిన వాతము, మన్యాస్తంభము, హనుస్తంభము, దంతరోగములు, గలగ్రహము, ఏకాంగశోష, తొట్రుపాటుతోకూడిన నడక వీనిని నశింపజేయును. క్షీణించిన ఇంద్రియశక్తి, క్షీణించిన శుక్రము, జ్వరముచే క్షీణించుట, చెముడు, వ్రేలాడుచున్న నాలుక, మందగించినబుద్ధి ఇవిగలవారలకు హితకరమైనది. అల్పసంతానముకలిగినట్టిగాని గర్భముపొందనట్టిగాని స్త్రీకి హితకరమయినది. వాతసంబంధమయిన వృషణబాధయు దారుణమయిన అంత్రవృద్ధియు కలవారలకు ఈనారాయణతైలము శ్రేష్ఠమైనది.

మహానీలతైలము.

శ్లో॥ ఆదిత్యవల్ల్యా మూలాని కృష్ణశైరేయకస్య చ। సురసస్య చ పత్రాణి ఫలం కృష్ణశణస్య చ॥ 1॥ మార్కవః కాకమాచీ చ మధుకం దేవదారు చ। పృథగ్దశపలాంశాని పిప్పల్యస్త్రిఫలాఞ్జనమ్॥ 2॥ ప్రపౌణ్డరీకం మఞ్జిష్ఠా లోధ్రం కృష్ణాగరూత్పలమ్। ఆమ్రాస్థి కర్దమః కృష్ణో మృణాలీ రక్తచన్దనమ్॥ 3॥ నీలీ భల్లాతకాస్థీని కాసీసం మదయన్తికా। సోమరాజ్యశనం శస్త్రం కృష్ణౌ పిణ్డీతచిత్రకౌ॥ 4॥ పుష్పాణ్యర్జునకాశ్మర్యో రామ్రజమ్బ్వాః ఫలాని చ। పృథక్పఞ్చపలైర్భాగైస్సుపిష్టైరాఢకం పచేత్॥ 5॥ విభీతకస్య తైలస్య ధాత్రీరసచతుర్గుణమ్। కుర్యాదాదిత్యపాకం వా యావచ్ఛుష్కో భవేద్రసః॥ 6॥ లోహపాత్రే తతః పూతం సంశుద్ధముపయోజయేత్। పానే నస్యక్రియాయాం చ శిరోఽభ్యఙ్గే తథైవ చ॥ 7॥ ఏతచ్చక్షుష్యమాయుష్యం శిరస్సర్వరోగనుత్। మహానీలమితి ఖ్యాతం పలితఘ్నమనుత్తమమ్॥ 8॥

అ॥ ప్రొద్దుతిరుగుడుచెట్టువేళ్లు నల్లగోరింటవేళ్ళు తులసియాకు నల్లజనపకాయలు గుంటగలగర కాచికూర అతిమధురము దేవదారు వీనిని పదేసిపలముల చొప్పున గ్రహించి కషాయముకాచి యందు పిప్పళ్ళు త్రిఫలములు రసాంజనము ప్రపౌండరీకము మంజిష్ఠి లొద్దుగ కృష్ణాగరు నల్లకలువ మామిడిపప్పు తామరదుంపయందున్న బురద తామరతూండ్లు ఎఱ్ఱచందనము నీలియాకు జీడిగింజలు అన్నభేది అడవిమల్లి సోమరాజి వేగిస లోహచూర్ణము నల్లమంగ నల్లచిత్రమూలము మద్దిపుష్పములు పెగ్గుమ్ముడుపుష్పములు మామిడిపండ్లు నేరేడుపండ్లు వీనిని ప్రత్యేకముగ అయిదేసి పలములచొప్పున గ్రహించి నూరి కల్కముగ చేర్చి అఢకప్రమాణము విభీతకపు (తానికాయ) నూనెయు, నాలుగుఅఢకముల ఉసిరికపండ్లరసమును కలిపి ఇనుపపాత్రయందు పోసి కాచవలయును. లేక అందలిరసములు నశించువఱకు ఎండయందు ఎండిం

పవలయును. పిదప వడపోసి పరిశుభ్రమగుదానిని పానము, నస్యము, శిరోఽభ్యంగము వీనియందుపయోగింపవలయును. ఇది నేత్రములకు మేలును, ఆయుర్వృద్ధిని చేయును. సమస్తశిరోవ్యాధులను పోగొట్టును. ఈమహానీలతైలము వెంట్రుకలు నెరియుటను నశింపజేయుటలో మిక్కిలి శ్రేష్ఠమైనది.

మహాబలాతైలము.

శ్లో॥ బలామూలకషాయస్య దశమూలీకృతస్య చ। యవకోలకులత్థానాం క్వాథస్య పయసస్తథా॥ 1॥ అష్టావష్టౌ శుభా భాగాస్తైలాదేకస్తదేకతః। పచేదారోప్య మధురం గణం సైన్ధవసంయుతమ్॥ 2॥ తథాఽగురు సర్జరసం సరలం దేవదారు చ। మఞ్జిష్ఠాం చన్దనం కుష్ఠమేలాం కాలానుసారకమ్॥ 3॥ మాంసీం శైలేయకం పత్రం తగరం శారిబాం వచామ్। శతావరీమశ్వగన్ధాం శతపుష్పాం పునర్నవామ్॥ 4॥ తత్సాధుసిద్ధం సౌవర్ణే రాజతే మృణ్మయేఽపి వా। ప్రక్షిప్య కలశే సమ్యగాత్మగుప్తాం నిధాపయేత్॥ 5॥ బలాతైలమిదం నామ్నా సర్వవాతవికారనుత్। యథాబలమతో మాత్రాం సూతికాయై ప్రదాపయేత్॥ 6॥ యా చ గర్భార్థినీ నారీ క్షీణశుక్రశ్చ యః పుమాన్। క్షీణధాతౌ మర్మహతేఽభిహతే మథితేఽథవా॥ 7॥ భగ్నే శ్రమాభిపన్నే చ సర్వథైవోపయోజయేత్। సర్వానాక్షేపకాదీంశ్చ వాతవ్యాధీన్వ్యపోహతి॥ 8॥ హిక్కాం కాసమధీమన్థం గుల్మం శ్వాసం సుదుస్తరమ్। షణ్మాసానుపయుజ్యైతదన్త్రవృద్ధిమపోహతి॥ 9॥ సప్తధాతుశ్చ పురుషో భవేచ్చ స్థిరయౌవనః। ఏతద్ధి రాజ్ఞా కర్తవ్యం రాజపాత్రాశ్చ యే నరాః। సుఖినస్సుకుమారాశ్చ బలినశ్చైవ యే నరాః॥ 10॥

అ॥ ముత్తవపులగపువేళ్ళకషాయమును ఎనిమిదిభాగములుగను, దశమూలకషాయమును ఎనిమిదిభాగములుగను, యవలు రేగు ఉలవలు వీనియొక్క కషాయమును ఎనిమిదిభాగములుగను, పాలను ఎనిమిదిభాగములుగను, తైలమును ఒకభాగముగను గ్రహించి ఏకముగకలిపి యందు మధుర(జీవకాది)గణము సైంధవలవణము అగరు సర్జరసము శాలవృక్షము దేవదారు మంజిష్ఠి చందనము చెంగల్వకోష్టు ఏలకులు కాలాగురు జటామాంసి రాతిపువ్వు అకుపత్రి గ్రంధితగరము పాలసుగంధి వస పిల్లపీచర పెన్నేరు సదాప గలిజేరు వీనిని కల్కముగచేర్చి బాగుగకాచి బంగారపుపాత్రయందుగాని వెండిపాత్రయందుగాని మట్టిపాత్రయందుగాని పోసి మూతవేసి యుంచవలయును. ఈబలాతైలము సమస్తవాతవ్యాధులను పోగొట్టును. సూతికాస్త్రీకి బలమునసుసరించి మోతాదునియ్యవలయును. గర్భమునుకోరు స్త్రీయు క్షీణించినశుక్రముకల పురుషుడును

వీనిని సేవింపవలయును. ధాతుక్షీణము, మర్మలుచచ్చుబడుట, కొట్టబడుట, నలియుట, దెబ్బతగులుట, శ్రమనొందుట వీనియందుపయోగింపవలయును. ఆక్షేపకాదిసమస్తవాతవ్యాధులు, ఎక్కిళ్లు, కాస, అధిమంధము, గుల్మము, శ్వాస వీనిని పోగొట్టును. ఆఱుమాసములుపయోగించినచో అంత్రవృద్ధి నశించును. క్షీణించిన శుక్రముకలపురుషుడు స్థిరమైన యౌవనముకలవాడగును. రాజులును, రాజులతోసమానులును, సుఖవంతులును, సుకుమారులును, బలముకలవారును చేయించి సేవింపతగినదిను.

భల్లాతకాదితైలము.

శ్లో॥ భల్లాతకార్కమరిచైర్లవణోత్తమేన సిద్ధం విడఙ్గరజనీద్వయచిత్రకైశ్చ । స్యాన్మార్కవస్య చ రసేన నిహన్తి తైలం నాడీం కఫానిలకృతామపచీం వ్రణాంశ్చ॥ 1 ॥

అ॥ జీడిగింజలు జిల్లేడు మిరియాలు సైంధవలవణము వాయువిడంగములు పసుపు మ్రానుపసుపు చిత్రమూలము గుంటగలగరరసము వీనితోతయారుచేయబడిన తైలము కఫవాతములచేజనించిన నాడీవ్రణమును, అపచిని, వ్రణములను పోగొట్టును.

స్వల్పభృంగరాజతైలము.

శ్లో॥ భృఙ్గరాజత్రిఫలోత్పలసారి లోహపురీషసమన్వితకారి । తైలమిదం పదదారణహారి కుఞ్చితకేశఘనస్థిరకారి॥ 1 ॥

అ॥ గుంటగలగర త్రిఫలములు నల్లకలువ సుగంధిపాల మండూరము వీనితో తైలమును కాచవలయును. ఈతైలము కాళ్ళపగుళ్ళను పోగొట్టును. వెంట్రుకలను నచ్చువలెను పెద్దవిగను పెంచును. గట్టిపరచును.

వెంట్రుకలను నలుపునుకూడ కలిగించును.

మహాభృంగరాజతైలము.

శ్లో॥ అనూపదేశసంభూతం గృహీత్వా మార్కవం శుభమ్ । సుధౌతం జర్జరీకృత్య స్వరసం తస్య చాహరేత్ ॥ 1 ॥ చతుర్గుణేన తేనైవ తైలప్రస్థం విపాచయేత్ । క్షీరపిష్టైరిమైర్ద్రవ్యైస్సంయోజ్య మతిమాన్భిషక్ ॥ 2 ॥ మఞ్జిష్ఠా పద్మకం లోధ్రం చన్దనం గైరికం బలా। రజన్యౌ కేసరం చైవ ప్రియఙ్గుర్మధుయష్టికా॥3 ॥ ప్రపౌణ్డరీకం గోపీ చ పలికాన్యత్రదాపయేత్। సమ్యక్పక్వం తతో జ్ఞాత్వా శుభే భాణ్డే నిధాపయేత్॥4॥ కేశపాతే శిరోదోషే మన్యాస్తమ్భే గలగ్రహే । శిరఃకర్ణాక్షిరోగేషు నస్యేఽభ్యఙ్గే చ యోజయేత్ ॥ 5 ॥ కుఞ్చితాగ్రానతిస్నిగ్ధాన్ఘనాన్కుర్యాద్బహూంస్తథా। ఖాలిత్యమిన్ద్రలుప్తం చ తైలమేతద్వ్యపోహతి॥6॥

అ॥ అనూపదేశమునందు పుట్టినట్టియు, శుభమైనట్టియు గుంటగలగరను

గ్రహించి బాగుగ కడిగి దంచి రసమును తీసి ఆరసమును నాలుగుప్రస్థములుగను, తైలమును ఒకప్రస్థముగను కలిపి యందు మంజిష్ఠి పద్మకాష్ఠము లొద్దుగ చందనము గైరికము ముత్తవపులగము పసుపుమ్రానుపసుపు నాగకేసరములు ప్రేంఖణము అతిమధురము ప్రపౌండరీకము సుగంధిపాల వీనిని ఒకొక్కకర్షపలముచొప్పున గ్రహించి పాలతో నూరి కల్కముగ చేర్చి బాగుగ కాచి మంచిపండయందుంచవలయును. వెంట్రుకలూడిపోవుట, శిరోదోషము, మన్యాస్తంభము, గలగ్రహము, శిరోరోగములు, కర్ణరోగములు, నేత్రరోగములు వీనియందు దీనిని నస్యముగాని అభ్యంగనముగాని చేయింపవలయును. వెంట్రుకలను నచ్చువలె నుండునట్లును, నిగనిగప్రకాశించునట్లును, అధికమగునట్లును చేయును. శిరస్సునందలియు, మీసములందలియు వెంట్రుకలు ఊడిపోవుటను నశింపజేయును.

మాషతైలము.

శ్లో॥ మాషాతసీయవకురణ్టకకణ్టకారీగోకణ్టటుణ్టుకజటాభిరికచ్ఛతోయైః । కార్పాసకాస్థికణబీజకులుత్థకోలక్వాథేన వస్తపిసితస్య రసేన చాపి ॥ 1 ॥ శుణ్ఠ్యా సమాగధికయా శతపుష్పయా చ సైరణ్డమూలసవు సర్జవయా సగణ్యా । రాస్నాబలామృతలతాకటుకైర్విపక్వం మాషాఖ్యమేతదపబాహుహరం చ తైలమ్॥2॥ అర్ధాంగశోషమపతానకమాఢ్యవాతమాక్షేపకంసభుజకమ్పశిరఃప్రకమ్పమ్ । నస్యేన వస్తివిధినా పరిషేచనేన హన్యాత్కటీజఘనజానురుజస్సమీరాత్॥ 3॥

అ॥ మినుములు అవిసె యవలు గోరింట నేలములగ పల్లేరు పెద్ద మానువేళ్ళు దూలగోవిల ప్రత్తివిత్తులు జనపవిత్తులు ఉలవలు రేగు వీని కషాయముతోడను, మేకమాంసపురసముతోడను, శుంఠి పిప్పళ్ళు సదాప ఆముదపువేళ్ళు గలిజేరు ప్రసారిణి సన్నరాష్ట్రియు ముత్తవపులగము తిప్పతీగ మిరియాలు వీని కల్కముతోడను తయారుచేయబడిన తైలము మాషతైలమనబడును. అపబాహుకము, అర్ధాంగశోష, అపతానకము, ఊరుస్తంభము, ఆక్షేపకవాతము, భుజకంపము, శిరఃకంపము వీనిని ఈతైలము నస్యకర్మచేగాని వస్తికర్మచేగాని పూయుటచేగాని నశింపజేయును కటిప్రదేశము, పిరుదులు, మోకాళ్ళు వీనియందు వాతమువలనపుట్టిన బాధలను నశింపజేయును.

స్వల్పమాషతైలము.

శ్లో॥ మాషప్రస్థం సమావాప్య పచేత్సమ్యగ్జలాఢకే । పాదశేషే రసే తస్మిన్ క్షీరం దద్యాచ్చతుర్గుణమ్॥1॥ ప్రస్థం చ తిలతైలస్య కల్కం దత్వాఽక్షసమ్మితమ్ । జీవనీయాని యాన్యష్టౌ శతపుష్పాం ససైంధవామ్ ॥ 2 ॥ రాస్నాఽఽత్మగుప్తా మధుకం బలా వ్యోషత్రికణ్టకే । పక్షాఘాతేఽర్దితే వాతే కర్ణశూలే చ దారుణే ॥ 3 ॥ మన్దశ్రుతౌ

చాశ్రవణే తిమిరే చ త్రిదోషజే। హస్తకమ్పే శిరఃకమ్పే విషూచ్యా మపబాహుకే ॥ 4 ॥ శస్తం కలాయఖంజే చ పానాభ్యఞ్జనవస్తిభిః। మాషతైలమిదం శ్లేష్మమూర్ధ్వజత్రుగదాపహమ్॥ 5 ॥

అ॥ ఒకప్రస్థము మినుములను ఒక అఢకము జలమునందు నాల్గవవంతు మిగులునట్లు కాచి యందు నాలుగుప్రస్థముల ఆవుపాలను ఒకప్రస్థము నువ్వులనూనెను కలిపి జీవకము మొదలగు ఎనిమిది ద్రవ్యములు సదాప సైంధవలవణము సన్నరాష్ట్రము దూలగోవిల యష్టిమధుకము మూత్రవపులగము త్రికటుకములు పల్లేరు వీనిని ఒక్కొక్క కర్షనుచొప్పున కల్కముగ చేర్చి కాచవలయును. పక్షవాతము, అర్దితము, కర్ణశూల, మందముగ వినబడుట, వినబడకుండుట, త్రిదోషములవలన పుట్టినతిమిరము, హస్తకంపము, శిరఃకంపము, విషూచి, అపబాహుకము, కలాయఖంజము వీనియందు శ్రేష్ఠమైన ఈ మాషతైలము పానము, అభ్యంజనము, వస్తికర్మ వీనినిమిత్తము పయోగింపవలయును. ఊర్ధ్వజత్రుగతవ్యాధులను పోగొట్టును.

బృహన్మాషతైలము.

శ్లో॥ మాషక్వాథే బలాక్వాథే రాస్నాయా దశమూలజే। యవకోలకులుత్థానాం ఛాగమాంసభవే పృథక్॥ 1॥ ప్రస్థే తైలస్య చ ప్రస్థం క్షీరం దత్త్వా చతుర్గుణమ్। రాస్నాఽఽత్మగుప్తాసిన్ధూత్థశతాహ్వైరణ్డమూలకైః॥ 2॥ జీవనీయబలావ్యోషైః పచేదక్షసమైర్భిషక్। హస్తకమ్పే శిరఃకమ్పే బాహుశోషేఽపబాహుకే॥3॥ బాధిర్యే కర్ణశూలే చ కర్ణనాదే చ దారుణే। విషూచ్యామర్దితే కుబ్జే గృధ్రస్యామపతానకే॥4॥ వస్త్యభ్యఞ్జనపానేషు నావనే చ ప్రయోజయేత్। మాషతైలమిదం శ్రేష్ఠమూర్ధ్వజత్రుగదాపహమ్। క్వాథప్రస్థాష్టకే వాత్ర విధ కార్యసమన్వితాః॥5॥

అ॥ మినుములకషాయము, ముత్తవపులగకషాయము, సన్నరాష్ట్రకషాయము, దశమూలకషాయము, యవలు రేగు ఉలవలు వీనికషాయము, మేకమాంసపుకషాయము వీనిని ఒక్కొక్క ప్రస్థము చొప్పున గ్రహించి యందు ఒకప్రస్థము తైలమును, నాలుగు ప్రస్థములపాలను కలిపి సన్నరాష్ట్రము దూలగోవిల సైంధవలవణము పిల్లిపీచర ఆముదపువేళ్ళు తుంగగడ్డలు జీవనీయగణము ముత్తవపులగము త్రికటుకములు వీనిని ఒక్కొక్క కర్షముచొప్పున కల్కముగ చేర్చి కాచవలయును. హస్తకంపము, శిరఃకంపము, బాహుశోష, అపబాహుకము, బాధిర్యము, కర్ణశూల, కర్ణనాదము, విషూచి, అర్దితము, కుబ్జము, గృధ్రసి, అపతానము వీనియందు వస్తికర్మ, అభ్యంజనము, పానము, నస్యము వీనినిమిత్తముపయోగింపవలయును. శ్రేష్ఠమైన ఈ మాషతైలము ఊర్ధ్వజత్రుగతవ్యాధులను పోగొట్టును. ప్రస్థశబ్దమును "పలుత్థానామ్" అను విభక్త్యంతముతో సమన్వయించి కషాయమును ఆఱుప్రస్థములుగనే గ్రహింపవలయును.

ఛాగమాషతైలము.

శ్లో॥ మాషస్యార్ధాఢకం దత్త్వా తులార్ధం దశమూలతః। పలాని ఛాగమాంసస్య త్రింశద్ద్రోణేఽమ్భసః పచేత్॥ 1॥ పూతశీతే కషాయే చ చతుర్థాంశావశేషితే। ప్రస్థం చ తిలతైలస్య పయో దత్త్వా చతుర్గుణమ్॥ 2 ॥ ఆత్మగుప్తోరుబూకం చ శతాహ్వా లవణత్రయమ్। జీవనీయాని మఞ్జిష్ఠా చవ్యం చిత్రకకట్ఫలే॥ 3 ॥ సవ్యోషం పిప్పలీమూలం రాస్నా మధుకసైన్ధవే। దేవదార్వమృతా కుష్ఠం వాజిగన్ధా వచా శటీ ॥ 4 ॥ ఏతైరక్షసమైర్భాగైస్సాధయేన్మృదునాగ్నినా। పక్షాఘాతేఽర్దితే వాతే బాధిర్యే హనుసంగ్రహే॥ 5 ॥ కర్ణమన్యాశిరశ్శూలే తిమిరే చ త్రిదోషజే। పాణిపాదశిరోగ్రీవాభ్రమణే మన్దచఙ్క్రమే॥ 6 ॥ కలాయఖఞ్జే పాఙ్గుల్యే గృధ్రస్యామవబాహుకే। పానే వస్తౌ తథాఽభ్యఙ్గే నస్యే కర్ణాక్షిపూరణే। తైలమేతత్ప్రశస్తం హి సర్వవాతరుజాపహమ్॥7॥

అ॥ రెండుప్రస్థముల మినుములను, ఏబదిపలముల దశమూలములను, ముప్పది పలముల మేకమాంసమును ఒకద్రోణము జలమునందు నాల్గవవంతు మిగులునట్లు కాచి వడబోసి చల్లారిన పిదప ఆకషాయమునందు ఒకప్రస్థము నువ్వులనూనెను, నాలుగు ప్రస్థముల పాలను కలిపి దూలగోవిల ఆముదపువేళ్లు పిల్లిపీచర లవణత్రయము జీవనీయగణము మంజిష్ఠ చవ్యము చిత్రమూలము పెద్దమ్మడు త్రికటుకములు మోడి సన్నరాష్ట్రము అతిమధురము సైంధవలవణము దేవదారు తిప్పతీగ చెంగల్వకోష్టు పెన్నేరు వస కచూరాలు వీనిని ఒక్కొక్క కర్షముచొప్పున కల్కముగ చేర్చి కాచవలయును. పక్షవాతము, అర్దితవాతము, బాధిర్యము, హనుగ్రహము, కర్ణశూల, మన్యాశూల, శిరశ్శూల, త్రిదోషజతిమిరము, హస్తములును పాదములును శిరస్సును కంఠమును వణుకుట, సరిగ నడవలేకుండుట, కలాయఖంజము, పంగువాతము, గృధ్రసి, అపబాహుకము వీనియందు పానము, వస్తి, అభ్యంగము, నస్యము, చెవియందుపోయుట, కంటియందుపోయుట వీనినిమిత్తమీతైలము ప్రశస్తమైనది. సమస్తవాతవ్యాధులను పోగొట్టును.

లక్ష్మీవిలాసతైలము.

శ్లో॥ శతావర్యా విదార్యాశ్చ కదల్యా గోక్షురస్య చ। నారికేలస్య ధాత్ర్యాశ్చ కూష్మాణ్డస్యామ్బునా పృథక్॥ 1॥ మస్తునా కాఞ్జికేనాపి లాక్షాయాస్సలిలేన చ। ఛాగేన పయసా కల్కైశ్శటీచమ్పకముస్తకైః॥ 2 ॥ బలాబిల్వాశ్వగన్ధాభిర్బృహత్యా వాసకేన చ। చన్దనద్వయమఞ్జిష్ఠాశ్యామాఽనన్తానిశాయుగైః॥ 3॥ మధుకేన మధూకేన పద్మకోత్పలవాలకైః। యవాన్యా చ ప్రసారణ్యా గన్ధద్రవ్యైస్తథాఽఖిలైః॥ 4॥ ఏలా

దశ్యాం పూజయిత్వా లక్ష్మీనారాయణౌ శుచిః। తైలం తిలసముద్భూతం పచేన్మౌనీ జితేన్ద్రియః॥ 5॥ మస్తిష్కస్నాయుజాన్ఘోరాన్గదాన్మేహాంశ్చ వింశతిమ్। వాతవ్యాధీనశేషాంశ్చ మూర్ఛోన్మాదావపస్మృతిమ్॥ 6॥ గ్రహణీం పాణ్డుతాం శోషం క్లీబతాం వాతశోణితమ్। మూఢగర్భం రజోదోషం దోషం శుక్రగతం తథా॥7॥ తైలం లక్ష్మీవిలాసాఖ్యం నాశయిత్వాఽఽశు వై బలమ్। పుష్టిం కాన్తిం ధృతిం మేధాం జనయేన్నాత్ర సంశయః॥8॥

అ॥ పిల్లిపీచరరసము నేలగుమ్మడిరసము అరటిదుంపరసము పల్లేరురసము కొబ్బరికాయనీళ్ళు ఉసిరికాయలరసము బూడిదగుమ్మడికాయరసము పెరుగుమీదితేట కలిలాక్షారసము మేకపాలు వీనితోడను, కచూరాలు సంపెంగ తుంగగడ్డలు ముత్తవపులగము మారేడు నేప్నేరు వాదుసు అడ్డసరము చందనము రక్తచందనము మంజిష్ఠి నల్లసుగంధిపాల తెల్లసుగంధిపాల పసుపు మ్రానుపసుపు యష్టిమధుకము ఇప్పపువ్వు పద్మకాష్ఠము నల్లకలువ వరుదేరు వరాపానివాము గొంతెమగోరు సమస్తమైన గంధద్రవ్యములు వీనికల్కముతోడను నువ్వులనూనెను కాచవలయును. ఏకాదశియందు లక్ష్మీనారాయణులను పూజించి శుచియు, మౌనమును, ఇంద్రియనిగ్రహమును కలవాడై కాచవలయును. మస్తిష్కమునందును స్నాయువులయందును పుట్టినఘోరవ్యాధులు, ఇరువదిమేహములు, సమస్తవాతవ్యాధులు, మూర్ఛ, ఉన్మాదము, అపస్మారము, గ్రహణి, పాండువు, శోష, నపుంసకత్వము, వాతరక్తము, మూఢగర్భము, రజోదోషము, శుక్రదోషము వీనిని ఈలక్ష్మీవిలాసతైలము వెంటనే నశింపజేసి బలము, శరీరపుష్టి, కాంతి, ధైర్యము, బుద్ధికుశలత వీనిని నిశ్చయముగ కలిగించును.

లాక్షాదితైలము.

శ్లో॥ లాక్షారససమం సిద్ధం తైలం మస్తు చతుర్గుణమ్। రాస్నాచన్దనకుష్ఠాబ్దవాజిగన్ధానిశాయుతైః ॥1॥ శతాహ్వాదారుయష్ట్యాహ్వామూర్వాతిక్తాహరేణుభిః। బాలానాం జ్వరరక్షోఘ్నమభ్యఙ్గాద్బలవర్ణకృత్ ॥2॥

అ॥ లాక్షారసము తైలము వీనిని సమభాగములుగను, పెరుగుమీదతేటను తైలమునకు నాలుగురెట్లుగను గ్రహించి కలిపి సన్నరాష్ట్రము చందనము చెంగల్వకోష్టు తుంగగడ్డలు పెన్నేరు పసుపు మ్రానుపసుపు పిల్లిపీచర దేవదారు యష్టిమధుకము ఛాగకటుకరోహిణి రేణుకలు వీనిని కల్కముగచేర్చి తయారుచేసి ఉపయోగించినచో బాలురయొక్క జ్వరమును, రాక్షసులను పోగొట్టును. అభ్యంగనము చేసినచో బలమును, కాంతిని కలుగజేయును.

వకులాదితైలము.

శ్లో॥ వకులస్య ఫలం లోధ్రం వజ్రవల్లీ కురణ్టకమ్। చతురఙ్గుల బబ్బూలవాజికర్ణారిమేదసమ్॥ 1॥ ఏషాం కషాయకల్కాభ్యాం తైలం

పక్వం ముఖే ధృతమ్। స్థైర్యం కరోతి చలతాం దన్తానాం నావనేనచ॥2॥

అ॥ బాగడకాయలు లొద్దుగ నల్లేరు గోరింట రేల తుమ్మ కాలవృక్షము చండ్రచేగిశ వీనియొక్క కషాయముతోడను, కల్కముతోడను తైలమును కాచి నోటియందుంచుకొనినను, నస్యకర్మచేసినను కదలుచున్న దంతములను గట్టిపఱచును.

విచర్చికారితైలము.

శ్లో॥ జాతీనిమ్బార్కకుటజద్రోణపుష్పీమ్బుసా సమమ్। కల్కైః కర్షాంశైర్విషహ్వావకుచీలుకరఞ్జకైః ॥1॥ అశ్వమారశిలాతాలకాసీసైశ్చ సనాగకైః। పచేత్తోయద్విగుణితైర్గవ్యైః కటుతైలశరావకమ్॥2॥ ఏతత్తైలం నిహన్త్యాశు విచర్చీమతిదారుణామ్। నాడీవ్రణం చోపదంశం చిరోత్థం చ భగందరమ్॥ 3॥

అ॥ జాజికాయలు వేపచెక్క జిల్లేడు కొడిశపాలచెక్క తుమ్మిపువ్వులు వీనియొక్క రసములను ఆవనూనెతో సమానముగ గ్రహించి పసుపు విషముష్టి త్రికటుకములు కొండగోగు కొడిశపాలవిత్తులు గన్నేరు మణిశిల తాలకము అన్నభేది సీసము వీనిని ఒక్కొక్క అర్ధకర్షముచొప్పున కల్కముగచేర్చి కాచవలయును. ఎనిమిదిపలముల ఆవనూనెను గ్రహింపవలయును. ఈతైలము అతిదారుణమైనవిచర్చికను, నాడీవ్రణమును, కొరుకుసవాయిని, చిరకాలమైజనించినభగందరమును నశింపజేయును.

విషతిందుకతైలము.

శ్లో॥ విషతరుఫలమజ్జాప్రస్థయుగ్మం చ శిగ్రుస్వరసలశునవారి ప్రస్థమేకైకశశ్చ। కనకవరణచిత్రాపత్రనిర్గుణ్డికాసుృక్స్వరసతురగగన్ధావైజయన్తీరసశ్చ॥1॥ పృథగితి పరికల్ప్య ప్రస్థయుగ్మేన యుగ్మం విషతరుఫలమజ్జాతుల్యతైలం విపక్వమ్। లశునసరలయష్టీకుష్ఠసిన్ధూత్థయుగ్మం దహనతిమిరకృష్ణాకల్కయుక్తం సుసిద్ధమ్। హరతి సకలవాతం ఘోరరూపం హ్యసాధ్యం ప్రతిదినమనులేపాత్సుప్తవాతస్య జన్తోః॥ 2॥ శ్లో॥ కుష్ఠమష్టాదశవిధం ద్వివిధం వాతశోణితమ్। వైవర్ణ్యం త్వగ్గతాన్దోషాన్నాశయత్యాశు మర్దనాత్॥ 3॥

అ॥ విషముష్టిగింజలకషాయమును రెండుప్రస్థములుగను, ములగరసము నిమ్మకాయరసము వీనిని ఒక్కొక్కప్రస్థముగను, ఉమ్మెత్త ఉప్పి చిత్రమూలపుఆకులు వావిలి జెముడు పెన్నేరు సోమంద వీనిరసములను రెండేసిప్రస్థములుగను, తైలమును రెండుప్రస్థములుగను గ్రహించి వెల్లుల్లి సరలకాష్ఠము అతిమధురము చెంగల్వకోష్టు సైంధవలవణము బిడాలవణము చిత్రమూలము తిమిరవృక్షము పిప్పళ్ళు వీనియొక్క కల్కముతో తయారుచేసి ఉపయోగించినచో ఘోరమైనట్టియు అసాధ్యమైనట్టియు

సమస్తవాతములను పోగొట్టును. ప్రతిదినముపూయుచుండినచో సుప్తవాతము, అష్టాదశకుష్ఠములు, ద్వివిధవాతరక్తము, వైవర్ణ్యము, చర్మవ్యాధులు వీనిని నశింపజేయును.

స్వల్పవిష్ణుతైలము.

శ్లో॥ శాలిపర్ణీ పృశ్నిపర్ణీ బలా చ బహుపుత్రికా । ఏరండస్య చ మూలాని బృహత్యోః పూతికస్య చ ॥ 1 ॥ గవేధుకస్య మూలాని తథా సహచరస్య చ। ఏతేషాం పలికైర్భాగైస్తైలప్రస్థం విపాచయేత్ ॥2॥ ఆజం వా యది వా గవ్యం క్షీరం దద్యాచ్చతుర్గుణమ్ । అస్య తైలస్య పక్వస్య శృణు వీర్యమతః పరమ్ ॥ 3 ॥ అశ్వానాం వాతభగ్నానాం కుఞ్జరాణాం తథైవ చ । అపుమాంశ్చ నరః పీత్వా నిశ్చయేన పుమాన్భవేత్ ॥ 4 ॥ హృచ్ఛూలే పార్శ్వశూలే చ తథైవార్ధావభేదకే కామిలాపాణ్డురోగేషు శర్కరాస్వశ్మరీషు చ ॥ 5 ॥ క్షీణేన్ద్రియా నరా యే చ జరయా జర్జరీకృతాః। యేషాం చైవ క్షయో వ్యాధిరన్త్రవృద్ధిశ్చ దారుణా ॥ 6 ॥ అర్దితం గలగండం చ వాతశోణితమేవ చ । స్త్రియో వా న ప్రసూయంతే తాసాం చైవ ప్రదాపయేత్॥ 7 ॥ గర్భమశ్వతరీ విన్ద్యాత్కిం పునర్మానుషీ ? విన్ద్యాన్నచమృత్యువశంవ్రజేత్ ।ఏతత్తైలవరంలోకేవిష్ణునాపరికీర్తితమ్ ॥ 8 ॥

అ॥ ముయ్యాకుపొన్న కోలపొన్న ముత్తవపులగము పిల్లిపీచర అముదపువేళ్ళు చిన్నవాకుడువేళ్లు పెద్దవాకుడువేళ్ళు కల్రకానుగవేళ్లు జిబిలికవేళ్ళు గోరింటవేళ్ళు వీనిని ఒక్కొక్కపలముగను, తైలమును ఒకప్రస్థముగను, మేకపాలనుగాని అవుపాలనుగాని నాలుగుప్రస్థములుగను గ్రహించి కలిపి కాచవలయును. కాచబడిన ఈతైలముయొక్క శక్తిని వినుము. వాతముచే పీడింపబడుచున్న గుఱ్ఱములకును, ఏనుగులకును ప్రశస్తమైనది. దీనిని నపుంసకుడు సేవించినచో నిశ్చయముగ పురుషుడగును. హృదయశూల, పార్శ్వశూల, అర్ధావభేదము, కామిల్ల, పాండురోగము, శర్కర, అశ్మరి వీనిని నశింపజేయును. క్షీణించిన ఇంద్రియశక్తిగలవారును, ముసలితనముచే పీడింపబడుచున్నవారును దీనిని సేవింపవలయును. క్షయ, అన్త్రవృద్ధి, అర్దితము, గలగండము, వాతరక్తము వీనిని నశింపజేయును. సంతానములేని స్త్రీలు సేవింపవలయును. కంచరగాడిద గర్భమును పొందును. మృత్యువును పొందదు. లోకమునందు శ్రేష్ఠమైన ఈతైలము విష్ణువుచే చెప్పబడినది.

వ్రణరాక్షసతైలము.

శ్లో॥ సూతకం గన్ధకం తాలం సిన్దూరం చ మనశ్శిలా । రసోనం చ విషం తామ్రం ప్రత్యేకం కర్షమాహరేత్ ॥1॥ కుడవం సార్షపం తైలం సాధయిత్వార్కతాపతః । నాడీవ్రణాంశ్చ విస్ఫోటం మాంసవృద్ధిం విచర్చికామ్ ॥2॥ దద్రుకుష్ఠాపచీకణ్డూర్మణ్డలాని వ్రణాంస్తథా । వ్రణరాక్షసనామేదం తైలం హన్తి గదాన్బహూన్ ॥3॥

అ॥ పాదరసము గంధకము తాళకము గంగసిందూరము మణిశిల తెల్లుల్లి విషముష్టి తామ్రము వీనిని ఒక్కొక్కకర్షముగను, అవనూనెను నాలుగుపలములుగను కలిపి ఎండయందుంచి తయారుచేయవలయును. నాడీవ్రణము, స్ఫోటకము, మాంసము పెరుగుట, విచర్చిక, దద్రువు, కుష్టము, అపచి, దురద, మండలములు, వ్రణములు వీనిని సమస్తవ్యాధులను ఈవ్రణరాక్షసతైలము నశింపజేయును.

బృహద్వ్రణరాక్షసతైలము.

శ్లో॥ కుడవం సార్షపం తైలం తదర్ధం గోఘృతస్య చ । ఏకీకృత్య పచేత్తత్తు సూర్యపత్రరసేన తు ॥1॥ చిత్రపత్రపలం కల్కం దత్వా తత్ర విపాచయేత్ । తత్కల్కం స్రావయిత్వా తు చూర్ణమేషాం వినిక్షిపేత్ ॥2 గన్ధకం శుద్ధసిన్దూరం హరితాలం మనశ్శిలా । హరిద్రా గైరికం రాజీ కర్షార్ధం ప్రతిభాగికమ్॥3॥ భాగార్ధం పారదం చాపి కజ్జలీకృత్య మిశ్రయేత్। సుతప్తే మిశ్రయిత్వా తు తద్వత్ కృత్వా ప్రలేపయేత్ ॥4॥ కణ్డూం విచర్చికాం పామాం క్లేదం కుష్ఠం సుదుస్తరమ్ । వాతరక్తం వ్రణాంత్సర్వాన్విషవిస్ఫోటదద్రుకమ్ । నిహన్త్యాశు మహాశ్విత్రం తైలం తు వ్రణరాక్షసమ్ ॥5॥

అ॥అవనూనెను నాలుగుపలములుగను, అవునేతిని రెండుపలములుగను కలిపియందు జిల్లేడాకులరసమును పోసి ఒకపలము. చిత్రమూలపుఆకులకల్కమును వేసి కాచి వడపోసి కల్కమునుతీసివేసి గంధకము శుద్ధసిందూరము పిండతాళకము మణిశిల పసుపు గైరికము తెల్లావాలు వీనినిఒక్కొక్కఅర్ధకర్షముగను, పాదరసమును పావుకర్షముగను మెత్తగచూర్ణముచేసి కలపవలయును. రసగంధకములను కజ్జలిచేసి కలపవలయును. మిక్కిలివేడిగనుండగనే పైచూర్ణములను కలపవలయును. ఈతైలమును వెచ్చ (వేడి)చేసి పూయుచుండవలయును. దురద, విచర్చిక, పామ, కుళ్ళుట, కఠినమైన కుష్టము, వాతరక్తము, సమస్తవ్రణములు, విషము, స్ఫోటకము, దద్రువు,మహాశ్విత్రము (బొల్లి) వీనిని ఈవ్రణరాక్షసతైలము వెంటనే నశింపజేయును.

హింగ్వాదితైలము.

శ్లో॥ హిఙ్గుకాసీససింధూత్థ [illegible] సహాచరాబ్ధిఫేనస్తుక్షారత్రయనిశాయుగైః॥1॥ [illegible]విపక్వం సార్షపం తైలం [illegible]సంజననం పరమ్ । రజఃకృచ్ఛ్రహరం [illegible] యోనిశూలనిషూదనమ్॥ 2 ॥

అ॥ ఇంగువ కాసీసము సైంధవలవణము శుంఠి గంజాయి [illegible] తమూలము ముసాంబరము నల్లమందు పచ్చక[illegible] మూడుక్షారములు [illegible] మానుపసుపు

వీనితో కాచబడిన ఆవనూనె స్త్రీలకు రజస్సును వెడలింపజేయును. రజస్సుబాధగ వెలువడుటను, రోగికూలను పోగొట్టును.

హిమసాగరతైలము.

శ్లో॥ శతావరీరసప్రస్థే విదార్యాస్స్వరసే తథా । కూష్మాణ్డస్వరసప్రస్థే ధాత్ర్యాశ్చ స్వరసే తథా॥ 1॥ శాల్మల్యాస్స్వరసప్రస్థే తథా గోక్షురకస్య చ । నారికేళరసప్రస్థే తిలతైలస్య ప్రస్థతః॥ 2॥ కదల్యాస్స్వరసప్రస్థే క్షీరప్రస్థచతుష్టయే । అస్యౌషధస్య కల్కస్య ప్రత్యేకం కర్షసమ్మితమ్॥ 3॥ చన్దనం తగరం వాప్యం మఞ్జిష్ఠా సరలాగురు । మాంసీ మురా చ శైలేయం యష్టీ దారు నఖీ శివా॥ 4॥ పూతికా పీతికాపత్రం కున్దురుర్నలికా తథా । వరీ లోధ్రం తథా ముస్తం త్వగేలాపత్రకేసరమ్॥ 5॥ లవఙ్గం జాతికోశం చ తథా మధురికా శటీ। చన్దనం గ్రన్థిపర్ణం చ కర్పూరం లాభతః క్షిపేత్॥ 6॥ అస్య తైలస్య సిద్ధస్య శృణువీర్యమతః పరమ్ । ఉచ్చైః ప్రపతతో వాయోర్గజతో వాజిన స్తథా॥7॥ ఉష్ట్రితో లోష్టపాతాచ్చ పఙ్గూనాం పీఠసర్పిణామ్ । ఏకాఙ్గశోషిణాం చైవ తథా సర్వాఙ్గశోషిణామ్॥ 8॥ క్షతానాం క్షీణశుక్రాణామత్యన్తక్షయరోగిణామ్। హనుమన్యాహతానాం చ దుర్బలానాం తథైవ చ॥ 9॥ శోషిణాం లమ్బజిహ్వానాం తథా మిన్మిణభాషిణామ్। అత్యన్తదాహయుక్తానాం క్షీణానాం వాతరోగిణామ్॥ 10॥ ఏతత్తైలవరం శ్రేష్ఠం విష్ణునా పరికీర్తితమ్। హిమసాగరమాఖ్యాతం సర్వవాతవికారనుత్॥ 11॥ యే వాతప్రభవా రోగా యే చ పిత్తసముద్భవాః। శిరోమధ్యగతా యే చ శాఖామాశ్రిత్య యే స్థితాః । తే సర్వే ప్రశమం యాన్తి తైలస్యాస్య ప్రసాదతః॥ 12॥

అ॥ పిల్లిపీచరరసము నేలగుమ్మడిరసము బూడిదగుమ్మడికాయరసము ఉసిరికపండ్లరసము బూరుగచెక్కరసము పల్లేరురసము కొబ్బరికాయనీళ్లు నువ్వులనూనె అరటిదుంపరసము వీనిని ఒక్కొక్క ప్రస్థముగను, పాలను నాలుగుప్రస్థములుగను కలిపియందు మంచిగంధము గ్రంధితగరము చెంగల్వకోష్టు మంజిష్టి శాలవృక్షము అగరు జటామాంసి మురయనెడిగంధద్రవ్యము రాతిపువ్వు అతిమధురము దేవదారు నఖపుచిప్పలు స్పృక్క తుమగ భూర్జపత్రము పందురుక్కమూ పొగడపూతీగ పిల్లిపీచర లొద్దుగ తుంగగడ్డలు దాసెనచెక్క ఏలకులు ఆకుపత్రి నాగకేసరములు లవంగములు జాపత్రి పదాప కచూరాలు రక్తచందనము పచ్చాకు వీనినిఒక్కొక్కకర్షము చొప్పున కల్కముగచేసి కాచి పచ్చకర్పూరమును సందర్భానుసారముగ కలుపవలయును. తయ్యారైన పిమ్మట దీనికిగల శక్తిని వినుము. పెద్దగాలివలనగాని ఏనుగు

నుండిగాని గుఱ్ఱమునుండిగాని ఒంటెనుండిగాని మట్టిగడ్డలవలనగాని పడుటవలన కుంటివారలైనట్టియు, చేతులుస్వాధీనము లేనట్టియు మనుజులకును ఏకాంగశోష, సర్వాంగశోష, ఉరఃక్షతము, శుక్రక్షయ, అధికమగు క్షయ, హనుస్తంభము, మన్యాస్తంభము, దౌర్బల్యము, శోష, నాలుకవ్రేలాడుట, ముక్కుమాట, మిక్కిలితాపము, క్షీణించుట, వాతరోగము ఈవ్యాధులు కలవారలకును ఈ తైలము మిక్కిలిశ్రేష్ఠమైనది. విష్ణువుచే చెప్పబడిన ఈహిమసాగరతైలముయొక్క అనుగ్రహమువలన సమస్తవాతవ్యాధులును, పిత్తవ్యాధులును, శిరోవ్యాధులును, మధ్యగతవ్యాధులును, శాఖాగతవ్యాధులును శాంతినొందును.

పెదకునకు చలువజేయును. ఉన్మాదము, అపస్మారము, నేత్రవ్యాధులు మొదలగువానినిగూడ పోగొట్టును.

క్షారతైలము.

శ్లో॥ శుక్తిశమ్బూకశఙ్ఖానాం దీర్ఘవృన్తాత్ముష్కకాత్ । దగ్ధ్వా క్షారం సమాదాయ ఖరమూత్రేణ భావయేత్ ॥ 1 ॥ క్షారాష్టభాగం విపచేత్తైలం వై సార్షపం బుధః । ఇదమన్తఃపురే దేయం తైలమాత్రేయపూజితమ్॥ 2 ॥ బిన్దురేకః పతేద్యత్ర తత్ర లోమాపునర్భవః। మదనాదివ్రణే తైలమశ్విభ్యాం పరికీర్తితమ్ ॥3॥ అర్శసాం కుష్ఠరోగాణాం పామాదద్రువిచర్చినామ్ । క్షారతైలమిదం శ్రేష్ఠం సర్వక్లేదరుజాపహమ్॥ 4 ॥

అ॥ ముత్యపుచిప్పలు, అలిచిప్పలు, శంఖములు, పెద్దమ్రాను, మొక్కపుచెట్టు వీనిని కాల్చి క్షారముతీసి గాడిదమూత్రముతో భావనచేసి ఆక్షారమునకు ఎనిమిదిరెట్లు ఆవనూనెను కలిపి కాచవలయును. ఈతైలము అంతఃపురమునందియ్యతగినది. ఆత్రేయునిచే చెప్పబడినది. ఈతైలముయొక్క బిందువుపడినచోట వెంట్రుకలు మరల పుట్టనేరవు. మదనస్థానాదులయందలి వ్రణములకు అశ్వినీదేవతలచే చెప్పబడినది. అర్శస్సు, కుష్ఠరోగము, పామ, దద్రువు, విచర్చిక, వీనియందు ఈక్షారతైలము శ్రేష్ఠమైనది. మర్పుటను, బాధను పోగొట్టును.

క్షారతైలము.

శ్లో॥ బాలమూలకశుణ్ఠీనాం క్షారో హిఙ్గు సనాగరమ్ । శతపుష్పా వచా కుష్ఠం దారు శిగ్రు రసాఞ్జనమ్ ॥1॥ సౌవర్చలయవక్షారసర్జికోద్భిదసైన్ధవమ్ । భూర్జం గ్రన్థి బిడం ముస్తం మధుశుక్తం చతుర్గుణమ్ ॥2॥ మాతులుఙ్గరసశ్చైవ కదల్యా రస ఏవ చ । తైలమేభిర్విపక్తవ్యం కర్ణశూలహరం పరమ్ ॥3॥ బాధిర్యం కర్ణనాదం చ పూయాస్రావశ్చ దారుణః।పూరణాదస్య తైలస్య క్రిమయః కర్ణసంశ్రితాః ॥4॥ క్షిప్రం వినాశం

గచ్ఛన్తి కృష్ణాత్రేయస్య శాసనాత్ । క్షారతైలమిదం శ్రేష్ఠం ముఖదన్తామయాపహమ్ ॥5॥

అ॥ లేతముల్లంగిక్షారము శుంఠిక్షారము ఇంగువ శుంఠి సదాప వస చెంగల్వకోష్టు దేవదారు మునగ రసాంజనము సౌవర్చలవణము యవక్షారము స్వర్జికాక్షారము ఔద్భిదలవణము సైంధవలవణము భూర్జపత్రము గ్రంథితగరము బిడాలలవణము తుంగగడ్డలు వీనిని కల్కముగ చేర్చి మధుశుక్తము మాదీఫలరసము అరటిరసము వీనిని నాలుగేసి భాగములుగను, తైలమును ఒక భాగముగను కలిపి కాచి చెవియందు పోసినచో కర్ణశూల, బాధిర్యము, కర్ణనాదము, చీముకారుట, చెవియందు క్రిములు వీనిని వెంటనే నశింపజేయును. ఇట్లు కృష్ణాత్రేయుడు చెప్పెను. ఈ శ్రేష్ఠమైన క్షారతైలము ముఖరోగములను దంతరోగములను పోగొట్టును.

శ్లో॥ మధుప్రధానం శుక్తం హి మధుశుక్తం తథాపరమ్। జమ్బీరస్య ఫలరసం పిప్పలీగ్రన్థిసంయుతమ్॥1॥ మధుభాణ్డే వినిక్షిప్య ధాన్యరాశౌ నిధాపయేత్ । మాసేన తజ్జాతరసం మధుశుక్తముదాహృతమ్ ॥ 2 ॥

అ॥ మధుప్రధానమైన శుక్తము మధుశుక్తమని చెప్పబడును. నిమ్మకాయరసము మోడి వీనితో కూడిన తేనెను కుండయందుపోసి ఆకుండను ధాన్యరాశియందుంచవలయును. ఒకమాసమునకు తయారగును. అది మధుశుక్తమని చెప్పబడునని కొందఱు చెప్పెదరు.

—* అనుబంధములు *—

అర్కాది(అర్కక్షీర)తైలము.

శ్లో॥ అర్కక్షీరమజాక్షీరం నిర్గుణ్డీతిన్త్రిణీరసః । తిలతైలసమాయుక్తం వాతాశీతివినాశనమ్ ॥1॥

అ॥ జిల్లేడుపాలు, మేకపాలు, వావిలాకురసము, చింతాకురసము వీనితో నువ్వులనూనెను కాచవలయును. ఇది ఎనుబదివాతములను నశింపజేయును.

కుంకుమాదితైలము.

శ్లో॥ కుఙ్కుమం చన్దనం లోధ్రం పతఙ్గం రక్తచన్దనమ్। కాలీయకముశీరం చ మఞ్జిష్ఠా మధుయష్టికా॥1॥ పత్రకం పద్మకం పద్మం కుష్ఠం గోరోచనం నిశా। లాక్షా దారుహరిద్రా చ గైరికం నాగకేసరమ్॥ 2॥ పాలాశకుసుమం చాపి ప్రియఙ్గుశ్చ వటాఙ్కురాః । మాలతీ చ మధూచ్ఛిష్టం సర్షపాస్సురభిర్వచా॥ 3॥ చతుర్గుణపయఃపిష్టైరేతైరక్షమితైః పృథక్ । పచేన్మన్దాగ్నినా వైద్యస్తైలం ప్రస్థద్వయోన్మితమ్॥ 4॥ వదనాభ్యఞ్జనాదేతద్వ్యఙ్గం నీలికయా సహ। తిలకం మాషకం న్యచ్ఛం నాశయే

న్ముఖదూషికామ్॥ 5॥ పద్మినీకణ్టకం వాపి హారేజ్జతుమణిం తథా । విదధ్యాద్వదనం పూర్ణచన్ద్రమణ్డలసున్దరమ్॥ 6॥

అ॥ కుంకుమపువ్వు చందనము లొద్దుగ పీతచందనము రక్తచందనము కృష్ణచందనము వట్టివేళ్లు మంజిష్ఠ, యష్టిమధుకము ఆకుపత్రి పద్మకము పద్మము చెంగల్వకోష్టు గోరోచనము పసుపు లక్క మ్రానుపసుపు గైరికము నాగకేసరములు మోదుగపుష్పములు ప్రేంఖణము మఱ్ఱిఊడలు మాలతీపుష్పములు తేనెమైనము ఆవాలు అందుగ వస వీనిని ఒక్కొక్క కర్షము చొప్పున గ్రహించి నాలుగురెట్ల పాలతో నూరి రెండుప్రస్థముల తైలమునందు చిన్నమంటచే కాచవలయును. దీనిని ముఖమునకు పూసినచో వ్యంగము, నీలిక, తిలకము, మాషము, న్యచ్ఛము, ముఖదూషిక, పద్మినీకంటకము, జతుమణి అనెడు ముఖమునందు జనించు వ్యాధులను నశింపజేయును. ముఖమును పూర్ణచంద్రుని [illegible]క బింబముతో సమానమైన సౌందర్యము కలదానినిగా చేయును.

కేతకీతైలము.

శ్లో॥ కేతకీమూలసారే తు తైలం క్షీరం సమాంశకమ్ । చన్దనం మధుకం కుష్ఠమశ్వగన్ధా సురద్రుమః॥ 1॥ ఉశీరముత్పలం మాంసీ పత్రాగురు నతా బలా । హ్రీబేరం నాగపుష్పం చ స్పృక్కా మఞ్జిష్ఠసారిబా॥ 2 ॥ అగరుర్మృగనాభిశ్చ శతపుష్పా హరేణుకమ్। సూక్ష్మైలా త్వగ్వచా చోచం సమభాగైశ్చ కల్కితైః॥3॥ తైలాభ్యఞ్జనమాత్రేణ వాతశోణితనాశనమ్ । పిత్తశోణితనాశం చ శ్లేష్మశోణితనాశనమ్ ॥ 4॥ అఙ్గదాహం శిరోదాహమన్తర్దాహం వినాశయేత్ । జ్వరం చ విషమం శీతం పురాఽశ్విభ్యాం వినిర్మితమ్॥ 5॥

అ॥ మొగలిచండ్లరసము, నువ్వులనూనె, ఆవుపాలు వీనిని సమభాగములుగ గ్రహించి యందు చందనము అతిమధురము చెంగల్వకోష్టు పెన్నేరు దేవదారు వట్టివేళ్లు నల్లకలువ జటామాంసి ఆకుపత్రి అగరు గ్రంథితగరము ముత్తవపులగము పరువేరు నాగకేసరములు స్పృక్క యనెడి గ్రంథద్రవ్యము మంజిష్ఠ సుగంధిపాల కాలాగరు కస్తూరి సదాప రేణుకలు సన్నఏలకులు దాసెనచెక్క వస లవంగములు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముగ చేర్చి తయారుచేయవలయును. దీనిని ఉపయోగించినచో వాతశోణితము, పిత్తశోణితము, శ్లేష్మశోణితము, శరీరమువందలిమంట, శిరస్సునందలిమంట, అంతర్దాహము, విషమజ్వరము, శీతజ్వరము వీనిని నశింపజేయును. అశ్వినీదేవతలచే పూర్వమునందు చెప్పబడినది.

నిర్గుండ్యాదితైలము.

శ్లో॥ నిర్గుణ్డీజాతిరవిభృఙ్గరసోనరమ్భాకార్పాసశిగ్రుసురసార్ద్రికకారవేల్లైః । ఏషాం రసే తిలభవం సవిషం సుకర్ణబాధిర్యనాదకృమివేదన

పూయయుక్తే ॥ 1 ॥

అ॥ వావిలి జాజి జిల్లేడు గుంటగలగర వెల్లుల్లి అరటిదుంప ప్రత్తిమునగ తులసి అల్లము కాకర వీనియొక్క రసములయందు నువ్వులనూనెను కలిపి ముషిణిగింజలను వేసి కాచవలయును. చెముడు, ధ్వని, క్రిములు, బాధ, చీము చెవులయందలి వీనిని పోగొట్టును.

సమస్తవాతవ్యాధులనుకూడ పోగొట్టును.

పిండతైలము.

శ్లో॥ సమధూచ్ఛిష్టమఞ్జిష్ఠం ససర్జరససారిబమ్ । పిణ్డతైలం తదభ్యఙ్గాద్వాతరక్తరుజాపహమ్ ॥1॥

అ॥ మైనము మంజిష్టిని తెల్లగుగ్గిలము సుగంధిపాల వీనితో తైలమును కాచవలయును. ఈ పిండతైలమును పూసినచో వాతరక్తము నశించును.

మంజిష్టిని పాలసుగంధిని కషాయముకాచి వానినే కల్కముగచేర్చి తైలము తయారైనవెంటనే మైనమును, తెల్లగుగ్గిలమును వేసి వడబోయవలయును. చల్లారిన పిదప కొద్దిగ చిక్కగనుండును. కాళ్ళమంటలు, సమస్తవాతవ్యాధులు, పుండ్లు అమవాతము మొదలగువానియందుకూడ ఉపయోగింపవచ్చును.

బలాతైలము (క్షీరబలాతైలము)

శ్లో॥ బలాకషాయకల్కాభ్యాం తైలం క్షీరసమం తథా। సహస్రశతపాకం వా వాతాసృగ్వాతరోగనుత్ ॥ 1॥ రసాయనం శ్రేష్ఠతమమిన్ద్రియాణాం ప్రసాదనమ్।జీవనం బృంహణంస్వర్యం శుక్రాసృగ్దోషనాశనమ్॥2॥

అ॥ ముత్తవపులగముయొక్క కషాయమునందు ముత్తవపులగపు కల్కమును, తైలమును, తైలముతో సమానముగ పాలను కలిపి పాకముచేయవలయును. ఇట్లు ఈ తైలమును వెయ్యిసార్లుగాని వందసార్లుగాని పాకముచేయవలయును. ఈ తైలము వాతరక్తమును, వాతవ్యాధులను పోగొట్టును. శ్రేష్ఠమయిన రసాయనముగ నుండును. ఇంద్రియపాటవమును, ఓజస్సును, శరీరపుష్టిని, స్వరమును కలిగించును. శుక్రదోషములను, రక్తదోషములను నశింపజేయును.

చాలసార్లుపాకముచేయవలసియుండుటచే లేతపాకముగనుండగనే దింపుచుండవలయును. క్షయ మొదలగు వ్యాధులనుగూడ నశింపచేయును.

హింగుత్రిగుణతైలము.

శ్లో॥ హిఙ్గుత్రిగుణం సైన్ధవమస్మాత్త్రిగుణం తు తైలమైరణ్డమ్ । తత్త్రిగుణరసోనరసం గుల్మోదరవర్ధ్మశూలఘ్నమ్॥ 1॥

అ॥ ఇంగువ 1 భా, సైంధవలవణము 3 భా, ఆముదము 9 భా, వెల్లుల్లిరసము 27 భా, ఇట్లు వీనిని కలిపి తయారుచేసి సేవించినచో గుల్మము, ఉదరము, వర్ధ్మరోగము, శూల వీనిని నశింపచేయును.

విరేచనమును చేయును. వాతవ్యాధులను, శ్లేష్మవ్యాధులను నశింపజేయును. చంటిపిల్లలకు కలుగు సమస్తవ్యాధులయందును చక్కగపనిచేయును. కర్ణవ్యాధులను కూడ నశింపజేయును.

తైలపాకాదివివరణము.

కషాయము, కల్కము, పాకము మొదలగునవన్నియు ఘృతములకుకూడను ఘృతపాకాదివివరణములో చెప్పినవిధముననే అని ఊహింపవలయును. పాకసమయమునను ఘృతమునందు ఆదివఱకున్న నురుగులు తగ్గును. తైలమునందు నురుగులు ప్రారంభించును. ఏతైలమునందైనను సుగంధద్రవ్యములు వేయవలసియున్నచో తైలముపాకము వచ్చుటకు 15—20 నిమిషములపూర్వము వేయవలయును. ఆవనూనె, తానికాయనూనె మొదలగునవిచెప్పబడినప్పుడు వానినే గ్రహించుట శ్రేష్ఠము. లేనిచో నువ్వులనూనెను గ్రహింపవలసియుండును. తైలమును ఘృతమునువలె లోపలకుకూడ ఉపయోగింపవలసినదిగా శాస్త్రమునందు చెప్పబడియున్నది. కాని అపద్ధతి మిక్కిలిఅరుదుగానున్నది. దీనిని, ఆయావ్యాధులయందు అవసరమునుబట్టి రోజునకు 2-3 సార్లు మర్దన మొదలగు వానినిమిత్త ముపయోగింపవలయును.

గద్యం. ఇట్లు శ్రీగోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తి
మోడేకుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీ పాదోప
నామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుం
డును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తి
ముక్తాయమానుండును, సద్గురుసేవాసమాసాదితసాహితీ
శబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానుండును, భిషగ్వ
రాయుర్వేదభూషణాద్యభిరుదావళీవిరాజమానుం
డును, విద్వత్ప్రభుసభాస్థానసన్మానసంభ్రాజమా
నుండును, సకలసజ్జనవిధేయుండును నగు
కృష్ణమూర్తిశాస్త్రిచే ప్రణీతంబైన
ఆంధ్రభైషజ్యరత్నావళియందు
తైలమాల
సమాప్తము.

ఓమ్

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్ర భైషజ్య రత్నావళి.

—✱ లేహమాల. ✱—

బాలకుటజావలేహము.

శ్లో॥ మూలత్వచం వత్సకస్య పలమేకం సుకుట్టితమ్। అష్టభాగం జలం దత్వా చతుర్భాగావశేషితం॥ 1॥ అతివిషా చ పాఠా చ జీరకం బిల్వమేవ చ । ఆమ్రాస్థి శతపుష్పా చ ధాతకీ ముస్తకం తథా॥ 2 ॥ జాతీఫలం చ సంచూర్ణ్య నిక్షిపేత్తత్ర యత్నతః। బాలానామామశూలఘ్నం రక్తస్రావం సుదారుణమ్ । అపి వైద్యశతైస్త్యక్తం జయేదేతన్న సంశయః॥ 3॥

అ॥ ఒకపలము కొడిశపాలవేరుపట్టను దంచి ఎనిమిదిరెట్లునీటియందు వేసి నాల్గవవంతుమిగులునట్లుకాచి యందు అతివిష చిరుబొద్ది జీలకఱ్ఱ మారేడు మామిడిపప్పు సదాప ఆరెపువ్వు తుంగగడ్డలు జాజికాయలు వీనిచూర్ణమును కలపవలయును. బాలురయొక్క ఆమము, శూల, మిక్కిలిదారుణమైనరక్తస్రావము వీనిని చాలమందివైద్యులచే విడిచిపెట్టబడినను నిశ్చయముగా ఇది నశింపజేయును.

బృహత్కుటజావలేహము.

శ్లో॥ కుటజత్వక్పలశతం జలద్రోణే విపాచయేత్ । తేన పాదావశేషేణ శర్కరాపలవింశతిమ్॥ 1 ॥ దత్వా పక్వా లేహపాకే చూర్ణనీమాని నిక్షిపేత్ । పాఠా సమఙ్గా బిల్వం చ ధాతకీ ముస్తకం తథా॥ 2 ॥ దాడిమాతివిషే లోధ్రం శాల్మలీవేష్టసర్జకే । రసాఞ్జనం ధాన్యకం చ వాల్యుశీరం వాలకం తథా॥ 3 ॥ ప్రత్యేకమేషాం కర్షాంశం నిక్షిపేత్పాకవిద్భిషక్ । శీతే చ మధునస్తత్ర కుడవార్ధం వినిక్షిపేత్॥ 4 ॥ సర్వరూపమతీసారం గ్రహణీం సర్వరూపిణీమ్। రక్తస్రుతిం జ్వరం శోథం వమిమశోగదం తృషామ్ । అమ్లపిత్తం తథా శూలమగ్నిమాన్ద్యం నియచ్ఛతి॥ 5 ॥

అ॥ నూరుపలముల కొడిశపాలచెక్కను ఒకద్రోణముజలమునందు నాల్గవవంతుమిగులునట్లుకాచి యందు ఇరువదిపలముల చక్కెరను వేసివండి లేహపాకమువచ్చినప్పుడు చిరుబొద్ది, మంజిష్టి, మారేడు, ఆరెపువ్వు, తుంగగడ్డలు, దానిమ్మబెరళ్ళు, అతివస, లొద్దుగ, బూరుగబంక, తెల్లగుగ్గిలము, రసాంజనము, ధనియాలు, వట్టివేళ్ళు, కురువేరు, వీనియొక్క చూర్ణములను ఒక్కొక్కకర్షముచొప్పున వేసి చల్లారినపిదప రెండుపలముల తేనెను కలపవలయును. సమస్తాతిసారములు, సమస్తగ్రహణులు, రక్తస్రావము, జ్వరము, సంజు, వాంతి, మూలవ్యాధి, దప్పిక, అమ్లపిత్తము, శూల, అగ్నిమాంద్యము, వీనిని ఇది నశింపజేయును.

ఖండామ్రకావలేహము.

శ్లో॥ పక్వచూతరసద్రోణః పాత్రం స్యాచ్ఛుద్ధఖణ్డతః । ఘృతమర్ధం తతో గ్రాహ్యం చతుర్థాంశం చ నాగరమ్ ॥ 1 ॥ తదర్ధం మరిచం ప్రోక్తం తదర్ధా పిప్పలీ మతా । తోయం ఖణ్డసమం దద్యాత్సర్వమేకత్ర సంస్థితం॥ 2 ॥ విపచేన్మృణ్మయే పాత్రే యదా దర్వీప్రలేపనమ్ । చూర్ణాన్యేషాం తతో దద్యాత్పాత్రం పలచతుష్టయమ్ ॥ 3 ॥ గ్రన్థికం చిత్రకం ముస్తం ధాన్యకం జీరకద్వయమ్ । త్ర్యూషణం జాతికాలీసే చూర్ణమేషాం పలంపలమ్ ॥ 4 ॥ త్వగేలాకేసరాణాం చ ప్రత్యేకం చ పలం తథా । సిద్ధశీతే చ మధునః ప్రస్థం దత్వా విఘట్టయేత్ ॥ 5 ॥ తత్సర్వమేకతః కృత్వా శుభే భాణ్డే నిధాపయేత్ । భోజనాదావతః ఖాదేత్పలమానం ప్రమాణతః ॥ 6 ॥ గచ్ఛేత్కన్దర్పదర్పాన్ధో రాగవేగాకులేన్ద్రియః । శతం వాపి రమేత్ స్త్రీణాం స్త్రీషు నిత్యం పుమానయమ్ ॥ 7 ॥ సంసేవ్య భేషజం హ్యేతద్వన్ధ్యాయాం జనయేత్సుతమ్ । వీరం సర్వగుణోపేతం శతాయుశ్చ భవేదయమ్ ॥ 8 ॥ మృతవత్సా చ యా నారీ యా చ గర్భోపఘాతినీ । సాపి సూతే సుతం సభ్యం నారాయణపరాయణమ్॥ వన్ధ్యాఽపి లభతే పుత్రం వృద్ధోఽపి తరుణాయతే । తురఙ్గ ఇవ సంహృష్టో మాతఙ్గ ఇవ విక్రమీ ॥ 10 ॥ సదా భేషజసంసేవీ భవేన్మారుతవేగవాన్।హన్తి సర్వామయాన్ఘోరంకాసంశ్వాసంక్షయంతథా॥11॥దుర్నామాజీర్ణకం చైవ హ్యమ్లపిత్తం సుదారుణమ్।తృష్ణాంఛర్దిం చ మూర్ఛాంచ శూలమష్టవిధం జయేత్॥ 12॥ ఖణ్డామ్రకమిదం ప్రోక్తం భార్గవాయ స్వయంభువా। వయస్యం మేధ్యమాయుష్యం సర్వపాపవినాశనమ్॥13॥ గ్రహరక్షః పిశాచఘ్నమపస్మారవినాశనమ్ । పాణ్డురోగం ప్రమేహాం చ మూ

త్రకృచ్ఛ్రం చ నాశయేత్ ॥ 14 ॥ వశ్యా యోషిద్భవేత్పుంసాం పుమా న్వశ్యశ్చ యోషితామ్ । దృష్టం వారసహస్రం చ కథమత్ర విచారణా॥

అ॥ మామిడిపండ్లరసమును ఒకద్రోణముగను, పంచదారను నాలుగుప్రస్థములుగను, నేతిని రెండుప్రస్థములుగను, శుంఠిని ఒకప్రస్థముగను, మిరియాలను ఎనిమిదిపలములుగను, పిప్పళ్ళను నాలుగుప్రస్థములుగను, జలమును నాలుగుప్రస్థములుగను గ్రహించి కలిపి మట్టిపండయందు వండి గరిటెజారుపాకమురాగానే అనపత్రిని నాలుగుపలములుగను, మోడి చిత్రమూలము తుంగగడ్డలు ధనియాలు జీలకర్ర నల్లజీలకఱ్ఱ త్రికటుకములు జాజికాయలు తాళీసపత్రి దాసినచెక్క ఏలకులు నాగకేసరములు వీని చూర్ణములను ఒక్కొక్కపలముగను వేసి తయారై చల్లారినపిదప ఒకప్రస్థముతేనెను వేసి అన్నిటినికలిపి మంచిపంశయందుంచవలయును. భోజనమునకు మొదట ఒకపలమును సేవింపవలయును. మన్మథోద్రేకముచేత వడలుతెలియనివాడై అనురాగముయొక్క వేగముచే వ్యాకులమైన ఇంద్రియములుకలవాడై నూరుగురు స్త్రీలతోనైనను రమించును. స్త్రీలయందెల్లప్పుడును పౌరుషవంతుడుగ నుండును. గొడ్డురాలియందుగూడ పరాక్రమవంతుడైనట్టియు, సమస్తగుణములతో కూడినట్టియు పుత్రునికనును. నూరుసంవత్సరములు జీవించును. మృతశిశువులుకనునట్టిగాని గర్భములు పోవునట్టిగాని స్త్రీ యోగ్యుడైనట్టియు, విష్ణుభక్తుడైనట్టియు పుత్రునికనును. గొడ్డురాలుకూడ పుత్రుని పొందును. ముసలివాడుకూడ యౌవనవంతుడగును. దీనిని ఎల్లప్పుడు సేవించినచో స్త్రీయందు గుఱ్ఱముయొక్క సంతోషమును, ఏనుగుయొక్క పరాక్రమమును, వాయువుయొక్క వేగమును కలవాడగును. సమస్తమైనవ్యాధులు, ఘోరమైనదగ్గు, అయాసము, క్షయ, మూలవ్యాధి, అజీర్ణము, అమ్లపిత్తము, దప్పిక, వాంతి, మూర్ఛ, ఎనిమిదిశూలలు వీనిని నశింపజేయును. ఈఖండామ్రకము బ్రహ్మచే భార్గవునకు చెప్పబడినది. వయస్సును, బుద్ధికుశలతను, ఆయువును వృద్ధినొందించును. సమస్తపాపములు, గ్రహములు, రాక్షసులు, పిశాచములు, అపస్మారము, పాండురోగము, ప్రమేహము, మూత్రకృచ్ఛ్రము వీనిని నశింపచేయును. పురుషులకు స్త్రీయు, స్త్రీలకు పురుషుడును వశ్యులగుదురు. దీనిగుణములు చాలసార్లు చూడబడినవి. ఆలోచన చేయనక్కఱలేదు.

చ్యవనప్రాశలేహము

శ్లో॥ బిల్వాగ్నిమన్థస్యోనాక కాశ్మర్యః పాటలా బలా । పర్ణ్యశ్చతస్రః పిప్పల్యశ్శ్వదంష్ట్రా బృహతీద్వయమ్॥ 1॥ శృఙ్గీ తామలకీ ద్రాక్షా జీవన్తీ పుష్కరాగురుః । అభయా చామృతా ఋద్ధిర్జీవకర్షభకౌ శటీ॥2॥ ముస్తం పునర్నవా మేదా సూక్ష్మైలోత్పలచన్దనే । విదారీ వృషమూలాని కాకోలీ కాకనాసికా॥ 3॥ ఏషాం పలోన్మితాన్భాగాంచ్ఛతాన్యామలకస్య చ । పఞ్చ దద్యాత్తదైకధ్యం జలద్రోణే విపాచయేత్॥ 4॥ జ్ఞాత్వా గతరసాన్యేతాన్యౌషధాన్యథ తం రసమ్। తచ్చామలకముద్ధృ

త్య నిష్కులం తైలసర్పిషోః॥ 5॥ పలద్వాదశకే భృష్ట్వా దత్వా చార్ధతులాం భిషక్। మత్స్యణ్డికాయాః పూతాయా లేహవత్సాధు సాధయేత్॥6॥ షట్పలం మధునశ్చాత్ర సిద్ధశీతే ప్రదాపయేత్ । చతుఃపలం తుగాక్షీర్యాః పిప్పల్యా ద్విపలం తథా॥7॥ పలమేకం నిదధ్యాచ్చ త్వగేలాపత్రకేసరాత్ । ఇత్యయం చ్యవనప్రాశః పరముక్తో రసాయనః॥ 8॥ కాసశ్వాసహరశ్చైవ విశేషేణోపదిశ్యతే । క్షీణక్షతానాం వృద్ధానాం బాలానాం చాఙ్గవర్ధనః॥ 9॥ స్వరక్షయమురోరోగం హృద్రోగం వాతశోణితమ్।పిపాసాం మూత్రశుక్రస్థాన్దోషాంశ్చైవాపకర్షతి॥ 10॥ అస్య మాత్రాం ప్రయుఞ్జీత నోపరున్ధ్యాచ్చ భోజనమ్ । అస్య ప్రయోగాచ్చ్యవనస్సువృద్ధోఽభూత్పునర్యువా॥11॥ శ్లో॥ మేధాం స్మృతిం కాన్తిమనామయత్వమాయుః ప్రకర్షం బలమిన్ద్రియాణామ్ । స్త్రీషు ప్రహర్షం పరమగ్నివృద్ధిం బలప్రసాదం పవనానులోమ్యమ్॥ 12॥ రసాయనస్యాస్య నరః ప్రయోగాల్లభేత జీర్ణోఽపి కుటీప్రవేశాత్ । జరాకృతం పూర్వమపాస్య రూపం బిభర్తి రూపం నవయౌవనస్య॥ 13॥ శ్లో॥ సితా మత్స్యణ్డికాలాభే ధాత్ర్యాశ్చ మృదుభర్జనమ్ । చతుర్భాగజలే ప్రాయో ద్రవ్యం గతరసం భవేత్॥14॥

అ॥ మారేడువేళ్లు కూరసెల్లివేళ్ళు పెద్దమ్రానుచెక్క పెగ్గుమ్మడు కలిగొట్టు ముత్తవపులగము పర్ణీచతుష్టయము (పృశ్నిపర్ణి శాలిపర్ణి మాషపర్ణి ముద్గపర్ణి) పిప్పళ్ళు పల్లేరు చిన్ననేలములగ పెద్దనేలములగ కర్కాటకశృంగి నేలఉసిరిక ద్రాక్షపండ్లు పాలకూర పెట్టతామర అగురుచెక్క కరక్కాయ తిప్పతీగ ఋద్ధి జీవకము ఋషభకము కచూరాలు తుంగగడ్డలు గలిజేరు మేద సన్నఏలకులు నల్లకలువ మంచిగంధము నేలగుమ్మడి అడ్డసరపువేళ్ళు కాకోలి కాకిదొండ వీనిని ఒక్కొక్కపలముగను, ఉసిరికాయలను అయిదువందలుగను గ్రహించి ఒకద్రోణముజలమునందు కాచి ద్రవ్యములు ఉడికినపిదప రసమును ఉసిరికాయలను తీసి ఉసిరికాయలయందలి గింజలను తీసివేసి నూనె నెయ్యి పండ్రెండుపలముల వీనియందు వేయించి ఏబదిపలములపటిక పంచదారను గ్రహించి లేహమువలె తయారుచేయవలయును. తయారై చల్లారినపిదప ఆరుపలములతేనెను కలపవలయును. నాలుగుపలముల వెదురుప్పును, రెండుపలముల పిప్పళ్ళను, దాల్చినచెక్క ఏలకులు ఆకుపత్రి నాగకేసరములు ఒకపలము వీనిని కలపవలయును. ఈచ్యవనప్రాశ మిక్కిలి రసాయనము. ఇది దగ్గును అయాసమును విశేషించి నశింపజేయును. క్షతక్షీణులకును, వృద్ధులకును, బాలురకును, శరీరపుష్టిని చేయును. స్వరక్షయ, ఉరోరోగము, హృద్రోగము, వాతరక్తము, దప్పిక, మూత్రమునందలియు శుక్రమునందలియు దోషములు వీనిని నశింపజేయును. దీనిసేవనయందు పథ్యములేదు. మిక్కిలివృద్ధుడైన చ్యవనుడు దీనిని సేవించుటచే తిరిగి యౌవనవంతు

డయ్యెను. బుద్ధికుశలత, జ్ఞాపకశక్తి, కాంతి, ఆరోగ్యము, ఆయురభివృద్ధి, ఇంద్రియములకు బలము, స్త్రీలయందుత్సాహము, అగ్నివృద్ధి, బలము, వాతానులోమనము వీనిని కలిగించును. కుటీప్రవేశవిధిచే సేవించినయెడల వృద్ధుడుకూడ ముసలిరూపమును విడచి యౌవనవంతునియొక్క రూపమును పొందును. మత్స్యండిక దొరకనిచో పంచదారను గ్రహింపవలయును. ఉసిరికకాయలగుజ్జును కొద్దిగ వేయించవలయును. నీళ్లు నాల్గవవంతు మిగులునట్లు కాచినచో ద్రవ్యములు బాగుగ ఉడకవచ్చును.

ఉసిరికాయలను బట్టయందుమూటకట్టి కషాయద్రవ్యములతోగూడ ఉడికించి చల్లారినపిదప తీసి లోపలిగింజలను తీసివేసి గుజ్జునుపిసికి ముద్దగచేసి పలచనిబట్టయందు నొక్కిరాచినచో అంచలి పీచు వేరుబడి ఆగిపోవును. శుభ్రమైన మెత్తనిభాగము వెలువడును. కళాయిగల (లేనిచో కిలుమెక్కును) పాత్రయందు నేతిని నూనెను వేసి బాగుగకాగిన పిదప (లేనిచో ఉసిరికముద్ద అడుగంటును.) ఆ ఉసిరికముద్దనువేసి చిన్నమంటవేయుచు అందలినీరు ఇగిరి సుమారు చూర్ణమాదిరిగా నగువరకు బాగుగ కలియత్రిప్పుచువండి, మొదట కాచిన కషాయమునందు పటికిపంచదారను పాకముబట్టి ఆపాకమునందు వేసి కలియద్రిప్పి పెదురుప్పు మొదలగు కల్కద్రవ్యముల చూర్ణమునువేసి మరల కలియద్రిప్పి చల్లారిన పిదప తేనెనువేసి కలిపి జాగ్రతచేయవలయును. పాకాదిభేదములచే ఈలేహము అనేకవిధములుగానుండును. బుద్ధి మొదలగునవి కొన్ని దొరకనిచో వానికి అభావప్రతినిధిద్రవ్యములను వేయవలయును.

మత్స్యండికాశబ్దమునకు చాలగ్రంథములయందు చిక్కగ కాచబడిన బెల్లపుపాకము అనియు, కొన్నిగ్రంథములయందు చీనాపంచదారఅనియు అర్థము కలదు. కాని ఇచ్చట పటికిబెల్లమును (పటికి పంచదారను) వేయుట సాంప్రదాయము.

నారసింహలేహము (శతమూలికాదిలేహము)

శ్లో॥ శతావరీరజఃప్రస్థం ప్రస్థం గోక్షురకస్య చ। వారాహ్యా వింశతిపలం గుడూచ్యాః పఞ్చవింశతిః॥ 1॥ భల్లాతకానాం ద్వాత్రింశచ్చిత్రకస్య దశైవ తు। తిలానాం శోధితానాం చ ప్రస్థం దద్యాత్సుచూర్ణితమ్॥2॥ త్ర్యూషణస్య పలాన్యష్టౌ శర్కరాయాశ్చ సప్తతిః। మాక్షికం శర్కరార్ధేన మాక్షికార్ధేన వై ఘృతమ్॥ 3॥ శతావరీసమం దేయం విదారీకన్దజం రజః। ఏతదేకీకృతం సర్వం స్నిగ్ధే భాణ్డే నిధాపయేత్॥ 4॥ పలార్ధముపయుఞ్జీత యథేష్టం చాస్య భోజనమ్। మాసైకముపయోగేన జరాం హన్తి రుజామపి॥ 5॥ వలీపలితఖాలిత్యమేహపాణ్డ్వాద్యపీనసాన్। హన్త్యష్టాదశ కుష్ఠాని తథాఽష్టావుదరాణి చ॥ 6॥ భగందరం మూత్రకృచ్ఛ్రం గృధ్రసీం చ హలీమకమ్। క్షయం చైవ మహావ్యాధిం పఞ్చ కాసాంత్సుదారుణాన్ ॥ 7॥ అశీతివాతజాన్రోగాంశ్చత్వారింశచ్చ పైత్తికాన్।

వింశతిం శ్లేష్మకాంశ్చాపి సంసృష్టాంత్సాన్నిపాతికాన్। సర్వానరోగదాన్ హన్తి వృక్షమిన్ద్రాశనిర్యథా॥ 8॥ శ్లో॥ స కాఞ్చనాభో మృగరాజవిక్రమస్తురఙ్గమం చాప్యనుయాతి వేగతః। స్త్రీణాం శతం గచ్ఛతి సాతిరేకం ప్రకృష్టపుష్టశ్చ యథా విహఙ్గః॥ 9॥ శ్లో॥ పుత్రాంత్సంజనయేద్ధీమాన్నరసింహనిభాంస్తథా। నారసింహమిదం లేహం సర్వరోగహరం నృణామ్॥10॥

ఆ॥ ఒకప్రస్థము పిల్లిపీచర, ఒకప్రస్థము పల్లేరు, ఇరువదిపలముల నేలతాడి, ఇరువదియైదుపలముల తిప్పతీగ, ముప్పదిరెండుపలముల జీడిగింజలు, పదిపలముల చిత్రమూలము, శుభ్రముచేయబడిన ఒకప్రస్థమునువ్వులు, ఎనిమిదిపలముల త్రికటుకములు వీనిని చూర్ణముచేయవలయును. ఈచూర్ణమును, డెబ్బదిపలముల పంచదారను, ముప్పదియైదుపలముల తేనెను, పదునేడున్నరపలముల నేతిని, ఒకప్రస్థము నేలగుమ్మడిచూర్ణమును కలిపి చమురుకుండయందుంచవలయును. దీనిని అర్ధపలప్రమాణముగ సేవించవలయును. ఇష్టమైనభోజనము చేయవలయును. ఒకమాసముపయోగించినచో ముసలితనమును, వ్యాధులును నశించును. శరీరముముడతలుపడుట, వెంట్రుకలు నెరయుట, బట్టతల, మేహము, పాండువు, ఊరుస్తంభము, జలుబు, పదునెనిమిది కుష్ఠములు, ఎనిమిది ఉదరవ్యాధులు, భగందరము, మూత్రకృచ్ఛ్రము, గృధ్రసి, హలీమకము, గొప్పవ్యాధియైన క్షయ, దారుణమైనఅయిదుదగ్గులు, ఎనుబది వాతవ్యాధులు, నలుబది పైత్యవ్యాధులు, ఇరువది శ్లేష్మవ్యాధులు, సంసర్గజవ్యాధులు, సన్నిపాతకవ్యాధులు, సమస్తమైనయీ వ్యాధులు వీనిని పిడుగువృక్షమునువలెనశింపజేయును. దీనిని సేవించువాడు బంగారముతో సమానమైనకాంతియు, సింహముతో సమానమైన పరాక్రమమును, గుఱ్ఱముతో సమానమైనవేగమును కలవాడగును. మిక్కిలిబలిసినపక్షివలె, మిక్కిలి ఉత్సాహముతోకూడినవాడై చాలమందిస్త్రీలను పొందును. నరసింహునితో సమానులైనపుత్రులను కనును. ఈనారసింహలేహము సమస్తరోగములను నశింపజేయును.

ఇందు ఇంగిలీకము ఫిరంగిచెక్క మొదలగువానిని యుక్తినిబట్టి కలిపినచో సమస్తమైనసవాయివ్యాధులను, సవాయివలన కలిగినసమస్తవ్యాధులను నశింపజేయును.

ఇది శతమూలికాదిలేహమనికూడ చెప్పబడును.

ఇందు అన్నిటినికలిపి జాగ్రతచేయవలయునని సామాన్యముగచెప్పబడియున్నను లేహవిధిప్రకారముగ కలిపి జాగ్రతచేయవలయును.

అమృతభల్లాతకీలేహము.

శ్లో॥ భల్లాతకానాం పవనోద్ధితానాం వృన్తచ్యుతానాం చ యదాఢకం స్యాత్। తచ్చేష్టకాచూర్ణకణైర్విఘృష్య ప్రక్షాలయిత్వా విసృజేత్ప్రవాతే॥ 1 ॥ శుష్కం పునస్తద్ద్విదలీకృతం చ తతః పచేదప్సు చతుర్గుణాసు। తత్పాదశేషం పునరేవ శీతం క్షీరేణ తుల్యేన పునః పచేత్తు ॥ 2 ॥ తత్పాదశేషం పునరేవ శీతం ఘృతేన తుల్యేన పునః పచేత్తు।

తదర్ధయా శర్కరయా వికీర్ణం తతః ఖజేనోన్మథితం విధాయ ॥ 3 ॥ తత్సప్తరాత్రాదుపజాతవీర్యం సుధారసాదప్యధికత్వమేతి । ప్రాతర్విబుద్ధః కృతదేవకార్యో మాత్రాం చ ఖాదేత్స్వశరీరయోగ్యామ్ ॥ 4 ॥ న చాన్నపానే పరిహార్యమస్తి న చాతపే చాధ్వని మైథునే చ । యథేష్టచేష్టో విహితోపయోగాద్భవేన్నరః కాఞ్చనరాశిగౌరః ॥ 5 ॥ అనన్యమేధా నరసింహతేజా హృష్టేంద్రియోఽవ్యాహతబుద్ధిసత్త్వః । దన్తాశ్చ శీర్ణాః పునరుద్భవంతి కేశాశ్చ శుక్లాః పునరేవ దివ్యాః ॥ 6 ॥ నీలాంజనాలిప్రతిమా భవన్తి త్వచో వివర్ణాః పునరేవదివ్యాః । విశీర్ణకర్ణాంగులినాసికోఽపి క్రిమ్యర్దితో భిన్నవలోఽపి కుష్ఠీ ॥7 ॥ సోఽపిక్రమాదఙ్కురితాగ్రశాఖస్తరుర్యథా భాతి నభోఽంబుసిక్తః । ఉష్ట్రోక్షయూరాగ్ జయతి స్వరేణ బలేన నాగస్తురగో జవేన ॥ 8 ॥ రసాయనస్యాఽస్య నరః ప్రసాదాద్బృహస్పతేరప్యధికోఽపి బుద్ధ్యా । గ్రస్తాన్విశాలాన్పునరుక్తిదోషాన్గ్రహ్ణాతి శీఘ్రం న చ సజ్యతే తు ॥ 9 ॥ కుర్వన్నిమం కల్పమనల్పబుద్ధిర్జీవేన్నరో వర్షశతాని షట్చ । రాజా హ్యయం సర్వరసాయనానాం చకార యోగం భగవానగస్త్యః ॥ 10 ॥

అ॥ గాలికిరాలి(పరిపక్వమై)పడినట్టియు తోడిమలతోపడినట్టియు ఒకఅఢకము జీడిగింజలనుగ్రహించి ఇటుక మార్ణముతో ఘర్షణచేసి(రాసి) కడిగి నీడను ఎండించి బ్రద్దలుచేసి నాలుగురెట్లునీటియందు నాల్గవవంతుమిగులునట్లు కాచి చల్లారినపిదప సమానమగుపాలను కలిపి నాల్గవవంతుమిగులునట్లు మఱలకాచి చల్లారినపిదప సమానమగునేతిని కలిపి మఱలకాచి సగముభాగముపంచదారనుకలిపి గరిటెతో కలియత్రిప్పి ఏడురోజులుంచినచో తయారై అమృతముకంటెఅధికమైనశక్తికలదియగును. ప్రాతఃకాలమునందులేచి దేవకార్యములనుచేసి తనశరీరమునకనుకూలమైన మోతాదును సేవింపవలయును. అన్నము, పానము, ఎండ, మార్గగమనము, మైథునము వీనియందుపథ్యములేదు. స్వేచ్ఛావిహారముకలవాడైసేవించినచో బంగారపుకాంతియు, సాటిలేనిబుద్ధికుశలతయు, నరసింహునితోసమానమైనతేజస్సును, అధికమైన ఇంద్రియశక్తియు, అవ్యాహతమైన బుద్ధిబలమును కలవాడగును. ఊడిపోయినదంతములు తిరిగిపుట్టును. నెరసినవెంట్రుకలుమఱలనల్లగకాటుకవలెను, తుమ్మెదలవలెను నగును. చెడిపోయినచర్మము మఱలదివ్యమైనదగును. చెవులును వ్రేళ్ళును ముక్కును తినబడినట్టియు, క్రిములతోకూడినట్టియు, చికిత్సాఫలమును పొందనట్టియు కుష్ఠురోగి దీనిసేవనవలనక్రమముగ, ఎండినవృక్షము వర్షముచేతడపబడిచిగిర్చి ప్రకాశించురీతిని ప్రకాశించును. ఒంటె నెమలి వీనియొక్క స్వరమును, ఏనుగయొక్క బలమును, గుఱ్ఱముయొక్క వేగమును, బృహస్పతియొక్క బుద్ధియు కలవాడగును. జారిపోయినవిషయములను అనేకములైన పునరుక్తిదోషములను వెంటనే గ్రహించును. నశింపవు. ఈయోగమును జాగ్రతగచేసినవాడై అయిదువందలసంవత్సరములు జీవించును. ఇది సమస్తసాయనములలోను శ్రేష్ఠమైనది. దీనిని అగస్త్యుడు చేసెను.

మహాభల్లాతకీలేహము.

శ్లో॥ నిమ్బం గోపారుణా కట్వీ త్రాయన్తీ త్రిఫలా ఘనమ్ । పర్పటావల్గుజానాన్తా వచా ఖదిరచన్దనమ్ ॥1॥ పాఠా శుణ్ఠీ శటీ భార్గీ వాసా భూనిమ్బవత్సకమ్ । శ్యామేన్ద్రవారుణీ మూర్వా విడఙ్గేన్ద్రవిషానలమ్ ॥2॥ హస్తికర్ణామృతా ద్రేకా పటోలం రజనీద్వయమ్ । కణారగ్వధసప్తాహ్వ కృష్ణవేత్రోత్పటాఫలమ్ ॥ 3 ॥ భూకన్దతృణపర్ణాం చ జింగీ పద్మాట మూషలీ । విష్వక్సేనా చ కైడర్యం శరపుఙ్ఖాథ కఞ్చుకీ ॥ 4 ॥ ఏషాం ద్విపలికాన్భాగాన్జలద్రోణే విపాచయేత్ । అష్టభాగావశిష్టన్తు కషాయమవతారయేత్ ॥ 5 ॥ భల్లాతకసహస్రాణి త్రీణి ఛిత్వార్మణేఽమ్భసి । చతుర్భాగావశేషం తు కషాయమవతారయేత్ ॥6॥ తౌ కషాయౌ సమాదాయ వస్త్రపూతౌ చ కారయేత్ । గుడస్య తు తులాం తాభ్యాం కషాయాభ్యాం పచేద్భిషక్ ॥ 7 ॥ భల్లాతకీసహస్రాణాం మజ్జానం తత్ర దాపయేత్ । త్రికటుత్రిఫలాముస్తసైన్ధవానాం పలంపలమ్ ॥ 8 ॥ దీప్యకస్య పలం చైవ చాతుర్జాతం పలాంశికమ్ । సంచూర్ణ్య ప్రక్షిపేదత్ర గన్ధకం చ చతుఃపలమ్ ॥ 9 ॥ స్నిగ్ధభాణ్డే వినిక్షిప్య స్థాపయేత్కుశలో భిషక్ । మహాభల్లాతకో హ్యేష మహాదేవేన నిర్మితః ॥ 10 ॥ జగతస్తు హితార్థాయ జయేచ్ఛీఘ్రం నిషేవితః । శ్విత్రమౌదుమ్బరం దద్రుమృష్యజిహ్వం సకాకణమ్ ॥ 11 ॥ పుణ్డరీకం చ చర్మాఖ్యం విస్ఫోటం మణ్డలం తథా । కణ్డూం కపాలకణ్డూం చ పామానం సవిపాదికమ్ ॥12 ॥ వాతరక్తముదావర్తం పాణ్డురోగం వ్రణం క్రిమీన్ । అర్శాంసి షట్ప్రకారాణి కాసం శ్వాసం భగన్దరమ్ ॥ 13 ॥ తదభ్యాసేన పలితమామవాతం సుదుస్తరమ్ । అనుపానే ప్రయోక్తవ్యం ఛిన్నాక్వాథం పయోఽథవా । భోజనే చ తథా యోజ్యముష్ణం చాన్నం విశేషతః ॥4 ॥

అ॥ వేపచెక్క సుగంధిపాల అతివస కటుకరోహిణి క్రానుగ త్రిఫలములు తుంగగడ్డలు పర్పాటకము బావంచివిత్తులు నల్లసుగంధిపాల వస చంద్రచందనము చిఱుబొద్ది శుంఠి కఘూరాలు గంటుభారంగి అడ్డసరము నేలవేము కొడిశపాల తెగడ చేమపుచ్చ ఛాగ వాయువిడంగములు కొడిశపాలవిత్తులు విష

ముష్టి చిత్రమూలము బలురక్కసి తిప్పతీగ తురకవేపచెక్క చేదుపొట్ల పసుపు మ్రానుపసుపు పిప్పళ్ళు రేలగుజ్జు ఏడాకులఅరటి నల్లవేము ఆక్రోటపండ్లు అడవికంద తృణపర్ణము(తృణవిశేషము) మంజిష్టి తగిరిశవిత్తులు నేలతాడి ప్రేంఖణము పెగ్గమ్మష శరపుంఖ దిరిశెనచెక్క వీనిని రెండేసిపలములచొప్పున ఒకద్రోణముజలమునందువేసి యెనిమిదవవంతుమిగులునట్లు కాచవలయును. మూడువేలజీడిగింజలను గ్రహించి బద్దలుచేసి ఒకద్రోణముజలమునందువేసి నాల్గవవంతు మిగులునట్లుకాచవలయును. ఈరెండుకషాయములనువడపోసి అందు నూరుపలములబెల్లమునుకలిపి కాచి వేయిజీడిగింజలగుజ్జునుకలిపి త్రికటుకములు త్రిఫలములు తుంగగడ్డలు సైంధవలవణము జీలకఱ్ఱ చాతుర్జాతకములు వీనిని ఒక్కొక్కపలముగను, గంధకమును నాలుగుపలములుగను చూర్ణించి వేసికలిపిదానినిచమురుకుండయందుంచిజాగ్రత్తచేయవలయును. ఈమహాభల్లాతకీలేహము జగత్తుయొక్క మేలుకొరకు మహాదేవునిచే చెప్పబడినది.దీనిని సేవించినచో శ్విత్ర ఔదుంబర దద్రు ఋష్యజిహ్వ కాకణ పుండరీక చర్మదళ విస్ఫోట మండల కపాల పామ విపాదికములనెడి కుష్ఠములు,దురద, వాతరక్తము, ఉదావర్తము, పాండురోగము, వ్రణము, క్రిములు, ఆరువిధములగు మూలవ్యాధులు, దగ్గు, ఆయాసము, భగందరము, వెంట్రుకలునెరయుట, కఠినమైనఆమవాతము వీనిని వెంటనేనశింపజేయును. తిప్పతీగకషాయమునుగాని ఆవుపాలనుగాని అనుపానముగ త్రాగవలయును. ఉష్ణప్రధానమైనఆహారమును ప్రధానముగభుజింపవలయును.

జీడిగింజలు దుర్గుణములనుకూడ చేయును. కాన తత్వమెరిగి సేవింపవలయును.

మదనకామేశ్వరీ లేహము.

శ్లో॥ త్రైలోక్యవిజయాపత్రం సబీజం ఘృతభర్జితమ్ । సమే శిలాతలే పశ్చాచ్చూర్ణయేదతిచిక్కణమ్ ॥ 1 ॥ త్రికటు త్రిఫలా శృఙ్గీ కుష్ఠం సైన్ధవధాన్యకమ్ । శటీం తాలీసపత్రం చ కట్ఫలం నాగకేసరమ్ ॥ 2 ॥ అజమోదా యవానీ చ యష్టీమధుకమేవ చ । మేథీం జీరకయుగ్మం చ గృహీత్వా స్వల్పభర్జితమ్ ॥ 3 ॥ యావన్త్యేతాని చూర్ణాని తావదేవ తదౌషధమ్ । తావత్యేవ సితా దేయా యావదాయాతి బన్ధనమ్ ॥ 4 ॥ ఘృతేన మధునా మిశ్రం లేహకం పరికల్పయేత్। త్రిసుగన్ధిసమాయుక్తం కర్పూరేణాధివాసయేత్ ॥ 5 ॥ స్థాపయేద్ఘృతభాణ్డే చ శ్రీమన్మదనలేహకమ్ । భక్షయేత్ప్రయతో నిత్యం వాతశ్లేష్మనివారణమ్ ॥6॥ కాసఘ్నం సర్వశూలఘ్నమామవాతవినాశనమ్ । సర్వరోగహరం చైతత్సఙ్గ్రహగ్రహణీహరమ్॥7॥ ఏతస్య సతతాభ్యాసాద్వృద్ధోఽపి తరుణాయతే। బ్రహ్మణః ప్రముఖాచ్ఛ్రుత్వా వాసుదేవే జగత్పతౌ ॥ 8॥ ఏతత్కామస్యవృద్ధ్యర్థం నారదప్రతిపాదితమ్। తేన లక్షం వరస్త్రీణాం రేమే స యదునన్దనః॥

అ॥ గింజలతోకూడిన గంజాయిఆకును నేతితోవేయించి సమముగా (సన్నగా) నుంకు రాతియందు మిక్కిలిమెత్తగా నూరవలయును. త్రికటుకములు త్రిఫలములు కర్కాటకశృంగి చెంగల్వకోష్టు సైంధవలవణము ధనియాలు కచూరాలు తాలీసపత్రి పెగ్గమ్మడు నాగకేసరములు వాము కురాసానివాము అతిమధురము మెంతులు కొద్దిగా వేయించినజీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ వీనిచూర్ణములను సమభాగములుగను, అగంజాయిఆకుచూర్ణమును వీనిమొత్తమునకు సమానముగను గ్రహించి ముద్దగా (లేహముగా) అగునట్లు పంచదారను గ్రహించి నేతిని, తేనెను కలిపి లేహమును చేసి త్రిసుగంధములను పచ్చకర్పూరమును కలిపి పరిమళయుక్తముగచేసి దానిని చమురుకుండయందుంచవలయును. ఈ మదనకామేశ్వరీలేహమును సేవించినచో వాతము, శ్లేష్మము, దగ్గు, శూల, ఆమవాతము, సమస్తరోగములు, సంగ్రహగ్రహణి వీనిని నశింపజేయును. దీనినియెల్లప్పుడు సేవించుచుండినచో ముసలివాడుకూడ యౌవనవంతుడగును. బ్రహ్మవలన నారదుడువిని జగత్పతియగు వాసుదేవునకు కామవృద్ధినిమిత్తము చెప్పెను. అందువలన ఆ యదునందనుడు శ్రేష్ఠులైనలక్షస్త్రీలతో రమించెను.

మోతాదు—$\frac{1}{4}$ తు॥ మొదలు $\frac{1}{2}$ తు॥ వరకు. దీనిని కామవృద్ధికొఱకు సాయంకాలమునందుగాని రాత్రిపరుండునప్పుడుగాని సేవించి ఆవుపాలను త్రాగవలయును.

మధుకాద్యవలేహము

శ్లో॥ మధుకం చన్దనం లాక్షా రక్తోత్పలరసాఞ్జనమ్ । కుశవీరణయోర్మూలం బలావాసకయోస్తథా॥1॥ కోలమజ్జామ్బుదం బిల్వం పిచ్ఛా దార్వీ చ ధాతకీ । అశోకవల్కలం ద్రాక్షా జపాకుసుమమస్ఫుటమ్॥ 2॥ ఆమ్రజమ్బ్వాకిసలయం కోమలం నలినీదలమ్ । శతమూలీ విదారీ చ రజతం లోహమభ్రకమ్॥3॥ ఏషాం కోలమితం చూర్ణం ద్విగుణా సితశర్కరా। వరీరసస్య ప్రస్థార్ధే పచేన్మన్దేన వహ్నినా॥ 4॥ ఘనీభూతే క్షిపేచ్చూర్ణం శీతీభూతే పలం మధు । మధుకాద్యవలేహోఽయం మహాదేవేన భాషితః॥ 5॥ దుస్తరం ప్రదరం హన్తి నానావర్ణం సవేదనమ్ । యోనిశూలం కుక్షిశూలం వస్తిశూలం సుదుస్సహమ్॥ 6॥ రక్తాతిసారం రక్తార్శో రక్తపిత్తం చిరోద్భవమ్ । మూత్రరోగానశేషాంశ్చ దాహం మోహం వమిం భ్రమమ్ । నాశయేన్నాత్ర సన్దేహో భాస్కరస్తిమిరం యథా॥ 7॥

అ॥ అతిమధురము మంచిగంధము లక్క ఎఱ్ఱకలువ రసాంజనము దర్భవేళ్ళు వట్టివేళ్ళు ముత్తవపులగపువేళ్ళు అడ్డసరపువేళ్ళు రేగుపప్పు తుంగగడ్డలు మారేడు బూరుగుబంక మ్రానుపసుపు ఆరెతువ్వ అశోకపట్ట ద్రాక్షపండ్లు బాగుగ వికసింపనిజపా(మందార)పుష్పములు మామిడిచిగుళ్ళు నేరేడుచిగుళ్ళు కోమలమైన

పద్మకేసరములు పిల్లిపీచర నేలగుమ్మడి వెండిభస్మ లోహభస్మ అభ్రకభస్మ వీనిని ఒక్కొక్క అర్ధకర్షముచొప్పున గ్రహింపవలయును. వీనిమొత్తమునకు రెట్టింపుపంచదారను అర్ధప్రస్థము పిల్లిపీచరరసమునందు కలిపి చిన్నమంటచే వండి చిక్కబడినపిదప ఆచూర్ణములను కలిపి చల్లారినపిదప ఒకపలము తేనెను కలపవలయును. ఈమధుకాద్యవలేహము మహాదేవునిచే చెప్పబడినది. కఠినమైనట్టియు అనేకవర్ణములు కలిగినట్టియు బాధతో కూడినట్టియు ప్రదరము, యోనిశూల, ఉదరశూల, వస్తిశూల, దుస్సహమైన రక్తాతిసారము, రక్తార్శస్సు, చిరకాలజమైన రక్తపిత్తము, సమస్తమూత్రరోగములు, తాపము, మోహము, వాంతి, భ్రమ వీనిని ఇది చీకటిని సూర్యుడువలె నిశ్చయముగ నశింపజేయును.

వాసావలేహము.

శ్లో॥ వాసకస్వరసప్రస్థే మానికా సితశర్కరా । పిప్పలీద్విపలం దత్వా సర్పిషశ్చ పచేచ్ఛనైః॥ 1॥ లేహీభూతే తతః పశ్చాచ్ఛీతే క్షౌద్రపలాష్టకమ్ । దత్వాఽవతారయేద్వైద్యో మాత్రయా లేహ ఉత్తమః ॥ 2॥ నిహన్తి రాజయక్ష్మాణం కాసం శ్వాసం సుదారుణమ్ । పార్శ్వశూలం చ హృచ్ఛూలం రక్తపిత్తం జ్వరం తథా॥ 3॥

అ॥ ఒకప్రస్థము అడ్డసరపుస్వరసమందు ఎనిమిదిపలముల పంచదారను, రెండుపలముల పిప్పళ్లను, రెండుపలములనేతిని వేసి మెల్లగ కాచవలయును. తయారై చల్లారినపిదప ఎనిమిపలములతేనెను కలపవలయును. ఈలేహమును పరిమాణప్రకారము సేవించినచో రాజయక్ష్మ, దగ్గు, దారుణమైనఆయాసము, పార్శ్వశూల, హృదయశూల, రక్తపిత్తము, జ్వరము వీనిని నశింపజేయును.

వాసావలేహము.

శ్లో॥ తులామాదాయ వాసాయాః పచేదష్టగుణే జలే । తేన పాదావశేషేణ పాచయేదాఢకం భిషక్ ॥ 1॥ చూర్ణానామభయానాం చ ఖణ్డాచ్ఛుద్ధశతం న్యసేత్ । ద్విపలం పిప్పలీచూర్ణాత్సిద్ధే శీతే చ మాక్షికాత్॥ 2॥ కుడవం పలమానం తు చాతుర్జాతం సుచూర్ణితమ్ । క్షిప్త్వా విలోడితం ఖాదేద్రక్తపిత్తీ క్షతక్షయీ । కాసశ్వాసపరీతశ్చ యక్ష్మణా చ ప్రపీడితః ॥3॥

అ॥ నూరుపలముల అడ్డసరమును ఎనిమిదిరెట్లనీటియందు వేసి నాల్గవవంతుమిగులునట్లుకాచి యందు ఆఢకప్రమాణముకరక్కాయలచూర్ణమును, నూరుపలములపటికపంచదారను, రెండుపలములపిప్పళ్ళచూర్ణమును వేసి తయారుచేసి చల్లారినపిదప నాలుగుపలములతేనెను, పలప్రమాణముచాతుర్జాతకచూర్ణమును వేసి కలపవలయును. దీనిని రక్తపిత్తము, క్షతక్షయ, కాస, శ్వాస, యక్ష్మ వీనియందు సేవింపవలయును.

వ్యాఘ్రీహరీతక్యవలేహము.

శ్లో॥ సమూలఫలపుష్పచ్ఛదకణ్టకార్యాస్తులాం జలద్రోణపరిప్లుతాం చ । హరీతకీనాం చ శతం నిదధ్యాద్విపచ్య సమ్యక్చరణావశేషమ్ ॥ 1 ॥ గుడస్య దత్వా శతమేవమగ్నౌ విపక్వముత్తార్య తతస్సుశీతే । కటుత్రికం చ ద్విపలప్రమాణం పలాని షట్పుష్పరసస్య తత్ర ॥ 2 ॥ క్షిపేచ్చతుర్జాతపలం యథాగ్ని ప్రయుజ్యమానో విధినాఽవలేహః । వాతాత్మకం పిత్తకఫోద్భవం చ ద్విదోషకాసానపి చ త్రిదోషమ్ ॥ 3 ॥ క్షయోద్భవం చ క్షతజం చ హన్యాత్తత్పీనసం శ్వాసమురఃక్షతం చ । యక్ష్మాణమేకాదశముగ్రరూపం గురూపదిష్టం హి రసాయనం స్యాత్ ॥ 4 ॥

అ॥ వేళ్ళు పుష్పములు ఆకులు వీనితోకూడిన నూరుపలముల నేలములగను, నూరుకరక్కాయలను ఒకద్రోణముజలమునందు వేసి నాల్గవవంతు మిగులునట్లుకాచి నూరుపలములబెల్లమును కలిపి పాకముచేసి దింపి చల్లారినపిదప రెండుపలముల త్రికటుకములను, ఆరుపలములతేనెను, ఒకపలము చాతుర్జాతకములను కలపవలయును. జాఠరాగ్ని ననుసరించి ఈలేహమును సేవించినచో వాతము పిత్తము కఫము దోషద్వయము త్రిదోషములు క్షయ ఉరఃక్షతము వీనివలనపుట్టినదగ్గులు, పీనసము, శ్వాస, ఉరఃక్షతము, ఏకాదశవిధములైనట్టియు కఠినములైనట్టియు క్షయలు వీనిని నశింపజేయును. ఇయ్యది గురూపదిష్టమైన రసాయము.

కరక్కాయలను మూటకట్టి కషాయజలమునందువేసి ఉడికినపిదప తీసి గింజలను తీసివేసి ఆకషాయముతో బెల్లమును పాకముబట్టి యందాకరక్కాయ ముద్దను, త్రికటుకములు చాతుర్జాతకములు వీనిచూర్ణమునువేసి కలియత్రిప్పి చల్లారినపిదప తేనెను కలపవలయును.

—✱ అనుబంధములు ✱—

అశ్వగంధాద్యవలేహము.

శ్లో॥ అశ్వగన్ధా గోక్షురశ్చ శతవీర్యా విదారికా । బలాబీజాని యష్ట్యాహ్వం బీజానీక్షురకస్య చ॥ 1 ॥ కపికచ్ఛ్వాశ్చ బీజాని శాల్మలీమూలకం తథా । వృద్ధదారుకబీజాని లవఙ్గం జాతిపత్రికా॥ 2॥ జాతీఫలం కేసరం చ త్వక్పత్రం వంశరోచనా । ఏలాద్వయం కుఙ్కుమం చ గుడూచీసత్వమేవ చ॥ 3॥ ఏతేషాం కర్షమాదాయ మధునః కుడవత్రయమ్ । కృత్వా లేహం తతో మాత్రాం యథాయోగ్యాం ప్రదాపయేత్॥ 4॥ ధాతుక్షయం తథా వాతం ధ్వజభఙ్గం నియచ్ఛతి । అనేనాఽశీతివర్షోఽపి యువేవ చ వృషాయతే॥ 5॥

ఆ॥ పెన్నేరు పల్లేరు పిల్లిపీచర నేలగుమ్మడి ముత్తవపులగపువిత్తులు అతిమధురము గొబ్బివిత్తులు మాలగోవిలవిత్తులు బూరుగపేళ్ళు పెద్దమ్రానువిత్తులు లవంగములు జాపత్రి జాజికాయలు నాగకేసరములు దాల్చినచెక్క లవంగపత్రి వెదురుప్పు ఏలకులు చిన్నఏలకులు పంపముపువ్వు తిప్పసత్తు వీనిని ఒక్కొక్కకర్షముచొప్పున గ్రహించి లేహముపండి యందు పండ్రెండుపలముల తేనెను కలపవలయును. తగునట్లు మోతాదును సేవింపవలయును. ధాతుక్షయ, వాతరోగము, ధ్వజభంగము వీనిని నశింపజేయును. దీనిని సేవించుటవలన ఎనుబదిసంవత్సరములవయస్సుకలవాడుకూడ యౌవనవంతునివలె వీర్యవృద్ధికలవాడై రమించును.

శుక్రదోషములనుపోగొట్టి శుక్రవృద్ధినికూడచేయును.

ఆమలకావలేహము.

శ్లో॥ రసమామలకానాం తు సుశుద్ధం యన్త్రపీడితమ్ । ద్రోణం పచేత్తు మృద్వగ్నౌ తత్ర చేమాని దాపయేత్ ॥ 1 ॥ చూర్ణితం పిప్పలీప్రస్థం మధుకద్విపలం తథా । ప్రస్థం గోస్తనికాయాశ్చ ద్రాక్షాయాః కల్కపేషితం॥ 2 ॥ శృఙ్గవేరపలే ద్వే చ తుగాక్షీర్యాః పలద్వయం । తులార్ధం శర్కరాయాశ్చ తద్ఘనీభూతముద్ధరేత్ ॥ 3 ॥ మధుప్రస్థసమాయుక్తం లేహయేత్పలసమ్మితమ్ । హలీమకం కామలాం చ పాణ్డుత్వం చాపకర్షతి॥ 4 ॥

ఆ॥ యంత్రముచేతీయబడినట్టియు పరిశుభ్రమైనట్టియు ఉసిరికపండ్లరసమును ఒకద్రోణపరిమితిగ గ్రహించి యందుపిప్పళ్ళచూర్ణమును ఒకప్రస్థముగను, యష్టిమధుకచూర్ణమును రెండు పలములుగను, గోస్తనిద్రాక్షపండ్లను ఒకప్రస్థముగను, శుంఠి తవాక్షీరి వీనిని రెండేసిపలములుగను కల్కముగచేర్చి ఏబదిపలములపంచదారను కలపి చిన్నమంటచేవండి చిక్కపడినపిదప దింపి ఒక ప్రస్థము తేనెను కలపవలయును. ఈలేహమును పలపరిమితిగ సేవించినచో హలీమకము, కామిర్లు, పాండురోగము నశించును.

క్షయ, దగ్గు, ఆయాసము, పైత్యవ్యాధులు మొదలగునవికూడ నశించును.

కూష్మాండ లేహము.

శ్లో॥ పీతత్వగస్థికూష్మాణ్డతులాం స్విన్నాం పునః పచేత్ । ఘట్టయన్సర్పిషః ప్రస్థే క్షౌద్రవర్ణేఽత్ర చ క్షిపేత్ ॥ 1 ॥ ఖణ్డాచ్ఛతం కణాశుణ్ఠ్యోర్ద్విపలం జీరకాదపి । త్రిజాతధాన్యమరిచం పృథగర్ధపలాంశకమ్॥ 2॥ అవతారితశీతే చ దత్వా క్షౌద్రం ఘృతార్ధకమ్। ఖజేనాఽఽమథ్య చ స్థాప్యం తన్నిహన్త్యుపయోజితమ్ ॥ 3 ॥ కాసహిధ్మాజ్వరశ్వాసరక్తపిత్తక్షతక్షయాన్ । ఉరస్సన్ధానజననం మేధాస్మృతిబలప్రదమ్ । అశ్విభ్యాం విహితం హృద్యం కూష్మాణ్డకరసాయనమ్ ॥ 4 ॥

ఆ॥ పైచర్మమును గింజలను తీసివేసిన నూరుపలముల బూడిదగుమ్మడికాయముక్కలను ఆవిరిమీదఉడికించి ఒకప్రస్థపునేతియందు వేచి త్రిప్పుచు తేనెరంగువచ్చువఱకు (దోరగ) వేయించి యందు పటికపంచదారను నూరుపలములుగను, పిప్పళ్లు శుంఠి జీలకఱ్ఱ వీనిని రెండేసిపలములుగను, త్రిజాతకములు ధనియాలు మిరియాలు వీనిని ఒక్కొక్కఅర్ధపలముగను కలిపి తయారైనపిదప దింపి చల్లారినపిదప అర్ధప్రస్థము తేనెను కలిపి గరిటెతోకలియత్రిప్పి జాగ్రతచేయవలయును. దీనినుపయోగించినచో దగ్గు, ఎక్కిళ్ళు, జ్వరము, ఆయాసము, రక్తపిత్తము, క్షతక్షయ, ఉరఃక్షతము వీనిని నశింపజేయును. బుద్ధికుశలత, జ్ఞాపకశక్తి, బలము, హృదయమునకుమేలు వీనిని చేయును. ఈకూష్మాండరసాయనము అశ్వినీదేవతలచే చెప్పబడినది.

కూష్మాండకావలేహము.

శ్లో॥ నిష్కులీకృత్య కూష్మాణ్డఖణ్డాన్పలశతం పచేత్ । నిక్షిప్య ద్వితులం నీరమర్ధశిష్టం చ గృహ్యతే ॥ 1 ॥ తాని కూష్మాణ్డఖణ్డాని పీడయేద్దృఢవాససా । ఆతపే శోషయేత్కించిచ్ఛూలాగ్రైర్బహుశో వ్యధేత్ ॥ 2 ॥ క్షిప్త్వా తామ్రకటాహే చ దద్యాదష్టపలం ఘృతమ్ । తేన కిఞ్చిద్భర్జయిత్వా పూర్వోక్తం చ జలం క్షిపేత్॥ 3 ॥ ఖణ్డం పలశతం దత్వా సర్వమేకత్ర పాచయేత్ । సుపక్వే పిప్పలీ శుంఠీ జీరకం ద్విపలం పృథక్॥ 4॥ పృథక్పలార్ధం ధాన్యాకం పత్రైలామరిచం త్వచమ్। చూర్ణీకృత్య క్షిపేత్తత్ర ఘృతార్ధం క్షౌద్రమావపేత్॥ 5 ॥ ఖాదేదగ్నిబలం దృష్ట్వా రక్తపిత్తీ క్షయీ జ్వరీ । శోషతృష్ణాభ్రమచ్ఛర్దిశ్వాసకాసక్షతాతురః॥ 6 ॥ కూష్మాణ్డకావలేహోఽయం బాలవృద్ధేషు యుజ్యతే। ఉరస్సన్ధానకృద్వృష్యో బృంహణో బలకృన్మతః ॥ 7 ॥ క్షౌద్రార్ధకాం తథా కేచిద్ద్రాక్షాం కేచిత్సితార్ధకామ్ । ద్రాక్షార్ధాని లవంగాని కర్షం కర్పూరకం క్షిపేత్ ॥ 8 ॥

ఆ॥ పైబెరడు మొదలగునవి తీసివేయబడిన బూడిదగుమ్మడికాయముక్కలను నూరుపలములుగను, జలమును రెండువందలపలములుగను గ్రహించి సగముమిగులునట్లు కాచి ఆబూడిదగుమ్మడికాయముక్కలను గట్టిబట్టతోపిండి ఎండయందు కొద్దిగ ఎండించి మేకు మొదలగువానితో అధికముగ పొడిచి తామ్రపాత్రయందుంచి ఎనిమిదిపలములనేతిని పోసి కొద్దిగవేయించి పూర్వమువందలి జలమును, నూరుపలముల పంచదారను వేసి వండి పాకమురాగానే యందు పిప్పళ్లు శుంఠి జీలకఱ్ఱ వీనియొక్కచూర్ణములను రెండేసిపలములుగను, ధనియాలు ఆకుపత్రి ఏలక్కాయలు మిరియాలు దాల్చినచెక్క వీనియొక్కచూర్ణములను ఒక్కొక్కఅర్ధపలముగను కలిపి నాలుగుపలముల తేనెను కలపవలయును. దీనిని జఠరాగ్నిబలము ననుసరించి రక్తపి[illegible], క్షయ

జ్వరము, శోష, దప్పిక, భ్రమ, వాంతి, ఆయాసము, ఉరఃక్షతము ఈవ్యాధులు కలవారు సేవింపవలయును. ఈకూష్మాండావలేహమును బాలురును వృద్ధులునుకూడ సేవింపవచ్చును. ఇది రొమ్మును గట్టిపఱచును. వీర్యవృద్ధిని, బృంహణమును, బలమును చేయును. తేనెలో సగము లేక పంచదారలోసగము ద్రాక్షపండ్లను, ద్రాక్షపండ్లలో సగము లవంగములను, ఒకకర్షము పచ్చకర్పూరమును కొందఱు కలిపెదరు.

బూడిదగుమ్మడికాయముక్కలను నీటిలో సగము ఇగురునట్లు కాచినచో మెత్తగనగును. కాన కొద్దిగ ఇగురునట్లుమాత్రమే కాచవలయును. లేక స్వేదనయంత్రమునందువలె అనగా పాత్రయందు నీళ్లుపోసి ఆపాత్రమూతికి బట్టకట్టి ఆబట్టయందీముక్కలనువేసి ఉడికింపవలయును. ఈముక్కలను పిండగావచ్చినజలమునే పాకము నిమిత్తము పోయవలయును.

సారిబాది(సుగంధిపాల)లేహము.

శ్లో॥ గోపవల్ల్యాశ్చ ప్రస్థం స్యాద్ద్రోణద్వయజలం తథా । అష్టభాగావశేషేఽస్మిన్కషాయమవతారయేత్ ॥ 1 ॥ ప్రస్థం చ గోఘృతం చైవ త్రిప్రస్థం శర్కరాం క్షిపేత్ । సారిబాప్రస్థకం చైవ జీరకద్వయనాగరే॥ 2 ॥ ఏలా త్వక్కేసరం పుష్పం ధాన్యకం చ ఘనం తథా । ఉశీరం చన్దనం ధాత్రీ శటీ వంశీ విడఙ్గకమ్॥ 3 ॥ వాలకం యష్టికం చైవ ప్రత్యేకం పలసంజ్ఞకమ్ । ద్రాక్షా మధుస్నుహీ చైవ ద్వాదశైవ పృథక్పృథక్॥ 4॥ సర్వం సుచూర్ణితం చైవ లేహపాకం చ కారయేత్ । భక్షయేత్కర్షమాత్రం చ మేహవింశతినాశనమ్॥ 5 ॥ చత్వారింశచ్చ పిత్తాని సర్వకుష్ఠం నిహన్తి చ। సర్వవ్రణవినాశం చ మూలరోగం చ నాశయేత్॥ 6 ॥ మూత్రకృచ్ఛ్రం తథా కాసముపదంశమురఃక్షతమ్ । రక్తదోషానశేషాంశ్చ త్వగ్గతానపి నాశయేత్ । గోపవల్ల్యాదికో లేహో నాఽత్ర కార్యా విచారణా॥ 7॥

అ॥ ఒకప్రస్థముసుగంధిపాలను రెండుద్రోణములనీటియందువేసి ఎనిమిదవవంతు మిగులునట్లు కాచి యందు ఆవునేతిని ఒకప్రస్థముగను, పంచదారను మూడుప్రస్థములుగను, సుగంధిపాలచూర్ణమును ఒకప్రస్థముగను, జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ శుంఠి ఏలకులు దాల్చినచెక్క నాగకేసరములు లవంగములు ధనియాలు తుంగగడ్డలు వట్టివేళ్లు మంచిగంధము ఉసిరికపప్పు కచూరాలు తవాక్షీరి వాయువిడంగములు కురువేరు అతిమధురము వీనిని ఒక్కొక్కపలముగను, ద్రాక్షపండ్లు ఫిరంగిచెక్క వీనిని పండ్రెండేసి పలములుగను కలిపి లేహము వండవలయును. కర్షప్రమాణముగ సేవించినచో ఇరువది మేహములు, నలుబది పైత్యములు, సమస్తమైనకుష్ఠములు, సమస్తమైన వ్రణములు, మూలవ్యాధి, మూత్రకృచ్ఛ్రము, దగ్గు, కొఱుకువ్యాధి, ఉరఃక్షతము, సమస్తమైన రక్తదోష

ములు, చర్మదోషములు వీనిని ఈసారిబాదిలేహము నిశ్చయముగా నశింపజేయును.

లేహవిధానాదివివరణము.

ఆయా లేహయోగములయందు చెప్పబడిన ప్రకారముగగాని పరిభాషావిధి ప్రకారముగగాని ద్రవము, పంచదార లేక బెల్లము, కల్కచూర్ణము, నెయ్యి, సుగంధద్రవ్యములు, తేనె మొదలగు వానిని గ్రహించి లేహమును తగువిధమున తయారు చేయవలయును. లేక పంచదారనుగాని బెల్లమునుగాని చూర్ణమునకు 2-3 రెట్లుగ గ్రహించి కొద్దిగ నీళ్లుపోసి చిన్నమంటవేయుచు పాకము పట్టవలయును. పాకము వచ్చుసమయమునకు పొంగులువచ్చుచుండును. గరిటెతో ఎత్తి పోసినచో తీగవలె పడును. తుదకు గరిటెనుపట్టియున్నకొద్దిభాగము బొట్లుబొట్లువలె కారకుండను విడిపోకుండను సన్నని దారమువలెపడును. చేతివ్రేళ్ళతో నొక్కి తీసినచో జిగురువలె సన్నని తీగలుసాగును. భూమిమీద కొద్దిగ వేసినచో పలచగా వ్యాపింపక బొట్టువలె నిలిచియుండును. ఈలక్షణములు కలగగనే, మెత్తగచేయబడిన కల్కచూర్ణమును వేసి కలియద్రిప్పి వెంటనే క్రిందకు దింపి బాగుగ కలియత్రిప్పి తగువిధమున నేతిని కలిపి జాపత్రి మంచిపువ్వు పచ్చకర్పూరము ఏలకులు మొదలగు సుగంధద్రవ్యములు, ద్రాక్షపండ్లు బాదముపప్పు జీడిపప్పు మొదలగు ద్రవ్యములు, జాజికాయ నల్లమందు గంజాయిఆకు మొదలగు ద్రవ్యములు, భస్మములు మొదలగునవి ఏమైనను చెప్పబడియున్నచో అచ్చట చెప్పబడిన ప్రకారముగగాని సందర్భానుసారముగగాని కలపవలయును. చల్లారినపిదప తేనెను తగువిధమునకలిపి జాగ్రతచేయవలయును. లేహము పలచగగాని గట్టిగగాని లేకుండగను, చేతికంటుకొనకుండగను, విశేషము చమురులేకుండగను ఉండవలయును. కషాయముగాని ఇతరద్రవములుగాని అధికముగ పోయవలసివచ్చినచో పాకమునిమిత్తము అధికముగమంటవేయవలసివచ్చును. చూర్ణములధికముగానుండుటచేగాని ఇతరకారణములచేగాని లేహము మృదువుగనుండక గట్టిగనున్నయెడల నేతిని తేనెను మృదుత్వమువచ్చువఱకు కలపవలయును. తయారైన వెంటనే మృదువుగనున్నను కొన్నిలేహములు మఱునాటికి గట్టిపడుస్వభావముకలవిగా నుండును. ఏకారణముచే అట్లు గట్టిపడినను నేతిని ఇంకను చేర్చి కొద్దిగ వెచ్చచేసి కలియద్రిప్పి చల్లారినపిదప అవసరమైనచో తేనెనుకూడ కలపవలయును. కొన్ని లేహములు మరునాటికి పలచగనున్నయెడల కొద్దిగగట్టిపడువరకు మఱల వండవలయును. ఇట్లు యిన్నిసార్లు చేయుటకంటె సరిగ తయారగునట్లు మొదటినుండియే ప్రయత్నముచేయుటమంచిది.

మోతాదు $\frac{1}{2}$ తు॥ మొదలు 1 తు॥ వఱకు. పాలు మొదలగు అనుపానములతోగాని కేవలముగగాని రోజునకు రెండుమూడుసార్లు సేవింపవలయును.

గద్య. ఇట్లు శ్రీ గోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తిమోడేకుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీ పాదోపనామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుండును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తిముక్తాయమానుం

డును, సద్గురుసేవాసమాసాదితసాహిత్యశబ్దశాస్త్రాయుర్వేదా
దివిద్యానిధానుండును, భిషగ్వరాయుర్వేదభూషణాది
బిరుదావళీవిరాజమానుండును, విద్వత్ప్రభుసభాస్థా
నసన్మాననసంభ్రాజమానుండును, సకలసజ్జనవిధే
యుండును నగు కృష్ణమూర్తిశాస్త్రిచే
ప్రణీతంబైన ఆంధ్రభైషజ్యరత్నా
వళియందు లేహమాల
సమాప్తము.

ఓమ్
శ్రీరస్తు
ఆరోగ్యమస్తు
ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావళి

— వటీమాల —

అగ్నితుండీవటి.

శ్లో॥ శుద్ధసూతం విషం గన్ధమజమోదా ఫలత్రయమ్। సర్జక్షారం యవక్షారం వహ్నిసైన్ధవజీరకే॥ 1॥ సౌవర్చలం విడఙ్గం చ సాముద్రం టఙ్కణం సమమ్। విషముష్టిం సర్వతుల్యం జమ్బీరామ్లేన మర్దయేత్। మరిచాభాం వటీం ఖాదేదగ్నిమాన్ద్యప్రశాన్తయే॥ 2॥

ఆ॥ శుద్ధమైనపాదరసము శు॥ నాభి శు॥ గంధకము వాము త్రిఫలములు సర్జక్షారము యవక్షారము చిత్రమూలము సైంధవలవణము జీలకఱ్ఱ సౌవర్చలవణము వాయువిడంగములు సాముద్రలవణము వెలిగారము వీనిని సమభాగములుగను, విషముష్టిని వీని మొత్తముతో సమానముగను గ్రహించి నిమ్మకాయరసముతో మర్దించి మిరియాలంత మాత్రలుచేసి సేవించినచో అగ్నిమాంద్యము నశించును.

సుఖవిరేచనమునుచేయును. వాతవ్యాధులు, బలహీనత, హృద్రోగములు, శూల మొదలగువానినిగూడ నశింపజేయును.

ఆమవాతారివటిక.

శ్లో॥ రసగన్ధకలోహాభ్రతుత్థటఙ్కణసైన్ధవాన్। సమభాగైర్విచూర్ణ్యాథ చూర్ణాద్ద్విగుణగుగ్గులుః॥1॥ గుగ్గులోః పాదికం దేయం త్రివృతాచూర్ణముత్తమమ్। తత్సమం చిత్రకస్యాథ ఘృతేన వటికాం చరేత్॥2॥ ఖాదేన్మాషద్వయం చైషాం త్రిఫలాజలయోగతః। ఆమవాతారివటికా పాచికా భేదికా మతా॥ 3॥ ఆమవాతం నిహన్త్యాశు గుల్మశూలోదరాణి చ। యకృత్ప్లీహోదరాష్ఠీలాః కామలాం పాణ్డురోగకమ్॥ 4॥ హలీమకం చామ్లపిత్తం శ్వయథుం శ్లీపదార్బుదౌ। గ్రన్థిశూలం శిరశ్శూలం వాతరోగం చ గృధ్రసీమ్॥5॥ గలగణ్డం గణ్డమాలాం క్రిమిం కుష్ఠం చ నాశయేత్। విద్రధిం గర్దభానాహావస్త్రవృద్ధిం చ దారుణామ్॥ 6॥

అ॥ రసము గంధకము లోహభస్మ తామ్రభస్మ వైక్రాంతభస్మ వెలిగారము సైంధవలవణము వీనిని సమభాగములుగను, మహిషాక్షిగుగ్గులును వీనిమొత్తమునకు రెట్టింపుగను, తెగడచూర్ణమును గుగ్గులుకు నాల్గవవంతుగను, చిత్రమూలమును తెగడ చూర్ణముతో సమానముగను గ్రహించి నేతితో మర్దించి రెండుమాషముల ప్రమాణము గలమాత్రలను చేయవలయును. వీనిని త్రిఫలారసముతో సేవింపవలయును. ఈఅమ వాతారివటిక అన్నపచనమును, మృదువిరేచనమును చేయును. అమవాతము, గుల్మము, శూల, ఉదరవ్యాధి, యకృద్వ్యాధులు, ప్లీహవ్యాధులు, ఉదరమునందలి అష్ఠీల, కామిర్లు, పాండురోగము, హలీమకము, అమ్లపిత్తము, నంజు, బోదకాలు, అర్బుదము, గ్రంధి, శూల, శిరశ్శూల, వాతరోగము, గృధ్రసి, గలగండ, గండమాల, క్రిములు, కుష్ఠము, విద్రధి, పాషాణగర్ధభము, అనాహము, దారుణమైనఅంత్రవృద్ధి వీనినినశింపజేయును.

ఇచ్ఛాభేదివటి.

శ్లో॥ సూతం గన్ధం చ మరిచం టఙ్కణం నాగరాభయే । జేపాల బీజసంయుక్తం క్రమోత్తరగుణం భవేత్ ॥1॥ సర్వతుల్యో గుడో దేయ ఇచ్ఛాభేదీ త్వయం రసః। ద్విత్రిగుఞ్జాపరిమితా వటీ కార్యా విచక్షణైః॥2॥

అ॥ శు॥ రసము 1 భా, శు॥ గంధకము 2 భా, మిరియాలు 3 భా, పొం॥వెలి గారము 4 భా, శుంఠి 5 భా, కరక్కాయలు 6 భా, శు॥ నేపాళములు 7 భా, బెల్లము 28 భా, ఇట్లు వీనిని గ్రహించి 2-3 గురివిందగింజల ప్రమాణముగలమాత్రలు చేసి సేవించినచో ఇచ్ఛానుసారముగ విరేచనమును జేయును.

కొందఱు బెల్లమును వేయకుండగకూడ మాత్రలుచేయుదురు.

ఇచ్ఛాభేదివటి.

శ్లో॥ శుణ్ఠీమరిచసంయుక్తం రసగన్ధకటఙ్కణమ్ । జేపాలా స్త్రిగుణాః ప్రోక్తాస్సర్వమేకత్ర పేషయేత్ ॥ 1 ॥ ఇచ్ఛాభేదీ ద్విగుఞ్జా స్యాత్సితయా సహ పాయయేత్ । యావచ్చుల్లకం పీత్వా తావద్వేగాద్విరేచయేత్ । తక్రౌదనం చ దాతవ్యమిచ్ఛాభేదీ యథేచ్ఛయా ॥2 ॥

అ॥ శుంఠి మిరియాలు రసం గంధకం వెలిగారం వీనినిఒక్కొక్కభాగముగను, నేపాళములను మూడుభాగములుగను గ్రహించి నూరి దానిని పంచదారతో రెండుగురివిందగింజలప్రమాణముగ సేవింపవలయును. చన్నీళ్ళను గండూషముచేయువఱకు (పుక్కిలించి ఉమ్మివేయువఱకు) బాగుగ విరేచనములను చేయును, మజ్జిగతో అన్నమును భుజింపవలయును. ఈఇచ్ఛాభేది ఇచ్ఛానుసారముగ విరేచనములను చేయును.

బృహదిచ్ఛాభేదివటి

శ్లో॥ శుద్ధసూతస్య మాషైకం గన్ధకాన్మాషకత్రయమ్।విభీతకస్య మాషైకం ధాత్ర్యాశ్చైవ తు మాషకమ్॥ 1॥ మాషద్వయం చ పిప్పల్యాః

శుణ్ఠీనాం మాషకత్రయమ్। జైపాలబీజమజ్జాయా గుడకం వింశతిం తథా॥ 2॥ అమ్లలోణీరసైః పిష్ట్వా వటికాం కారయేద్బుధః । కలాయపరిమాణాం తు భక్షయేద్రేచనార్థకమ్ ॥ 3॥ అమ్లలోణీరసైస్సార్ధం తోయముష్ణం పిబేదను । తావద్విరిచ్యతే వేగాద్యావచ్ఛీతం న సేవ్యతే॥ 4॥

అ॥ ఒకమాషము శుద్ధరసము, మూడుమాషముల గంధకము, ఒకమాషము తానికాయ, ఒకమాషము ఉసిరికపప్పు, రెండుమాషముల పిప్పళ్ళు, మూడుమాషముల శుంఠి, ఇరువదిమాషముల నేపాళపుగింజలపప్పుచూర్ణము వీనిని పులిచింతరసముతో నూరి బటాణిగింజలప్రమాణముగ మాత్రలుచేసి పులిచింతరసముతో సేవించి పిదప వేడినీళ్ళను త్రాగినచో విరేచనములను చేయును. శీతసేవలేనంతవఱకు బాగుగ విరేచనములను చేయును.

కాంచనగుటిక

శ్లో॥ త్రిఫలాయా స్త్రయో భాగా వ్యోషశ్చ ద్విగుణో మతః। తస్మాచ్చ ద్విగుణం జ్ఞేయం కాఞ్చనారస్య వల్కలం ॥1 ॥ ఏకీకృతే తు చూర్ణేఽస్మింత్సమో దేయస్తు గుగ్గులుః । క్షౌద్రం దశగుణం దద్యాత్త్రిఫలాచూర్ణతో భిషక్ ॥2 ॥ సర్వాను గణ్డమాలాను గలగణ్డే తథైవ చ । నాడీవ్రణేషు గణ్డేషు గుటికేయం ప్రశస్యతే॥ 3॥

అ॥ త్రిఫలములు 3 భా, త్రికటుకములు 6 భా, దేవకాంచనపుపట్ట 12 భా, మహిషాక్షిగుగ్గులు 21 భా, తేనె 30 భా, ఇట్లు వీనిని గ్రహించి మాత్రలుచేసి సేవించినచో సమస్తగండమాలలు, గలగండలు, నాడీవ్రణములు, గ్రంధులు వీనిని నశింపజేయును.

మహాకామేశ్వరమోదకము.

శ్లో॥ చూర్ణాంశం గగనం ఘనార్ధవిమలం గన్ధం చ కుష్ఠామృతే మేథీ మోచరసో విదారిముసలీ గోక్షురకం చేక్షురః। భీరుశ్చైవ కసేరుకం యవానికా తాలాఙ్కురం ధాన్యకం యష్టీ నాగబలా తిలా మధురికా జాతీఫలం సైన్ధవమ్॥ 1 ॥ భార్గీ కర్కటశృఙ్గకం త్రికటుకం జీరద్వయం చిత్రకం చాతుర్జాతపునర్నవా కరికణాద్రాక్షాశ్శటీ కట్ఫలం । శాల్మల్యక్షి త్రి ఫలత్రికం కపిభవం బీజం సమం చూర్ణయేచ్చూర్ణార్ధా విజయా సితా ద్విగుణితా మధ్వాజ్యమిశ్రం తు తత్। కర్షార్ధా గుటికా కర్షమథవా సేవ్యా సతా సర్వదా పేయం క్షీరమను స్వవీర్యకరణే స్తమ్భేఽవ్యయం కామినామ్॥ 2 ॥

అ॥ అభ్రకభస్మము చూర్ణమునకు (చెప్పబోవు) నాల్గవవంతుగను, శుద్ధిచేసినగం

ధకమును అభ్రకభస్మమునగముగను, చెంగల్వకోష్టు తిప్పతీగ మెంతులు బూరుగబంక నేలగుమ్మడు నేలతాడి పల్లేరు గొబ్బివిత్తులు పిల్లిపీచర తుంగగడ్డలు మరాసాని వాము తాటితేగలు ధనియాలు యష్టిమధుకము నాగబల నువ్వులు సదాప జాజికాయలు సైంధవలవణము గంటుభారంగి కర్కాటకశృంగి త్రికటుకములు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ చిత్రమూలము చాతుర్జాతకములు గలిజేరు గజపిప్పళ్లు ద్రాక్షపండ్లు ఖర్జూరాలు పెద్దముస్తడు బూరుగవేళ్లు త్రిఫలములు దూలగోవిలవిత్తులు వీనిని సమభాగములుగను గ్రహించి చూర్ణముచేసి మొత్తముచూర్ణమునకు సగము గంజాయిఆకుచూర్ణమును కలిపి మొత్తమునకు రెట్టింపు పంచదారను కలిపి తేనెను నేతిని వేసి అర్ధకర్షప్రమాణముగ గాని కర్షప్రమాణముగగాని మాత్రలను చేసి వానిని ఎల్లప్పుడు సేవించి వెంటనే పాలను త్రాగవలయును. కాముకులకు వీర్యవృద్ధిని, వీర్యస్తంభనమును చేయును.

ఇతరవాజీకరయోగములందు చెప్పబడినగుణములన్నియు ఇందుకూడ నుండునని యూహింపవలయును.

స్వల్పఖదిరవటిక.

శ్లో॥ ఖదిరస్య తులాం సమ్యగ్జలద్రోణే విపాచయేత్ । శేషేఽష్టభాగే తత్రైవ ప్రతివాపం ప్రదాపయేత్॥ 1 ॥ జాతీకర్పూరపూగాని బబ్బూలఫలకాని చ। ఇత్యేషా గుటికా కార్యా ముఖసౌభాగ్యవర్ధినీ । దన్తోష్ఠముఖరోగేషు జిహ్వాతాల్వామయేషు చ॥ 2 ॥

ఆ॥ నూరుపలముల చండ్రను ఒకద్రోణము నీటియందు ఎనిమిదవవంతుమిగులునట్లు కాచు వడపోసి యందు జాజికాయలు పచ్చకర్పూరము పోకకాయలు తుమ్మకాయలు వీనియొక్క చూర్ణమును వేసి గట్టిగనగునట్లు కాచి మాత్రలు చేయవలయును. వీనిని నోటియందుంచుకొనినచో నోటికి పరిశుభ్రతను కలుగజేయును. దంతములు, పెదవులు, నోరు, నాలుక, చెక్కిళ్ళు వీనియొక్క వ్యాధులయం దుపయోగింపవలయును.

చంద్రప్రభావటిక.

శ్లో॥ చన్ద్రప్రభా వచాముస్తభూనిమ్బసురదారవః । హారిద్రాతివిషా దార్వీ పిప్పలీమూలచిత్రకే॥ 1॥ త్రివృద్దన్తీ పత్రకం చ త్వగేలా వంశలోచనా । ప్రత్యేకం కర్షమాత్రాణి కుర్యాదేతాని బుద్ధిమాన్॥ 2॥ ధాన్యకం త్రిఫలాం చవ్యం విడంగం గజపిప్పలీమ్ । సువర్ణమాక్షికం వ్యోషం ద్వౌ క్షారౌ లవణత్రయమ్॥3॥ ఏతాని టఙ్కమాత్రాణి సంగృహ్ణీయాత్పృథక్పృథక్ । ద్వికర్షం మృతలోహం స్యాచ్చతుష్కర్షా సితా భవేత్॥ 4॥ శిలాజత్వష్టకర్షం స్యాదష్టౌ కర్షాశ్చ గుగ్గులోః । విధినా యోజితైరేతైః కర్తవ్యా గుటికా శుభా॥ 5॥ చన్ద్రప్రభేతి విఖ్యాతా

సర్వరోగప్రణాశినీ । నిహన్తి వింశతిం మేహాన్కృచ్ఛ్రమష్టవిధం తథా॥6॥ చతస్రశ్చాశ్మరీస్తద్వన్మూత్రాఘాతాంస్త్రయోదశ । అణ్డవృద్ధిం పాణ్డురోగం కామలాం చ హలీమకమ్॥ 7॥ కాసం శ్వాసం తథా కుష్ఠమగ్నిమాన్ద్యమరోచకమ్ । వాతపిత్తకఫవ్యాధీన్బల్యా వృష్యా రసాయనీ ॥ 8॥ సమారాధ్య శివం తస్మాత్ప్రయత్నాద్గుటికామిమామ్ । ప్రాప్తవాంశ్చన్ద్రమా యస్మాత్తస్మాచ్చన్ద్రప్రభా స్మృతా॥ 9॥

ఆ॥ సోమరాజి వస తుంగగడ్డలు నేలవేము దేవదారు పసుపు అతివస మ్రానుపసుపు మోడి చిత్రమూలము తెగడ నేపాళములు ఆకుపత్రి దాల్చినచెక్క ఏలకులు తవాక్షీరి వీనిని ఒక్కొక్క కర్షముచొప్పునను, ధనియాలు త్రిఫలములు చవ్యము వాయువిడంగములు గజపిప్పలి స్వర్ణమాక్షికభస్మ త్రికటుకములు యవక్షారము సద్యఃక్షారము మూడుఉప్పులు వీనినిఒక్కొక్కటాణముగను, లోహభస్మము రెండుకర్షములుగను, తిప్పసత్తును నాలుగుకర్షములుగను, శిలాజితును ఎనిమిదికర్షములుగను, మహిసాక్షిగుగ్గులును ఎనిమిదికర్షములుగను గ్రహించి శాస్త్రప్రకారముకలిపి మాత్రలు చేయవలయును. చంద్రప్రభయని చెప్పబడును. సమస్తరోగములు, ఇరువదిమేహములు, ఎనిమిదిమూత్రకృచ్ఛ్రములు, నాలుగు అశ్మరులు, పదమూడుమూత్రాఘాతములు, అండవృద్ధి, పాండురోగము, కామిల్ల, హలీమకము, దగ్గు, ఆయాసము, కుష్ఠము, అగ్నిమాంద్యము, అరోచకము, వాతవ్యాధులు, పిత్తవ్యాధులు, కఫవ్యాధులు వీనిని నశింపజేయును. బలమును, వీర్యమును వృద్ధినొందించును. చంద్రుడీశ్వరునారాధించి అతిప్రయత్నముచే దీనిని పొందెను. అందువలన ఇది చంద్రప్రభయని చెప్పబడినది.

చంద్రప్రభాశబ్దమునకు బావంచాలనియు కచ్చూరాలనియుకూడ అర్థముకలదు.

జాతీఫలాదివటిక,

శ్లో॥ జాతీఫలం టఙ్కణమభ్రకం చ ధత్తూరబీజం సమభాగచూర్ణమ్ । భాగద్వయాఢ్యం ఫణిఫేనయుక్తం గన్ధాలికాపత్రరసేన మర్ద్యమ్ ॥ 1॥ చణప్రమాణా వటికా విధేయా మధుప్రయుక్తా గ్రహణీగదేషు । రోగేషు దద్యాదనుపానభేదైర్యుక్తాం విదధ్యాదతిసారవత్సు॥2॥ సామేషు రక్తేషు సశూలకేషు పక్వేష్వపక్వేషు గుదామయేషు । పథ్యం సదధ్యోదనమత్ర దేయం జాతీఫలాద్యా గ్రహణీహరేయమ్॥ 3 ॥

ఆ॥ జాజికాయలు వెలిగారము అభ్రకభస్మ ఉమ్మెత్తవిత్తులు వీనినిఒక్కొక్క భాగముగను, నల్లమందును రెండుభాగములుగను గ్రహించి గంజాయిఆకురసముతో మర్దించి సెనగగింజలప్రమాణముగమాత్రలుచేసి తేనెతో గ్రహణీరోగములయందు సేవింపవలయును. అతిసారముకల ఆయావ్యాధులయందు అనుపానభేదములతో సేవింపవలయును. ఆమముతోగాని రక్తముతోగాని శూలతోగాని కూడినట్టియు

ధకమును అభ్రకభస్మమునగముగను, చెంగల్వకోష్టు తిప్పతీగ మెంతులు బూరుగబంక నేలగుమ్మడు నేలతాడి పల్లేరు గొబ్బివిత్తులు పిల్లిపీచర తుంగగడ్డలు దురాసాని వాము తాటితేగలు ధనియాలు యష్టిమధుకము నాగబల నువ్వులు సదాప జాజికాయలు సైంధవలవణము గంటుభారంగి కర్కాటకశృంగి త్రికటుకములు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ చిత్రమూలము చాతుర్జాతకములు గలిజేరు గజపిప్పళ్లు ద్రాక్షపండ్లు ఖర్జూరాలు పెద్ద ముల్లంగి బూరుగవేళ్లు త్రిఫలములు దూలగొండివిత్తులు వీనిని సమభాగములుగను గ్రహించి చూర్ణముచేసి మొత్తముచూర్ణమునకు సగము గంజాయిఆకుచూర్ణమును కలిపి మొత్తమునకు రెట్టింపు పంచదారను కలిపి తేనెను నేతిని వేసి అర్ధకర్షప్రమాణముగ గాని కర్షప్రమాణముగగాని మాత్రలను చేసి వానిని ఎల్లప్పుడు సేవించి వెంటనే పాలను త్రాగవలయును. కాముకులకు వీర్యవృద్ధిని, వీర్యస్తంభనమును చేయును.

ఇతరవాజీకరయోగములందు చెప్పబడినగుణములన్నియు ఇందుకూడ నుండునని యూహింపవలయును.

స్వల్పఖదిరవటిక.

శ్లో॥ ఖదిరస్య తులాం సమ్యగ్జలద్రోణే విపాచయేత్ । శేషేఽష్టభాగే తత్రైవ ప్రతివాపం ప్రదాపయేత్॥ 1 ॥ జాతీకర్పూరపూగాని బబ్బూలఫలకాని చ । ఇత్యేషా గుటికా కార్యా ముఖసౌభాగ్యవర్ధినీ । దన్తోష్ఠముఖరోగేషు జిహ్వాతాల్వామయేషు చ॥ 2 ॥

అ॥ నూరుపలములచండ్రను ఒకద్రోణము నీటియందు ఎనిమిదవవంతుమిగులునట్లు కాచి వడపోసి యందు జాజికాయలు పచ్చకర్పూరము పోకకాయలు తుమ్మకాయలు వీనియొక్క చూర్ణమును వేసి గట్టిగనగునట్లుకాచి మాత్రలు చేయవలయును. వీనిని నోటియందుంచుకొనినచో నోటికి పరిశుద్ధిని కలుగజేయును. దంతములు, పెదవులు, నోరు, నాలుక, చెక్కిళ్ళు వీనియొక్క వ్యాధులయందు దుపయోగింపవలయును.

చంద్రప్రభావటిక.

శ్లో॥ చన్ద్రప్రభా వచాముస్తభూనిమ్బసురదారవః । హారిద్రాతివిషా దార్వీ పిప్పలీమూలచిత్రకే॥ 1॥ త్రివృద్దన్తీ పత్రకం చ త్వగేలా వంశలోచనా । ప్రత్యేకం కర్షమాత్రాణి కుర్యాదేతాని బుద్ధిమాన్॥ 2॥ ధాన్యకం త్రిఫలాం చవ్యం విడంగం గజపిప్పలీమ్ । సువర్ణమాక్షికం వ్యోషం ద్వౌ క్షారౌ లవణత్రయమ్॥3॥ ఏతాని టఙ్కమాత్రాణి సంగృహ్ణీయాత్పృథక్పృథక్ । ద్వికర్షం మృతలోహం స్యాచ్చతుష్కర్షా సితా భవేత్॥ 4॥ శిలాజత్వష్టకర్షం స్యాదష్టౌ కర్షాశ్చ గుగ్గులోః । విధినా యోజితైరేతైః కర్తవ్యా గుటికా శుభా॥ 5॥ చన్ద్రప్రభేతి విఖ్యాతా

సర్వరోగప్రణాశినీ । నిహన్తి వింశతిం మేహాన్కృచ్ఛ్రమష్టవిధం తథా॥6॥ చతస్రశ్చాశ్మరీస్తద్వమూత్రాఘాతాంస్త్రయోదశ । అణ్డవృద్ధిం పాణ్డురోగం కామలాం చ హాలీమకమ్॥ 7॥ కాసం శ్వాసం తథా కుష్ఠమగ్నిమాన్ద్యమరోచకమ్ । వాతపిత్తకఫవ్యాధీన్బల్యా వృష్యా రసాయనీ ॥ 8॥ సమారాధ్య శివం తస్మాత్ప్రయత్నాద్గుటికామిమామ్ । ప్రాప్తవాంశ్చన్ద్రమా యస్మాత్తస్మాచ్చన్ద్రప్రభా స్మృతా॥ 9॥

అ॥ సోమరాజి వస తుంగగడ్డలు నేలవేము దేవదారు పసుపు అతివస మ్రానుపసుపు మోడి చిత్రమూలము తెగడ నేపాళములు ఆకుపత్రి దాల్చినచెక్క ఏలకులు తవాక్షీరి వీనిని ఒక్కొక్క కర్షముచొప్పునను, ధనియాలు త్రిఫలములు చవ్యము వాయువిడంగములు గజపిప్పలి స్వర్ణమాక్షికభస్మ త్రికటుకములు యవక్షారము సర్జక్షారము మూడుఉప్పులు వీనినిఒక్కొక్కటి శాణముగను, లోహభస్మము రెండుకర్షములుగను, తిప్పసత్తును నాలుగుకర్షములుగను, శిలాజితును ఎనిమిదికర్షములుగను, మహిసాక్షిగుగ్గులును ఎనిమిదికర్షములుగను గ్రహించి శాస్త్రప్రకారముకలిపి మాత్రలు చేయవలయును. చంద్రప్రభయని చెప్పబడును. సమస్తరోగములు, ఇరువదిమేహములు, ఎనిమిదిమూత్రకృచ్ఛ్రములు, నాలుగు అశ్మరులు, పదమూడుమూత్రాఘాతములు, అండవృద్ధి, పాండురోగము, కామిల్ల, హాలీమకము, దగ్గు, ఆయాసము, కుష్ఠము, అగ్నిమాంద్యము, అరోచకము, వాతవ్యాధులు, పిత్తవ్యాధులు, కఫవ్యాధులు వీనిని నశింపజేయును. బలమును, వీర్యమును వృద్ధినొందించును. చంద్రుడీశ్వరునారాధించి అతిప్రయత్నముచే దీనిని పొందెను. అందువలన ఇది చంద్రప్రభయని చెప్పబడినది.

చంద్రప్రభాశబ్దమునకు బావంచాలనియు కచ్చూరాలనియుకూడ అర్థముకలదు.

జాతీఫలాదివటిక.

శ్లో॥ జాతీఫలం టఙ్కణమభ్రకం చ ధత్తూరబీజం సమభాగచూర్ణమ్ । భాగద్వయాఢ్యం ఫణిఫేనయుక్తం గన్ధాలికాపత్రరసేన మర్ద్యమ్ ॥ 1॥ చణప్రమాణా వటికా విధేయా మధుప్రయుక్తా గ్రహణీగదేషు । రోగేషు దద్యాదనుపానభేదైర్యుక్తాం విదధ్యాదతిసారవత్సు॥2॥ సామేషు రక్తేషు సశూలకేషు పక్వేష్వపక్వేషు గుదామయేషు । పథ్యం సదధ్యోదనమత్ర దేయం జాతీఫలాద్యా గ్రహణీహరేయమ్॥ 3 ॥

అ॥ జాజికాయలు వెలిగారము అభ్రకభస్మ ఉమ్మెత్తవిత్తులు వీనినిఒక్కొక్కభాగముగను, నల్లమందును రెండుభాగములుగను గ్రహించి గంజాయిఆకురసములో మర్దించి సెనగగింజలప్రమాణముగమాత్రలుచేసి తేనెతో గ్రహణిరోగముఅయందు సేవింపవలయును. అతిసారముకల అయావ్యాధులయందు అనుపానభేదములతో సేవింపవలయును. ఆమముతోగాని రక్తముతోగాని శూలతోగాని కూడినట్టియు

పక్వమైనట్టిగాని అపక్వమైనట్టిగాని అతిసారములయందు సేవింపవలయును. పెరుగుతోకూడిన అన్నము భుజింపవలయును. ఈజాతీఫలాదివటిక గ్రహణిని నశింపజేయును.

త్రికంటకాదిమోదకము.

శ్లో॥ గోక్షురేక్షురబీజాని వాజిగన్ధా శతావరీ। ముసలీ వానరీబీజం యష్టీ నాగబలా బలా॥ 1॥ ఏషాం చూర్ణం దుగ్ధసిద్ధం గవ్యేనాజ్యేన భర్జితమ్। సితయా మోదకం కృత్వా భక్ష్యం వాజీకరం పరమ్॥2॥ చూర్ణాదష్టగుణం క్షీరం ఘృతం చూర్ణసమం స్మృతమ్। సర్వతో ద్విగుణాం ఖణ్డాం ఖాదేదగ్నిబలం యథా॥3॥ వాజీకరాణి భూరీణి సంగృహ్య రచితో యతః। తస్మాద్బహుషు యోగేషు యోగోఽయం ప్రవరో మతః॥ 4॥

అ॥ పల్లేరు గొబ్బివిత్తులు పెన్నేరు పిల్లిపీచర నేలతాడి దూలగోవిలవిత్తులు అతిమధురము నాగబల బల వీనియొక్క చూర్ణమును ఆవునేతితో వేయించి పాలతో ఉడికించి పంచదారను కలిపి ఉండలను చేయవలయును. ఇవి మిక్కిలి వాజీకరముగా నుండును. పాలను చూర్ణమునకు ఎనిమిదిరెట్లుగను, ఆవునేతిని చూర్ణమునకు సమానముగను, పంచదారను అన్నిటికి రెట్టింపుగను గ్రహింపవలయును. వీనిని జాతరాగ్నిబలమననుసరించి సేవింపవలయును. అనేకములైన వాజీకరములను గ్రహించి రచింపబడినది గాన అన్నియోగములలో ఈయోగము శ్రేష్ఠమైనది.

ప్రదరారిలోహవటిక.

శ్లో॥ వత్సకస్య తులాం సమ్యగ్జలద్రోణే విపాచయేత్। అష్టభాగావశిష్టం తు కషాయమవతారయేత్॥1॥ వస్త్రపూతే ఘనీభూతే ద్రవ్యాణీమాని దాపయేత్। సమఙ్గా శాల్మలం పాఠా బిల్వం ముస్తం చ ధాతకీ॥ 2॥ అరుణా వ్యోమకం లోహం ప్రత్యేకం తు పలం పలమ్। కోలమాత్రం ప్రయుఞ్జీత కుశమూలం పయో హ్యను॥ 3॥ శ్వేతం రక్తం తథా నీలం పీతం ప్రదరదుస్తరమ్। కుక్షిశూలం కటీశూలం దేహశూలం చ సర్వగమ్॥4॥ ప్రదరారిరయం లోహో హన్తి రోగాంశ్చ దుస్తరాన్। ఆయుః పుష్టికరశ్చైవ బలవర్ణాగ్నివర్ధనః॥ 5॥

అ॥ నూరుపలముల కొడిశపాలపట్టను ఒకద్రోణముజలమునందు ఎనిమిదవవంతు మిగులునట్లు కాచి వడబోసి గట్టిగనగువఱకు మఱల కాచి యందు మంజిష్ఠ బూరుగబంక చిరుబొద్ది మారేడుపిందెలు తుంగగడ్డలు ఆరెపువ్వు అతివస అభ్రకభస్మ లోహభస్మ వీనిని ఒక్కొక్కపలముచొప్పున వేసి రేగుకాయలప్రమాణముగ మాత్రలు చేయవలయును. వీనిని సేవించి కుశదర్భవేళ్ళకల్కముతో కూడిన జలమును త్రాగవలయును. తెలుపు, ఎఱుపు, నలుపు, పచ్చన ఈవర్ణములతో కూడినట్టియు కఠినమైనట్టియు ప్రదరము, ఉదరశూల, కటిశూల, సర్వాంగశూల, కఠినములైన ఇతరవ్యాధులు వీనిని

ఈప్రదరారిలోహవటిక నశింపజేయును. ఆయువు, పుష్టి, బలము, వర్ణము, జాతరాగ్ని వీనిని వృద్ధినొందించును.

మదనమోదకము.

శ్లో॥ త్రైలోక్యవిజయాపత్రం సబీజం ఘృతభర్జితమ్। సమే శిలాతలే పశ్చాచ్చూర్ణయేదతిచిక్కణమ్॥ 1॥ త్రికటు త్రిఫలా శృఙ్గీ కుష్ఠం ధాన్యకసైన్ధవే। శఠీ తాలీసపత్రం చ కట్ఫలం నాగకేసరమ్॥ 2॥ అజమోదా యవానీ చ యష్టీమధుకమేవ చ। మేథీ జీరకయుగ్మం చ గృహీత్వా శ్లక్ష్ణచూర్ణితమ్॥ 3॥ యావన్త్యేతాని చూర్ణాని తావదేవ తదౌషధమ్। తావదేవ సితా దేయా యావదాయాతి బన్ధనమ్॥ 4॥ ఘృతేన మధునా మిశ్రం మోదకం పరికల్పయేత్। త్రిసుగన్ధిసమాయుక్తం కర్పూరేణాధివాసయేత్॥ 5॥ స్థాపయేద్ఘృతభాణ్డే చ శ్రీమన్మదనమోదకమ్। భక్షయేత్ప్రాతరుత్థాయ వాతశ్లేష్మవినాశనమ్॥ 6॥ కాసఘ్నం సర్వశూలఘ్నమామవాతవినాశనమ్। సర్వరోగహరో హ్యేష సంగ్రహగ్రహణీహరః॥7॥ఏతస్య సతతాభ్యాసాద్వృద్ధోఽపి తరుణాయతే। బ్రహ్మణః ప్రముఖాచ్ఛ్రుత్వా వాసుదేవే జగత్పతౌ॥ 8॥ ఏష కామవివృద్ధ్యర్థం నారదప్రతిపాదితః। తేన లక్షం వరస్త్రీణాం రేమే స యదునన్దనః ॥ 9॥

అ॥ గింజలతోగూడినగంజాయిఆకును నేతితోవేయించి సమానమైన (నున్నగనున్న) రాతియందు మిక్కిలిమెత్తగ నూరవలయును. త్రికటుకములు త్రిఫలములు కర్కాటకశృంగి చెంగల్వకోష్టు ధనియాలు సైంధవలవణము కచూరాలు తాలీసపత్రి పెద్దమ్మడు నాగకేసరములు వాము కురాసానివాము యష్టిమధుకము మెంతులు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ వీనిని సమభాగములుగ గ్రహించి మెత్తగచూర్ణముచేసి ఆచూర్ణముతో సమానముగ ఆగంజాయిఆకుచూర్ణమును కలిపి ముద్దయగుటకు తగునట్లు పంచదారను కలిపి యందు తేనెను నేతిని వేసి దాల్చినచెక్క ఏలక్కాయలు ఆకుపత్రి పచ్చకర్పూరము వీనిని కలిపి పరిమళయుక్తముగచేసి, ఉండలుచేసి నేతితోమాగిన కుండయందుంచవలయును. ఈమదనమోదకమును ఉదయమునలేచి సేవించినచో వాతము, శ్లేష్మము,దగ్గు,సమస్తశూలలు, ఆమవాతము, సమస్తరోగములు, సంగ్రహగ్రహణి వీనిని నశింపజేయును. దీనిని ఎల్లప్పుడు సేవించుచుండినచో వృద్ధుడుకూడ యౌవనవంతుడగును.బ్రహ్మవలన నారదుడు విని జగత్పతియగు వాసుదేవునకు కామాభివృద్ధికొరకు చెప్పెను.దానివలన వాసుదేవుడు శ్రేష్ఠులగు లక్షస్త్రీలతో రమించెను.

మహోదధివటి

శ్లో॥ ఏకైకం విషసూతౌ చ జాతీటఙ్కం ద్వికం ద్వికమ్। కృష్ణాం త్రయం విశ్వటఙ్కం తథా దగ్ధం కపర్దకమ్ ॥ 1 ॥ దేవపుష్పం బాణమితం

సర్వం సంమర్ద్య యత్నతః । మహోదధివటీనామ్నా నష్టమగ్నిం ప్రదీపయేత్ ॥ 2 ॥

ఆ॥ వాభి 1 భా, రసభస్మ 1 భా, జాజికాయలు 2 భా, వెలిగారము 2 భా, పిప్పళ్లు 3 భా, శుంఠి 6 భా, శంఖభస్మ 6 భా, లవంగములు 5 భా, వీనిని బాగుగ నూరి మాత్రలుచేయవలయును. ఈమహోదధివటి జఠరాగ్నిని ప్రజ్వలింపజేయును.

ముస్తాదివటి.

శ్లో॥ అబ్దాశ్వలద్వయం క్షుణ్ణం కర్పూరహిఙ్గుభిః । పలంపలం గృహీత్వా తు మర్దయిత్వా వటీం చరేత్ ॥ 1 ॥ వల్లద్వయమితాం ఖాదేత్కర్పూరామ్బునుపానతామ్ । అతీసారమజీర్ణం చ విషూచీం ఘోరరూపిణీమ్ ॥ 2 ॥ అరోచకం వహ్నిమాన్ద్యం గ్రహణీమపి దారుణామ్ । కాసం పంచవిధం చైవ నాశయేదవికల్పతః । కేచిత్తు ఫణిఫేనస్య భాగార్ధం ప్రక్షిపన్తి హి ॥ 3 ॥

ఆ॥ తుంగగడ్డలను రెండుపలములుగను, పిప్పళ్ళు పచ్చకర్పూరము ఇంగువ వీనిని ఒక్కొక్కపలముగను గ్రహించి నూరి రెండువల్లములప్రమాణముగ మాత్రలు చేసి పచ్చకర్పూరములోగూడిన జలముయొక్క అనుపానముతో సేవించినయెడల అతిసారము, అజీర్ణము, ఘోరమైనవిషూచి(కలరా), అరోచకము, అగ్నిమాంద్యము, దారుణమైనగ్రహణి, అయిదువిధములైన దగ్గు వీనిని నిశ్చయముగా నశింపజేయును. కొందరు అరభాగము నల్లమందును కలిపెదరు.

మేథీమోదకము.

శ్లో॥ త్రికటు త్రిఫలా ముస్తం జీరకద్వయధాన్యకే । కట్ఫలం పౌష్కరం శృఙ్గీ యవానీ సైన్ధవం బిడమ్॥ 1॥ తాలీసం కేసరం పత్రం త్వగేలా చ ఫలం తథా । జాతీకోశం లవఙ్గం చ మురా కర్పూరచన్దనే॥ 2 ॥ యావన్త్యేతాని చూర్ణాని తావదేవ తు మేథికా । సంచూర్ణ్య మోదకః కార్యః పురాతనగుడేన చ॥ 3॥ ఘృతేన మధునా శ్లక్ష్ణం ఖాదే దగ్నిబలం ప్రతి । అగ్నిం చ కురుతే దీప్తం సామే మేదే మహౌషధమ్॥ 4॥ బలవర్ణకరో హ్యేష సంగ్రహగ్రహణీహరః।ప్రమేహాన్వింశతిం హన్తి మూత్రాఘాతాం స్తథాఽశ్మరీమ్॥5॥పాణ్డురోగం తథా కాసం యక్ష్మాణం హన్తి కామలామ్। స్తనౌ తు పతితౌ గాఢౌ స్యాతాం తాలఫలోపమౌ ॥ 6 ॥ దృష్టిప్రసాదనం చైవ నారీణాం చైవ పుత్రదః । భాషితః కామదేవేన మేథీమోదకసంజ్ఞకః॥ 7॥

ఆ॥ త్రికటుకములు త్రిఫలములు తుంగగడ్డలు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ ధనియాలు పెద్దమ్మ్రడు చెంగల్వకోష్ఠు కర్కాటకశృంగి వరాసానివాము సైంధవలవణము బిడాలవణము తాలీసపత్రి నాగకేసరములు ఆకుపత్రి దాసెనచెక్క ఏలకులు జాజికాయలు జాపత్రి లవంగములు మురయనెడిగంధద్రవ్యము పచ్చకర్పూరము మంచిగంధము వీనిని సమభాగములుగను, మెంతులను వీనిమొత్తముతో సమానముగను కలిపి చూర్ణముచేసి పాతబెల్లమును, నేతిని, తేనెను తగువిధమున కలిపి ఉండలుచేసి అగ్నిబలమునననుసరించి సేవింపవలయును. జాఠరాగ్నిని వృద్ధిపఱచును. ఆమముతోకూడిన విరేచనములయందు శ్రేష్ఠమైనది. బలమును కాంతిని చేయును. సంగ్రహగ్రహణి, ఇరువదిప్రమేహములు, మూత్రాఘాతము, అశ్మరి, పాండురోగము, దగ్గు, యక్ష్మ, కామిర్లు వీనిని నశింపజేయును. వ్రేలాడుచున్న స్తనములను గట్టిగను, తాటికాయలతో సమానముగను నుండునట్లు చేయును. నేత్రరోగములను పోగొట్టును. స్త్రీలకు పుత్రుల నిచ్చును. ఈ మేథీమోదకము కామదేవునిచే చెప్పబడినది.

రతివల్లభమోదకము

శ్లో॥ శక్రాశనస్య బీజానాం చూర్ణాని పలపఞ్చ చ। హవిషః కుడవం చైవ సితాప్రస్థం ప్రగృహ్య చ॥ 1॥ శతావరీరసప్రస్థం తథా శక్రాశనస్య చ। గవ్యమాజం పయః ప్రస్థం తతః ప్రస్థద్వయం పచేత్ ॥2॥ ధాత్రీ ద్విజీరకం ముస్తం త్వగేలా పత్రకేసరే। ఆత్మగుప్తా చాతిబలా తాలాఙ్కురకసేరుకే ॥3॥శృఙ్గాటకం త్రికటుకం ధాన్యమభ్రం చ వఙ్గకమ్। పథ్యా ద్రాక్షా చ కాకోల్యౌ ఖర్జూరం క్షురకం తథా ॥4॥ కటుకా మధుకం కుష్ఠం లవఙ్గం పారసైన్ధవే। యవానీ చాజమోదా చ జీవన్తీ గజపిప్పలీ ॥5॥ ప్రత్యేకం కర్షమేకం తు చూర్ణితాని శుభాని చ । కుడవార్ధం పాకశేషే మధునః ప్రక్షిపేత్తతః॥ 6॥ మృగాణ్డజం సకర్పూరం యథాలాభం వినిక్షిపేత్। రతివల్లభనామాయం సేవ్యమానో మహారసః ॥7॥ పరమోజస్కరో బల్యో వాతవ్యాధివినాశనః। వాతపిత్తహరో వృష్యో దృష్టిసందీపనః పరః ॥8॥ పిత్తశ్లేష్మాస్రపిత్తఘ్నో విషగుల్మజ్వరాపహః। పాయయత్యేవ మన్దాగ్నిరోగాణాం క్షయహేతుకః ॥9॥ న భవేల్లిఙ్గశైథిల్యంవృద్ధానాం పుష్టివర్ధనః। యస్య గేహే సదా బహ్వ్యః పత్న్యస్సన్త్యనుమనోహరాః। రసస్సేవ్యస్సదైవాయం మోదకో రతివల్లభః॥10॥

ఆ॥ కొడిశపాలవిత్తులచూర్ణమును అయిదుపలములుగను, నేతిని నాలుగుపలములుగను, పంచదార పిల్లిపీచరరసము కొడిశపాలచెక్కరసము ఆవుపాలు మేకపాలు వీనిని ఒక్కొక్కప్రస్థముగను కలిపి వండి యందు ఉసిరికపప్పు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ

తుంగగడ్డలు దాసినచెక్క ఏలక్కాయలు ఆకుపత్రి నాగకేసరములు దూలగోవిల విత్తులు అతిబల తాటిమొలకలు నాగరముస్తలు సింగాణీదుంపలు త్రికటుకములు ధనియాలు అభ్రకభస్మ వంగభస్మ కరక్కాయ ద్రాక్షపండ్లు కాకోలి క్షీరకాకోలి ఖర్జూరపుకాయలు గోక్షురవిత్తులు కటుకరోహిణి అతిమధురము చెంగల్వకోష్టు లవంగములు లోహభస్మ సైంధవలవణము ఖురాసానివాము వాము పాలకూర గజపిప్పళ్లు వీనిని ఒక్కొక్కకర్షము చొప్పున గ్రహించి చూర్ణముచేసి కలిపి పాకమైనపిదప రెండుపలములతేనెను కలిపి కస్తూరిని పచ్చకర్పూరమును సందర్భానుసారముగ కలపవలయును. శ్రేష్ఠమగు ఈరతివల్లభమోదకమును సేవించినచో ఓజస్సును, బలమును కలుగజేయును. వాతవ్యాధులను, వాతపిత్తమును హరించును. వీర్యవృద్ధిని, దృష్టిప్రసాదమును చేయును. పిత్తశ్లేష్మము, రక్తపిత్తము, విషము, గుల్మము, జ్వరము, అగ్నిమాంద్యము వీనిని పోగొట్టును. దీనిని సేవించువారలకు లింగశైథిల్యము కలుగదు. వృద్ధులకు పుష్టిని కలుగజేయును. ఎవనియొక్కగృహమునందు మనోహరులైనట్టి చాలమందిభార్యలు కలరో వానిచే ఈరతివల్లభమోదకము సేవింపతగినది.

వీర్యస్తంభనవటి.

శ్లో॥ జాతీఫలం లవఙ్గం చ జాతీపత్రం సకుఙ్కుమమ్ । సూక్ష్మైలా చాహిఫేనం చ త్వాకారకరభం తథా॥ 1॥ ప్రత్యేకం కర్షమాత్రాణి కర్పూరం శాణమాత్రకమ్ । నాగవల్లీదలరసైర్వటీ చణకసన్నిభా । వీర్యసంస్తమ్భనీ హ్యేషా బలవర్ణాగ్నిదీపనీ॥ 2॥

అ॥ జాజికాయలు లవంగములు జాపత్రి కుంకుమపువ్వు సన్నఏలకులు నల్లమందు అక్కలకర్ర వీనిని ఒక్కొక్కకర్షముగను, పచ్చకర్పూరమును శాణపరిమితిగను గ్రహించి తామలపాకులరసముతో నూరి శెనగగింజలప్రమాణముగ మాత్రలు చేసి సేవించినచో వీర్యస్తంభనమును, బలమును, శరీరకాంతిని, అగ్నిదీప్తిని చేయును.

శుక్లముపలుచగనుండుట, శుక్లనష్టము, దగ్గు, మధుమేహము, అతిమూత్రము మొదలగువానినిగూడ నశింపజేయును.

శంఖవటి

శ్లో॥ దగ్ధశఙ్ఖస్య చూర్ణం హి తథా లవణపఞ్చకమ్ । చిఞ్చాక్షారకం చైవ కటుకత్రయమేవ చ॥ 1॥ తథైవ హిఙ్గుకం గ్రాహ్యం విషం గన్ధకపారదే। అపామార్గస్య వహ్నేశ్చ క్వాథైర్నిమ్బాకజైరసైః॥ 2॥ భావయేత్సర్వచూర్ణం తదమ్లవర్గైర్విశేషతః । యావత్తదమ్లతాం యాతి గుటికాఽమృతరూపిణీ॥ 3॥ సద్యో వహ్నికరా చైవ భస్మకం చ నియచ్ఛతి । భుక్త్వాఽఽకణ్ఠం తు తస్యాన్తే ఖాదేచ్చ గుటికామిమామ్॥4॥ తత్క్షణాజ్జారయత్యాశు సర్వాజీర్ణవినాశినీ । జ్వరం గుల్మం పాణ్డురోగం కుష్ఠం

శూలం ప్రమేహకమ్॥ 5॥ వాతరక్తం మహాశోథం వాతపిత్తకఫానపి । దుర్నామారిరయం చాశు దృష్టో వారసహస్రశః॥ 6॥ నిర్మూలం దహ్యతే శీఘ్రం తూలకం వహ్నినా యథా । లోహవఙ్గయుతా సేయం మహాశఙ్ఖవటీ స్మృతా । ప్రభాతే కోష్ణతోయానుపానమేవ ప్రశస్యతే॥ 7॥

అ॥ శంఖభస్మ పంచలవణములు చింతాక్షారము త్రికటుకములు ఇంగువ నాభి గంధకము పాదరసము వీనిని ఉత్తరేణుకషాయముతోడను, చిత్రమూలకషాయముతోడను, నిమ్మకాయరసముతోడను భావనచేయవలయును. అమ్లవర్గద్రవ్యరసములతో విశేషముగా ఆచూర్ణము పుల్లగనగువఱకు భావనచేయవలయును. అమృతముతో సమానమగు ఈమాత్ర జాఠరాగ్నిని వెంటనే వృద్ధిపఱచును. భస్మకాగ్నిని కలుగజేయును. కంఠపర్యంతము భోజనముచేసి పిదప ఈమాత్రను సేవించినచో వెంటనే జీర్ణింపజేయును. సమస్తాజీర్ణములు, జ్వరము, గుల్మము, పాండురోగము, కుష్ఠము, శూల, ప్రమేహము, వాతరక్తము, గొప్పవంజు, వాతము, పిత్తము, కఫము, మూలవ్యాధి వీనిని నశింపజేయును. దీనిగుణములు చాలసారులు చూడబడినవి. నిప్పుచేత దూదివలె దీనిచేత వ్యాధులు మొదలుతోకూడ దహింపబడును. ఇందు లోహభస్మను, వంగభస్మను కూడ కలిపినచో మహాశంఖవటియని చెప్పబడును. గోరువెచ్చనినీటితో ఉదయమున సేవింపవలయును.

పరిణామశూల, అతిసారము, గ్రహణి, కడుపుబ్బరము, విషూచి మొదలగువానిని గూడ నశింపజేయును.

శ్లో॥ జమ్బీరం బీజపూరం చ మాతులుఙ్గం చ చుక్రకమ్। చాఙ్గేరీ తిన్త్రిడీ చైవ బదరీ కరమర్దకమ్। అష్టావమ్లస్య వర్గోఽయం కథితో మునిసత్తమైః ॥1॥

అ॥ నిమ్మ, దబ్బ, మాదీఫలము, మక్కకూర, పులిచింత, చింత, రేగు, వాకకాయలు ఈఎనిమిదియు అమ్లవర్గముగ మునీశ్వరులచే చెప్పబడినవి.

బృహచ్ఛతావరీమోదకము.

శ్లో॥ శతావరీ శ్వదంష్ట్రా చ బలా చాతిబలా తథా । మర్కటీ క్షురబీజం చ విదారీ కన్దజం రజః ॥ 1 ॥ ఏతాని సమభాగాని పలికాని విచూర్ణయేత్ । తస్మాచ్చతుర్గుణం దేయం త్రైలోక్యవిజయారజః॥ 2 ॥ ఏతదేకీకృతం యావత్తదర్ధం మాహిషం పయః । తావన్మాత్రేణ దాతవ్యశ్శతావర్యా రసస్తథా ॥ 3 ॥ విదార్యాస్స్వరసప్రస్థం సితాపలశతద్వయమ్ । గోలయిత్వా సితాం చైవ పాత్రే తామ్రమయే దృఢే॥ 4 ॥ పాచయేత్పాకవిద్వైద్యో మోదకం పరమం హితమ్ । త్ర్యూషణం త్రిఫలా దంతీ త్రిజాతం సైన్ధవం శటీ ॥ 5 ॥ ధాన్యకం వాలకం ముస్తం

కస్తూరీ గోస్తనీ తుగా । జాతీకోశఫలం మాంసీ పత్రం వారీద్విగ్రన్థికే॥6॥ శతపుష్పా చవీ దారు ప్రియంగు సమవంగకమ్ । సరలం శైలజం కుష్ఠం జాతీపుష్పం యవానికా ॥ 7 ॥ కట్ఫలం కేసరం మేధీ మధురం సురదారు చ । మిషీ తాలీసపత్రం చ ఖర్జూరో రసగన్ధకా ॥ 8 ॥ చన్దనం తగరం క్షారం ప్రత్యేకం కర్షసమ్మితమ్ । ఆలోడ్య త్రిసుగన్ధేన కర్పూరేణాధివాసయేత్ ॥ 9 ॥ కాంచనే రాజతే పాత్రే స్థాప్యమేతద్భిషగ్వరైః। కర్షప్రమాణం కర్తవ్యం క్షీరం చానుపిబేత్పలమ్॥ 10 ॥ ప్రాతర్భోజనకాలే వా భక్షయేత్తు విచక్షణః । న చ శుక్రక్షయస్తస్య భజతే ప్రమదాశతం ॥ 11 ॥ న తస్య లింగశైథిల్యం శుక్రసంజననం పరమ్ । క్షయం చైవ మహావ్యాధిం పంచకాసాంస్తుసదుస్తరాన్ ॥ 12 ॥ వాతజాన్పైత్తికాంశ్చైవ కఫజాంత్సాన్నిపాతికాన్ । హన్త్యష్టాదశకుష్ఠాని వాతరక్తాదికాని చ ॥ 13 ॥ ప్రమేహం శ్లీపదం శోథం లక్ష్మీకాన్తివివర్ధనమ్ । సర్వానర్శోగదాన్హన్తి వృక్షమిన్ద్రాశనిర్యథా॥ 14 ॥ వ్యాధీన్కోష్ఠగతాన్సర్వాన్జనార్దన ఇవాసురాన్ । నాతఃపరతరం శ్రేష్ఠం విద్యతే వాజికర్మసు ॥ 15 ॥ స్త్రీణాం చైవానపత్యానాం దుర్బలానాం చ దేహినామ్ । క్లీబానామల్పశుక్రాణాం జీర్ణానామల్పరేతసామ్ । ఓజస్తేజస్స్వరం బుద్ధిమాయుఃప్రాణాన్వివర్ధయేత్ ॥ 16 ॥

అ॥ పిల్లిపీచర పల్లేరు బల అతిబల దూలగోవిలవిత్తులు గొబ్బివిత్తులు నేలగుమ్మడి వీనిని ఒక్కొక్కపలముగను, గంజాయిఆకును వీనిమొత్తమునకు నాలుగురెట్లుగను, బర్రెపాలను వీనిమొత్తములో సగముగను, పిల్లిపీచరరసమును బర్రెపాలతో సమానముగను, నేలగుమ్మడిరసమును ఒకప్రస్థముగను, పంచదారను రెండువందలపలములుగను కలిపి దృఢమైన తామ్రపాత్రయందు పాకప్రకారముగా వండి త్రికటుకములు త్రిఫలములు దంతిచెట్టు త్రిజాతకములు సైంధవలవణము కచూరాలు ధనియాలు మరువేరు తుంగగడ్డలు కస్తూరి ద్రాక్షపండ్లు వెదురుప్పు జాపత్రి జాజికాయలు జటామాంసి ఆకుపత్రి లవంగములు మోడి పెద్దసదాప చవ్యము ప్రేంఖణము మానుపసుపు వంగభస్మ సరలకాష్ఠము రాతిపువ్వు గుగ్గులు జాజిపువ్వు కురాసానివాము పెగ్గుమ్మకు నాగకేసరములు మెంతులు అతిమధురము దేవదారు చిన్నసదాప తాలీసపత్రి ఖర్జూరపుకాయలు రసము గంధకము మంచిగంధము గ్రంథితగరము యవక్షారము వీనిని ఒక్కొక్కకర్షముచొప్పున చేసి త్రిసుగంధములను పచ్చకర్పూరమును కలిపి సువాసనయుక్తముగచేసి ఉండలుచేసి బంగారపుపాత్రయందుగాని వెండిపాత్రయందుగాని యుంచవలయును. ఉదయముగాని భోజనకాలమునందుగాని దీనిని కర్షపరిమితిగ

సేవించి ఒకపలముపాలను త్రాగవలయును. శుక్రక్షయమును, లింగశైథిల్యమును కలవాడై నూరుగురు స్త్రీలను పొందును. శుక్రవృద్ధిని చేయును. మహావ్యాధియైన క్షయ, కఠినములైన అయిదుకాసలు, వాతజ పైత్తిక కఫజ సాన్నిపాతిక వ్యాధులు, అష్టాదశకుష్ఠములు, వాతరక్తాదులు, ప్రమేహము, బోదకాలు, వంజు, సమస్తార్శస్సులు, కోష్ఠగతవ్యాధులు వీనిని పిడుగు వృక్షమునువలెను, విష్ణువు రాక్షసులవలెను నశింపజేయును. లక్ష్మిని, శరీరకాంతిని వృద్ధినొందించును. దీనికంటె శ్రేష్ఠమైన వాజీకరములేదు. సంతానములేనట్టియు దుర్బలశరీరముగలిగినట్టియు స్త్రీలకును, నపుంసకులకును, అల్పశుక్రముకలవారలకును, అల్పశుక్రముకల ముసలివారలకును హితకరమైనది. ఓజస్సు, తేజస్సు, స్వరము, బుద్ధి, ఆయువు, బలము వీనిని వృద్ధినొందించును.

స్వల్పశూరణమోదకము.

శ్లో॥ మరిచమహౌషధచిత్రకశూరణభాగా యథోత్తరం ద్విగుణాః। సర్వసమో గుడభాగస్సేవ్యోఽయం సిద్ధఫలః॥ 1॥ జ్వలనం జ్వలయతి జాఠరమున్మూలయతి గుల్మశూలగదాన్। నిశ్శేషయతి శ్లీపదమవశ్యమర్శాంసి నాశయత్యాశు॥ 2॥

అ॥ మిరియాలు 1 భా, శుంఠి 2 భా, చిత్రమూలము 4 భా,అడవికంద 8 భా, బెల్లము 15 భా, ఇట్లు వీనిని కలిపి గుటికలుచేసి సేవింపవలయును. ఇది చూడబడినగుణములుకలది. జాఠరాగ్నిని వృద్ధిపఱచును. గుల్మము, శూల, శ్లీపదము, అర్శస్సు వీనిని నిశ్చయముగ వెంటనే నశింపజేయును.

బృహచ్ఛూరణమోదకము.

శ్లో॥ శూరణషోడశభాగా వహ్నేరష్టౌ మహౌషధస్యాతః । అర్ధేన భాగయుక్తిర్మరిచస్య తతోఽపి చార్ధేన త్రిఫలా॥ 1॥ కణా సమూలా తాలీసారుష్కరక్రిమిఘ్నానామ్ । భాగా మహౌషధసమా దహనాంశా తాలమూలీ చ॥ 2॥ భాగశ్శూరణతుల్యో దాతవ్యో వృద్ధదారుకస్యాపి। భృంగైలే మరిచాంశే సర్వాణ్యేకత్ర సంచూర్ణ్య॥ 3॥ ద్విగుణేన గుడేన యుతస్సేవ్యోఽయం మోదకః ప్రకామధనైః । గురువృష్యభోజ్యరహితే ష్వితరేష్వాప్రదవంకుర్యాత్ ॥4॥ భస్మకమనేన జనితం పూర్వమగస్త్యస్య ప్రయోగరాజేన । భీమస్య మారుతేరపి యేన తౌ మహాశనౌ జాతౌ ॥5॥ అగ్నిబలవృద్ధిహేతుర్న కేవలం శూరణో మహావీర్యః। ప్రభవతి శస్త్రక్షారాగ్నిభిర్వినాఽప్యర్శసామేషః॥ 6॥ శ్వయథుశ్లీపదగరజిద్గ్రహణీం చ తథా హిక్కామనిలజామ్। నాశయతి వలీపలితం మేధాం కురుతే వృషత్వం చ॥

7 ॥ హిక్కాం శ్వాసం కాసం సరాజయక్ష్మప్రమేహాంశ్చ । ప్లీహానం చాథోగ్రం హంతీతి రసాయనం పుంసామ్॥ 8॥

ఆ॥ అడవికంద16భా, చిత్రమూలము 8 భా, శుంఠి 4 భా, మిరియాలు2 భా, త్రిఫలములు 4 భా, పిప్పళ్లు 4 భా, మోడి 4 భా, తాలీసపత్రి 4 భా, జీడిగింజలు 4భా, వాయువిడంగములు 4 భా, నేలతాడి 8భా, పెద్దమ్రానుచెక్క16భా, గుంటగలగర 2 భా, ఏలకులు 2భా, వీనిని ఏకముగా చూర్ణముచేసి 164 భా॥ బెల్లమును కలిపి ఉండలు చేయవలయును. మిక్కిలిధనముకలిగి గురుగుణవిశిష్టములు వృష్యములు నగు పదార్థములను భుజించువారలు సేవింపవలయును. గురుగుణవిశిష్టములు వృష్యములు నగు పదార్థములను భుజింపనివారలు సేవించినచో ఉపద్రవములను చేయును. ఈయోగరాజముచేతనే పూర్వమునందు అగస్త్యునకును, భీమునకును భస్మకము (ఎంతతినినను దహించుట) పుట్టెను, దీనిచేతనే వారు మిక్కుటముగా భుజించువారలైరి. అడవికంద కేవలము అగ్నిబలమునువృద్ధిచేయునదియేకాక మిక్కిలి ప్రభావముకూడ కలదిగానుండును. శస్త్రకర్మయు, క్షారకర్మయు అక్కఱలేకుండగనే మూలవ్యాధులను నశింపజేయుటకు సమర్థమైనది. సంజు, బోదకాలు, కృత్రిమవిషము, గ్రహణి, వాతహిక్క, శరీరము ముడతలుపడుట, వెంట్రుకలునెరయుట వీనిని ఈగుటిక నశింపజేయును. బుద్ధికుశలతను, వీర్యవృద్ధిని కలుగజేయును. ఎక్కిళ్లు, ఆయాసము, దగ్గు, రాజయక్ష్మ, ప్రమేహములు, ప్లీహవ్యాధులు వీనిని నశింపజేయును. పురుషులకు రసాయనము.

సౌభాగ్యశుంఠీమోదకము

శ్లో॥ త్రికటు త్రిఫలా భృంగం జీరకద్వయధాన్యకే । కుష్ఠాజమోదే లోహాభ్రే శృంగీ కట్ఫలముస్తకే॥ 1॥ ఏలాజాతీఫలం మాంసీ పత్రం తాలీసకేసరమ్ । గన్ధమాత్రా శటీ యష్టీ లవఙ్గం రక్తచన్దనమ్॥ 2॥ ఏతాని సమభాగాని శుణ్ఠీచూర్ణం తు తత్సమమ్ । సితా ద్విగుణితా తత్ర గవ్యక్షీరం చతుర్గుణమ్॥ 3॥ తోలప్రమాణం దాతవ్యం దుగ్ధేనాపి జలేన వా। అమ్లపిత్తం నిహన్త్యేతదరోచకనిషూదనమ్॥4॥ శూలం హృద్రోగశమనం కణ్ఠదాహం నియచ్ఛతి । హృద్దాహం చ శిరశ్శూలం మన్దాగ్నిత్వం వినాశయేత్॥ 5॥ హృచ్ఛూలం పార్శ్వకుక్షిస్థం వస్తిశూలం గుదే రుజమ్ । బలపుష్టికరం చైవ వశీకరణముత్తమమ్॥6॥ విశేషాదమ్లపిత్తం చ మూత్రకృచ్ఛ్రం జ్వరం భ్రమమ్ । నిహన్తి నాత్ర సందేహో భాస్కరస్తిమిరం యథా॥ 7॥

ఆ॥ త్రికటుకములు త్రిఫలములు గుంటగలగర జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ ధనియాలు కోష్టు వాము లోహభస్మ అభ్రకభస్మ కర్కాటకశృంగి పెగ్గుమ్మడు తుంగ

గడ్డలు ఏలకులు జాజికాయ జటామాంసి ఆకుపత్రి తాలీసపత్రి నాగకేసరములు పచకచూరాలు అతిమధురము లవంగములు రక్తచందనము వీనిని సమభాగములుగను, శుంఠిని వీనిమొత్తమునకు సమానముగను,పంచదారను వీనిమొత్తమునకు రెట్టింపుగను, ఆవుపాలను వీనిమొత్తమునకు నాలుగురెట్లుగను గ్రహించి (కలిపి ఉండలుచేసి) పాలతోగాని జలముతోగాని ఒకతులముప్రమాణముగ సేవించినచో అమ్లపిత్తము, అరోచకము,శూల,హృద్రోగము,కంఠదాహము,హృదయదాహము,శిరశ్శూల, అగ్నిమాంద్యము, హృదయశూల, పార్శ్వశూల, ఉదరశూల, వస్తిశూల,గుదపీడ వీనిని నశింపజేయును.బలము,పుష్టి,వశీకరణము వీనిని చేయును. విశేషించి అమ్లపిత్తమును నశింపజేయును. మూత్రకృచ్ఛ్రము, జ్వరము, భ్రమ వీనిని సూర్యుడు చీకటినివలె నిశ్చయముగా నశింపజేయును.

క్షీరవటిక.

శ్లో॥ గృహీత్వా దరదాత్కర్షం తదర్ధం దేవపుష్పకమ్ । ఫణిఫేనం విషం జాతీఫలం దత్తూరబీజకమ్॥1॥ సంమర్ద్య విజయాద్రావైర్ముద్గమాత్రాం వటీం చరేత్ । అనుపానం ప్రదాతవ్యం శోథే క్షీరం భిషగ్వరైః॥ 2॥ గ్రహణ్యాం విజయాక్వాథః పథ్యం దుగ్ధాన్నమేవ హి । జలం చ లవణం చాపి వర్జనీయం విశేషతః॥ 3॥ ప్రబలాయాముదన్యాయాం సలిలం నారికేలజమ్। పాతవ్యం వటికా చైషా శోథం హన్తి న సంశయః। గ్రహణీమతిసారం చ జ్వరం జీర్ణం నిహన్తి చ ॥ 4॥

ఆ॥ ఇంగిలీకమును కర్షముగను, లవంగములు నల్లమందు నాభి జాజికాయలు ఉమ్మెత్తవిత్తులు వీనిని ఒక్కొక్క అరకర్షముగను గ్రహించి గంజాయిఆకురసముతో నూరి పెసరగింజల ప్రమాణముగ మాత్రలను చేయవలయును. సంజునందు పాలతోడను, గ్రహణియందు గంజాయిఆకురసముతోడను సేవింపవలయును. పాలతోకూడిన అన్నమునుమాత్రము భుజింపవలయును. జలమును, ఉప్పును ముఖ్యముగా వర్జింపవలయును. ప్రబలమైన దప్పికకలిగినప్పుడు కొబ్బరికాయనీటిని త్రాగవలయును. సంజు, గ్రహణి, అతిసారము, జీర్ణజ్వరము వీనిని నిశ్చయముగా ఈమాత్రలు నశింపజేయును.

—* అనుబంధములు *—

చిత్రకాదిగుటిక

శ్లో॥ చిత్రకం పిప్పలీమూలం ద్వౌ క్షారౌ లవణాని చ। వ్యోషం హిఙ్గ్వజమోదాం చ చవ్యం చైకత్ర చూర్ణయేత్॥1॥ గుటికా మాతులుఙ్గస్య దాడిమస్య రసేన వా। కృతా విపాచయత్యామం దీపయత్యాశు చానలమ్ ॥2॥

ఆ॥ చిత్రమూలము మోడి సద్యఃక్షారము యవక్షారము పంచలవణములు త్రికటు

కములు ఇంగువ వాము చవ్యము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి మాదీఫలరసముతోగాని దానిమ్మరసముతోగాని నూరి మాత్రలుచేసి సేవించినచో ఆమమును పచింపచేయును. జాఠరాగ్నిని వెంటనే ప్రజ్వలింపచేయును.

అజీర్ణము, శూల, అతిసారము, కడుపుబ్బరము మొదలగు అజీర్ణప్రధానమైన వ్యాధులయందు మిక్కిలిచక్కగ పనిచేయును.

త్రిఫలా మోదకము

శ్లో॥ త్రిఫలాష్టపలా కార్యా భల్లాతం చ చతుఃపలమ్। వాకుచీ ప ఞ్చపలికా విడఙ్గానాం చతుష్పలమ్ ॥1॥ హతలోహం త్రివృచ్చైవ గుగ్గులుశ్చ శిలాజతు। ఏకైకం పలమాత్రం స్యాత్పలార్ధం పౌష్కరం భవేత్ ॥2॥ చిత్రకస్యపలార్ధం స్యాద్ద్వికాణం మరిచం భవేత్। నాగరం పిప్పలీ ముస్తా త్వగేలాపత్రకుఙ్కుమమ్ ॥3॥ శాణోన్మితం స్యాదేకైకం చూర్ణయేత్స ర్వమేకతః। తతస్త్రత్ర్పిక్షిపేచ్చూర్ణం పక్వఖణ్డే చ తత్సమే॥4॥ మోదకా న్పలికాన్కృత్వా ప్రయుఞ్జీత యథోచితాన్। హన్త్యస్సర్వాణి కుష్ఠాని త్రిదోషప్రభవామయాన్ ॥5॥ భగన్దరప్లీహగుల్మాన్ జిహ్వాతాలుగలా మయాన్। శిరోఽక్షిభ్రూగతాన్ రోగానన్యాన్పృష్ఠగతానపి॥6॥ ప్రాగ్భోజ నస్య దేయం స్యాదధఃకాయస్థితే గదే। భేషజం భక్తమధ్యే చ రోగే జఠరసంస్థితే। భోజనస్యోపరి గ్రాహ్యమూర్ధ్వజత్రుగదేషు చ ॥ 7॥

అ॥ త్రిఫలములను ఎనిమిదిపలములుగను, జీడిగింజలను నాలుగుపలములుగను, బావంచాలను అయిదుపలములుగను, వాయువిడంగములను నాలుగుపలములుగను, లోహభస్మ తెగడ గుగ్గులు శిలాజతు వీనిని ఒక్కొక్కపలముగను, మెట్టతామర చిత్రమూలము వీనిని ఒక్కొక్క అర్ధపలముగను, మిరియాలను రెండుశాణములుగను, శుంఠి పిప్పళ్ళు తుంగగడ్డలు దాల్చినచెక్క ఏలక్కాయలు ఆకుపత్రి కుంకుమపువ్వు వీనిని ఒక్కొక్కశాణముగను గ్రహించి కలిపి చూర్ణముచేయవలయును. ఆచూర్ణముతో సమానమగు పంచదారను పాకముపట్టి అందు ఆచూర్ణమును వేసి పలపరిమితిగ ఉండలను చేయవలయును. వీనిని తగువిధమున సేవించినచో సమస్తకుష్ఠములు, త్రిదోషజనిత వ్యాధులు, భగందరము, ప్లీహవ్యాధులు, గుల్మము వీనిని నశింపజేయును. నాలుక, చెక్కిళ్లు, కంఠము, శిరస్సు, నేత్రములు, కనుబొమ్మలు, పెడకొంకులు, నడుము వీనియందు జనించినవ్యాధులను నశింపజేయును. వ్యాధులు అధఃకాయమునందు జనించినచో భోజనమునకుపూర్వమునందును, ఉదరమునందు జనించినచో భోజనమునకు మధ్యమునందును, కంఠము మొదలు పైభాగమునందు జనించినచో భోజనమునకు పరమునందును దీనిని సేవింపవలయును.

సంజీవనీవటి.

శ్లో॥ విడంగం నాగరం కృష్ణా పథ్యామలవిభీతకా। వచా గుడూచీ

భల్లాతం సవిషం చాత్ర యోజయేత్ ॥ 1 ॥ ఏతాని సమభాగాని గోమూత్రేణైవ పేషయేత్। గుఞ్జాభా వటికా కార్యా దద్యాదార్ద్రకజైరసైః ॥ 2 ॥ ఏకామజీర్ణగుల్మేషు ద్వే విషూచ్యాం చ దాపయేత్। తిస్రశ్చ సర్పదష్టే తు చతస్రః సాన్నిపాతికే। వటీ సంజీవనీ నామ్నా సంజీవయతి మానవమ్ ॥ 3 ॥

అ॥ వాయువిడంగములు శుంఠి పిప్పళ్ళు కరక్కాయ ఉసిరికపప్పు తానికాయ వస తిప్పతీగ జీడిగింజలు నాభి వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రముతో నూరి గురివిందగింజపరిమితిగ మాత్రలుచేయవలయును. అల్లపురసముతో సేవింపవలయును. అజీర్ణము గుల్మము వీనియందు ఒకమాత్రను, విషూచి(కలరా)యందు రెండింటిని, పాముకఱచినప్పుడు మూడింటిని, సన్నిపాతమునందు నాలుగింటిని సేవింపవలయును, ఈ సంజీవనీవటి మనుష్యులను జీవింపజేయును.

పెసరగింజప్రమాణముగ మాత్రలుచేసి ఇచ్చినచో అజీర్ణము, కడుపుబ్బరము, దగ్గు, ఒగర్పు, వాంతులు, జ్వరము, మలబంధము మొదలగు చంటిపిల్లలకుగలుగు వ్యాధులయందు చక్కగపనిచేయును.

వటికావిధానాదివివరణము.

ఆయామాత్రలకు చెప్పబడినద్రవ్యములను ఆయాయోగములయందు చెప్పబడిన రసములతోగాని జలముతోగాని నూరి ఆయాయోగములందుచెప్పబడినప్రకారముగ మాత్రలుచేసి ఆయాయోగములందుచెప్పబడిన అనుపానముతోగాని వేడినీటితోగాని తగువిధమున సేవింపవలయును.

గద్య. ఇట్లు శ్రీగోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తి
మోడేకుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీ పాదోప
నామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుం
డును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తి
ముక్తాయమానుండును, సద్గురుసేవాసమాసాదితసాహితీ
శబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానుండును, భిషగ్వ
రాయుర్వేదభూషణాదిబిరుదావళీవిరాజమానుం
డును, విద్వత్ప్రభుసభాస్థానసన్మానభ్రాజమా
నుండును, సకలసజ్జనవిధేయుండును నగు
కృష్ణమూర్తిశాస్త్రిచే ప్రణీతంబైన
ఆంధ్రభైషజ్యరత్నావళియందు
వటీమాల సమాప్తము.

ఓమ్

శ్రీరస్తు.

ఆరోగ్యమస్తు.

ఆంధ్రతాత్పర్యసహిత

ఆంధ్రభైషజ్యరత్నావళి

— * పరిశిష్టమాల * —

అహిఫేనప్రయోగము.

శ్లో॥ అహిఫేనప్రయోగేణ శయ్యామూత్రం నివారయేత్॥

అ॥ నల్లమందునిచ్చినచో వయస్సువచ్చినపిల్లలు పడకయందు ఉచ్చపోయుటయును మానుదురు.

జాతీకషాయసేకము (గోరుకురువ్యాధికి)

శ్లో॥ శోఫే జాత్యా వరాయా వా క్వాథే శిశ్నం నిమజ్జయేత్। వేదనోపశమస్తేన వ్యాధేశ్చ బలసంక్షయః॥

అ॥ జాజికాయలయొక్కగాని త్రిఫలములయొక్కగాని గోరువెచ్చని కషాయమునందు శిశ్నమునుముంచినచో బాధయు ఉపశాంతియు, వ్యాధికిబలక్షయమును కలుగును.

భావనకరక్కాయ

శ్లో॥ హరీతక్యాశ్శతం గ్రాహ్యం తక్రేస్విన్నం చ కారయేత్। యత్నాద్బీజం సముద్ధృత్య చూర్ణానీమాని పూరయేత్ ॥1॥ షడూషణం పంచపటు యవానీద్వయమేవ చ। త్రిక్షారం హిఙ్గు దివ్యం చ కర్షద్వయమితం పృథక్ ॥2॥ శ్లక్ష్ణచూర్ణీకృతం సర్వం చుక్రామ్లేనాఽపి భావయేత్। లిమ్పాకస్వరసేనాఽపి భావయేచ్చ దినత్రయమ్ ॥3॥ ఖాదయేదభయామేకాం సర్వాజీర్ణవినాశినీమ్। చతుర్విధమజీర్ణం చ వహ్నిమాన్ద్యం విషూచికామ్। గుల్మశూలాదిరోగాంశ్చ నాశయేదవికల్పతః ॥4॥

అ॥ నూరుకరక్కాయలను మజ్జిగతో (పుల్లనిది) స్వేదనయంత్రమందు వండి

గింజలనుతీసివేసి షడూషణములు పంచలవణములు వాము వరాసానివాము క్షారత్రయము ఇంగువ లవంగములు వీనియొక్క మెత్తనిచూర్ణములను రెండేసికర్షముల చొప్పున కలిపి పులిచింతాపురసముతోడను, నిమ్మకాయరసముతోడను మూడురోజులు భావనచేయవలయును. ఒకకరక్కాయను సేవించుచుండినచో సమస్తాజీర్ణములు, అగ్నిమాంద్యము, విషూచి, గుల్మము, శూల మొదలగు వ్యాధులను నిశ్చయముగా నశింపజేయును.

ప్రకృతమున ఇంగువను వేయుటలేదు.

నాలుగుశేర్లమంచికరక్కాయలను గ్రహించి చితకకొట్టి లోపలిగింజలను తీసివేసి ఆకరక్కాయ బెరళ్ళను ఒకపాత్రయందు పోసి బాగుగమునుగునట్లు పదిశేర్ల నీళ్ళను పోసి ఒకరోజుఉంచి ఆనీటినితీసివేసి మరల ఆరుశేర్లనీళ్ళను పోసి మరునాడు తీసివేసి పిదప మూడుశేర్లపులికడుగును పోసి రెండులేకమూడురోజులు నాననిచ్చి పిదప బాగుగఎండబెట్టి ఆరినపిదప ఆరవీశసైంధవలవణచూర్ణమును కలిపి అముక్కలు బాగుగనిండువరకు పుల్లగను, చిక్కగను నుండుమజ్జిగను పోసి 2-3గంటలు మెల్లిగ ఉడకపెట్టి మరునాడు జీలకర్రచూర్ణమును పదితులములుగను, మిరియాలు లవంగాలు వాము పిప్పళ్ళు శుంఠి వీనియొక్క చూర్ణములను అయిదేసిపలములుగను కలిపి అల్లపురసమునుపోయుచు4-5 రోజులు భావనచేసి ఎండించి నిమ్మకాయలరసమును పోయుచు 15-20 రోజులు భావనచేసి ఝాడీయందు జాగ్రతచేయవలయును.

కరక్కాయయందలివగరు పోవువరకు భావనచేయవలయును. ద్రవము ఎక్కువగలేకను ఆరిపొడిగలేకను కొద్దిద్రవముండి మెత్తగనుండునట్లు జాగ్రతచేయవలయును. ద్రవముఆరి గట్టిపడినయెడల ఝాడీయందు కొద్దిగనిమ్మకాయరసమును పోయవలయును.

కరక్కాయబెరళ్ళయందు జలమునధికముగపోసి మఱునాడుబాగుగకడిగి ఆజలమును తీసివేయవలయును. కరక్కాయబెరళ్ళయందలి వగరు పూర్తిగనశించువఱకు ఇట్లు 5-6 రోజులు చేయవలయును. ఇట్లుచేయుటచేతనే వగరుపూర్తిగనశించినచో భావన అధికముగనక్కఱలేకుండగనే త్వరలోపుల్లగనగును.

సమస్తపైత్యవ్యాధులు, శ్లేష్మవ్యాధులు, మలబంధము, అరుచి, కడుపుబ్బరము మొదలగువానినికూడ నశింపజేయును.

రసమాణిక్యము (మాణిక్యరసము)

శ్లో॥ తాలకం వంశపత్రాఖ్యం కూష్మాణ్డసలిలే క్షిపేత్। సప్తధా వా త్రిధా వాఽపి దధ్నాఽమ్లేన తథైవ చ ॥ 1 ॥ శోధయిత్వా పునశ్శుష్కం చూర్ణయేత్తణ్డులాకృతిం। తతశ్శరావకే యంత్రే స్థాపయేత్కుశలో భిషక్ ॥ 2॥ బదరీపల్లవోత్థేన లేపనం కారయేత్తతః। అరుణాభమతఃపాత్రం తావజ్జ్వాలాః ప్రదాపయేత్ ॥ 3॥ స్వాఙ్గశీతం సముద్ధృత్య మాణిక్యాభో భవేద్రసః। ఘృతక్షౌద్రేణ సంమర్ద్య ఖాదయేద్రక్తికా

ద్వయం ॥4॥ సమ్పూజ్య దేవదేవేశం కుష్ఠరోగాద్విముచ్యతే। స్ఫుటితం గలితం కుష్ఠం వాతరక్తం భగన్దరమ్ ॥5॥ నాడీవ్రణం వ్రణం దుష్టము పదంశం విచర్చికామ్। నానాస్యసమ్భవాన్రోగాన్ క్షతాన్హన్యాత్సుదారుణాన్ ।పుణ్డరీకం చ చర్మాఖ్యం విస్ఫోటం మణ్డలం తథా ॥6॥

అ॥ పత్రతాళకమును బూడిదగుమ్మడిరసమునందును, సుల్లటిపెరుగునందును ఏడేసిసారులుగాని మూడేసిసారులుగాని శుద్ధిచేసి (స్వేదనయంత్రముచే) ఎండించి బియ్యపుగింజలవలె చూర్ణముచేసి శరావయంత్రమునందు (మూకుళ్ళయందు) ఉంచి రేగుచిగుళ్ళ ముద్దతోపూసి క్రిందమూకుడు ఎఱ్ఱపడువరకు మంటవేసి చల్లారినపిదప మాణిక్యముతోసమానముగనుండు అమందును గ్రహింపవలయును. ఈశ్వరునిపూజించి మెత్తగానూరి నేతితోడను తేనెతోడనురెండుగురివిందగింజల ప్రమాణముగ సేవింపవలయును. పగులుచున్నట్టియు జారుచున్నట్టియు కుష్టము, వాతరక్తము, భగందరము, నాడీవ్రణము, దుష్టవ్రణము, కొరుకువ్యాధి, విచర్చికాకుష్ఠము, నాసారోగములు, ముఖరోగములు, దారుణమైనఉరఃక్షతములు పుండరీక చర్మకీల విస్ఫోటక మండలములనెడి కుష్టములు వీనిని నశింపజేయును.

క్షయ, దగ్గు, ఆయాసము, శ్లేష్మవ్యాధులు మొదలగువానినిగూడ నశింపజేయును.

మూడుతులములతాళకమును సామాన్యముగ చూర్ణించి రెండు పెద్దమూకుళ్ళయందుంచి చిన్నమంటయందు సుమారుమూడుగంటలువండి తీసినయెడల సిందూరించియుండును. అడుగుపాత్రఎఱ్ఱగనగువఱకు మంటవేయనక్కరలేదు. శ్వేతాభ్రకపు రేకులమధ్యయందు 1-2 తులములతాళకపుచూర్ణమునుంచి మట్టిపూసినగుడ్డలతో 1-2 అంగుళములదళసరిగ చుట్టి 7-8 పిడకలతోపుటముచేసినయెడల చక్కగ సిందూరించును. లేక ఈసంపుటమును, క్రిందస్పిరిట్ దీపముంచుటకువీలుగనుండునట్లు ఎత్తుగనుంచి క్రిందస్పిరిట్ దీపమును సుమారుఅరగంటఉంచినచో ఎఱ్ఱగసిందూరించును. రెండు శ్వేతాభ్రకపురేకులమధ్యయందు సుమారుపావుతులముతాళకపుచూర్ణమునుంచి మట్టిపూయుట మొదలగువానినిచేయకుండగనే చక్కని నిప్పులుకలకుంపటియందుంచినచో రెండుమూడునిమిషములకే చక్కగసిందూరించును. ఈవిధానమునందు సిందూరించుచున్నసంగతి అద్దములోనుండివలె పైఅభ్రకపురేకునుండి మనకుతెలియుచునేయుండును. సిందూరించినవెంటనే తీయవలయును. కొన్నిసౌకర్యములనిమిత్తము పైఅభ్రకపురేకుమీద కొందఱు నీళ్ళుపోసినచెంబునుంచెదరు. మధ్యమధ్యచెంబునుతీసి చూచుచుండినచో సిందూరించుచున్నసంగతి తెలియుచుండును. ఏవిధానమునందుగాని వేడిమియొక్కకొద్దిభేదముచేకూడ రంగునందు భేదముకలుగుచుండును. భస్మప్రకాశికద్వితీయ ముద్రణమునుచూచినచో ఇంకనుకొన్నివివరములు తెలియగలవు.

రసేంద్రాదిలేపము.

శ్లో॥ రసేన్ద్రేణ సమాయుక్తో రసో ధత్తూరపత్రజః। తామ్బూలీపత్రతో వాఽసి లేపాద్దుర్నామవినాశనః ॥1॥

అ॥ పాదరసమును ఉమ్మెత్తాకులరసముతోగాని తామలపాకులరసముతోగాని కలిపి నూరి శిరస్సునకుపూసినచో పేలు నశించును.

తులసియాకునుగాని ఉమ్మెత్తాకులనుగాని తామలపాకులనుగాని మెత్తగానూరి అందు రెండుమూడుతులములపాదరసమునువేసి నూరి శిరస్సునందు వెంట్రుకలమొదళ్ళయందంతటను బాగుగపూసి శిరస్సునకుబట్టనుకట్టిఆబట్టలోకూడ వెంట్రుకలనుముడివేయవలెను. ఇట్లు రాత్రిపరుండునప్పుడుచేసి మరునాడుఉదయమున విప్పిచూచినచో పేలును, ఈళ్ళును చచ్చిఉండును. ఉదయమున అభ్యంగనము చేయావలయును. ఉమ్మెత్తాకులో నూరికట్టినయెడల వకఝామముమాత్రమేఉంచి పిదప తీసివేసి అభ్యంగనముచేయవలెను.

వేపాకు మిరియాలు వీనియందుఆవుపాలను నువ్వులనూనెను పోయుచు మెత్తగ నూరి శిరస్సునకుపట్టించి 30-40 నిమిషములుంచి నెత్తిమీద నీళ్ళు ధారగాపోయుచు వెంట్రుకలను దువ్వవలయును. పేలుచచ్చి బయటికివచ్చును. మరునాడుమరల ఇట్లు చేసినచో ఈళ్లుకూడచచ్చును.

స్వల్పరసోనపిండము

శ్లో॥ పలమర్ధపలం చైవ రసోనస్య సుకుట్టితమ్। హిఙ్గుజీరకసిన్ధూత్థసౌవర్చలకటుత్రికైః ॥1॥ చూర్ణితైర్మాషకోన్మానైరవచూర్ణ్య విలోడితమ్। యథాగ్ని భక్షితం ప్రాతరుబుకాథానుపానతః ॥2॥ దినేదినే ప్రయోక్తవ్యం మాసమేకం నిరన్తరమ్। వాతరోగం నిహన్త్యాశు హ్యర్దితం సాపతన్త్రికమ్ ॥3॥ ఏకాఙ్గరోగిణే చైవ తథా సర్వాఙ్గరోగిణే। ఊరుస్తమ్భే చ గృధ్రస్యాం క్రిమిదోషే విశేషతః। కటీపృష్ఠామయం హన్యాదుదరం చ వినాశయేత్ ॥4॥

అ॥ ఒకటిన్నరపలము వెల్లుల్లిని మెత్తగదంచి ఇంగువ జీలకర్ర సైంధవలవణము సౌవర్చలలవణము త్రికటుకములు వీటియొక్కచూర్ణములను ఒక్కొక్క మాషముచొప్పున కలపవలయును. జాఠరాగ్నిననుసరించి తగుమోతాదును, ఆముదపువేళ్ళకషాయముతో ఒకమాసమురోజులు వరుసగ ప్రతిదినమున ఉదయమునందు సేవించినచో వాతవ్యాధులు, అర్దితము, అపతంత్రకము, ఏకాంగరోగము, సర్వాంగరోగము, ఊరుస్తంభము, గృధ్రసి, క్రిమిదోషము, కటివ్యాధులు, పృష్ఠవ్యాధులు, ఉదరవ్యాధులు వీనిని నశింపజేయును.

లోమశాతనవిధి

శ్లో॥ హరితాలచూర్ణకణికాలేపాత్తప్తేన వారిణా। నిపతన్తి లోమనిచయాః కౌతుకమిదమద్భుతం మన్యే ॥1॥

అ॥ పిండతాళకమునుచూర్ణించి నూరి కణికలుచేసి వేడినీటితోఅరగతీసి పూసినచో వెంట్రుకలు ఊడిపోవును. సంతోషమును ఆశ్చర్యమును కలుగును.

శుక్రస్రావనివారణము.

శ్లో॥ స్వప్నే శుక్రచ్యుతిర్నస్యాద్యది ఖాదేద్యాత్సురప్రియామ్ ।
నకర్పూరాహిఫేనస్య సేవనం చ తదగ్రకృత్॥ 1 ॥

అ॥ మద్యమునుగాని పచ్చకర్పూరముతోకూడిన నల్లమందునుగాని సేవించినచో స్వప్నమందు శుక్లనష్టము కలుగనేరదు.

శ్లీపదారిలోహము.

శ్లో॥ హరీతక్యా విభీతస్య ధాత్ర్యాశ్చూర్ణం సుచూర్ణితమ్ ।
షట్పలప్రమాణేన గ్రాహ్యమేవ హితైషిణా॥ 1 ॥ తోలద్వయం కాన్తలోహచూర్ణం తద్వచ్ఛిలాజతు । కృత్వైకత్ర సమస్తేషు త్రిఫలాక్వాథభావనా ॥ 2 ॥ శ్లీపదాద్యగదధ్వంసీ సర్వవ్యాధివినాశకః । శ్లీపదారితి ఖ్యాతో లోహో మునిభిరర్చితః॥ 3 ॥

అ॥ కరక్కాయ తానిక్కాయ ఉసిరికపప్పు వీనియొక్కచూర్ణమును ఆరుతులములుగను, కాంతలోహభస్మను రెండుతులములుగను, శిలాజిత్తును రెండుతులములుగను గ్రహించి కలిపి త్రిఫలారసముతో భావనచేయవలయును. మునీశ్వరులచే పూజింపబడిన శ్లీపదారిలోహము బోదకాలు మొదలగువ్యాధులను, సమస్తవ్యాధులను నశింపజేయును.

—* అనుబంధములు *—

అజమోదార్కము (వామ్‌వాటర్)

వామునుఒకవీసెగను, సైంధవలవణము లవంగాలు చవ్యము మోడి సన్నరాష్ట్రము దుంపరాష్ట్రము శుంఠి పిప్పళ్లు మిరియాలు నాగకేసరములు వీనిని ప్రత్యేకముగ అరవీసతులములుగను గ్రహించి అర్కయంత్రమునందువేసి ద్రవ్యసముదాయమునకు నాలుగురెట్లనీళ్లనుపోసి ఒకరోజునాననిచ్చి మరునాడు క్రమప్రకారము ద్రావకమును తీయవలయును.

యంత్రముపైనపోసిననీళ్లు కొద్దిగ వెచ్చబడినవెంటనె మరల చన్నీళ్ళనుపోయుచుండవలయును. తయారుఅయిన ద్రావకమునందు వాము మొదలగుద్రవ్యములను పైవిధమునవేసి మరల ద్రావకమునుతీసినచో గుణవత్తరముగనుండును.

గుణములు—అజీర్ణము, కడుపునొప్పి, విరేచనములు, ప్రేగులుఅరచుట, విషూచి (కలరా) మొదలగువానియందు 1 తు॥ మొదలు 3 తు॥ వఱకు సమానమగు నీటితోకలిపి సేవింపవలయును.

ఆవాలు, గింజలతోకూడిన ఎండుమిరపకాయలు మొదలగువానినికూడ సందర్భానుసారముగచేర్చి ద్రావకమునుతీసి కలరా మొదలగు వ్యాధులయందు కొందఱు ప్రత్యేకముగ వాడెదరు.

జంబీరాదిరసాయనము (జంబీరాదిపానకము)

నిమ్మకాయలరసము, అల్లపురసము, పంచదార వీనిని సమభాగములుగ గ్రహించి కలిపి తేనెపాకముగ కాచవలయును.

మాదీఫలరసాయనము (స్వల్పము)

మాదీఫలములు నిమ్మకాయలు దబ్బకాయలు అల్లము వీనియొక్కరసములను సమభాగములుగను, పంచదారను రససముదాయమునకు సగముగను, తేనెను పంచదారకు మూడవవంతుగను గ్రహించి కలిపి పాకముచేయవలయును.

మాదీఫలరసాయనము (మధ్యమము)

మాదీఫలములు నిమ్మకాయలు నారింజకాయలు అల్లము దబ్బకాయలు దానిమ్మగింజలు ఉసిరికపండ్లు వీనియొక్కరసములను సమభాగములుగను, పంచదారను రససముదాయమునకు మూడవవంతుగను, తేనెను పంచదారకుసగముగను గ్రహించి కలిపి పాకమును చేయవలయును.

మాదీఫలరసాయనము (ఉత్తమము)

మాదీఫలములు నారింజకాయలు నిమ్మకాయలు అల్లము దానిమ్మగింజలు దబ్బకాయలు ఉసిరికపండ్లు వీనియొక్కరసములు, ధనియాలు [illegible] వీనియొక్క కషాయములు వీనినన్నిటిని సమభాగములుగను, పంచదారను ద్రవసముదాయమునకు సగముగను, తేనెను పంచదారకు మూడవవంతుగను గ్రహించి కలిపి పాకముచేయవలెను.

తేనెను కొందఱు తగ్గించివేయుదురు. కొందఱు వెయ్యరు.

ఈ నాలుగును క్రమముగ ఒకదానికంటె ఒకటి గుణవత్తరముగ నుండును.

ఈనాలుగురసాయనములయొక్క గుణములు—సమస్తపైత్యవ్యాధులు, అగ్నిమాంద్యము, అరుచి, నోటిపూత, అజీర్ణము, నోటనీళ్ళూరుట, కడుపులోమంట, పుల్లనిత్రేణుపులు, తలతిరుగుట, వాంతి, వేడిమి, దద్దుర్లు, తాపము, దప్పిక, రక్తదోషములు, యకృద్వ్యాధులు మొదలగువానిని పోగొట్టును, గర్భిణీస్త్రీలకుకలుగు అన్నిలక్షణములను పైనచెప్పినవ్యాధులను పోగొట్టుటయేగాక సుఖప్రసవమును, ఆరోగ్యసంతానమునుకూడ కలిగించును.

మోతాదు —రసాయనముయొక్క చిక్కదనమనుసరించి ½ తు॥ మొదలు 2తు॥ వరకు. నీటిని సమానముగగాని రెట్టింపుగాగాని కలిపి సేవింపవలయును. చిక్కదనము హెచ్చుగానున్నకొలదియు ఎక్కువనీటినికలపవలయును.

నిమ్మకాయలు మొదలగువానియొక్క పైచర్మము మొదలగువానిని తీసివేసియే రసమును పిండవలయును. రసమునందుగింజలుపడినచో వానిని తీసివేయవలయును. చర్మముతోకూడ పిండినచో రసాయనమునము కొద్దిగచేదుగ నుండును. మాదీఫలమునుండి రసము రానిచో లోపలనున్నగుజ్జునే వేయవలయును. ఈరసములు పుల్లనివగుటచే ఇతరపాత్రలయందు పోసినచో కిలుముసంభవించును. కాన మట్టిముండయందేపోసి కాచవలయును. రసములను, పంచదారనుకలిపి ఒకరోజుఉంచి కాచవలయును. కొద్దిమంటయందు రోజునకు ఒకఝాముచొప్పున కాచుచు మెల్లిగతయారుచేయవలయును.

సగముకాగినపిదప వడపోయవలయును. మూడువంతులుకాగినపిదప తేనెను వేయవలెను. తేనెనువేసినపిదప కాచగూడదుగావున తయారై చల్లారినపిదపనే తేనెను కలపవలయునని కొందఱు చెప్పుదురు. వ్రేళ్ళతోనొక్కిచూచినచో కొద్దిగజిగురుగనుండగనే (కొద్దిగతీగలుసాగగనే) పాకమువచ్చినట్లు [illegible]ంపవలయును. చల్లారినపిదప గట్టిపడునుగాన బాగుగలేతపాకముగనుండగనే దింపవలయును. పాకముతప్పినపైపలచగనున్నచో చాలరోజులునిలవయుండదు. తయారై చల్లారినపిదప తేనెవలెచిక్కగనుండవలెను.

పంచతిక్తపానకము.

[illegible] ముస్తా పర్పటకోఽమృతా ॥

[illegible] కరోహిణి [illegible]ంగగడ్డలు పర్పాటకము తిప్పతీగ ఈఅయిదింటి[illegible] చేయు[illegible] పానకము పంచతిక్తపానకమని చెప్పబడును.

[illegible] శాభివృద్ధి[illegible] ఈవస్తువులతో వేపచెక్కను చేదుపొట్లను కూడ [illegible]

[illegible]కము (ప్లేగుజ్వరము మొదలగువానికి)

[illegible] చ ముస్తా చైవాఽథ లోహితమ్ ।
నిమ్బత్వక్పర్పటం తిక్తా[illegible]లావృషాః । కిరాతాదిరయం శ్లేష్మస్ర
ర్వజ్వరహారస్మృతః ॥

[illegible]లు రక్తచందనము వేపచెక్క పర్పాటకము [illegible] అడ్డసరము వీనితో పానకమును తయారుచేయ[illegible]కము సమస్తజ్వరములను నశింపజేయును.

ఈరెండు పానకములను తయారు చేయువిధానము — ద్రవ్యములను సమభాగము[illegible]ముగ నలియగొట్టి ద్రవ్యసముదాయమునకు ఎనిమిదిరెట్లునీళ్ళుపోసి నాలగవవంతుమిగులునట్లుకాచి కషాయమునకు నాలుగవవంతుపంచదారను కలిపి తేనెపాకముగాకాచి దించవలయును. వ్రేళ్ళతోనొక్కిచూచినచో జిగురుగ కొద్దిగ తీగపాకమువచ్చినతోడనే (లేతపాకముగనుండగనే) దించవలయును. చల్లారినపిదప తేనెవలెగట్టిపడును. తేనెవలెగట్టిపడనిచో మఱల కొద్దిగకాచవలయును,

ఈరెండింటి యొక్కగుణములు — పురాణజ్వరములు, జీర్ణజ్వరములు, విషజ్వరములు, శీతజ్వరములు, ప్లీహవ్యాధులు, యకృద్వ్యాధులు, స్ఫోటకము, అరుచి, అగ్నిమాంద్యము, నోటిపూత, ప్లేగు మొదలగువానిని నశింపజేయును. రక్తశుద్ధిని చేయును, మలబంధమునుపోగొట్టి బాగుగవిరేచనమును చేయును.

ఈజ్వరములు పిత్త (వేడి) ప్రధానములయినప్పుడే ఇవి బాగుగపనిచేయును. శ్లేష్మప్రధానములయినఎడల బాగుగపనిచేయజాలవు.

మోతాదు — $\frac{1}{2}$ తు॥ మొదలు 2 తు॥ వరకు. రెట్టింపునీటితోగాని [illegible]ద్రవములతోగాని కలిపి సేవింపవలయును.

కిరాతారిష్టము.

ఈరెండు పానకములలో ఏపానకముయొక్కగాని వస్తువులనుగ్రహించి కషాయముకాచి అరిష్టవిధానముగ చేయవలయును. ఇది కిరాతారిష్టమని చెప్పబడును. పైన చెప్పబడినవ్యాధులు వాతప్రధానము[illegible]గాని శ్లేష్మప్రధానములుగాని అయినప్పుడు ఈకిరాతారిష్టము చక్కగపనిచేయును.

యవాన్యర్కము (సోప్ వాటర్)

సోపును 1 వీశగను, పాలసుగంధి యష్టిమధుకము మంచిగంధము వట్టివేళ్లు వీని $7\frac{1}{2}$ తు॥ చొప్పునను గ్రహించి అర్కయంత్రమునందుంచి నాలుగురెట్లునీళ్ళను పోసి వాము వాటరువలె తీయవలయును.

గుణములు — 2 తు॥ మొదలు 3 తు॥ వరకు సమానముగ నీటితోకలిపి సేవించినచో మేహవ్యాధులు, అగ్నిమాంద్యము, నోటిపూత, శుక్లనష్టము, రక్తదోషములు, ప్రదరములు, ఉదుకు, తాపము, దప్పిక మొదలగువానిని నశింపజేయును.

శంఖద్రావకము.

12 తు॥ సూరేకారము, 6 తు॥ పటిక, 6 తు॥ సైంధవలవణము, 12 తు॥ అన్నభేది, 4 తు॥ మైలతుత్తము, 4 తు॥ సాముద్రలవణము (ఉప్పు), 2 తు॥ నవాసారము, 2 తు॥ వెలిగారము, 2 తు॥ పూనీరము (చవిటిమన్నువలెనుండు లవణభేదము) వీనిని ఏకముచేసిదంచినచో ముద్దవలెనగును. దీనిని తిర్యక్పాతనయంత్రమందుంచి శంఖద్రావకమునుతీయవలయును. మూతిసన్నముగను మధ్యభాగములావుగను నుండు ఒకకుండయందు ఈముద్దవేసి ఈకుండతోసమానమగు ఇంకొకకుండను పైనబోర్లించి దృఢముగాసంధిబంధనముచేసి ఒకరోజుఆరనిచ్చి మందుకలకుండపొయ్యిమీదఉండునట్లును, రెండవకుండప్రక్కను ఉండునట్లును పెట్టవలయును. రెండవకుండయొక్కప్రక్కభాగమున మధ్యగా చీపురుపుడకపట్టునంత సన్నరంధ్రమును మొదటనేచేయవలయును. ఈరంధ్రము సరిగాక్రిందవుండునట్లును, ద్రావకము వెంటనేక్రిందకుజారునట్లును ఈసంపుటమును ఉంచి ఈరంధ్రమునకుక్రింద మూతివెడల్పుగలసీసానుగాని అద్దపుగరాటాపెట్టినసీసానుగాని ఉంచి మందుకుండక్రింద మంటవేయుచు రెండవకుండమీద తడిగుడ్డలచే ద్రావకమునందునీళ్ళుపడకుండ చల్లదనమునుకలుగజేయుచుండినచో ఆరంధ్రముగుండ శంఖద్రావకము బొట్లుబొట్లుగా క్రిందసీసాలోపడును. పచ్చగనుండును. క్రిందసీసాను, ఒకపాత్రయందునీళ్ళుపోసి యందుంచవలయును. ద్రావకముపడుటమానగనే అగ్నినిచల్లార్పవలయును. మొదటవేసినమందు, ద్రవమునశించుటచే ముద్దగగట్టిపడి కుండకు అంటుకొని ఉండును, తయారైనశంఖద్రావకమును సీసాయందుపోసి గాజుమూతపెట్టవలయును. బిలుగబెండునుమూతబెట్టినయెడల ద్రావకముయొక్కఘాటుచే ముక్కముక్కలుగనశించి ద్రావకములోపడుచు మూతపారించిపోవును.

మోతాదు — 5 మొదలు 8 చుక్కలవరకు. వాము మొదలగుకషాయములనుగాని నీటినిగాని రెండుమూడుతులములుగ్రహించి యందు కలిపి సేవింపవలయును. అయా

ద్రావకములతోకూడ కలిపి సేవింపవచ్చును.

గుణములు—శూల, అజీర్ణము, కడుపుబ్బరము, ప్లీహాభివృద్ధి, యకృద్వ్యాధులు మొదలగువానియందు సేవింపవలయును. పైనపూసినచో తామరను, తేలు పాము ఎలుక మొదలగువానివిషమును నశింపజేయును.

త్రివృత్ (తెగడ) చూర్ణము.

తెగడను చిన్నముక్కలుగనరికి దంచి మెత్తగనుండునట్లు వస్త్రకాళితముచేసి $\frac{1}{4}$ తు॥ మొదలు $\frac{1}{2}$ తు॥ వరకు ఉదయమున సమానమగు పంచదారతోగాని బెల్లముతోగాని కలిపి వేడినీటియందుకలిపి సేవింపవలయును. లేక తిని వేడినీటిని త్రాగవలయును. లేక కేవలముగ వేడినీటియందుగాని కాఫీయందుగాని కలిపి సేవింపవచ్చును. సేవించినపరిమాణమునుబట్టి 2 మొదలు 8 వరకు విరేచనములను చేయును. వికారము నెంతమాత్రమును కలుగచేయదు. అనవసరమైన విరేచనములనధికముగ కలుగచేయదు. విరేచనములైనపిదప బలహీనతను కలిగించదు. జ్వరము మొదలగు వ్యాధులయందుగూడ సుఖవిరేచనము నిమిత్తము కొద్దిమోతాదుగ నుపయోగింపవచ్చును. సుఖవిరేచనము నిమిత్తము అనుపానచూర్ణముగ ఆయామందులతో కలిపి వాడవచ్చును. ఆయాద్రావకములతో కలిపికూడ వాడవచ్చును. విరేచనములను చేయువానిలో కెల్ల తెగడయొక్కటి శ్రేష్ఠమైనది.

స్ఫటికాదిచూర్ణము.

పటిక కాచు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి పైకి ఉపయోగించినచో ఇగుళ్ళుబ్బుట, చీముకారుట, రక్తము స్రవించుట, దంతములపోటు, దంతములుకదులుట మొదలగువానిని నశింపజేయును. దుర్మాంసమునుకోసి వ్రణములను మాన్పును. నోటిపూతను తగ్గించును. తేనెయందుకలిపి పట్టించినచో కొండనాలుకను తగ్గించును.

ఖదిరాదిచూర్ణ

చంద్రకరకాయబెరళ్ళు బాదముబెరళ్లు దాసెనచెక్క మాచికాయలు తుంగగడ్డలు మంచిగంధము లవంగములు చలవమిరియాలు వీనిని ఒక్కొక్కతులము చొప్పున గ్రహించి చూర్ణముచేసి ఒకతులము ముద్దహారతికర్పూరమును కలిపి ఉపయోగించినచో దంతములనుండి చీముకారుట, రక్తముకారుట, దంతములుకదులుట, నోటిదుర్గంధము, ఇగుళ్లవాపు మొదలగువానిని పోగొట్టును.

బబ్బూల్యాదిచూర్ణము.

తుమ్మపట్ట బొగడపట్ట బాదముబెరళ్ళు మాచికాయలు జాజికాయలు పోకచెక్కలు వీనియొక్క కాల్చినమసిని ప్రత్యేకముగ ఒక్కొక్కభాగముగను, ముద్దహారతికర్పూరమును ఒకభాగముగను గ్రహించి చూర్ణించి ఉపయోగించినచో సమస్త దంతవ్యాధులను పోగొట్టును.

వార్తాకాదిచూర్ణము.

వంకాయచెట్టుమసి నేలములగమసి కందిచెట్టుమసి తుమ్మబొగ్గులు దాసెన

చెక్క ఏలకులు బొగడచెక్క చలవమిరియాలు మంచిగంధము ముద్దహారతికర్పూరము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఉపయోగించినచో సమస్తదంతవ్యాధులను పోగొట్టును. ముఖ్యముగా క్రిమిదంతమును పిప్పిపన్నును పోగొట్టును.

వాకుచీచూర్ణము.

బావంచవిత్తులను దంచి మెత్తగనుండునట్లు వస్త్రకాళితముచేసి వెన్న గొబ్బరినూనె మొదలగువానితో కలిపి పూసినచో గజ్జి, దురద, పరుపులు, పుండ్లు మొదలగు వానిని నశింపజేయును. వ్రణములమీదచల్లినచో వానిని మాన్పును. దుర్మాంసమును కూడ పోగొట్టును. చంటిపిల్లలకు కూడ పైవ్యాధులయందుపయోగింపవచ్చును.

అమృతామలకతైలము.

తిప్పతీగ మంచిగంధము మంజిష్ఠి శీకాయ తుంగగడ్డలు కచ్చూరాలు వట్టివేళ్లు అతిమధురము పాలసుగంధి చెంగల్వకోష్టు ఎర్రచందనము మానుపసుపు కటుకరోహిణి లొద్దుగచెక్క పరువేరు బూరుగచెక్క పల్లేరు మర్రిచెక్క వీనిని సమభాగములుగ గ్రహించి నాలుగురెట్లునీటియందు నాలగవవంతు మిగులునట్లు కాచి ఆకషాయమునకు నాలుగవవంతునూనెను కలిపి నూనెకు నాలుగవవంతు పైనచెప్పబడిన ద్రవ్యములయొక్క చూర్ణమొత్తమును కల్కముగచేర్చి ఉసిరికపండ్లు కలబంద పిల్లిపీచర బూడిదగుమ్మడికాయ తామరదుంప అరటిదుంప పొన్నగంటికూర గుంటగలగర నేలఉసిరిక అల్లము నిమ్మకాయలు కలువదుంప మొగలిచళ్ళు వీనియొక్క రసములను గొబ్బరికాయనీళ్ళను, ఆవుపాలను, సన్నముమీదతేటను, మజ్జిగతేటను పోయుచు తైలమునుతయారుచేసి దింపుటకు పదినిమిషములకుపూర్వము కచ్చూరాలు వట్టివేళ్లు బావంచాలు పచ్చాకు జటామాంసి మంచిగంధము మొదలగువానిని సుగంధద్రవ్యములుగ వేసి తయారయినవెంటనే వడపోసి జాగ్రతచేయవలయును.

గుణము—రోజునకు 1-2 సారులు శిరస్సునకుమర్దించుచుండినచో తలపోటు, తలనొప్పి, కళ్ళుమంటలు, తలతిరుగుట, మూర్ఛ, కళ్ళుఎర్రగనుండుట, కళ్ళునీరుకారుట, నిద్రపట్టకపోవుట, అపస్మారము, జ్ఞాపకశక్తిలేకపోవుట, వెంట్రుకలు ఊడిపోవుట, తలయందలిచుండు, మెదడుయొక్క బలహీనత, పార్శ్వశూల మొదలగు వ్యాధులను పోగొట్టును. శిరస్సు, నేత్రములు, మెదడు వీనిసంబంధమైన సమస్తవ్యాధులను పోగొట్టును. వెంట్రుకలను పచ్చవలె పెంచును. కాళ్ళుమంటలుగనుండినచో కాళ్ళకుకూడమర్దనచేయవచ్చును.

మొదటకొన్నిరసములనుపోసి అవికొంతవరకు ఇగిరినతరువాత మరలకొన్ని రసములను పోయుచు నిట్లు మెల్లిగ తయారుచేయవలయును.

ఆముదయోగము (సవాయిజాతికి)

20 తు॥ ఆముదము, 40 తు॥ స్వర్ణక్షీరి (బ్రహ్మదండి) రసము, 20 తు॥ కోడిశరపురసము, 20 తు॥ హంసపాదిరసము, 5 తు॥ జీడిగింజలు, $2\frac{1}{2}$ తు॥ ఇంగిలీకము వీనిని కలిపి ఆముదము మిగులునట్లు కాచి వడపోసి జాగ్రతచేయవలయును.

గుణములు—పొక్కు, చిడప, మచ్చ మొదలగు సమస్తసవాయివ్యాధులను

పోగొట్టును. 1-2 విరేచనములను చేయును.

మోతాదు—1-2 తులములను రట్టింపుగోరువెచ్చనినీటితో కలిపి ఉదయమున మాత్రమే సేవింపవలయును. వారమురోజులు అగుచు మరల వారమురోజులు సేవించుచుండవలయును.

పథ్యము—గోంగూర, మజ్జిగ, పాలు మొదలగువానిని విసర్జింపవలయును.

భృంగామలకతైలము.

కరక్కాయలు తానికాయలు కటుకరోహిణి తుంగగడ్డలు పాలసుగంధి మంజిష్టి దాసెనచెక్క చెంగల్వకోష్టు ప్రమానుపసుపు నేరేడుచెక్క వీనిని సమభాగములుగ గ్రహించి నాలుగురెట్లునీటియందు నాలుగవవంతుమిగులునట్లుకాచి నూనెను అకషాయమునకు నాలుగవవంతుగను, జీడిగింజలు త్రిఫలములు మామిడిపప్పు కాసీసము లోహచూర్ణము వీనియొక్క కల్కమును నూనెకునాలుగవవంతుగను చేర్చి గుంటగలగర ఉసిరికాయలు తులసియాకు నీలిఆకు జపా (మందార) పుష్పములు కలువదుంప వీనిరసములను పోయుచు తయారుచేసి దింపుటకుపదినిమిషములపూర్వమందు జటామాంసి వట్టివేళ్ళు అగరుచెక్క పచ్చాకు కచ్చూరాలు మొదలగువానిని సుగంధద్రవ్యములుగ చేర్చి తయారైనవెంటనే వడపోసి జాగ్రతచేయవలయును.

గుణములు—సమస్తమైనశిరోవ్యాధులు, నేత్రవ్యాధులు, కర్ణవ్యాధులు, పెండువ్యాధులు, వెంట్రుకలు ఊడిపోవుట, పేనుకొరుకుట, బట్టతల మొదలగువానిని పోగొట్టును.

ప్రధానముగ వెంట్రుకలను నలుపుకలుగజేయును.

అశోకవటి.

అశోక (నరమామిడి) పట్టను నాలుగురెట్లనీటియందు నాలగవంతుమిగులునట్లుగ కాచి వడపోసి మరలఆకషాయమును, చిక్కపడిముద్దవలెనగువరకుకాచి అముద్దను గ్రహించి బటాణీగింజలకంటె కొద్దిగపెద్దవిగనుండునట్లు మాత్రలనుజేయవలయును. ముద్ద మాత్రయగుటకుతిగినట్లులేనిరెడల ఎండయందుంచి అరపెట్టవలయును. లేక అశోకపట్టచూర్ణమునుగాని అయాచూర్ణములనుగాని కొద్దిగకలిపి మాత్రలుచేయవలెను.

గుణములు—నువ్వులు నల్లఉలవలు మొదలగువానికషాయముతో సేవించినచో ఋతుబంధము ఋతుదోషము ఋతుశూల మొదలగువానిని,మంచిగంధము అరచెక్క మ్రిచెక్క మొదలగువానికషాయముతో సేవించినచో శ్వేతప్రదరము రక్తప్రదరము మొదలగువానిని నశింపజేయును. అయాఅనుపానములతో సమస్తఋతుదోషములను పోగొట్టును. గర్భాశయమునకు బలముచేయును. గర్భాశయసంబంధమైన సమస్తవ్యాధులను పోగొట్టి సంతానమునిచ్చును.

త్రివృల్లేహము.

ఒకవీసెడుపంచదారనుపాకముపట్టి అందు 30 తు॥ తెగడచూర్ణమును, 15 తు॥ శుంఠిచూర్ణమును వేసి కలిపి చల్లారినపిదప 20 తు॥ తేనెనుకలిపి జాగ్రతచేయవలెను.

త్రివృల్లేహము.

రెండువీసెలపంచదారనుపాకముచేసి అందు 60 తు॥ తెగడచూర్ణము, 30 తు॥ గుంటగలగరాకుచూర్ణము, 15 తు॥ పిప్పళ్ళచూర్ణము, $\frac{1}{2}$ వీశనెయ్యి వీనినివేసి తయారుచేసి చల్లారినపిదప 30 తు॥ తేనెనుకలిపి జాగ్రతచేయవలయును.

త్రివృల్లేహము.

రెండువీసెలుపంచదారనుపాకముచేసి అందు 30 తు॥ తెగడచూర్ణము, 30 తు॥ కరక్కాయచూర్ణము, 20 తు॥ శుంఠిచూర్ణము, 30 తు॥ ద్రాక్షపండ్లు,15తు॥కేలగుజ్జు వీనినివేసికలిపి $\frac{1}{2}$ వీశనెయ్యి, 1 తు॥ ఏలకులచూర్ణము, 2 తు॥ లవంగములచూర్ణము వీనిని చేర్చి చల్లారినపిదప 30 తు॥ తేనెనుకలిపి జాగ్రతచేయవలయును.

ఈమూడింటియొక్క గుణములు—అజీర్ణము, నంజు, రక్తదోషములు, మలబంధము, శూల, గుల్మము, పిత్తప్రకోపము, మొదలగువానిని నశింపజేయును. సుఖవిరేచనముచేయును.

మోతాదు—$\frac{1}{2}$ తు॥ మొదలు 2 తు॥ వరకు సేవించి కొద్దిగవేడినీళ్ళను త్రాగవలయును. 1 మొదలు 8 వరకు విరేచనములను జేయును.

బిల్వాదిలేహము.

శ్లో॥ తులా తు బిల్వమూలం స్యాత్తదర్ధం సరసీరుహమ్। ద్రోణ
ద్రోణార్ధసలిలమష్టభాగావశేషితమ్॥ 1 ॥ ఆర్ద్రికస్య రసప్రస్థం ప్రస్థార్ధం
బీజపూరకమ్। కార్పాసఫలసారం చ కపిత్థఫలసారకమ్॥ 2 ॥ ఏతేషాం
స్వరసం చైవ ప్రస్థార్ధం చ పృథక్పృథక్। తులార్ధశర్కరాయుక్తం స్నిగ్ధ
భాండే వినిక్షిపేత్॥ 3 ॥ త్రిజాతకం త్రికటుకం ధాన్యముస్తాయవానికాః।
జీరకద్వయసిద్ధార్థం మధుకం నాగకేసరమ్॥ 4 ॥ ప్రత్యేకం పలమాత్రం
తు సూక్ష్మచూర్ణాని కారయేత్। గోఘృతం కుడవార్ధం చ మాక్షికం
కుడవం తథా॥ 5॥ ధాన్యరాశౌ నిధాతవ్యం పక్షం వా మాసమేవ చ।
అనుపానవిశేషేణ యథారోగం ప్రయోజయేత్ ॥ 6 ॥ అరోచకం చ
వమనముద్గారం వహ్నిదీపనమ్। స్వయమాధ్మానహృచ్ఛూలశ్వాసకాసం
చ శూలజిత్ ॥ 7 ॥ ఊర్ధ్వవాతం తథా మేహం హిక్కాం పైత్యం చ
నాశయేత్। ఇతి బిల్వాదికో లేహశ్శస్యతే పరమౌషధమ్॥ 8 ॥

అ॥ నూరుపలముల మారేడువేళ్ళను, ఏబదిపలముల పద్మములను ఒకటిన్నరద్రోణమునీటియందు ఎనిమిదవవంతుమిగులునట్లు కాచి అందుఅల్లపురసమును ఒకప్రస్థముగను మాదీఫలరసము ప్రత్తికాయలరసము వెలగకాయలరసము వీనిని ఒక్కొక్క అర్ధప్రస్థముగను పోసి ఏబదిపలములపంచదారను కలిపి పాకముచేసి త్రిజాతములు త్రికటుకములు ధనియాలు తుంగగడ్డలు వరాసానివాము జీలకర్ర నల్లజీలకర్ర

సైంధవలవణము అతిమధురము నాగకేసరములు వీనియొక్క చూర్ణములను ఒక్కొక్క పలముగను, నేతిని రెండుపలములుగను, తేనెను నాలుగుపలములుగను కలిపి ధాన్య రాశియందు ఒకపక్షముగాని ఒకమాసముగాని ఉంచవలయును. రోగానుసారముగా అనుపానవిశేషములతో సేవించినయెడల అరోచకము, వాంతి, స్త్రీణువ్రణములు, కఫ జ్వరము, హృదయశూల, శ్వాస, కాస, శూల, ఊర్ధ్వవాతము, మేహము, ఎక్కిళ్లు, పైత్యము వీనిని నశింపజేయును. అగ్నిదీప్తినిచేయును. ఈబిల్వాదిలేహము శ్రేష్ఠమైనది. ప్రధానముగ వాంతినిబోగొట్టును. ప్రదరములు మొదలగువానినికూడ పోగొట్టును.

మదనకామేశ్వరీలేహము.

లవంగములు దాల్చినచెక్క అపపత్రి ఏలకులు మిరియాలు పిప్పళ్ళు జాజికాయ తక్కోలములు కచ్చూరాలు అతిమధురము తాలీసపత్రి చవ్యము జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ సన్నరాష్ట్రము కర్కాటకశృంగి వాయువిడంగములు గజపిప్పళ్లు వాము వీనిని ఒక్కొక్క తులముగను, మంచిగంధము నేలగుమ్మడి బూరుగబంక దూలగొండివిత్తులు నేలతాడి పిల్లిపీచర మినములు ముత్తవపులగము పల్లేరు పెన్నేరు భూశర్కరగడ్డ వీనిని రెండేసితులములుగను గ్రహించి చూర్ణముచేయవలయును. ఒకవీశెడు పంచదారను పాకముచేసి అందు ఆచూర్ణమునువేసి కలియత్రిప్పి దించి $\frac{1}{2}$ వీశ నెయ్యి, $\frac{1}{4}$ తు॥ బంగారుభస్మ, $\frac{1}{2}$ తు॥ వెండిభస్మ, $\frac{1}{2}$ తు॥ కాంతలోహభస్మ, $\frac{1}{2}$ తు॥ మంచిముత్యముల భస్మ, $\frac{1}{2}$ తు॥ పగడభస్మ, 1 తు॥ వంగభస్మ, 2 తు॥ నల్లమందు వీనిని కలిపి జాజికాయలు జాపత్రి పంపమపువ్వు ఏలకులు ద్రాక్షపండ్లు పచ్చకర్పూరము కస్తూరి వీనిని యుక్తినిబట్టిచేర్చి $\frac{1}{2}$ వీశ తేనెను కలిపి జాగ్రతచేయవలయును.

గుణములు:—మన్మథోద్రేకమును, ఉత్సాహమును, వీర్యవృద్ధిని కలిగించును. శుక్లనష్టము, శుక్లము పలచబడుట, శీఘ్రస్ఖలనము, బలహీనత, సమస్తశుక్రదోషములు, శ్వేతప్రదరము, రక్తప్రదరము మొదలగు వానిని నశింపజేయును.

మోతాదు—$\frac{1}{4}$ తు॥ మొదలు $\frac{1}{2}$ తు॥వరకు సాయంకాలముగాని రాత్రిపరుండు నప్పుడుగాని సేవించి వెచ్చని ఆవుపాలను త్రాగవలయును.

సాలామిశ్రిలేహము.

సాలామిశ్రి సఫేదామిశ్రి రూమ్యామస్తకి బూరుగబంక తుమ్మబంక కస్తూరిమల్లి పిల్లిపీచర పెన్నేరు నేలగుమ్మడి నేలతాడి భూచక్రగడ్డ అక్కలకర్ర జీలకర్ర రత్న పురుష అతిమధురము గసగసాలు పల్లేరుకాయలు మర్రివిత్తులు తంగేడువిత్తులు రావి విత్తులు మునగవిత్తులు గొబ్బివిత్తులు లవంగాలు దాల్చినచెక్క నాగకేసరములు చలవ మిరియాలు చవ్యము దూలగొండివిత్తులు షకాకోల్ మిశ్రి భోజదాన్ మిశ్రి బహమునే సుఫేద్ బహమునేసురఖ్ తోదర్ సుఫేద్ తోదర్ సురఖ్ ఉసిరికపప్పు వీనిని సమ భాగములుగ గ్రహించిచూర్ణముచేయవలయును. చూర్ణము మొత్తమునకు రెట్టింపు పంచ దారను పాకముపట్టి యందు ఈచూర్ణమునువేసి పంచదారను మూడవవంతు నేతిని కలిపి బాదముపప్పు జీడిపప్పు అక్రోట్ పిస్తా సారపప్పు జాజికాయలు మెత్తగనలియ గొట్టబడిన వీనిని, తవాక్షీరి ఏలకులు వేయించినగంజాయిఆకు చూర్ణముచేయబడిన

వీనిని, కిస్మిస్ పండ్లు ద్రాక్షపండ్లు జాపత్రి పంపమపువ్వు పచ్చకర్పూరము కస్తూరి వీనిని యుక్తినిబట్టి క్రమముగకలిపి పంచదారను నాలగవవంతు తేనెను కలిపి జాగ్రత చేయవలయును.

గుణములు:— వీర్యవృద్ధిని వీర్యస్తంభనమును చేయును. వీర్యమును చిక్కపర చును. శీఘ్రస్ఖలనము, వీర్యనష్టము, నడుమునొప్పి, కాళ్లులాగుట, ఉత్సాహములేక పోవుట, బలహీనము వీనిని తగ్గించును. సంభోగశక్తిని హెచ్చించును. సంతానము నిచ్చును. శ్వేతప్రదరము, రక్తప్రదరము, సెగ మొదలగువానినికూడ నశింపజేయును.

మోతాదు:— $\frac{1}{4}$ తు॥ మొదలు $\frac{1}{2}$ తు॥ వరకు పాలుమొదలగు అనుపానము లతో ఉదయమునను సాయంకాలమునను సేవింపవలయును.

పంచదారయందు ఆవుపాలనుపోసి పాకముపట్టవలెను.

ఖండార్ద్రికము (అల్లపుమురబ్బా)

శ్లో॥ కటుభద్రం ప్రస్థమేకం సంవిధాయ చ నిస్తుషమ్ । ప్రస్థార్ధం నిమ్బనీరం చ ప్రస్థమేకం ఘృతం తథా ॥ 1 ॥ సర్వమేతత్సమాలోడ్య మన్దవహ్నౌ చ సాధయేత్ । గ్రన్థికం జీరకం చైవ ధాన్యకం ధాత్రి కేసరమ్ ॥ 2 ॥ ప్రత్యేకం కర్షకం చైవ సూక్ష్మచూర్ణాని కారయేత్ । ద్విప్రస్థం శర్కరాం చైవ ప్రస్థార్ధం మాక్షికం తథా ॥ 3 ॥ సర్వ ఏతే సమాక్షిప్య కర్షమాత్రం తు భక్షయేత్ । సర్వపైత్యవినాశం చ సర్వ మేహవినాశనమ్ ॥ 4 ॥ అపస్మారం భ్రమం మూర్ఛాం నిహన్త్యాశు న సంశయః । అయం ఖండార్ద్రికోనామ అశ్వినీదేవభాషితః॥ 5 ॥

అ॥ ఒకప్రస్థము అల్లమును గ్రహించి పైపొట్టుతీసివేసి అర్ధప్రస్థము నిమ్మకాయరస మును, ఒకప్రస్థము నేతిని కలిపి చిన్నమంటయందుఉడికించి మోడి జీలకర్ర ధని యాలు ఉసిరికపప్పు నాగకేసరములు వీనియొక్కచూర్ణములను ఒక్కొక్కకర్షముగను పంచదారను రెండుప్రస్థములుగను, తేనెను అర్ధప్రస్థముగను కలపవలయును. దీనిని కర్షప్రమాణముగ సేవించినచో సమస్తపైత్యములు, సమస్తమేహములు, అపస్మారము, భ్రమ, మూర్ఛ వీనిని వెంటనేనిశ్చయముగా నశింపజేయును. ఈఖండార్ద్రికము అశ్వి నిదేవతలచే చెప్పబడినది.

అల్లపుముక్కలను మొదటనిమ్మకాయరసమందుఉడికించి పిదప నేతినిపోసి మరలఉడికించి కొద్దిగవేయించి పంచదారనులేతపాకముపట్టి యందు ఆఅల్లపుముక్క లను, చూర్ణములను వేసికలియత్రిప్పి చల్లారినపిదప తేనెనువేయవలయును.

చూర్ణములను కొందరు వేయుటలేదు.

గంధకరసాయనము

శ్లో॥ శుద్ధో బలిర్గోపయసా విభావ్య తతశ్చతుర్జాతగుడూచికాద్యైః । పథ్యాక్షధాత్ర్యౌషధభృఙ్గరాజైర్భావ్యోఽష్టవారం పృథగార్ద్రకేణ ॥1॥

సిద్ధే సితాం యోజయ తుల్యభాగాం రసాయనం గన్ధకసంజ్ఞకం స్యాత్ ।
కర్షోన్మితం సేవితమేతి మర్త్యో వీర్యం చ వృద్ధం దృఢదేహవహ్నిమ్ ॥2॥
కణ్డూం చ కుష్ఠం విషదోషముగ్రం మాసద్వయే నైవ జయేత్ప్రయోగః।
ఘోరాతిసారం గ్రహణీగదం చ హరేచ్చ రక్తం దృఢశూలయుక్తమ్ ॥3॥
జీర్ణజ్వరే మేహగణే ప్రదిష్టం వాతామయానాం హరణే సమర్థమ్ । ప్ర
జాకరం కేశమతీవ కృష్ణం కరోతి చేద్భక్షతి చార్ధవర్షమ్ ॥4॥ రసాయనం
పర్వతజాత్మబీజం క్షారామ్లతైలాదికరాజివర్జమ్। ససోమరోగం సహ ముష్క-
వృద్ధిం హరేచ్చవై గన్ధకరాజయోగః ॥5॥

ఆ॥ శుద్ధిచేయబడిన గంధకమును ఆవుపాలతో ఎనిమిదిసారులును, చతుర్జాతకము
లు తిప్పతీగ కరక్కాయ తానికాయ ఉసిరికపప్పు శుంఠి గుంటగలకర అల్లము వీని
యొక్కరసములతో ప్రత్యేకముగ ఎనిమిదేసి సారులును భావనచేసి పిదప సమాన
ముగ పంచదారను కలపవలయును. ఈ గంధకరసాయనమును కర్షప్రమాణముగా
సేవించినచో వీర్యవృద్ధి, దేహదార్ఢ్యము, జఠరాగ్ని వీనిని కలిగించును. రెండుమాస
ములు సేవించినచో దురద, కుష్ఠము, విషదోషము వీనిని నశింపజేయును. ఘోరమైన
అతిసారము, గ్రహణి, బాధతోకూడిన రక్తస్రావము, జీర్ణజ్వరము, ప్రమేహములు,
వాతవ్యాధులు వీనిని నశింపజేయును. రసాయనము. ఆరుమాసములు సేవించినచో
సంతానమును, వెంట్రుకలకు మిక్కిలి నలుపును కలుగజేయును. దీనిని సేవించునప్పుడు
క్షారము, పులుపు, నూనె, ఆవాలు మొదలగువానిని విసర్జించవలయును. సోమరోగ
మును, అండవృద్ధిని పోగొట్టును. గంధకయోగములలో శ్రేష్ఠమైనది.

ఇది ముద్దగను మెత్తగను నుండును. వెడల్పు మూతిగల ఝాడి మొదలగువాని
యందు ఉంచి ఆయాచూర్ణములయొక్క సంయోగముచే గాని కేవలముగా గాని పంప
కు గింజలంత మాత్రలుచేయుచు ఉపయోగించవలయును.

సమస్తచర్మవ్యాధులను, రక్తవ్యాధులనుకూడ పోగొట్టును.

గుడూచీసత్వము(తిప్పసత్తు)

లావుగనుండు తిప్పతీగవేళ్ళను బాగుగా కడిగి చిన్న ముక్కలుగాచేసి పై
పొరను తీసివేసి మెత్తగా నలియగొట్టి కొద్దిగా నీళ్ళుపోసి రుబ్బి నీళ్ళయందువేసి
మజ్జిగచిలుకు కవ్వముతో బాగుగా చిలికి వడపోసి రెండుమూడు గంటలుంచి పైనీటిని
తీసివేసి అడుగున తెల్లగనుండుదానిని తీవ్రమైన ఎండయందెండించి తడి ఆరగనే
గ్రహింపవలయును. లావుగనుండుతీగనుండికూడ ఈ విధమున సత్వమును తీయవచ్చు
ను. గాని వేళ్లనుండితీయబడినసత్వమే మిక్కిలి శ్రేష్ఠమైనదిగానుండును. అధికము
గా కూడ వచ్చును. తెల్లగకూడ నుండును.

ఋతువు, స్థలము మొదలగువానిభేదములచే సత్వముయొక్క పరిమాణము,
వర్ణము మొదలగువానియందు భేదము కలుగుచుండును.

ఏకారణముచేనైనను సత్వము నల్లగనున్నచో నీటియందు బాగుగ కలిపి వడగ
ట్టి పూర్వమువలె చేయవలయును. తెలుపుగలుగును.

గుణములు:— తాపము, జీర్ణజ్వరము, మధుమేహము, అతిమూత్రము,
ప్రదరములు, శుక్లనష్టము, నోటిపూత, దగ్గు మొదలగు సమస్తమేహవ్యాధులను
పిత్తవ్యాధులను పోగొట్టును.

మోతాదు:— 2 గురివిందగింజలు మొదలు 4 గురివిందగింజలువరకు ఆయా
ఔషధములతోగాని ఆయా చూర్ణములతోగాని వెన్న,పంచదార మొదలగువానితో
గాని కలిపి సేవింపవలయును.

భావనజీలకఱ్ఱ

శ్లో॥ జీరకం ప్రస్థమేకం చ హ్యమ్లతక్రకకాఞ్జికైః । ఆర్ద్రకస్యరసేనైవ
ప్రత్యేకం భావయేత్త్రిధా ॥ 1 ॥ శుభ్రం జీరకపాదం చ ధాన్యం త్రిక
టుకేసరమ్। లవఙ్గం చ పృథక్కృత్వా పలమేషాం సుచూర్ణితమ్ ॥ 2 ॥
లికుచస్య రసేనైవ భావయేద్దశరాత్రకమ్। మాతులుఙ్గరసేనైవ భావయే
ద్దశరాత్రకమ్ ॥ 3 ॥ కర్షప్రమాణం భోక్తవ్యం సర్వపైత్యగదాపహమ్ ।
అజీర్ణం చాగ్నిమాన్ద్యం చ హ్యరుచిం గ్రహణీం తథా । నాశయేన్నాత్ర
సందేహో శివేనేదం ప్రభాషితమ్ ॥ 4 ॥

ఆ॥ ఒకప్రస్థము జీలకఱ్ఱను పుల్లని మజ్జిగ, కలి, అల్లపురసము వీనితో మూడే
సిసార్లు భావనచేసి జీలకఱ్ఱకు నాల్గవవంతు సైంధవలవణమును చేర్చి ధనియాలు త్రికటు
కములు నాగకేసరములు లవంగములు వీనియొక్క చూర్ణములను ఒక్కొక్కపలముచొ
ప్పున కలిపి నిమ్మకాయరసముతోడను, మాదీఫలరసముతోడను ప్రత్యేకముగ పదేసి
రోజులు భావనచేయవలయును. దీనిని కర్షప్రమాణముగ సేవించినచో సమస్తపైత్య
వ్యాధులు, అజీర్ణము, అగ్నిమాంద్యము, అరుచి, గ్రహణి వీనిని నిశ్చయముగా నశిం
పజేయును. ఇది శివునిచే చెప్పబడినది.

దీనిని బాగుగఆరబెట్టి జాగ్రతచేయవలయును. తడి యున్నచో బూజుపట్టి
చెడిపోవును.

మధుపక్వామలకము (ఉసిరికపండ్లమురబ్బా)

శ్లో॥ ధాత్రీఫలాని భవ్యాని తీక్ష్ణలోహేన వేధయేత్ । గవ్య
దుగ్ధేన సంస్వేద్య పానీయేన తతఃపరమ్ ॥ 1 ॥ మధుమధ్యే క్షిపేద్భాణ్డే
స్థాపయేద్దినవింశతిమ్। వినష్టమధుసంజ్ఞాయా మధు మధ్యే వినిక్షిపేత్ ॥2॥
అథస్తు శర్కరాం ధాత్రీఫలాన్యుపరి చ న్యసేత్ । సితా ధాత్రీఫలాన్యే
వముపర్యుపరి ధారయేత్ ॥3॥ దినాష్టకమతో దద్యాద్ధాతుక్షీణే బలక్షయే।
వాజీకరణమత్యుగ్రం ఫలానాం సేవనం సదా॥ 4॥ వీర్యవృద్ధికరాణ్యాహు

ర్వహ్నివృద్ధికరాణి చ। త్వగ్దోషం పిత్తకోపం చ శమయన్తి న సంశయః॥5॥

అ॥ మంచివిత్తుగు ఉసిరిపండ్లను గ్రహించి ఇనుపశలాకతో రంధ్రములను పొడిచి ఆవుపాలతో స్వేదనము చేసి పిదప నీటితో స్వేదనముచేసి వండయందూచి అవి మునుగునట్లు తేనెనుపోసి ఇరువదిరోజులుంచవలయును. ఈఇరువదిరోజులలో తేనె హరించినప్పుడు మరల తేనెను పోయవలయును. మొదట పంచదారను వేసి పైన ఆఉసిరికపండ్లనుఉంచి పైనమరల పంచదారను పైనమరల ఆఉసిరికపండ్లను చేర్చవలయును. ఇట్లుచేర్చి ఎనిమిదిరోజులయినతరువాత సేవించినచో ధాతుక్షీణమును, బలక్షీణమును నశింపజేయును. ఇది వాజీకరణము. ఈ ఉసిరిపండ్లు వీర్యవృద్ధిని, అగ్నిదీప్తిని చేయును. చర్మదోషములను పిత్తప్రకోపమును నిశ్చయముగ నశింపజేయును.

ఉసిరికపండ్లను ముండ్లతో రంధ్రములుపొడిచి (ఇనపసంబంధమైనవానితో రంధ్రములుపొడిచినఎడల చిలుము ఎక్కి నల్లపడును) సున్నపుతేటతో స్వేదనయంత్రమునందు ఒకఝాము ఉడికించి కొద్దిగ ఆరనిచ్చి మరునాడు పుల్లనిమజ్జిగయందు ఒకఝాముస్వేదనముచేసి బాగుగాఎండించి పంచదారను పాకముపట్టి అందువేసి కొద్దిగా ఉడికించి తేనెను కలిపి వెడల్పుమూతిగల సీసాయందుగాని ఝాడీయందుగాని జాగ్రతచేయవలయును.

గోక్షురాదిచూర్ణము.

పల్లేరు తోక(చలవ)మిరియాలు నాగకేసరములు రేవలచిన్ని సూరేకారము వీనిని సమభాగములు గ్రహించి చూర్ణము చేయవలయును. దీనిని పంచదార మొదలగు అనుపానములతో 3—4 చిన్నముల మోతాదుగ సేవించినయెడల సెగవ్యాధులు, మూత్రకృచ్ఛ్రము, మూత్రముబంధించుట, మూత్రాఘాతము, చురుకు, పోటు, మూత్రనాళమందలి మంట మొదలగు వానిని నశింపజేయును.

చందనాదివటి

7½ తు॥ తుమ్మబంకచూర్ణమును, 7½ తు॥ జలముపోసి బాగుగనూరి అందు 2½ తు॥ రూమ్యామస్తకి (తెల్లగుగ్గిలము) చూర్ణమును, 7½ తు॥ అతిమధురచూర్ణమును, 7½ తు॥ చలవ(తోక) మిరియాలచూర్ణమును, 2½ తు॥ ఆరటిక్షారమును క్రమముగ వేయుచు నూరి పిదప 2½ తు॥ శాండిల్‌వుడ్ ఆయల్ (చందనతైలము)ను, 2½ తు॥ కోపైబాఆయిలును వేసి బాగుగ మర్దించి నాలుగు గురివిందగింజల పరిమితిగ మాత్రలను చేసి తగు అనుపానముతో సేవించినయెడల సెగరోగము, మూత్రకృచ్ఛ్రము, శుక్లనష్టము, శ్వేతప్రదరము, రక్తప్రదరము, అశ్మరి మొదలగు వ్యాధులనునశింపజేయును.

తాంబూలవటి

1తు॥ జాజికాయలు, 1తు॥ జాపత్రి, 1తు॥ ఏలక్కాయలు, ½ తు॥ లవంగపువ్వు, ½తు॥ పచ్చకర్పూరము, 2 తు॥ ఇంగిలీకము వీనిని పన్నీరుతోగాని కలబంద రసముతోగాని తమలపాకుల రసముతోగాని నూరి కందిగింజలవలె మాత్రలు చేయవలెను. 1, 2 మాత్రలను తాంబూలముతో సేవింపవలయును. లేక

నోటియందుంచుకొని చప్పరించవలయును. నోరు దుర్గంధముగనుండుట, అజీర్ణము, అరుచి, అగ్నిమాంద్యము, వాంతివచ్చునట్లుండుట, నోటనీరూరుట, దగ్గు మొదలగు వానిని నశింపజేయును.

తాళకాదివర్తి

పత్రతాళకము రక్తమనశ్శిల పసుపు మిరియాలు పటిక శంఖుపుముక్కలు గంధకము సైంధవలవణము వీనిసమభాగములుగ గ్రహించి నిమ్మకాయరసముతోనూరి కణికలు చేయవలయును. వీనిని తేనెతోగాని చనుపాలతోగాని జలముతోగాని అరగతీసి కంటియందువేసినచో కండ్లుపొరలుకమ్ముట, పుసికట్టుట, సరిగ కనపడకుండుట, ఎర్రగనుండుట, నీళ్ళుకారుట, మంట మొదలగు నేత్రవ్యాధులను పోగొట్టును. కంటిపొరలను కోయును. నేత్రవ్యాధుల నన్నిటిని నశింపజేయును.

మధూచ్ఛిష్టాది లేపము

వీశెడు కొబ్బరినూనె, 30 తు॥ మైనము, 30 తు॥ గంగసిందూరము వీనిని గ్రహింపవలయును. మైనమునుకరిగించి అందు కొబ్బరినూనెను పోసి వెంటనే ఒకపాత్రలోనికి వడబోసి అందు గంగసిందూరమును కొద్దిగవేయుచు గంగసిందూరము అడుగున నిలచి వుండకుండుటకై కలియత్రిప్పుచు గంగసిందూరమునంతయు కలిపి పిదప గట్టిపడువఱకుకూడ అప్పుడప్పుడుకలియ ద్రిప్పుచుండవలయును. ఒకటిరెండు గంటలకు వెన్నకంటె కొద్దిగ గట్టిపడి ఎర్రగనుండును.

గుణములు—కొబ్బరినూనెలో కలిపి పూసినచో దురద, పుండ్లు, చిడుము మొదలగువానిని నశింపజేయును. గుడ్డకుపూసి వ్రణములకు పట్టీలుగా వేయవచ్చును. కాళ్ళపగుళ్ళకు పూసినచో వెంటనే మెత్తపరచి బాధను తగ్గించును. శరీరమునకు పూసినచో పేలుటను తగ్గించును.

నోటికిని, కండ్లకును తగిలినను విశేషము ప్రమాదములేదు. కావున చంటిపిల్లలకు కలుగు పుండ్లు, గజ్జి మొదలగువానికికూడ నిర్భయముగా నుపయోగింపవచ్చును.

ఇందు 10 తు॥ రసకర్పూరపు చూర్ణమును కలిపినచో కొరుకుపుండ్లు మొదలగువానిని నశింపజేయునదిగను, 5 తు॥ మైలతుత్థచూర్ణమును కలిపినచో వ్రణములయందలి దుర్మాంసమును హరింపజేసి వ్రణములను వెంటనే మాన్పునదిగను నుండును. గుణాభివృద్ధికొరకై రసోత్తమాదిచూర్ణము మొదలగువానిని కలిపికూడ వాడవచ్చును.

ఫిరంగాది లేపము

శ్లో॥ వ్రణదారు ప్రస్థయుగ్మం చాథ కాన్యష్ట చామ్బునః। అష్టావశేషే క్వాథేఽస్మిన్పాచయేన్మన్దవహ్నినా ॥1॥ త్రిప్రస్థాం శర్కరాం చైవ తదర్ధం గోఘృతం క్షిపేత్। శతావరీ విదారీ చ వారాహీ దీప్యకద్వయమ్ ॥2॥ ఏలా జాతీ లవఙ్గం చ చన్దనం చ నిశాద్వయమ్। తాలీసం కాకభాద్వన్ద్వం భల్లాతకవిడఙ్గకమ్ ॥3॥ ముస్తం చిత్రకమూలం చ త్రిఫ

లాం కటుకత్రయమ్। ఏతేషాం పలికాన్భాగాంశ్చూర్ణీకృత్య వినిక్షిపేత్॥ 4॥ వ్రణదారు సర్వతుల్యం ప్రస్థం వై మాక్షికస్య చ। తల్లేహం భక్షయేత్కర్షముపదంశం వినాశయేత్॥ 5॥ శూకరోగాన శేషాంశ్చ వాతరోగాంస్తథైవ చ। వ్రణాన్భగందరం చైవ కుష్ఠం వై చర్మదోషకమ్। ఫిరఙ్గాదిక లేహోఽయం సర్వరోగనికృన్తకః॥ 6॥

అ॥ రెండుప్రస్థముల ఫిరంగిచెక్కను ఎనిమిది అఢకముల నీటియందు ఎనిమిదవ వంతు మిగులునట్లు కాచి ఆకషాయమునందు పంచదారను మూడుప్రస్థములుగను, ఆవు నేతిని ఒకటిన్నరప్రస్థముగను, పిల్లిపీచర నేలగుమ్మడి శెలకాడి జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ ఏలకులు జాజికాయలు లవంగాలు చందనము పసుపు మ్రానుపసుపు తాలీసపత్రి సుగంధిపాల నల్లసుగంధిపాల జీడిగింజలు వాయువిడంగములు తుంగగడ్డలు చిత్రమూలము త్రిఫలములు త్రికటుకములు వీనియొక్క చూర్ణములను ఒక్కొక్కపలము గను, ఫిరంగిచెక్కను వీని అన్నిటితో సమానముగను చేర్చి మందవహ్నిచే వండి ఒక ప్రస్థము తేనెనుకలిపి ఆలేహమును కర్షప్రమాణముగ సేవించినచో కొరుకువ్యాధి, సమస్తసవాయివ్యాధులు, వాతవ్యాధులు, వ్రణములు, భగందరము, కుష్ఠము, చర్మదోషము వీనిని నశింపజేయును. ఈ ఫిరంగాదిలేహము సమస్తవ్యాధులను పోగొట్టును.

ఫిరంగాదిచూర్ణము

ఫిరంగిచెక్క నేలగుమ్మడి జీలకఱ్ఱ సుగంధిపాల పెన్నేరు వీనిని సమభాగములుగను, పటికబెల్లమును వీని అన్నిటితో సమానముగను గ్రహించి చూర్ణముచేయవలయును. దీనిని సేవించినచో సవాయివ్యాధులు జీర్ణించుటచే కలిగిన వ్యాధులు, కుష్ఠములు, చర్మవ్యాధులు, వాతవ్యాధులు, రక్తదోషములు మొదలగునవి నశించును.

బ్రాహ్మీ(సారస్వత)రసాయనము

సరస్వతీయాకును దంచి రసముతీసి ఆరసముతో సమానముగ పంచదార కలిపి తేనెపాకముగ కాచవలయును. దీనిని రెండుమూడు తులముల మోతాదుచొప్పున సమమగు నీటితో కలిపి సేవించినయెడల ఉన్మాదము అపస్మారము మూర్ఛ మొదలగు మెదడుసంబంధమైనవ్యాధులును, పిత్తసంబంధమైనవ్యాధులును నశించును. బుద్ధికి బలముకలిగి జ్ఞాపకశక్తి వృద్ధినొందును.

రాస్నాతైలము

సన్నరాస్నమును దేవదారువు సమభాగములుగ గ్రహించి ఎనిమిది [illegible] నుపోసి నాల్గవవంతుమిగులునట్లుకాచి నూనెను ఆకషాయమునకు నాల్గవవంతుగను, పైన చెప్పబడిన ద్రవ్యములయొక్క కల్కమును నూనెకు నాల్గవవంతుగను కలిపి కాచవలయును. ఈ తైలమును ఉపయోగించినచో ఆమవాతము, పక్షవాతము, కంపవాతము, [illegible] వాతము, సంధివాతము, మన్యాస్తంభము, అపబాహుకము [illegible] నశించును.

శతధౌతఘృతము.

రెండువీశెలనేతిని ఒక పెద్దపాత్రయందు కరగించి దింపి అందు మెత్తగ-చూర్ణముచేయబడిన 6 తు॥ సర్జరసము (తెల్లగుగ్గిలము)ను కొద్దికొద్దిగ వేయుచు నేతి యందు బాగుగ కలియునట్లు కవ్వముతో కొద్దిసేపు మధించి కొద్దిగ నీళ్ళుపోయుచు బాగుగ మధించుచు క్రమముగ చాలానీళ్ళుపోయుచు మధించుచుండవలయును. మధించినకొలదియు అందలి నెయ్యి వెన్నవలె తెల్లని ముద్దగ నీళ్ళపైకి తేలును. పిమ్మట నీటిని తీసివేసి మరల నీళ్ళుపోసి మధింపవలయును. ఇట్లు నాలుగైదుసారులు చేసి పిదప ముద్దగ నుండుదానిని జాగ్రత చేయవలయును.

గుణములు — కాలినపుండ్లు, దెబ్బతగిలి రక్తముస్రవించుట, వ్రణములు మొదలగు వానిని నశింపజేయును.

నీటికి బదులుగ అతిమధురము, వేపచెక్క మొదలగువాని కషాయములను పోసినచో గుణవత్తరముగ నుండును.

జాతీఫలాదిచూర్ణము

జాజికాయలు వెలిగారము లవంగములు జీలకఱ్ఱ వీనినిసమభాగములుగ గ్రహించి చూర్ణముచేసి తగుఅనుపానములతో సేవించినయెడల గ్రహణి, జిగటవిరేచనములు, రక్తవిరేచనములు, నోటిపూత, దగ్గు, శ్వేతరక్తప్రదరములు, రక్తార్శస్సు, వాంతి, అరుచి మొదలగు వానిని నశింపజేయును.

శాల్మలీచూర్ణము

బూరుగబంకను మెత్తగ వస్త్రకాళితముచేసి తగుమోతాదుగ తేనె నెయ్యి మొదలగు అనుపానములతో సేవించినయెడల జిగటవిరేచనములును, రక్తవిరేచనములును వెంటనే నశించును. బాలురకుకూడ నుపయోగింపవచ్చును.

నారికేళాంజనము

శ్లో॥ దార్వీ వరా మధుకమమ్బుని నారికేళే పక్త్వాష్టభాగ పరిశిష్ట రసం పునస్తత్। సాంద్రం విపాచ్య శశిసైన్ధవమాక్షికాఢ్యం హన్త్యర్మ కాచతిమిరార్బుదవర్త్మరోగాన్॥ 1॥

అ॥ మ్రానుపసుపు త్రిఫలములు యష్టిమధుకము-వీనిని కొబ్బరికాయనీటియందు (ఎనిమిదిరెట్లు) వేసి ఎనిమిదవవంతు మిగులునట్లు కాచి యందు పచ్చకర్పూరమును, సైంధవలవణమును, తేనెను (తగువిధమున) కలిపి చిక్కగ కాచి కంటియందు వేసినచో అర్మము కాచము తిమిరము అనెడి నేత్రరోగములును, కనురెప్పలయందలి వ్యాధులును నశించును.

కండ్లు ఎఱ్ఱగనుండుట, నీరుకారుట, పుసికట్టుట, అంటుకొనుట, మంట మొదలగు వానినికూడ నశింపజేయును.

భావనశుంఠి

శ్లో॥ నాగరం ప్రస్థమేకం చ ఖణ్డయిత్వా ప్రయత్నతః । కాఞ్జికే నామ్లతక్రేణ లవఙ్గస్యార్ద్రకస్య చ॥ 1 ॥ ప్రత్యేకం చ రసేనైవ భావయేచ్చ త్రిరాత్రికమ్ । తద్విశ్వపాదశుభ్రం చ పిప్పలీం మరిచం గదమ్॥ 2॥ భార్గీం దీప్యకమాంస్యా చ లవఙ్గం చ నిశాద్వయమ్ । వరాఙ్గయష్టి ధాన్యాక కేసరం చాజమోదకమ్॥ 3 ॥ ప్రత్యేకం పలమానం చ సూక్ష్మ చూర్ణాని కారయేత్ । భావయేన్నిమ్బుకద్రావైర్దశరాత్రం చ కర్షతః॥4॥ భక్షితం నాశయత్యాశు చతుర్వింశతి పైత్యకమ్ । అజీర్ణం శ్వాసకాసౌ చ మన్దాగ్నిం స్వరభఙ్గకమ్ ॥ 5 ॥ అతిసారం శ్లేష్మరోగాన్నిహన్త్యాశు న సంశయః । ఇదం భావనవిశ్వం చ పూజ్యపాదేన భాషితమ్ ॥ 6 ॥

అ॥ ఒకప్రస్థము శుంఠిని ముక్కలుచేసి పులికడుగు, పుల్లనిమజ్జిగ, లవంగరసము, అల్లపురసము వీనితో ప్రత్యేకముగ మూడేసిరోజులు భావనచేసి సైంధవలవణమును శుంఠికి నాల్గవవంతుగను, పిప్పళ్లు మిరియాలు చెంగల్వకోష్టు గంటుభారంగి జీలకఱ్ఱ జటామాంసి లవంగములు పసుపు మ్రానుపసుపు దాసినచెక్క యష్టిమధుకము ధనియాలు నాగకేసరములు వాము వీనియొక్క కొత్తనిచూర్ణములను ఒక్కొక్కపలముగను చేర్చి నిమ్మకాయరసముతో పదిరోజులు భావనచేయవలయును. దీనిని కర్షప్రమాణముగ సేవించినచో ఇరువదినాలుగు పైత్యవ్యాధులు, అజీర్ణము, ఆయాసము, దగ్గు, అగ్నిమాంద్యము, స్వరభంగము, అతిసారము, శ్లేష్మవ్యాధులు వీనిని వెంటనే నిశ్చయముగ నశింపజేయును. ఈ భావనశుంఠి పూజ్యపాదునిచే చెప్పబడినది.

స్థాలీచూర్ణము.

శుంఠి పిప్పళ్లు మిరియాలు దాసినచెక్క ఏలకాయలు ఆకుపత్రి నాగకేసరములు కరకాయబెరళ్లు తానికాయబెరళ్ళు ఉసిరికపప్పు జీలకఱ్ఱ నల్లజీలకఱ్ఱ వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణముచేయవలయును.

మహాస్థాలీచూర్ణము.

తాలీసపత్రి శుంఠి దాసినచెక్క ఆకుపత్రి ఏలకాయలు జాజికాయలు మిరియాలు పిప్పళ్లు వాయువిడంగములు నాగకేసరములు జంగిలీహరడాలు గులాబిపువ్వు నేలతంగేడు సునాముఖి రేణుకలు తెల్లతెగడ సైంధవలవణము కలింగరాష్ట్రిము దుంపరాష్ట్రిము కామాక్షకాక్షిరి మోడి వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణము చేయవలయును.

ఈస్థాలీచూర్ణముల రెండిటియొక్క గుణములు—అజీర్ణము, నంజు, మలబంధము, ఆయాసము, అగ్నిమాంద్యము, కడుపుబ్బరము, జ్వరము మొదలగువానినినశింపచేయును. ఈరెండిటిని అనుపానములతో చూర్ణములనిమిత్తము ప్రధానముగ నుపయోగించెదరు. ఈస్థాలీచూర్ణములవిషయమై అనేకములగు మతభేదములు కలవు.

గద్య. ఇట్లు శ్రీ గోదావరీమండలమండనాయమానకోనసీమాంతర్వర్తిమోడేకుఱ్ఱుగ్రామవాసియు, భూసురాగ్రగణ్యుండును, శ్రీ పాదోపనామకుండును, కౌశికసగోత్రపవిత్రుండును, వెంకటేశ్వరపౌత్రుండును, సోమయాజిపుత్రుండును, సుబ్బమాంబాగర్భశుక్తిముక్తాయమానుండును, సద్గురుసేవాసమాసాదితసాహితీశబ్దశాస్త్రాయుర్వేదాదివిద్యానిధానుండును, భిషగ్వరాయుర్వేదభూషణాది బిరుదావళీవిరాజమానుండును, విద్వత్ప్రభుసభాస్థానసన్మానసమ్భాజనమానుండును, సకలసజ్జనవిధేయుండును నగు కృష్ణమూర్తిశాస్త్రిచే ప్రణీతంబైన ఆంధ్రభైషజ్యరత్నావళియందు పరిశిష్టమాల సమాప్తము.

గ్రంథము సమాప్తము.

ఔషధానుక్రమణిక

ఈ పుస్తకము కావలసినవారు డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడ అని వ్రాయవలయును.

మానపరిభాష

6 [illegible] యవ

3 యవలు (4) = 1 గురుగింజ — రతి

[illegible] గురుగింజలు = 1 [illegible]ము — 2 అణాలయెత్తు,

[illegible] మాషములు = [illegible] శాణము — ¼ తులము

2 శాణములు = [illegible]ము — 1 తులము

2 [illegible]ములు = 1 కర్షము — 2 తులములు

2 కర్షములు = 1 శుక్తి — 4 తులములు

2 శుక్తులు = 1 పలము — 8 తులములు

2 పలములు = 1 ప్రసృతి — 16 తులములు.

2 ప్రసృతులు = 1 కుడవము — 32 తులములు — ½ శేరు

2 కుడవములు = 1 శరావము — 64 తులములు — 1 శేరు

2 శరావములు = 1 ప్రస్థము — 2 శేర్లు

4 ప్రస్థములు = 1 అఢకము 8 శేర్లు

4 అఢకములు = 1 ద్రోణము — 32 శేర్లు

2 ద్రోణములు = 1 కుంభము — 64 శేర్లు

2 కుంభములు = 1 గోణి — 128 శేర్లు

4 గోణులు = 1 ఖారి — 512 శేర్లు

100 పలములు = 1 తులా — 12½ శేర్లు

2000 పలములు = 1 భారము — 250 శేర్లు

ఇయ్యది శ్రీ వద్యరత్నా [illegible] అందరి [illegible]
వ్రాయబడినది.

END OF
TITLE